08-01Pg1exHMNWJQEBPR:Layout 1 1/8/23 1:03 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
8-1-2023 ఆదివారం సంపుటి : 28 సంచిక : 339, పేజీలు : 10+6 వెల : 8.00


వారణాసి నుంచి డిబ్రూగఢ్‌కి రివర్ క్రూయిజ్

జల్లికట్టుకు తమిళనాడు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ 5లో




## పాక్‌లో విద్యుత్ సంక్షోభం

### నానాటికీ క్షీణిస్తున్న ఆర్థిక వృద్ధి

**ఇస్లామాబాద్, జనవరి 7:** పాకిస్థాన్‌నిపుడు కరెంట్ కష్టాలు వెంటాడుతున్నాయి. విద్యుత్‌ను ఆదా చేయడం కోసం పాక్ ప్రభుత్వం 'త్వరగా నిద్రపోవాలి, త్వరగా మేల్కొనాలి' అనే విధానాన్ని తమ దేశ ప్రజలకు సూచించింది. అందుకు అనుగుణంగానే విద్యుత్ వాడకంపై తీవ్ర ఆంక్షలు విధించింది. సహజంగా లభించే సూర్యరశ్మిపై ఆధారపడి జీవనం సాగించాలని ప్రజలకు సూచిస్తోంది. మంత్రివర్గ సమావేశాల్లోనూ కరెంట్ బల్బు వెలిగించుకోలేని దుస్థితికి ఆ దేశం చేరుకున్నదంటే పరిస్థితిని ఊహించుకోవాల్సిందే.
మార్కెట్లను రాత్రి 8..30వరకు, వెడ్డింగ్ హాల్స్‌ను రాత్రి 10 గంటల వరకల్లా మూసేయ్యాలని పాక్ ప్రభుత్వం ఇటీవలే ఆ దేశ ప్రజలను ఆదేశించింది. ఇలా చేయడం వల్ల రూ.6000 కోట్లు ఆదా అవుతుందని తెలిపింది. అంతేకాదు, ఇన్‌క్యాండెసెంట్ బల్బుల వాడకం వల్ల విద్యుత్ అధికంగా ఖర్చవుతుందని భావించిన ప్రభుత్వం.. వాటి తయారీని ఫిబ్రవరి 1 నుంచి, ఇన్ ఎఫిషియెంట్ ఫ్యాన్ల ఉత్పత్తిని జులై నుంచి నిలిపివేయాలని ఆదేశించింది. దీంతో మరో రూ.2200 కోట్లు ఆదా అవుతుందని పేర్కొంది. తమ దేశ ప్రజలకు ఈ ఆదేశాలు జారీ చేసిన పాక్ రక్షణమంత్రి ఖవాజా అసిఫ్..తాము కూడాస్వీయనిబంధనలు పాటిస్తున్నామని చెప్పారు. మంత్రివర్గ సమావేశాన్ని సూర్యుని వెలుగులో నిర్వహించామని, విద్యుత్ దీపా ≫2

# ఉపాధి హామీలో నిత్యం పని

- రికార్డు స్థాయిలో ఉపాధి హామీ పనులు
- 6,396కుపైగా ప్రాంతాల్లో మట్టిరోడ్లు
- 5,000కుపైగా అంతర్గత రహదారులు
- 500లకుపైగా గ్రామాలో పార్కులు: సిఎం జగన్



**విజయవాడ, జనవరి7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పేదలందరికి ఉపాధి హామీ పరిధిలో కూలీలకు నిత్యం పనికల్పించేందుకు కృషిచేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన కాలాల్లో రికార్డు స్థాయిలో నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పథకం ద్వారా పనులు కల్పించింది. స్థానిక ప్రజలకు శాశ్వత అవసరాలకు ఉపయోగపడేలా ఆస్తుల కల్పన దిశగా పేదలకు పనులు కల్పిస్తోందని స్పష్టం చేసారు. ఇప్పటికే ఉపాధి హామీ పనుల కల్పనకు సంబంధించి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు.
ఉపాధి పనుల్లో భాగంగా ఈ ఆర్థిక ఏడాది నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 600లకు పైగా గ్రామాల్లో కొత్తగా ఆట స్థలాలను తయారు చేశామన్నారు. 500కిపైగా గ్రామాల్లో పార్కులు ఏర్పాటు చేశారు. 6,396 పైగా ప్రాంతాల్లో మట్టి రోడ్లు.5,007 చోట్ల అంతర్గత రోడ్డు పనులు చేశారన్నారు. ఉపాధి హామీపథకంద్వారా పనులు చేసుకోవడం ద్వారా 46.71 లక్షల కుటుంబాలు రూ.5,084 కోట్ల మేర వేతనాల రూపంలో లబ్ధి పొందారు. ఇంకా అనేక మందికి ఈ పథకంలో వేతనాలు లభిస్తున్నాయని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ పథకం ప్రారంభించినప్పటి నుంచి ఈస్థాయిలో ఎప్పుడు పనులు కల్పించలేదని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు వెల్లడించారు. లాక్‌డౌన్ సందర్భంలో పెద్ద ఎత్తున పట్టణాల నుంచి గ్రామీణ ప్రాంతాలకు తిరిగి వచ్చిన 3,85,625 కుటుంబాలకు చెందిన 6,27,989 మందికి పనులు కల్పించడానికి వీలుగా కొత్తగా జాబ్ కార్డులు మంజూరు చేశారు.ఈ క్రమంలోనే జగనన్న కాలనీలు, ఇళ్ల నిర్మాణ పనుల్లోను ఉపాధి కూలీలకు పనులు కల్పిస్తామన్నారు.
ప్రతి పేదవాడిలోను తనకంటూ ఒక ఆస్తిగా ఇల్లు ఉందనే ఆత్మస్థయిర్యాన్ని ప్రభుత్వం కలిగించాలన్నారు. వారికి ఇళ్లు నిర్మించి ఇస్తామన్న నిర్దిష్ట వ్యవధిలో వాటి నిర్మాణం పూర్తి కావాలన్నారు.ఇళ్ళ నిర్మాణం ద్వారా ఉపాధిహామీ కింద కూలీలకు నిత్యం పని ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ గృహావసతి, జగనన్న కాలనీల నిర్మాణ కార్యక్రమాల అమలులో విషయంలో అధికార యంత్రాంగం అంకిత భావంతో పనిచేయాలన్నారు.పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఇందుకు ప్రత్యేకంగా నమునా ఇంటిని ప్రభుత్వం ప్రతి జగనన్న కాలనీ దగ్గర అందుబాటులో ఉంచుతుంది. గతంలో న్యాయపరంగా సమస్యల కారణంగా కొన్ని ఇబ్బందులు ఏర్పాడ్డాయి.ఈ క్రమంలో ఇళ్ల నిర్మాణాన్ని ఆదర్శనీయంగా చేపట్టాలని సిఎం జగన్మోహనరెడ్డి సూచిస్తున్నారు. జగనన్న వసతి గృహ నిర్మాణాల్లో పాలుపంచుకునే క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి డివిజినల్ స్థాయి అధికారుల వరకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను ఈ సందర్భంగా అమలు చేస్తోంది. 'నవరత్నాలు - పేదలందరికి ఇళ్లు' పథకం కింద రాష్ట్రంలో మొదటి విడత 15.60 లక్షల ఇళ్ల నిర్మాణాలను ప్రభుత్వం చేపడుతుంది.ఈ ప్రక్రియలో గ్రామ సచివాలయ సిబ్బంది సేవలను ఉపయోగించుకోవాలని సిఎం జగన్మోహనరెడ్డి ఇప్పటికే పలు సమీక్షా సమావేశాల్లో ఆదేశించారు. అందుకు అనుగుణంగా ≫2

## విద్యాసంస్థల్లో గంజాయి అమ్మకాలు

### మత్తులో తూలుతున్న విద్యార్థులు



**కందుకూరు(నెల్లూరు), జనవరి7, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరులోని ఓ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కొందరు గంజాయికి బానిసగా మారారు. విక్రయదారులు వారికి ఎరవేసి చిన్న ప్యాకెట్ల ద్వారా విక్రయిస్తున్న విషయం వెలుగు చూసింది. స్కూలు విద్యార్థులు పసితనంలోనే మత్తు పదార్థాలకు బానిస కావడం గగురుపాటు కలిగిస్తోంది. శనివారం ఈ విషయం బయటకు పొక్కడంతో స్వయంగా పోలీసులు రంగంలోకి దిగారు. గత కొన్నేళ్లుగా చెడు వ్యసనాలకు అలవాటు పడిన కొంతమంది విద్యార్థులు సిగిరెట్లు, పాన్‌పరాగ్, గంజాయితో తూలుతున్నారు. ఆటస్థల ప్రాంగణం దుర్వాసనకు నిలయంగా మారింది. ఇదిలా ఉంటే కందుకూరులో ర్యాగింగ్ భూతానికి ఓ విద్యార్థి ఇటీవలే మృతిచెందినట్లు విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా చెబుతున్నారు. ఓ విద్యార్థి అనారోగ్యం కారణంగా రోజూ ఇంటి నుండి భోజనం తెచ్చుకుంటున్నట్లు తెలియవచ్చింది. మరో విద్యార్థి మత్తుకు బానిసై విద్యార్థిని తరుచూ ర్యాగింగ్ చేస్తూ వచ్చారు. ఇది తెలుసుకున్న ఉపాధ్యాయులు మందలించడం కూడా జరిగింది. ఒక రోజు ఆ విద్యార్థి పాఠశాల ఆవరణలో ఉన్నప్పుడు అల్లరిచిల్లరగా వ్యవహారించే ఒకరు ఆటపట్టిస్తున్న సంద ≫2

## ఎపిపిఎస్సీ గ్రూప్-2 సిలబస్, పరీక్ష పేపర్లలో మార్పులు

### గ్రూప్-1లో అదనంగా 19 పోస్టుల భర్తీ

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిపిఎస్సీ గ్రూప్-2 సిలబస్, పరీక్ష పేపర్లలో మార్పులు చేసింది.ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.స్క్రీనింగ్ టెస్టును 150,మెయిన్ పరీక్షను 300 మార్కులకు నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు స్క్రీనింగ్ టేస్టును 150,ప్రధాన పరీక్షను మూడు పేపర్లుతో నిర్వహించారు. మొత్తం 450 మార్కులు ఉండేవి. ఆర్థిక శాఖ జారీచేసిన ఉత్తర్వులను అనుసరించి స్క్రీనింగ్ టేస్టులో జనరల్‌స్టడీస్‌కు150 మార్కులు.
మెయిన్స్ పేపరు-1లో ఎపిచరిత్ర, భారత ≫2

## ఢిల్లీ లిక్కర్ స్కాం నిందితుల కస్టడీ పొడిగింపు

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నిందితుల కస్టడీని ఈ నెల 28వ తేదీ వరకు పొడిగిస్తూ ఢిల్లీలోని సిబిఐ ప్రత్యేక కోర్టు శనివారం నాడు ఆదేశాలు జారీ చేసింది. నిందితుల కస్టడీ ముగియడంతో వీరిని న్యాయస్థానం వర్చువల్ ద్వారా విచారించింది. అనంతరం ఈ కేసులో నిందితులుగా వున్న విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి, శరత్ చంద్రా రెడ్డి, బినోయ్ బాబుల రిమాండును కోర్టు పొడిగించింది. కాగా ఈ కేసులో ఆర్థిక అంశాలపై విచారిస్తున్న ఈడీ శుక్రవారం నాడు 13,567 పేజీల అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేయడం తెలిసిందే. వంద కోట్ల రూపాయల ఆర్థిక లావాదేవీలపై ఆధారాలను ఇందులో ఈడీ పొందుపరిచింది. ఇందులో 12 మంది పేర్లను ఈడీ ప్రస్తావించింది.




08-01Pg2exHMNWJQE:Layout 1 1/8/23 1:06 AM Page 1





శనివారం న్యూఢిల్లీలో ఏడో విడత డిజిటల్ ఇండియా అవార్డులను ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# పాక్‌లో విద్యుత్ సంక్షోభం

≫లను వెలిగించేదని ఆయన పేర్కొన్నారు. రాత్రి 8 గంటలకల్లా మార్కెట్లను మూసేసిన ప్రాంతాల్లో జనాభా పెరుగుదల తక్కువగా ఉన్నదంటూ సరదా కామెంట్లు కూడా చేశారు. ఓవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు స్వయం కృతాపరాధాలే పాక్‌ను ఈ దుస్థితికి నెట్టాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. 23 కోట్ల జనాభా ఉన్న ఆ దేశాన్నిప్పుడు నిత్యావసరాల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ప్రధాన నగరాల్లో గోధుమ పిండి, చక్కెర, నెయ్యి ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. విదేశీ మారక నిల్వలు అడుగంటడంతో నిత్యావసరాలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోలేని దుస్థితికి ఆ దేశం నెట్టబడింది.

# సంక్రాంతి సెలవుల్లో మార్పులు

## విద్యాశాఖ తాజా ఉత్తర్వులు

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం తాజాగా సంక్రాంతి విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది.ఇప్పటికే ప్రకటించిన సంక్రాంతి శెలవుల షెడ్యూల్లో మార్పులు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది.ఏపీ పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన ఉత్తర్వులు అనుసరించి ఈ నెల 12 నుంచి 18వ తేదీ వరకు శెలవుల అమలులో ఉంటాయి.పాఠశాల విద్యా కమీషనర్ సురేష్‌కుమార్ తెలిపిన వివరాలను అనుసరించి గతంలో 11వ తేదినుంచి 16వ తేది వరకు మాత్రమే శెలువు ప్రకటించారు. ఈ అంశంపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల నుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమైంది అధి గమనించిన ప్రభుత్వం సెలవుల్లో మార్పులు చేయ నిర్ణయించుకుంది. ఇదే సమయంలో ఉపాధ్యాయ సంఘాలు పాఠశాల విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు విజ్ఞప్తి చేసారు. బొత్స విషయాన్ని సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సెలవులు 12 నుంచి 18 వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాఠశాలలు ఈ నెల 19న పునఃప్రారంభమగుతాయి.సంక్రాంతి అద నంగా ఒక రోజు సెలవు ప్రకటించిన కారణంగా మరో రోజున సెలవుదినాన్ని పని దినంగా వాడుకుంటామని తెలిపారు.రాష్ట్రంలో శెలవులు రానున్న నేపథ్యంలో పలు పాఠశాలల్లో విద్యార్ధినిలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు.

# ఉపాధి హామీలో నిత్యం పని

≫ప్రభుత్వ యంత్రాంగం అన్ని చర్యలను చేపట్టింది. గ్రామ, వార్డు వాలంటీర్లు, సంక్షేమ, విద్య అసిస్టెంట్, వార్డు సంక్షేమ (అభివృద్ధి) కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వార్డు సౌకర్య (ఎమినిటీస్) కార్యదర్శుల పాత్ర, బాధ్యతలు, విధులపై ప్రత్యేకంగా శిక్షణ ప్రభుత్వం ఇస్తోంది. లబ్ధిదారుని వివరాల నమోదుతో పాటు ఇండెంట్, మెటీరియల్ సరఫరా, ఎం బుక్ రికార్డింగ్, చెల్లింపులు, సిఫార్సు వంటి కీలక బాధ్యతలు వీరికి అప్పగించనున్నారు. క్యూఆర్‌కోడ్‌తో లబ్దిదారుల వివరాలు తెలిసేలా గృహ నిర్మాణ శాఖ చర్యలు చేపట్టింది. లబ్ధిదారుని ఇంటిపేరు, లే అవుట్ పేరు, గ్రామ సర్వే నెంబరు, కేటాయించిన ప్లాట్ నెంబర్ వివరాలు ఉంటాయి. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే మంజూరైన స్కీము, ఇంటివిలువ, హౌసింగ్ ఐడి నెంబరు, జాబ్ కార్డు నెంబర్, లబ్ధిదారుని బ్యాంకు ఖాతాతో పాటు ఎంత బిల్లు చెల్లించారు... బిల్లు ఆలస్యమైతే అందుకు గల కారణాలు, ఇళ్ల నిర్మాణం ఏ దశలో ఉన్నాయనే వివరాలు తెలుసుకోవచ్చు. ఇంటి నిర్మాణానికి దశల వారీగా మంజూరు చేసిన మెటీరియల్‌తో పాటు నగదు చెల్లింపు వివరాలను లబ్దిదారునికి ఇచ్చే పాసు పుస్తకంలో నమోదు చేస్తారు. బేస్‌మెంట్ లెవెల్, రూఫ్ లెవెల్, స్లాబ్ లెవెల్, ఫినిషింగ్ స్థాయిలో బిల్లులు చెల్లిస్తారు. 90 రోజుల పని దినాలకు గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చెల్లించే నగదు వివరాలు కూడా పొందుపరుస్తారు. లబ్దిదారులకు ఏదైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరించేందుకు వీలుగా సంబంధిత సిబ్బంది ఫోన్ నెంబర్లు కూడా పాసు పుస్తకంలో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అవగాహన కల్పించేందుకు గృహ నిర్మాణ, సచివాలయ సిబ్బందికి కెపాసిటీ బిల్డింగ్ మాడ్యూల్స్‌లో ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చేందుకు గృహనిర్మాణ శాఖ ఇప్పటికే ఏర్పాట్లు చేసింది. వీటి గురించి అధికారుల నుంచి సమాచారాన్ని తెలుసుకున్న సీఎం జగన్ మాట్లాడుతూ మనం ఇప్పటికే పలుసార్లు చెప్పుకుంటున్నట్లు మన నిర్మిస్తున్న ఇళ్ళ లబ్దిదారులకు పూర్తి స్థాయి సౌకర్యాలు అందించే దిశలో ఉండాలన్నారు.ఒక నిర్దిష్ట ప్రణాళికతో ఎటువంటి మాట రాకుండా లబ్దిదారులను సంతృప్తి పరిచే దిశలో ఉండాలని ఆదేశించారు, వైఎస్సార్ జగనన్న కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సహా ఇతర అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కాలనీల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుపై పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించాలన్నారు. కాలనీలు సుందరవంతంగా ఉండే విధంగా లేఅవుట్లు ఉండాలన్నారు. మనం తీసుకునే ప్రతి చర్యలోను ఒక స్పష్టత ఉండాలన్నారు..ఐటీ బేత్ పాటు, సృజనాత్మకంగా బస్టాప్ కట్టమని గతంలోనే వివరంగా తెలిపినందున ఆ దిశలో అధికారుల చర్యలుండాలన్నారు.. పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో దాదాపు 16వేలకు పైగా లేఅవుట్ వచ్చాయన్నారు. 17వేల కాలనీలు కడుతున్నామన్నారు. కొన్నిచోట్ల జగనన్న కాలనీ విస్తృతిని బట్టి నగర పంచాయితీలుగా కూడా చేస్తున్నామన్నారు.. పార్కులు, గ్రామ, వార్డు సచివాలయాలు, విలేజ్ క్లీనిక్స్ ఇవన్నీ కూడా ఈ కాలనీల్లో తీసుకురావాలన్నారు. ఈ కాలనీల్లో ఆధునిక వాతావరణంతో పాటుగా మార్కెట్, రవాణా సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి కాలనీలో విద్య, వైద్య సదుపాయాలు ఉండేవిధంగా శ్రద్ధను తీసుకోవాలన్నారు.ప్రతి కాలనీలో మనం రూపొందించుకున్న ప్రణాళికకు అనుగుణంగా విలేజ్/అర్బన్ క్లీనిక్‌లు ఉండాలన్నారు. పూర్వప్రాథమిక విద్యాకేంద్రాలు, పాఠశాలలు అందుబాటులో ఉండే విధంగా చర్యలుండాలన్నారు.ఆ దిశలో లేఅవుట్లు ఉండాలన్నారు. మనం ఆయా కాలనీల్లో డ్రైయినేజీ సిస్టమ్‌పై శ్రద్ధ పెట్టాలన్నారు.ఈ వ్యవస్థ సరిగ్గా లేకుంటే కాలనీలు క్షేమ ఏరియాలుగా మారే అవకాశం ఉందన్నారు. అందువలన అధికార యంత్రాంగం కాలనీల రూపుదిద్దేదిశలో లేఅవుట్లను రూపొందించడంతో పాటుగా మంచినీటి సరఫరా పారిశుద్ధ్య సదుపాయాలపై శ్రద్ధ పెట్టాలన్నారు. ఇళ్ల నిర్మాణం,కాలనీల నిర్మాణం విషయంలో ఎక్కడా రాజీపడకూడదన్నారు. పేదలకు ఆర్ధికంగా పరిపుష్టిని కలిగించే దిశలో ఇళ్లను నిర్మిస్తామన్నామన్నారు.నాకు ఒక సొంత ఇల్లు.తద్వారా ఆస్తి ఉందనే భావన పేదల్లో కల్పించాలన్నారు.



న్యూఢిల్లీలో శనివారం ఎన్‌సిసి రిపబ్లిక్‌డే శిబిరంలో ప్రసంగిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌కడ్

# పరీక్ష పేపర్లలో మార్పులు

≫ రాజ్యాంగం గురించి 150 మార్కులు, పేపర్-2లో ఆంధ్రప్రదేశ్, భారత ఆర్థిక పరిస్థితి, సైన్స్ అండ్ టెక్నాలజీలో 150 మార్కులకు ఇస్తారు. గ్రూప్-1లో నోటిఫికేషన్‌లో ఇటీవల పేర్కొన్న 92 పోస్టులకు అదనంగా మరో 19 పోస్టులు భర్తీ చేస్తారు. 27/2018 నోటిఫికేషన్‌ను అనుసరించి నియమించిన వారిలో కొందరు విధుల్లో చేరలేదు, ఆ మిగిలిన 17పోస్టులు, అదనంగా మరో రెండుపోస్టులు ప్రస్తుత నోటిఫికేషన్‌ను కలిపినట్లు ఏపీ ఆర్థికశాఖ భర్తీ చేసింది.ఇప్పటికే ఏపీపీఎస్సీ గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఏపీపీఎస్సీ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ ఏపి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి నివేదికను అందించారు. స్క్రీనింగ్ టెస్ట్ నుంచి మెయిన్స్ వరకు అత్యంత పారదర్శకంగా అవినీతికి తావు లేకుండా అన్ని పోస్టులు భర్తీ చేయాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

# ఫిబ్రవరిలోనే ఇంటర్ ప్రాక్టికల్స్!

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల షెడ్యూల్ మారుతుంది.ఈ దిశలో ఇంటర్ బోర్డు చర్యలు చేపట్టింది.ప్రస్తుత థియరీ పరీక్షల కంటే ముందు నిర్వహించే విధంగా ఇంటర్‌బోర్డు పరీక్షల షెడ్యూల్ రూపొందించింది.ఇందుకు అనుగుణంగా నోటిఫికేషన్‌ను జారీ చేసారు. ప్రాక్టికల్ పరీక్షలు ఏప్రిల్15 నుంచి 30 వరకు రెండు విడతలుగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. ఇలా ప్రాక్టికల్ థియరీ తరువాత ఉండటం వలన మే వరకు వాటితోనే సరిపోతుందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తాము ఎంసెట్,నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు సమయం సరి పోదని విద్యార్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పరీక్షల షెడ్యూల్ మార్చాలని విద్యార్థులు,వారి తల్లిదండ్రులనుండి ఇంటర్‌బోర్డుకు విజ్ఞాపనలు వెళువెత్తున్నాయి.విద్యామంత్రి బొత్స సత్యనారాయణకు కొన్ని విద్యార్థి.యువజన సంఘాలు ఈ విషయంపై నేరుగా వినతులు అందజేసారు.ఆయన వాటిని ఇంటర్‌బోర్డు తగిన చర్యలకు పంపించారు.ఈ నేపథ్యంలో ఇంటర్‌బోర్డు థియరీ పరీక్షలను ముందుగా ప్రకటించిన షెడ్యూల్‌లో కొనసాగిస్తూ ఫిబ్రవరిలో ప్రాక్టికల్స్ నిర్వహించాలని నిర్ణయించింది.

# రూ.4557 కోట్ల రుణాలకు కేంద్రం అనుమతి

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో రూ.4557 కోట్లు రుణాలకు కేంద్రం అనుమతినిచ్చింది. రాష్ట్ర ఆర్థిక అధికారులు ఇంకా అదనపు నిధుల కోసం ప్రయత్నించారుగాని ప్రయోజనం దక్కలేదు.జనవరి సహా ఫిబ్రవరి,మార్చి మూడు నెలలు ఏపీ ప్రభుత్వం ఈ నిధులతోనే సరిపెట్టుకోవాలని స్పష్టం చేసింది. జనవరి సహా చివరి త్రైమాసికంతో కలిపి మొత్తం మీద రూ.49,860కోట్లు బహిరంగ మార్కెట్ రుణాలకు ఆంధ్రప్రదేశ్ అనుమతులు ఇచ్చినట్లు కేంద్రం ప్రకటించింది.ఇప్పటకే రాష్ట్రం రూ.45,303 కోట్లు వినియోగించకోవడంతో ఇక మిగిలిన రూ.4557 కోట్లు తాజా అనుమతినిస్తు ఉత్తర్వులు ఇచ్చింది.నిధులు విడుదలయ్యాయంటున్నారు.అయినప్పటికి ఏ ప్రభుత్వ పెన్షనరుకు ఈ నెల 10వ తారీఖు దగ్గర పడుతున్నా పెన్షన్లు లేవు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజులకు ఈ అప్పులు అనుమతులు వర్తిస్తాయని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది.చివరి మూడు నెలలకు కలిపి నడుస్తున్న ఆర్థిక్ద సంవత్సరంలో రూ.21వేల కోట్లు అప్పు అవసరమని కేంద్ర ఆర్థికశాఖను రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించింది.జనవరి,ఫిబ్రవరి,మార్చినెలలకు రూ.21 కోట్లు బహిరంగ విఫణి రుణం కావాలని ప్రభుత్వం కోరింది.గతంలో నికర రుణ పరిమితిని మించి ఇంతకు ముందు సంవత్సరాల్లో తీసుకున్న అదనపు రుణాలను ఇప్పుడు మినహాయించవద్దని ప్రభుత్వం కోరింది.అయితే కేంద్రం ఆ దిశలో స్పందించలేదు.

## వారం - వర్జ్యం

**8-1-2023 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాషాఢ
విదియ పూర్తి; పుష్యమి తె.04-32
వర్జ్యం ఉ.10-46 ల 12-32
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

# SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:07/01/23

| DAY - SINGAM SERIES Dr No:168 | DAY - KUIL SERIES Dr No:168 |
|---|---|
| 1st Prize Rs.100000/- 255483 | 1st Prize Rs.100000/- 736548 |
| 2nd Prize Rs.7000/- 81392 | 2nd Prize Rs.7000/- 87333 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01889 08215 08689 14370 17402 | 39016 39429 39703 39905 44291 |
| 26372 45239 60136 63321 93269 | 51588 54338 62865 70749 98594 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2645 3334 3991 7064 7256 7656 7819 | 0377 0597 2131 2713 3036 3641 3702 |
| 8847 8923 9303 | 5445 5845 8827 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1404 1614 1658 3402 3908 4985 6030 | 0322 1259 3192 3443 3540 3903 4564 |
| 8269 8329 9125 | 7775 9640 9792 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0034 1347 2776 5635 7086 8560 9401 | 0082 1117 2320 3630 5460 7250 9205 |
| 0043 1441 2793 5773 7140 8661 9436 | 0186 1150 2370 3797 5723 7268 9223 |
| 0073 1540 2826 5818 7315 8688 9467 | 0297 1211 2384 3923 5736 7392 9268 |
| 0118 1541 3133 5833 7509 8750 9504 | 0314 1444 2627 4322 5808 7531 9293 |
| 0140 1665 3711 5871 7564 8822 9564 | 0433 1513 2653 4352 6003 7733 9361 |
| 0148 1959 3785 6221 7582 8850 9610 | 0538 1660 2721 4383 6023 7869 9519 |
| 0184 2200 4040 6321 7882 8917 9671 | 0634 1842 2849 4669 6081 8071 9583 |
| 0190 2243 4086 6363 8005 8918 9739 | 0638 1904 2896 4777 6249 8304 9808 |
| 0325 2385 4405 6427 8246 8958 9934 | 0644 1918 2969 4836 6390 8355 9811 |
| 0472 2388 4453 6538 8247 8980 9998 | 0699 1923 3052 4901 6539 8503 9938 |
| 0680 2431 4686 6586 8314 9152 | 0700 2095 3269 4906 6574 8613 |
| 0992 2462 4914 6623 8408 9227 | 0878 2180 3339 4947 6856 8648 |
| 1016 2666 5177 6854 8433 9235 | 0996 2212 3470 5240 7011 8854 |
| 1030 2685 5280 7000 8519 9389 | 1020 2252 3475 5313 7082 9110 |
| 1303 2691 5554 7050 8526 9392 | 1089 2303 3606 5411 7185 9134 |

# ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:07/01/23

| DAY - ROSA SERIES Dr No:168 | DAY - DEER SERIES Dr No:168 |
|---|---|
| 1st Prize Rs.100000/- 562164 | 1st Prize Rs.100000/- 724692 |
| 2nd Prize Rs.7000/- 33246 | 2nd Prize Rs.7000/- 20956 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21019 43306 47529 54620 61028 | 43588 57439 61305 62796 63168 |
| 67982 75252 78258 84041 97893 | 69004 70613 74619 88575 91636 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0819 2124 2238 2331 4516 5954 5987 | 1687 1987 3315 4429 4917 5044 5961 |
| 6858 9004 9305 | 6560 6607 7780 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0700 2491 3210 3826 4564 4832 5172 | 1640 1842 3408 6194 6360 6375 6551 |
| 5417 6181 8735 | 7409 9001 9594 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 1116 2802 4618 5947 7434 8944 | 0013 1656 2788 4443 6868 8295 9276 |
| 0020 1240 3117 4738 6018 7508 8994 | 0249 1668 2854 4608 6963 8363 9292 |
| 0033 1317 3533 4793 6053 7650 9021 | 0276 1859 2990 4954 6996 8386 9320 |
| 0082 1383 3576 4894 6108 7704 9401 | 0282 1875 3077 5233 7093 8416 9441 |
| 0142 1781 3621 4996 6351 7759 9428 | 0293 1907 3157 5361 7187 8421 9468 |
| 0170 1929 3710 5107 6705 7778 9637 | 0333 2158 3160 5439 7450 8456 9476 |
| 0221 1972 3917 5210 6735 8038 9739 | 0620 2173 3210 5586 7521 8617 9498 |
| 0343 2118 3956 5267 6781 8088 9878 | 0636 2279 3397 5632 7617 8704 9799 |
| 0393 2274 4081 5284 6919 8120 9939 | 0923 2299 3495 5683 7625 8761 9887 |
| 0507 2412 4165 5301 7020 8149 9947 | 0943 2394 3656 5791 7629 8832 9975 |
| 0587 2493 4168 5488 7175 8162 | 1082 2434 3837 6283 7723 8910 |
| 0673 2519 4251 5566 7260 8214 | 1229 2542 3838 6348 7864 8956 |
| 0968 2550 4279 5569 7302 8295 | 1401 2552 3971 6351 7869 8967 |
| 0990 2595 4346 5765 7396 8333 | 1413 2564 3980 6424 7900 9122 |
| 1023 2787 4370 5884 7405 8514 | 1434 2665 4163 6589 7975 9171 |

# THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:07/01/23

| DAY - THANGAM SERIES Dr No:168 | DAY - VAIRAM SERIES Dr No:27 |
|---|---|
| 1st Prize Rs.100000/- 174446 | 1st Prize Rs.50000/- 469237 |
| 2nd Prize Rs.7000/- 53258 | 2nd Prize Rs.7000/- 22329 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00380 34152 39860 43578 69066 | 18039 22977 41660 50996 51985 |
| 76829 78261 82890 90984 94212 | 56783 70311 75414 90212 95974 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2839 2997 2999 3716 3759 4893 5825 | 2002 2990 4275 4652 4750 5651 8214 |
| 6089 7654 9586 | 8861 9355 9903 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1893 3865 4323 7057 7369 7844 7921 | 0785 1982 2365 2639 5377 5731 6206 |
| 9460 9773 9852 | 6631 9234 9672 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0081 1770 3364 4428 6213 7669 8741 | 0194 2055 3767 4731 5767 7146 8957 |
| 0237 2061 3374 4501 6386 7732 8791 | 0203 2214 3768 4769 5786 7191 8996 |
| 0253 2362 3503 4804 6488 7798 8829 | 0264 2284 3817 4814 5973 7243 9052 |
| 0385 2419 3508 4811 6557 7882 8853 | 0934 2498 3859 4863 6118 7363 9060 |
| 0470 2430 3546 4848 6617 7929 9114 | 1183 2751 3885 4868 6149 7509 9072 |
| 0512 2555 3621 4886 6811 7982 9724 | 1195 2844 4074 4912 6202 7602 9322 |
| 0645 2680 3622 5024 6937 8106 9818 | 1275 3034 4173 4913 6226 7675 9431 |
| 0674 2721 3637 5111 6960 8140 9846 | 1429 3163 4219 4914 6403 7777 9624 |
| 0748 2732 3638 5123 7175 8323 9881 | 1532 3230 4328 5056 6544 7782 9750 |
| 0918 2863 3719 5154 7219 8344 9983 | 1646 3285 4337 5060 6671 7807 9956 |
| 0925 2968 3733 5381 7235 8409 | 1698 3293 4408 5179 6734 7925 |
| 1136 2989 3823 5484 7395 8414 | 1833 3401 4542 5262 6847 8082 |
| 1495 3074 4006 5665 7507 8444 | 1908 3580 4563 5348 7030 8138 |
| 1607 3268 4168 5789 7621 8475 | 1915 3587 4649 5467 7042 8669 |
| 1655 3319 4275 5846 7626 8679 | 1928 3747 4658 5565 7112 8800 |

# NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:07/01/23

| DAY - NALLANERAM SERIES Dr No:168 | DAY - MANI SERIES Dr No:27 |
|---|---|
| 1st Prize Rs.50000/- 635942 | 1st Prize Rs.50000/- 984195 |
| 2nd Prize Rs.7000/- 34509 | 2nd Prize Rs.7000/- 02155 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01688 08774 10521 22670 29968 | 01750 10459 19101 25460 35167 |
| 36826 51526 62563 83851 84309 | 52837 66277 76071 78226 93367 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0575 0902 3370 4652 6217 6711 8143 | 0436 1519 2221 3162 3802 4534 5516 |
| 9040 9702 9971 | 7569 8391 9933 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0071 0617 1696 2025 5204 5374 6570 | 3750 3861 4636 5452 5962 6030 6722 |
| 6782 7366 8075 | 7304 7424 9083 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0110 1690 3260 4540 5783 7158 8983 | 0019 1599 3752 5257 6552 7566 9309 |
| 0186 1743 3288 4585 6088 7214 9124 | 0164 1882 3780 5360 6654 7590 9461 |
| 0305 1875 3301 4748 6125 7364 9185 | 0226 2064 4042 5508 6726 7663 9480 |
| 0370 1969 3413 4749 6186 7404 9306 | 0337 2141 4056 5551 6957 7664 9534 |
| 0406 2089 3659 4819 6207 7551 9412 | 0580 2563 4153 5743 6964 7852 9609 |
| 0518 2126 3697 4869 6360 7639 9479 | 0621 2580 4183 5745 7009 8258 9728 |
| 0587 2406 3858 4902 6657 8133 9749 | 0701 2875 4288 5887 7023 8275 9737 |
| 0789 2414 3859 4917 6718 8249 9774 | 0731 2977 4305 5924 7054 8570 9847 |
| 0831 2701 3909 5158 6739 8284 9914 | 0753 3161 4510 6062 7086 8692 9860 |
| 1052 2735 3946 5245 6813 8387 9915 | 0805 3182 4589 6065 7152 8749 9882 |
| 1132 2956 4058 5362 6840 8448 | 0950 3218 4599 6146 7203 8793 |
| 1304 2980 4106 5504 6903 8454 | 1155 3362 4992 6239 7257 8905 |
| 1486 3026 4314 5541 6967 8665 | 1173 3505 5164 6253 7375 9012 |
| 1540 3066 4428 5653 7039 8784 | 1301 3535 5197 6450 7470 9063 |
| 1615 3173 4502 5776 7083 8786 | 1514 3592 5241 6527 7511 9146 |

# KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:07/01/23

| DAY - KUMARAN SERIES Dr No:168 | DAY - VISHNU SERIES Dr No:168 |
|---|---|
| 1st Prize Rs.50000/- 867933 | 1st Prize Rs.50000/- 946732 |
| 2nd Prize Rs.7000/- 52131 | 2nd Prize Rs.7000/- 63801 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13869 21039 36984 37115 55355 | 02285 05458 19170 28733 56256 |
| 84284 86699 89975 91990 91998 | 58875 71972 80340 82351 87843 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1154 2744 3960 4177 5170 6822 7088 | 0104 0865 1881 2553 2745 4173 4987 |
| 7588 7660 8693 | 5579 8173 8568 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0225 2069 3367 4624 5054 5617 5944 | 1968 3634 3712 3979 4229 5851 5938 |
| 8313 8395 8676 | 8945 9625 9996 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0053 1881 3372 4640 5638 6820 9275 | 0038 0937 2475 3964 5669 7096 8943 |
| 0145 1915 3435 4642 5759 6991 9305 | 0166 1033 2492 4066 5752 7162 9093 |
| 0182 2331 3554 4646 5839 7024 9325 | 0255 1120 2696 4078 5884 7749 9125 |
| 0184 2336 3572 4700 5841 7026 9485 | 0262 1167 2755 4294 6059 7756 9295 |
| 0229 2415 3573 4757 5859 7239 9509 | 0304 1212 2800 4409 6079 8061 9315 |
| 0416 2437 3839 4937 6116 7252 9722 | 0386 1242 2835 4483 6109 8094 9411 |
| 0798 2496 3905 4966 6244 7400 9737 | 0390 1439 3007 4696 6131 8166 9707 |
| 0857 2561 3922 5110 6317 7618 9819 | 0463 1440 3129 4896 6138 8208 9834 |
| 0902 2598 4034 5227 6322 7686 9895 | 0480 1555 3148 5129 6153 8216 9913 |
| 0951 2803 4086 5241 6436 8155 9990 | 0581 1767 3281 5175 6298 8374 9954 |
| 1101 2824 4123 5374 6539 8705 | 0815 1774 3412 5422 6573 8435 |
| 1156 2880 4213 5440 6540 8820 | 0866 1900 3441 5454 6702 8506 |
| 1169 3148 4228 5459 6617 8985 | 0889 2193 3797 5511 6760 8797 |
| 1244 3165 4435 5548 6793 9100 | 0901 2334 3906 5629 6796 8886 |
| 1692 3201 4493 5589 6802 9221 | 0918 2407 3953 5634 7017 8898 |

# SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:07/01/23

| SWARNALAXMI SERIES Dr No:168 | DAY - LION SERIES Dr No:27 |
|---|---|
| 1st Prize Rs.50000/- 262820 | 1st Prize Rs.50000/- 126754 |
| 2nd Prize Rs.7000/- 73812 | 2nd Prize Rs.7000/- 61185 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16329 27124 38129 38216 49231 | 15572 26305 37340 48467 59742 |
| 51418 62313 73529 84719 95102 | 61858 72830 83400 94146 94777 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1259 1322 4498 4502 5478 6324 6895 | 0259 1345 1808 2910 3787 8119 8347 |
| 7260 7818 8909 | 8881 8920 9304 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0867 0936 1844 2026 5390 6063 6103 | 1142 1641 1944 2235 4659 5640 6902 |
| 7419 9511 9750 | 7793 8116 9203 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 1498 2752 4235 6046 7834 9177 | 0058 1806 3024 4046 6497 7732 9295 |
| 0062 1604 2843 4322 6145 7861 9193 | 0132 1964 3042 4123 6708 7794 9341 |
| 0284 1660 3145 4431 6292 8008 9222 | 0208 1998 3048 4196 6775 7827 9362 |
| 0335 1724 3161 4463 6422 8033 9329 | 0240 2038 3285 4485 6794 7834 9439 |
| 0347 1853 3209 4625 6460 8091 9479 | 0486 2068 3318 4664 6844 7875 9522 |
| 0547 1944 3491 4688 6476 8292 9534 | 0655 2143 3387 4749 6944 7946 9677 |
| 0896 2060 3508 4692 6553 8308 9550 | 0670 2272 3402 4901 6975 8235 9772 |
| 0899 2195 3670 4737 6605 8427 9763 | 0694 2428 3571 4903 7017 8315 9889 |
| 0963 2218 3695 4961 6620 8489 9944 | 0714 2457 3622 4916 7402 8351 9906 |
| 1139 2335 3753 4973 6788 8611 9982 | 0800 2477 3672 4977 7405 8391 9995 |
| 1245 2358 3800 5261 6917 8713 | 1017 2484 3759 5042 7495 8452 |
| 1279 2424 3815 5454 7403 8717 | 1135 2530 3767 5473 7500 8512 |
| 1348 2500 3823 5819 7437 8740 | 1219 2670 3803 5867 7509 8739 |
| 1357 2505 4027 5860 7528 8993 | 1564 2690 3944 6447 7511 9002 |
| 1367 2706 4136 5992 7609 9033 | 1565 3002 3948 6463 7585 9086 |

# ఇంకా కుంగిపోతున్న జోషిమఠ్!

## 600 కుటుంబాల్ని తరలిస్తున్న చాపర్లు



**డెహ్రాడూన్, జనవరి 7:** ఉత్తరాఖండ్‌లో హిమాలయ పర్వత సానువుల్లో ఉన్న జోషిమఠ్ ప్రాంతం కుంగిపోతోంది. భూమిలో చోటు చేసుకుంటున్న ఆకస్మిక పరిణామాలతో జోషిమఠ్ కొన్ని రోజులుగా కుంగుతోంది. దీంతో అక్కడి ఇళ్లు బీటలు వారుతున్నాయి. ఇవి మరింత కుంగిపోయి ఇళ్లు కూరుకుపోయి జనం మృత్యువాత పడే ప్రమాదం పొంచి ఉంది. దీంతో ఉత్తరాఖండ్ ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. సిఎం పుష్కర్ థామీ శనివారం మరోసారి జోషిమఠ్‌లో తీసుకోవాల్సిన చర్యల్ని సమీక్షించారు. జోషిమఠ్‌లో ఇళ్లు కుంగిపోతున్న వ్యవహారం జాతీయస్థాయిలో కలకలం రేపుతున్న నేపథ్యంలో కేంద్రం కూడా అక్కడికి భూగర్భ పరిశోధన చేసేందుకు శాస్త్రవేత్తల్ని పంపింది. అలాగే జోషిమఠ్‌లో ఎలాంటి పరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు వీలుగా ప్రభుత్వం చాపర్లను రెడీ చేసింది. 600 కుటుంబాల్ని అక్కడి నుంచి తరలించాలని సిఎం పుష్కర్ థామీ ఆదేశించారు. మిగిలిన కుటుంబాలనుకూడా అక్కడి నుంచి తరలించేందుకు చాపర్లు ఎదురుచూస్తున్నాయి. జోషిమఠ్‌లో శుక్రవారం ఓ పురాతన దేవాలయం కూలిపోయింది. అలాగే పలు ఇళ్లు కూడా బీటలు వారాయి. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రభుత్వం తమను వెంటనే అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో 600 కుటుంబాలను వెంటనే తరలించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. మరోవైపు కేంద్రం పంపిన శాస్త్రవేత్తల బృందం అక్కడ భూగర్భ పరిస్థితులపై అధ్యయనం ప్రారంభించింది.

## 25 దేశాల్లో ఒమిక్రాన్

# ఎక్స్‌బిబి వేరియంట్: డబ్ల్యూహెచ్‌ఓ

**న్యూఢిల్లీ, జనవరి 7:** కరోనా ఒమిక్రాన్ సబ్ వేరియంట్ ఎక్స్‌బిబి.1.5కేసులు పెరుగుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. ఈ వేరియంట్ ఇప్పటికే 25 దేశాలకుపైగా విస్తరించిందని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా పరిస్థితిని తాము నిశితంగా పరిశీలిస్తున్నామని, దీన్ని ముప్పు గురించి తెలుసుకొని పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పింది. ఎక్స్‌బిబి.1.5 వేరియంట్ ప్రపంచానికి కొత్త ముప్పుగా పరిణమించింది. అత్యంత ప్రమాదకరమైన ఈ వేరియంట్ శరవేగంగా విస్తరిస్తోంది. అమెరికాలో గత యేడాది డిసెంబర్‌లో ఈ వేరియంట్ వల్లే అత్యధిక కేసులు వెలుగుచూశాయి. ఇప్పుడు ప్రపంచంలోని ఇతర దేశాల్లోనూ ఈ కేసులు నమోదవుతున్నాయి. మరోవైపు భారత్‌లో మాత్రం కరోనా వేరియంట్ల ప్రభావం కనిపించడం లేదు. గత 24 గంటల్లో కొత్తగా 24 కేసులు మాత్రమే నమోదయ్యాయి.

# గంజాయి అమ్మకాలు

≫ర్భంగా కిందపడిపోయాడు. చికిత్స చేయించుకుంటూ చనిపోయాడు. అప్పుడే సంబంధిత పాఠశాల అధ్యాపకుల బృందం ఉన్నతాధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే మరికొంత మంది విద్యార్థులు కూడా దారితప్పారు. వీరిలో కొందరు ఖాళీ సమయంలో కొందరితో సన్నిహితం ఏర్పరుచుకున్నారు. వారిని చెడువ్యసనాలవైపు తీసుకునివెళ్లారు. పైగా పట్టణంలో గంజాయి విక్రయించేవారు వీరిద్వారా తోటి విద్యార్థులకు అలవాటు చేయడం, బయట వ్యక్తులకు సరఫరా చేస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. విద్యార్థులు క్లాసులు ఎగ్గొట్టి సిగిరెట్లు, పాన్‌పరాక్, గంజాయితో పాటు సైకిళ్ల పంచర్‌కు వినియోగించే సొల్యూషన్ ట్యూబ్, శానిటైజర్లు, వైట్నర్లు కూడా వినియోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అదేవిధంగా పార్కు వీధి, స్కూల్ ప్రాంగణాల్లో సాయంత్రం వేళ పిల్లలు ఈవిటీజింగ్‌కు కూడా పాల్పడుతున్నారు. అల్లరచిల్లరగా వ్యవహరించే వారు కొందరు విద్యార్థులను వ్యసనాల వైపు మళ్లిస్తున్నారు. శనివారం పోలీసులు బృందం పాఠశాల ఆవరణకు వెళ్లింది.ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, ఉపాధ్యాయులతో చర్చించారు. ఇటీవల ఓ విద్యార్థి తరగతి గదిలో కళ్లు తిరిగి పడిపోగా ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకుని వెళ్తే మద్యం సేవించినట్లు డాక్టర్లు ధృవీకరించడంతో ఉపాధ్యాయులు అవాక్కుపోయారు. ఎవరైనా విద్యార్థులను ఉపాధ్యాయులు మందలిస్తే వారిపైకి దండయాత్రకి వస్తుండడంతో ఉపాధ్యాయులు కూడా పట్టించుకోవడం లేదు. ఈ విషయంపై హెచ్‌ఎం మాట్లాడుతూ కొందరు విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడింది వాస్తవమేనన్నారు. గంజాయి సేవిస్తున్నట్లు తమ దృష్టికి రాలేదని,పాన్‌పరాక్,సిగిరెట్లు వినియోగిస్తున్నట్లు తెలిసి ఆ విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. తల్లిదండ్రులను కూడా పిలిపించి వారికి వివరించామన్నారు. దీనిపై ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థులను మందలిస్తే ఎదురుతిరగడం లేదా కేసులు పెడతామని బెదిరిస్తున్నారని తాము ఏమి చేయలేమని వాపోయారు. గంజాయి విక్రయాలు కందుకూరులో ఇటీవల జోరుగా సాగుతున్నాయి.రెండు నెలల క్రితం పోలీసులు పలుకూరు రోడ్డు వద్ద పెద్దఎత్తున పట్టుకోవడం జరిగింది.ఆ సందర్భంలో 20మందిని గుర్తించామని పోలీసులు ప్రకటించారు.ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదు.ఇదే అదునుగా చిన్నపిల్లలకు కూడా గంజాయిని విక్రయించి వారిని ఆ వ్యసనానికి బానిసలు చేయడం కందుకూరులో కలకలం రేపింది.

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు శుభ యోగం. రోజంతా ఉత్సాహంగా గడుస్తుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** సామాన్యంగా ఉంటుంది. ముఖ్యమైన నిర్ణయాలు అమలు.

**మిథునం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** శుభ వార్తలు వింటారు. శత్రువులు మిత్రులవుతారు.

**సింహం:** క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కన్య:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. వాక్చాతుర్యంలో ముఖ్యమైన పనులు పూర్తి.

**తుల:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృశ్చికం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి. గృహ ప్రాప్తి.

**మకరం:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**కుంభం:** స్త్రీలకు సమస్యలుంటాయి. అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు.

**మీనం:** చిరు వ్యాపారులకు సామాన్యం. కుటుంబంలో స్వల్ప మనస్పర్థలుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 66.81 కోట్లు
మరణాలు-67.10 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 212
మరణాలు - 2

**తెలంగాణలో**

తాజా కేసులు- 3
మృతులు -0

08-01Pg3exHMNWJQE:Layout 1 1/8/23 12:56 AM Page 1





# వైభవంగా స్వామి అమ్మవార్లకు ఎదుర్కోలు

## శాస్త్రోక్తంగా ప్రణయ కలహోత్సవం

**తిరుమల,జనవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి ఆరవరోజు ప్రణయ కలహోత్సవం నిర్వహించడం ఆనవాయితీలో భాగంగా శనివారంసాయంత్రం వేడుకగా జరిగింది. సాయంత్రం 4 గంటలకు శ్రీమలయప్ప స్వామివారు పల్లకి ఎక్కి మమాప్రదక్షిణ మార్గంలో స్వామి పుష్కరిణి వద్దకు వచ్చారు. ఇందులో అమ్మవార్లు చెరొక పల్లకిపై అప్రదక్షిణంగా స్వామివారికి ఎదురుగా వచ్చి నిలబడి పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరపున జియ్యంగార్లు పూల దండలతో స్వామివారిని మూడుసార్లు తాడించారు. స్వామివారు బెదిరినట్లుగా నటించి తానేమీ తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడతారు.అనంతరం అమ్మవార్లుశాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూర హారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో పెద్దజీయంగారు, చిన్న జీయంగారు. ఆలయ డిప్యూటీ ఇఓ, విజిఓ బాలిరెడ్డి పాల్గొన్నారు.

# అందరికీ శుభాలు కలగాలి

## శ్రీవారి దర్శనంలో మాజీ సిజెఐ జస్టిస్ రమణ



**తిరుమల,జనవరి 7ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర ్వామి ఆశీస్సులతో నూతన సంవత్సరంలో తెలుగుప్రజలందరికీ శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్ధించినట్లు సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ తెలిపారు. దైవనామస్మరణతోనే అందరికీ మంచి జరుగుతుందని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని అన్నారు. వైకంఠద్వార దర్శనం కోసం జస్టిస్ ఎన్‌వి రమణ దంపతులు శనివారం ఉదయం తిరుమల ఆలయం వద్దకు విచ్చేశారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్ నుంచి మహద్వారం వద్దకు చేరుకోగానే టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు,అర్చకులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన జస్టిస్ రమణ దంపతులు ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం వైకుంఠద్వారంలో దర్శనం చేసుకుని ఆధ్యాత్మికానుభూతి వ్యక్తం చేశారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలను అందజేశారు.

# గదుల్లో అత్యాధునిక సౌకర్యాలు !

## - అద్దె పెంపుపై టిటిడి సమర్ధింపు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తులు బసచేసే కొన్ని విశ్రాంతి భవనాల్లోని గదులను ఆధునకరించడం, అత్యాధునికంగా మెరుగైన సౌకర్యాలు కల్పించడం...గదుల్లో గీజర్లు ...వేడినీటి సదుపాయం,ఏసి, చెక్కతో తయారుచేసిన మంచాలు, నాణ్యమైన




పరుపులు వంటివి అదనంగా ఏర్పాటుచేయడంతోనే గదులఅద్దెను పెంచడం జరిగిందని టిటిడి వివరణ ఇచ్చింది. అంతేగాక ఈ అదనపు సౌకర్యాలు కల్పించడంతోనే భక్తులు కూడా సంతోషంగా అద్దె చెల్లించేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారని టిటిడి వర్గాల వెల్లడి. పాత గదులను అలాగే ఆధునీకరిస్తే సదుపాయాలు లేకపోవడం భక్తులు అసహనం వ్యక్తం చేసేవారని, అలాంటి అసౌకర్యాలు లేకుండా గదులను పూర్తిస్థాయిలో ఆధునీకరించి అద్దె పెంచడం జరిగిందని టిటిడి వాదన. ఈ నేపధ్యంలో సామాన్యభక్తులు బసచేసే కాటేజీల గదులు 50రూపాయలు, 100 రూపాయల గదులు ఆధునీకరించినా అద్దె పెంచలేదని వెల్లడించింది. అనవసరంగా విమర్శలు చేయడం కాదని, భక్తుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని టిటిడి ముందుకు వెళుతుందన్నారు. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం 6వేల వరకు గదులు అందుబాటులో ఉన్నాయని, వీటన్నిటినీ 90శాతం గదులు 119కోట్ల రూపాయల వ్యయంతో ఆధునీకరించి, అత్యాధునిక సౌకర్యాలు కల్పించడం జరిగింది. గదులు ఆధునీకరణకు సంబంధించి అతిధిగృహాలు, విశ్రాంతి గృహాల్లోనే కొన్నిటి ధరలు పెంచాల్సిన అవసరం వచ్చిందనేది టిటిడి వర్గాల వాదన . అందుకోసమే తిరుమలలోని నారాయణగిరి విశ్రాంతి భవనాలు 1,2,3లోని అద్దె గదులను కూడాఆధునీకరించి, నారాయణగిరి విశ్రాంతి భవనాలు (ఎన్‌జిజిహెచ్)గదుల అద్దె 150 రూపాయలు నుంచి జిఎస్టీతో కలిపి 1,700 రూపాయలు, నారాయణగిరి విశ్రాంతి భవనం -4లో 750 రూపాయలు అద్దె ఉన్న ఒక్కోగది 1,700 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. ఇందులోనే కార్నర్ సూట్ గదులు 2,200 రూపాయలు అద్దెగా నిర్ణయించడం జరిగిందన్నారు. కొంత ప్రత్యేకత ఉన్న , ఐఎఎస్, ఐపిఎస్ అధికారులుతో బాటు ప్రముఖులుబసచేసే స్పెషల్ టైప్ కాటేజీలో గదుల అద్దెలను కూడా 750 రూపాయల నుంచి 2,200రూపాయలకు టిటిడి అద్దె పెంపు నిర్ణయం తీసుకుంది. వీటిల్లో వసతులకు అనుగుణంగానే గదులఅద్దె నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. దాదాపు 30 సంవత్సరాల క్రిందట అప్పటి వసతులకు అనుగుణంగా గదుల అద్దెను టిటిడి నిర్ణయించిందని, అప్పటి నుంచి అదే అద్దెను వసూలు చేస్తున్నామని పేర్కొన్నారు. భక్తుల అభిప్రాయం, వారి సూచనల మేరకు అన్ని ఆధునిక సౌకర్యాలు కల్పించడంతోనే అద్దె పెంపు జరిగిందని టిటిడి వివరణ ఇచ్చింది. ఈ అంశంపై శనివారం ఉదయం తిరుపతిలో టిటిడి పాలకమండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్ కూడా మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించి వివరణ ఇచ్చారు. భక్తుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని, ఎస్టేట్‌కమిటీ సూచనలతో గదుల వసతి ఆధునీకరణ, అద్దె పెంపు జరిగిందన్నారు. నందకం, కౌస్తుభం, పాంచజన్యం, వకుళమాత విశ్రాంతి గృహాలన్నీ సాధారణ గదుగా ఉన్నవాటిని ఆధునిక వసతులు కల్పించడం జరిగిందన్నారు.

# తిరుపతి గంగమ్మకు అద్భుతమైన రాతి ఆలయం

## దేవాదాయశాఖ స్థపతి: పరమేశ్వరప్ప



అర్ధనారీశ్వరాలయాన్ని పరిశీలిస్తున్న స్థపతి పరమేశ్వరప్ప, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, జనవరి 7 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని పురాతన ఆలయాలకు మహర్ధశ కల్పించుటకుప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్రదేవాదాయశాఖ స్థపతి పరమేశ్వరప్ప తెలిపారు. శనివారం ఆయన శ్రీకాళహస్తిలోనిపలు ఆలయాలను పరిశీలిలించారు. ఇక్కడి శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారులకు పలుసూచనలు చేసారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తిరుపతిజిల్లాలోని తిరుపతి,శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాల్లో చాలా పురాతనమైన ఆలయాలు,మండపాలు ఉన్నాయని వాటి స్థితి గతులను పరిశీలించి పున: నిర్మాణానికి ప్రతిపాదన అంచనాలు తయారు చేస్తున్నట్లు వివరించారు. ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ తిరుపతిలోని గంగమ్మ ఆలయ నిర్మాణానికి సంబంధించి వివరిస్తూ అతి పురాతనమైన గంగమ్మ గుడికి రోజూ వేలాది మంది భక్తులు వస్తున్నట్లు రికార్డులున్నాయన్నారు. ఈ ఆలయాన్ని భక్తుల మనోభావాలకు అనుగుణంగా రాతి కట్టడంతో సర్వాంగ సుందరంగా ఆలయాన్ని నిర్మించుటకు నిర్ణయించి ప్రతిపాదన అంచనాలు రూపొందిస్తున్నట్లు వివరించారు. రాబోవు తరాలకు ఈ ఆలయ ప్రాశస్త్యం తెలిసే విధంగా నిర్మాణాలను చేపట్టనున్నట్లు పరమేశ్వరప్ప వివరించారు.

**అనుబంధ ఆలయాలకు మహర్ధశ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న పలు ఆలయాలకు సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు జీర్ణోద్ధారణకు కోరారని వాటిని పరిశీలించుటకు తాము వచ్చామని పరమేశ్వరప్ప వివరించారు. తాను శ్రీకాళహస్తికి సమీపంలో స్వర్ణముఃఖ తీరాన వెలసిన అర్ధనారీశ్వరాలయాన్ని పరిశీలించామని ఇక్కడి ఆలయంలో మూలవిరాట్టు శివలింగం రెండు రంగుల్లో ఉందని అంతేకాకుండా ఇక్కడ ఆలయానికి సుమారు 13 ఎకరాల స్థలాన్ని శాసనసభ్యుడు సేకరించారని తనకు సమాచారం ఇచ్చారని ఇక్కడ ఆలయంతో పాటు పరిసరాలను ఆధ్మాత్మికత వెల్లి విరిసేటట్లు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు.

**ఏడుగంగమ్మల ఆలయానికి మంచిరోజులు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయాలకు మహర్ధశ వచ్చిందని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీసివాసులు మాట్లాడుతూ పట్టణంలోని పలుపురాతన ఆలయాలకు మహర్ధశ కల్పించుటకు రాష్ట్ర దేవాదాయశాఖ స్థపతిని పరిశీలించుటకు ఆహ్వానించినట్లు వివరించారు. శనివారం ఆయన ఏడుగంగమ్మల ఆలయాన్ని పరిశీలించారని ఇక్కడ ఆలయం అభివృద్ధి చేయాలంటే పక్కనే ఉన్న స్థలాన్ని సేకరించాలని సూచించినట్లు తెలిపారు.ఈ మేరకు తాను గృహయజమానులతో చర్చిస్తానని వివరించారు. కాగా ప్రసన్న వరదరాజస్వామి ఆలయంను పరిశీలించారు. అయితే ఇక్కడి ఆలయానికివాడి ఉన్న రాతి వయస్సు మీరి శిధిలమైందని అయితే ఇక్కడ ఆలయ పునర్నిర్మాణానికి కొత్త రాయి వాడాలనే తమ అభిప్రాయంతో స్థపతి ఏకీభవించారని తెలిపారు.అర్ధనారీశ్వరాలయం అభివృద్ధిలో భాగంగా అక్కడ చక్కగా గ్రీనరితోపాటు ఏక కాలంలో సుమారు 200మంది భక్తులు స్వామి వారి అభిషేకంలోపాల్గొనేటట్లు ఏర్పాట్లు చేసామన్నారు.నూతన డిజైన్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు.ఈ పరిశీలనకార్యక్రమాల్లో పరమేశ్వరప్పతో పాటు డిఇఇలు శ్రీనివాసులురెడ్డి, మురళీధర్‌రెడ్డి, ఏఇఇలు వేణుగోపాల్, పవన్, స్థపతి కుమార్, వర్క్ఇన్స్పెక్టర్ సూర్యప్రసాద్ పాల్గొన్నారు.

# కాసులు కురిపిస్తున్న కారడవి

# అరణ్యమే మా రాజ్యం అంటున్న స్మగ్లర్లు

**కడప, జనవరి 06, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ దేశాల్లో అరుదైన ఎర్రచందనం సంపద రాయలసీమ సొంతం. గత నలభై యేండ్లుగా ఈ సందపై స్మగ్లర్ల కన్ను పడింది. కాకులు దూరని కారడవిగా పేరుగాంచిన శేషాచలం, లంకమల్ల, పెంచల నరసింహస్వామి అభయారణ్యాలు. ఎటు చూసిన భారి వృక్షాలు జలజల పారే సెలయేర్లు ప్రకృతికి అహ్లాదకంగా ఉంటుంది ఈ ప్రాంతం. పర్యాటకుల చూపులకు ఆకట్టుకునే ప్రాంతం అటవీ ప్రాంతాల్లో ఉండే శివాలయాల్లో భక్తుల కోలాహలంతో ఓం నమ:శివయా నామస్మరణతో మారు మ్రోగే ప్రాంతాలు. నేడు కారడవి కాస్త కాసులు కురిపించే అడవులుగా మారిపోయాయి. ఈ ప్రాంతాల్లో ఎర్రచందనం అక్రమ రావాణ నిత్యం ఏదో ఒక ప్రాంతంలో కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం, అధికారులు ఎంత కట్టుదిట్టం చేసిన ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకున్న అక్రమ రవాణ ఏమాత్రం అగలేదని చెప్పవచ్చు. చిత్తూరు, తిరుపతి, అన న్నమయ్య, కడప, జిల్లాలతో పాటు నెల్లూరు, నంద్యాల జిల్లాల్లో ఎంతో విలువైన ఎర్రచందనం వృక్షాలు ఎక్కువగా ఉంటాయి. ఈ ఎర్రచందనంకు ప్రపంచ దేశాల్లో ఎక్కువ డిమాండ్ ఉంది. దీంతో ఎర్రచందనం స్మగ్లర్లు అడవులను అడ్డాగా చేసుకొని చెట్లలను అడ్డంగా నరికేసి అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. అటవీ ప్రాంతం సమీపంలోని గ్రామాల నుంచి కూలీలను తరలించి చెట్లను నరికి రవాణ చేస్తుండేవారు. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్, అటవీ అధికారులు, పోలీసులు, విపరీతంగా దాడులు చేయడంతో ఇక్కడ కూలీల సంఖ్య భారీగా తగ్గింది. అరణ్యమే మా రాజ్యం అంటూ రెచ్చిపోయిన స్మగ్లర్లు తమిళనాడు రాష్ట్రం నుండి కూలీలను రంగంలోకి దింపారు. వీరికి పగలు,రేయి తేడా ఉండదు ప్రాణభయం అసలే ఉండదు కష్టపడడం సంపాదించుకోవడమే వీరి ధ్యేయం వీరు పని మొదలు పెట్టారంటే ఎదురు ఎవరు వచ్చిన తీవ్రమైన దాడులకు కూడా వెనకాడరు. గతంలో శేషాచలం అటవీ ప్రాంతంలో అటవీ అధికారులపై దాడులు చేసిన చంపిన ఘటనలు జరిగాయి. ఇటీవలే లంకమల్ల , శేషాచలం, రాజంపేట ఫారెస్టు డివిజన్ పరిధిలో ఫారెస్టు అధికారులపై రాళ్ళ దాడులు చేసిన సంఘటనలు కోకొళ్ళలుగా చెప్పవచ్చు. కూలీలను తమిళనాడుకు తరలించకుండా ప్రభుత్వం గట్టి చర ్యలు చేపట్టిన ఏదో ఒక రూపంలో స్మగ్లర్లు వారిని తరలించుకొని వస్తున్నారు. వచ్చిన వారిని అటవీ ప్రాంతం దగ్గర్లో ఉన్న గ్రామంలోని స్మగ్లర్లకు అనుకూలంగా ఉంటే అటవీ ప్రాంతానికి తరలిస్తున్నారు. వీరికి స్మగ్లర్లు భారిగానే ముడుపులు ముట్టజెప్పుతున్నారు. కూలీలకు కావాల్సిన అన్ని సరుకులను సమకూరుస్తూ ఎప్పటికప్పుడు అధికారుల సమాచారాన్ని వీరు చేరవేస్తారు. దీంతో ఎర్రచందనం అక్రమ రవాణా మూడు దుంగలు అరు లారీలుగా వర్ధిల్లుతుంది. ఇప్పటి వరకు వందల మంది కూలీలను అరెస్టు చేసి జైలుకు పంపినా తగ్గేదేలేదు అంటు తమిళనాడు నుంచి కూలీలు భారీ సంఖ్యలో వస్తూనే ఉన్నారు. ప్రతి కూలీకి యాభై నుండి లక్ష వరకు ఇంటి వద్దనే స మ్గగ్లర్లు ఇచ్చి వారిని అక్కడి నుండి తీసుకొస్తారని సమాచారం. వీరు రాత్రి సమయంలో ఎర్రచందనం వృక్షాలను అడ్డంగా నరికేసి తెల్లవారు జామున అడవి నుండి క్రిందికి తరలిస్తున్నట్లు తెలుస్తుంది. కడప జిల్లాలో అడవి విస్తీర్ణం 2.98, 078,27 హెక్టార్లు, అన్నమయ్య జిల్లాలో 2.57,527,60 హెక్టార్లలో అటవీ విస్తరణ కలిగి ఉంది. జిల్లాల పునర్వ్భజన ముందు ఐదు లక్షల తొమ్మిది వేల నూట ఆరు హెక్టార్లు ఉండేది. సుమారు 60 శాతంలో ఎర్రచందనం వృక్షాలు కలిగి ఉండేవి. నేడు అటవీ ప్రాంతం ఎక్కడ చూసిన అడ్డంగా నరికిన మొండి మొద్దులు దర్శనం ఇస్తున్నాయి. కారడవి కాస్త పలచబడి పోయింది. ఇటీవలే కొత్తగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో అక్రమ రవాణాపై పోలీసు అధికారులు అటవీ అధికారులు గట్టిచర్యలే చేపట్టారు. 2021లో 37 కేసులు, 2022లో 22 కేసులు 130 మంది ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగింది. పిడీ యాక్టు కింద నాలుగు కేసులు నమోదు చేశారు. అక్రమ రవాణ చేస్తున్న 48 గ్రామాలను గుర్తించారు. 16 మంది ఎర్రచందనం స్మగ్లర్లు, 356 మంది కూలీలను గుర్తించి అన్నమయ్య పోలీసులు కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. అక్రమ రవాణాపై అన్నమయ్య, కడప జిల్లాల ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, కెకెఎన్ అన్బురాజన్ ఉక్కు పాదం మోపుతున్నారు. డిసెంబర్ నెలలో కడప జిల్లాలోని సిద్దవటం, అన్నమయ్య జిల్లాలోని రాజంపేట డివిజన్ పరిధిలో మదనపల్లె డివిజన్ రేంజిలో ఎర్రచందనం అక్రమ చేస్తున్న వారిపై అధికారులు ప్రణాలకు తెగించి తమిళనాడుకు చెందిన కూలీలను పట్టుకోవడం జరిగింది.

ఒక సందర్భంలో కూలీలు అధికారులపై రాళ్ళు, గొడ్డళ్ళతో తెగబడ్డారు. ఎర్రచందనం అక్రమ సంపద ద్వారా కొంత మంది బడా వ్యాపారస్తులుగా, ప్రజాప్రతినిధిలుగా, భూస్వాములుగా మారిపోయారు.

కోట్లాది రూపాయలను ఎర్రచందనం అక్రమ రవాణా ద్వారా సంపాదించారు. పట్టుబడేది కొంత అయితే హద్దులు దాటిపోయేది ఎక్కువగా ఉంది. ఎన్ని చర్యలు తీసుకున్న ఎర్రచందనం అక్రమ రవాణా ఆగలేదని చెప్పవచ్చు. అక్రమ రవాణా ఆగేదెప్పుడు తిరిగి కారడవి అయ్యేదెప్పుడో వేచి చూడాల్సిందే.



### ఎక్కడ ఎర్రచందనం ఉంటే అక్కడే మా అడ్డా

### కేసులకు, పిడీ యాక్టులకు బయపడని వైనం

# కోల్డ్ స్టోరేజ్, డార్క్ రూమ్ లీడర్లా ఉత్తరాంధ్రపై చర్చించేది?

### చర్చా వేదికలో పాల్గొన్న వారంతా చంద్రబాబు పల్లకి మోసేవారే!

### - విశాఖ రాజధాని కావాలని ఎందుకు చర్చించలేదు?

### - మంత్రి అమర్నాథ్ ఘాటైన విమర్శలు



**విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త:** కోల్ట్ స్టోరేజ్ నాయకులు, డార్క్ రూమ్ లీడర్స్, చంద్రబాబును ఎంత వేగంగా ముఖ్యమంత్రిని చేయాలన్న తపనతో ఉన్న నేతలంతా కలిసి ఉత్తరాంధ్ర చర్చా వేదిక సమావేశం నిర్వహించడం హాస్యాస్పదంగా, విడ్డూరంగా ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యానించారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ చర్చా వేదికలో ఉత్తరా ంధ్రకు సంబంధం లేని నేతలు, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడితో కలిసి పోటీ చేయాలనుకునేవారే ఎక్కుగా ఉన్నారని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసమే వీరు నిజంగా చర్చించి ఉంటే విశాఖ కేంద్రంగా పరిపాలన రాజధాని కావాలని ఎందుకు కోరలేదని ఆయన ప్రశ్నించారు. దీన్ని బట్టి ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలను ఈ వేదికపై ఉన్న నాయకులు ఎవరికీ పట్టనట్లు కనిపిస్తోందని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. సభకు అధ్యక్షత వహించిన కొణతాల రామకృష్ణ, అయ్యన్నపాత్రుడు, నాదెండ్ల మనోహర్, రుద్రరాజు, చంద్రబాబు పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు రామకృష్ణ ఉత్తరాంధ్రపై ప్రేమ కురిపిస్తూ మాట్లాడిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. ఉత్తరాంధ్రలో మనుగడ కోల్పోతున్నామని భావిస్తున్న ఈ నాయకులంతా ఈ చర్చా వేదికలో మళ్లీ జనంలోకి వెళ్లి చంద్రబాబుని అధికారంలోకి తీసుకువచ్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి అమర్నాథ్ ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలోని కొంతమంది నాయకులు తెలుగుదేశం పార్టీ కండువా వేసుకోకపోయినా ఎన్నికల్లో చంద్రబాబు నాయుడికి పరోక్షంగా సహకరించాలని అమర్నాథ్ అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కొణతల రామకృష్ణ తన అభిప్రాయాన్ని ఎప్పుడు బహిర్గతం చేయరని, అయ్యన ్న పాత్రుడు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అయ్యన్నపాత్రుడు భావోద్వేగానికి గురి అయినట్టుగా కూడా కొన్ని ఛానళ్ల చూపిస్తున్నాయని, ఇది మరీ విడ్డూరంగా ఉందని మంత్రి అమర్‌నాథ్ అన్నారు. 45 వేల కోట్ల రూపాయల ప్రైవేటు భూమిని ప్రభుత్వం కబ్జా చేసిందని అయ్యన్నపాత్రుడు చెప్పిన దాంట్లో ఏ మాత్రం నిజం లేదని ఆయన అన్నారు. ఏ ప్రైవేటు వ్యక్తి అయినా వచ్చి తమ భూమి కబ్జాకు గురైందని ఫిర్యాదు ఇచ్చారా? అని అమర్‌నాథ్ ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో భూ దోపిడి ఎంత పెద్దఎత్తున జరిగిందో. ఆ పార్టీకి చెందిన పేపర్లే రాశాయని, హుద్ హుద్ తుఫాన్‌లో రికార్డులు తడిసిపోయాయని, పుస్తకాలు పోయాయని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జనాన్ని నమ్మించి మోసం చేయలేదా? అని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్యాక్రాంతమైన 450 ఎకరాల భూమిని కాపాడామని, 4వేల కోట్ల రూపాయల విలువైన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. 1983 నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన అయ్యన్న పాత్రుడు ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఏం చేశాడో చెప్పాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పాటు పనిచేసిన చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రకు చేసిన మేలు ఏంటన్నది చెప్పాలని అమర్‌నాథ్ కోరారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశాఖలో హెల్త్ సిటీ, బిఆర్‌టిఎస్ రోడ్డు, ఐటి సెజ్ ఏర్పాటు చేశారని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అనేక కార్యక్రమాలు చేశారని, ప్రతిపార్లమెంట్ నియోజకవర్గానికి ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని నిర్ణయించి అందుకు చర్యలు తీసుకుంటున్నారని అమర్‌నాథ్ వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఏ నాయకుడైనా ఇటువంటి ఆలోచన చేశాడా? అని అమర్‌నాథ్ ప్రశ్నించారు. విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ తవ్వకాలు వద్దంటూ గిరిజనులు నినదించినా, దానిని ఏ మాత్రం పట్టించుకోకుండా బాక్సైట్ తవ్వకాలకు చంద్రబాబు నాయుడు జీఓ జారీ చేయలేదా? అని అమర్‌నాథ్ ప్రశ్నించారు. బాక్సైట్ తవ్వకాలను వ్యతిరేకించిన జగన్మోహన్ రెడ్డి ఏజెన్సీకి వెళ్లి తను ముఖ్యమంత్రి అయిన తర్వాత బాక్సైట్ తవ్వకాలను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట నిలబెట్టుకున్నారని అమర్‌నాథ్ చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం, 350 కోట్ల రూపాయలను మంజూరు చేస్తే, చంద్రబాబు నాయుడు ఆ డబ్బంతా తీసుకువెళ్లి అమరావతిలో తాత్కాలిక భవనాలకు, ఫర్నిచర్‌కు ఖర్చు చేశాడని, మళ్లీ నిధులు కావాలని చంద్రబాబు నాయుడు కేంద్రాన్ని కోరితే, ఇచ్చిన నిధులు ఏ విధంగా ఖర్చు చేశారో తెలియజేస్తూ యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరడంతో, చంద్రబాబు నాయుడు ముఖం చాటేశారని అమర్‌నాథ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు చేసింది ఏమీ లేకపోగా ప్రత్యేక హోదాను కేంద్రానికి తాకట్టు పెట్టలేదా అని ఆయన ప్రశ్నించారు. ప్రపంచ పటంలో విశాఖ నగరాన్ని ప్రముఖంగా నిలబెట్టాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నం చేస్తుంటే అభివృద్ధిపై ఏమాత్రం అభిమానం లేని వారు చర్చా వేదికల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. ఉత్తరాంధ్రపై ఏ మాత్రం అభిమానం ఉన్నా వీళ్ల విశాఖ రాజధానిపై తీర్మానం చేసి ఉండేవారని, సీ క్రెట్ ఎజెండాతో వచ్చిన వీరంతా చంద్రబాబు అజెండానే చర్చించారు తప్ప, ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలపై మమకారంతో కాదని ఆయన అన్నారు. చౌకబారు చర్చలతో లేనిపోని అబద్దాలు చెప్పి నాయకులకు ఉన్న ఆ పాటి పేరు కూడా పోగొట్టుకోవద్దని అమర్నాథ్ హితవు పలికారు. జీవో నెంబర్ ఒకటి గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు అమర్‌నాథ్ సమాధానం చెబుతూ, చంద్రబాబు రక్తదాహాన్ని, రక్తపు మరకలను తుడిచేయడానికి ఆ జీవో జారీ చేశామని చెప్పారు. రోడ్డు షోలు, నిర్వహించుకోవద్దని జీవోలో ఎక్కడా పేర్కొనలేదని, అపాయం లేని చోట మాత్రమే బహిరంగ సభలు ఏర్పాటు చేసుకోవాలని జీవో చెబుతోందని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న హత్యా రాజకీయాలను చూస్తూ ఊరుకోమని మంత్రి అమర్‌నాథ్ స్పష్టం చేశారు. ఏప్రిల్ ఒకటో తేదీ తర్వాత ఏ క్షణం నుంచి అయినా విశాఖ నుంచి పాలన ప్రారంభమవుతుందని మంత్రి అమర్‌నాథ్ పునరుద్ఘాటించారు. జగన్మోహన్‌రెడ్డి రేపటి నుంచే విశాఖ నుంచి పరిపాలన సాగిస్తే బాగుంటుందని తన వ్యక్తిగత అభిప్రాయమని అమర్‌నాథ్ అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ గురించి మంత్రి అమర్‌నాథుని మాట్లాడమని విలేకరులు కోరగా, కెఎ పాల్‌తో కేసీఆర్ పోటీ పడుతున్నారని అమర్‌నాథ్ వ్యాఖ్యానించారు.



# టిటిడికి రూ.25లక్షల అంబులెన్స్ విరాళం

**తిరుమల,జనవరి 7ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులకు అనారోగ్యపరంగా ఇబ్బందులు తలెత్తినపుడు అవసరమైన అంబులెన్స్‌ను ఎస్‌బిఐ అందజేసింది. విరాళంగా 25లక్షల రూపాయలు విలువైన ఈ అంబులెన్స్‌ను బ్యాంకు ఛైర్మన్ దినేష్‌కుమార్ ఖార టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డికి శనివారం అందజేశారు. ఆలయం ముందు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఈ అంబులెన్స్‌ను తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి వినియోగించనున్నట్లు టిటిడి తెలిపింది.

ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్‌ఓ నరసింహ కిశోర్, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ, డిఐ జానకి రామిరెడ్డి పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ నిధుల మళ్లింపుపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

**విజయవాడ,జనవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏస్సీ కార్పోరేషన్ నిధుల మళ్ళింపుపై విచారణ సందర్భంలో ఏపీ హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం.ఈ కేసులో ఫిర్యాదు తరపు న్యాయవాదులు మీడియాకు పంపిన సమాచారాన్ని అనుసరించి ఎస్సీ కార్పోరేషన్ నిధులు నవరత్నాలను ఎలా ఇతర సంక్షేమ కార్యక్రమాలకు మళ్ళిస్తారని హైకోర్టు వా ్యఖ్యానించినట్లు సమాచారం.రుపాయి దారి మళ్ళించినా సంబంధిత అధికారిపై హైకోర్టును ఆశ్రయించవచ్చునని హైకోర్టు చెప్పినట్లు ఫిర్యాది దారులు న్యాయవాదులు చెబుతునా ఓనరు.రూ,7వేల కోట్ల బడ్జెట్‌లో స్వయం ఉపాధికి ఏమీ ఖర్చుచేయలేదా ? అని హైకోర్టు ప్రశ్నించింది.ఎస్సీ కార్పోరేషన్ ఉద్దేశం నేరవేరనప్పుడు దాన్ని మూసేయడం మంచిదని హైకోర్టు అభిప్రాయపడినట్లు న్యాయవాదులు వెల్లడించారు.కార్పోరేషన్ ఉద్యోగులకు జీతాలు చెల్లించడం కుడా వృధా అని హైకోర్టు అభిప్రాయ పడింది. బిల్లుల చెల్లింపు వివరాలతో అదనప అఫిడవిట్ వేయాలని ఎస్సీ కార్పోరేషన్ ఎండికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది

8-1Pg4 :Layout 1 1/8/23 12:49 AM Page 1



# ఆంధ్రాలో ముందే మొదలైన రాజకీయ అలజడి

బిఆర్ఎస్ ఎపిలో కాపులు టార్గెట్‌గా రంగంలో దిగుతోంది. కాపు నాయకులను దగ్గర చేసుకునేందుకు ప్రయత్నాలుప్రారంభించింది. ఇందులో భాగంగా తోట చంద్రశేఖర్‌కు రాష్ట్ర పార్టీ పగ్గాలు ఇచ్చింది. దీనివల్ల జనసేన మరింత నష్టపోగా అధికారంలో ఉన్న వైసీపీకి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. అయితే తెలంగాణలో బిజెపీని బహిరంగంగా తీవ్రస్థాయిలో విమర్శిస్తున్న బిఆర్ఎస్‌కు ఆంధ్రాలో కూడా బిజెపినుంచి వ్యతిరేకత లభిస్తుంది. తెలంగాణలో అంత బలంగా ఆంధ్రాలో బిజెపీ లేకపోయినా సాంప్రదాయ ఓట్లు అధికంగానే ఉన్నాయి. గెలుపోటములు పరిశీలించకుండా ఒకవర్గం ఓట్లు ఆపార్టీ అభ్యర్థులకు పడతాయి. స్థానికంగా కొంత బలమైన అభ్యర్థిని రంగంలో దింపితే బిజెపి తన ప్రభావాన్ని చూపుతుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న ఉద్దేశ్యం



తో రంగంలో దిగుతున్న పార్టీలవల్ల వైసీపీకి మరింత ప్రయోజనం కలుగుతోంది. బిఆర్ఎస్ జగన్ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. బిఆర్ఎస్‌ను చేరదీయడంవల్ల వైసీపీకి బిజెపి నుంచి మద్దతు జారిపోయే పరిస్థితి ఉంది. బిఆర్ఎస్, వైసీపీలు ఇద్దరూ ఒకటేనన్న ప్రచారం కాపువర్గాల్లో జోరుగా సాగుతోంది. తమ ఓటు బిఆర్ఎస్‌కు వేస్తే జగన్‌కు ప్రయోజనం కలుగుతుందనికాపు సామాజికవర్గం భావించిన పక్షంలో జనసేనకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ముందస్తు ఎన్నికల మాటలేకపోతే సాధారణ ఎన్నికలకు ఇంకా సంవత్సరం పైగా సమయం ఉంది. ఇంతగ్యాప్ ఉన్నప్పటికీ ఆంధ్రాలో రాజకీయవేడి సెగలు రేపుతోంది.

ఎన్నికలకు ఇంకా సంవత్సరం పైగానే గడువు ఉన్నప్పటికీ ఆంధ్రాలో ఎన్నికల అలజడి ప్రారంభమైంది. అధికార పార్టీతో సహా అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచార గోదాలో దిగారు. పరస్పర ఆరోపణలు, దూషణలతో పాటు ఒకరిపై మరొకరు ప్రచ్ఛన్న యుద్ధాన్ని ప్రకటించినట్లు ముందుకు సాగుతున్నారు. ర్యాలీలు, రోడ్‌షోలు నిషేధిస్తూ తెచ్చిన జీవో ఉద్రిక్తతలకు మరింత ఆజ్యం పోసినట్లు అయ్యింది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం పార్టీ వ్యూహాత్మకంగా ప్రజల ముందుకు వెళ్లేందుకు రోడ్‌షోలు, ర్యాలీలు, లోకేష్ పాదయాత్రలు వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. చంద్రబాబు సభలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావడంతో అధికారపార్టీ అప్రమత్తం అయ్యింది. చంద్రబాబు సభల్లో తొక్కిసలాటలు జరగడం, ప్రజలు మృతి చెందడంతో దీనిని పరిగణనలోకి తీసుకుని రోడ్లపై ర్యాలీలు, రోడ్‌షోలు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ద్వారా ప్రతిపక్షాలు ప్రజల్లోకి వెళ్లకుండా కట్టడిచేసే ప్రయత్నం చేస్తోంది. కుప్పంలో జరిగే సభను సైతం పోలీసులు ఈ ఉత్తర్వులను చూపించి అడ్డుకున్నారు. చంద్రబాబు ప్రచార రథాన్ని, చివరకు ఆయన చేతిలోని మైక్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. సుమారు ఆరేడు గంటల పాటు రాష్ట్రసరిహద్దుల్లో హైడ్రామా కొనసాగింది. ఈ ఘటనతో తెలుగుదేశం పార్టీకి విస్తృత ప్రచారం లభించింది. కాని భవిష్యత్తులో సభలు, సమావేశాలు నిర్వహించడం ప్రతిపక్షాలకు ఒక సవాల్‌గా మారింది. ప్రభుత్వం అనుమతి ఇస్తేనే సభలు, ర్యాలీలు, రోడ్‌షోలు నిర్వహించే పరిస్థితి ఏర్పడింది. దీనితో ప్రతి అంశాన్ని ప్రభుత్వ అనుమతితో ముందుకు తీసుకువెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది కొంతవరకు ప్రతిపక్షాలకు ఇబ్బందికరంగా పరిణమించే అవకాశాలు ఉన్నాయి. అయితే ప్రతిసారీ ప్రతిపక్షాలు ముందుగానే రోడ్‌షోలు, ర్యాలీలు ప్రకటించడం దానికి ప్రభుత్వం అడ్డు తగిలి నిలిపివేయడం వంటివి ఇకపై ఆంధ్రాలో తరచూ కనిపించే సన్నివేశాలుగా మారనున్నాయి. ఈ సమయంలో ఇలాంటి నిబంధనలను ప్రతిపక్షాలు తమకు అనుకూలంగా మార్చుకుని రోడ్డెక్కి హంగామా చేయడం, అరెస్టులు కావడం

మురళీధర్ శ్రీవాస్తవ

వంటివి చేయడం ద్వారా ప్రజల నుంచి సానుభూతిని పొందే అవకాశం ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం ఎలా వ్యవహరిస్తుందో వేచిచూడాల్సిన పరిస్థితి ఉంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో లేకపోవడంతో దూకుడుగా వెళుతున్న వైసీపీ ప్రభుత్వానికి ఎదురుచెప్పలేని స్థితిలో ఉంది. తెలుగుదేశం క్యాడర్‌ను, నేతలను పోలీసులు వెతికి



పట్టుకుని మరీ కేసులు నమోదు చేస్తున్నారు. దీనితో కొందరు కేడర్ రోడ్డెక్కేందుకు భయపడుతున్నారు. తాము దాడి చేసినా చేయకపోయినా పోలీసు కేసులు నమోదు కావడంతో కొంత కాలం వేచిచూసే ధోరణిని కొందరు నేతలు అనుసరిస్తున్నారు. ఇక జనసేన పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. పార్టీ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆంక్షలను ఎదుర్కొంటున్నారు. అంతేకాదు పవన్ కళ్యాణ్ నటించిన సినిమాల విడుదల సమయంలో కూడా ఆంక్షలను అమలుచేసి నిర్మాతలకు చుక్కలు చూపిస్తున్నారు. దీనితో పవన్ ఆర్థిక మూలాలను దెబ్బకొట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. పవన్‌కు అభిమానులు అధికసంఖ్యలో ఉండటం, బిజెపికి మిత్రపక్షంగా ఉండటంతో కొంత ఊపిరిపీల్చుకునే అవకాశం కలుగుతోంది. బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండటం, ఆ పార్టీతో జగన్ మైత్రీపూర్వక వైఖరిని అనుసరించడంతో కొంతవరకు ఈ పార్టీ నేతలు, క్యాడర్ పోలీసు కేసుల నుంచి తప్పించుకోగలుగుతున్నారు. ఇప్పటికైతే బిజెపీ వైసీపీకి మిత్రపక్షంగా కొనసాగుతోంది. పార్లమెంటులో బిజెపీ ఏ బిల్లు పెట్టినా బేషరుతుగా జగన్ వర్గఎంపీలు మద్దతు ఇస్తున్నారు. చివరకు రాష్ట్రపతి ముర్ముకు తెలంగాణలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ మద్దతు తెలపకపోగా ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఆమెను కనీసం పట్టించుకోలేదు, తమ నిర్ణయాలకు మద్దతు పలుకుతున్న వైసీపీ పట్ల బిజెపి కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది. ముఖ్యంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ విషయంలో వైసీపీ ఎటువంటి అభ్యంతరం తెలపలేకపోయింది. ఈ కారణాలు బిజెపికి కలిసి వచ్చే అంశాలుగా ఉన్నాయి. అయితే దక్షిణాదిలో పట్టు సాధించాలన్న తాపత్రయంతో ఉన్న బిజెపి వైసీపీతో సఖ్యత కొనసాగించే విషయంలో అనేక అనుమానాలు ఉన్నాయి. ఇక ప్రస్తుతం కొత్తగా బిఆర్ఎస్ పార్టీ ఆంధ్రాలో కాలు మోపే ప్రయత్నం చేస్తోంది. పవన్ ఈసారి సీరియస్‌గా రాజకీయాల్లో కొనసాగుతున్న తరుణంలో సహజంగానే ఆయన సామాజిక వర్గానికి చెందిన కాపులు ఆయనకు అండగా నిలవాలని భావిస్తున్నారు. జనసేన లెక్కలు వేస్తున్న స్థాయిలో కాపులు ఆ పార్టీకి అండగా నిలిస్తే అధికార పార్టీ వైసీపీకి కొంత ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. ఈ తరుణంలో బిఆర్ఎస్ ఎపిలోకాపులు టార్గెట్‌గా రంగంలో దిగుతోంది. కాపు నాయకులను దగ్గర చేసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా తోట చంద్రశేఖర్‌కు రాష్ట్ర పార్టీ పగ్గాలు ఇచ్చింది. దీనివల్ల జనసేన మరింత నష్టపోగా అధికారంలో ఉన్న వైసీపీకి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. అయితే తెలంగాణలో బిజెపీని బహిరంగంగా తీవ్రస్థాయిలో విమర్శిస్తున్న బిఆర్ఎస్‌కు ఆంధ్రాలో కూడా బిజెపి నుంచి వ్యతిరేకత లభిస్తుంది. తెలంగాణలో అంత బలంగా ఆంధ్రాలో బిజెపీ లేకపోయినా సాంప్రదాయఓట్లు అధికంగానే ఉన్నాయి. గెలుపోటములు పరిశీలించకుండా ఒకవర్గం ఓట్లుఆపార్టీ అభ్యర్థులకు పడతాయి. స్థానికంగా కొంత బలమైన అభ్యర్థిని రంగంలో దింపితే బిజెపి తన ప్రభావాన్ని చూపుతుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న ఉద్దేశ్యంతో రంగంలో దిగుతున్న పార్టీలవల్ల వైసీపీకి మరింత ప్రయోజనం కలుగుతోంది. బిఆర్ఎస్ జగన్ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. బిఆర్ఎస్‌ను చేరదీయడంవల్ల వైసీపీకి బిజెపినుంచి మద్దతుజారిపోయేపరిస్థితి ఉంది. బిఆర్ఎస్, వైసీపీలు ఇద్దరూ ఒకటేనన్న ప్రచారం కాపువర్గాల్లో జోరుగాసాగుతోంది. తమ ఓటు బిఆర్ఎస్‌కు వేస్తే జగన్‌కు ప్రయోజనం కలుగుతుందని కాపు సామాజికవర్గం భావించిన పక్షంలో జనసేనకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ముందస్తు ఎన్నికల మాటలేకపోతే సాధారణఎన్నికలకు ఇంకాసంవత్సరం పైగా సమయం ఉంది. ఇంతగ్యాప్ ఉన్నప్పటికీ ఆంధ్రాలో రాజకీయవేడి సెగలురేపుతోంది. ఉద్యమాలు, ర్యాలీలు, బహిరంగ సభలతో ఎన్నికల వాతావరణంలోకి వచ్చిన భావన కలుగుతోంది. సాధారణంగా ఎన్నికల ప్రభావం సుమారు ఆరేడు నెలలముందు నుంచి మాత్రమే కనిపిస్తుంది. అయితే అందుకు భిన్నంగా ఏకంగా రాష్ట్రంలో యుద్ధ వాతావరణం నెలకనొడటంతో అభివృద్ధి కుంటుపడే అవకాశాలున్నాయి. అన్ని పార్టీలు సమన్వయంతో వ్యవహరించి ప్రశాంత వాతావరణం నెలకోనే విధంగాఎన్నికల ప్రచారం కార్యక్రమాలను నిర్వహించుకోవాల్సి ఉంది. ●

# మారుతున్న 'హస్త' రేఖలు!

ఉత్తరప్రదేశ్

ఎ.వి.వి ప్రసాద్

చిన్న విరామం తర్వాత రాహుల్ నడక మళ్లీ మొదలయింది. మధ్యలో కొత్త సంవత్సరం వేడుకలు రావడం, మరో రెండు అవాంతరాలతోతొమ్మిది రోజుల విరామం తర్వాత గత మంగళవారం (3,జనవరి) ఢిల్లీలోని కాశ్మీరీ గేటు వద్ద ఉన్న హనుమాన్ మందిరం నుంచి ప్రారంభమై ఉత్తర ప్రదేశ్‌లోకి అడుగు పెట్టింది. తర్వాత హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌లో సాగి జమ్ము-కాశ్మీర్‌లోకి ప్రవేశిస్తుంది. ఈ నెల 30న జోడోయాత్ర ముగియడానికి ముందు ఇంకా 500 కి.మీ నడక యాత్ర సాగవలసి ఉంది. తమిళనాడులోని కన్యాకుమారిలో గత సెప్టెంబర్ 7వ తేదీన ప్రారంభమైన ఈ యాత్ర ఒకటి, రెండు చిన్న విరామాలతో నిర్విఘ్నంగా సాగిందనే చెప్పాలి. యాత్ర 21వ రోజుకు కేరళలో రాహుల్ ప్రాతినిధ్యం వహిస్తున్న వయనాడ్ నియోజకవర్గంలోకి ప్రవేశించినప్పటి నుంచి కొంతవేగం పుంజుకొంది. వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, కొందరు మాజీ ఉన్నతాధికారులు, సినీనటులు మార్గమధ్యంలో రాహుల్‌ను అనుసరిస్తూ ఆయన యాత్రకు సంఘీభావం ప్రకటించారు. భారత గూఢచార సంస్థ రిసెర్చి అండ్ అనాలసిస్ వింగ్ మాజీ చీఫ్ అమర్‌జిత్‌సింగ్ దులత్, అంతకుముందు డిసెంబర్‌లో రిజర్వ్ బ్యాంకు మాజీ గవర్నర్ రఘురామ్‌రాజన్, పూజాభట్, కమల్ హాసన్ వంటి ప్రముఖ నటీనటులు కూడా రాహుల్‌తో కలిసి అడుగులు వేశారు. ఇవన్నీ ఒక ఎత్తయితే, రాహుల్ సోదరి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయిన ప్రియాంక గాంధీ కూడా యాత్రలో అప్పుడప్పుడు పాల్గొనడం మరో ఎత్తు. యుపిలో ప్రవేశించిన యాత్రకు గత మంగళవారం ఆమె స్వయంగా స్వాగతం చెప్పడమేగాక, సోదరునితో కలిసి చాలా దూరం నడిచారు కూడా. యాత్రకు ఇది మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యుపిలో సాగే 120 కి.మీ యాత్రలో ప్రియాంక గాంధీ పాల్గొనడం మీడియాలో కవరేజిని బాగా పెంచింది. రాహుల్ ఇంత విస్తృతమైన పాదయాత్ర చేపట్టడానికి ప్రధాన కారణం వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తిరిగి అధికారాన్ని సంపాదించాలనే తాపత్రయమే. ఆయన యాత్ర సాగుతుండగా జరిగిన ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఒక విశేషం. కానీ అదే సమయంలో గుజరాత్‌లో మరింతగా నష్టపోయింది. కనీసం ప్రతిపక్ష హోదానైనా నిలబెట్టుకోలేకపోయింది. అంటే మిశ్రమ ఫలితాలు లభించాయి గాని కాంగ్రెస్ ఎక్కువగా సంతోషించవలసిందేమీ లేకపోయింది. దేశం మొత్తం మీద కాంగ్రెస్ తన ఓట్ల శాతాన్ని అదనంగా పెంచుకోలేకపోయింది.



రాహుల్, ప్రియాంక

కొద్దిగా పెరిగినా, దానిని ఇంకా యేడాదిపాటు కాంగ్రెస్ కాపాడుకోవలసి ఉంటుంది. ఓ ఐదుశాతం ఓట్లు పెరగవచ్చనుకుంటే, దాని వల్ల సీట్లు 20 నుంచి 35 దాకా పెరగవచ్చు. అంటే ఇప్పుడున్న 53 సీట్లకు అదనంగా మరో పాతిక లేదా 30 వచ్చినా 100కు దిగువనే ఉంటుంది. ఏదైనా ఒక అద్భుతం జరిగితే చెప్పలేం కానీ, ఇప్పుడున్న పరిస్థితి నుంచి చూస్తే పూర్తి మెజారిటీతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం కష్టమే. మిత్రపక్షాల మద్దతు ఏ మేరకు ఉం టుందనే విషయంలో ఇంకా స్పష్టతలేదు. 15 నెలల లోపునే లోక్‌సభకు ఎన్నికలు జరిగే అవకాశం ఉండ డంతో రాజకీయ సమీకరణాలు మారుతున్నా, అవి ఎంతవరకు కాంగ్రెస్‌కు ఉపయోగపడతాయన్నది ఇంకా తేలవలసి ఉంది. జోడో యాత్ర ఉత్తరప్రదేశ్‌లోకి వస్తున్న సందర్భంగా యాత్రలో పాల్గొనవలసిందిగా యుపిలోని పలు రాజకీయ పార్టీల నేతలకు రాహుల్ స్వయంగా ఆహ్వానం పలికారు. రాహుల్ పంపిన ఆహ్వానాలు తమకు అందినట్లుగా సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, బిఎస్‌పి అధ్యక్షురాలు మాయావతి కూడా ప్రకటించారు. యాత్ర విజయ వంతం కావాలని వారిద్దరూ ఆకాంక్షించారు గాని, పాల్గొనడానికి మాత్రం ముందుకు రాలేదు. ములాయంసింగ్ అనంతరం ఎస్‌పికి పూర్తి సారథ్యం వహిస్తున్న అఖిలేష్ వైఖరి ఎలా ఉంటుందన్నది దీనితో ప్రశ్నార్థకంగా మారింది. బిజెపి వ్యతిరేక ఓటు చీలకుండా చేయాలంటే ఎస్‌పి, బిఎస్‌పిలు కాంగ్రెస్‌తో కలిసి నడవాల్సి వస్తుంది. ఇతర ప్రతిపక్షాలను ఒక్క తాటిపైకి తేవాలన్నది కూడా జోడోయాత్ర మరో లక్ష్యం. కానీ రాహుల్ దారి పొడవునా కాంగ్రెస్ కార్యకర్తలను తనవెంట నడిపి స్తున్నట్లుగా ఇతర ప్రతిపక్షాల నాయకులను తనవైపు తిప్పుకొనలేకపోతున్నారు. ఇతర రంగాల మాజీ ప్రముఖులు ఎందరు కలిసి నడిచినా అవి మెజారిటీ సీట్లకు కావలసిన ఓట్లశాతాన్ని పెంచ లేవు. అది జరగకపోతే యాత్రవల్ల రాజకీయ ఫలితం తగినంత ఉండదనే చెప్పాలి. కొందరు వామపక్ష నేతలకు కూడా కాంగ్రెస్ నుంచి ఆహ్వానాలు వెళ్లాయిగాని వారి నుంచి కూడా అనుకూల స్పందన ఏదీరాలేదు. జోడోయాత్రలో పెద్దరాష్ట్రాలు ఇప్పటికే పూర్తయ్యాయి. రాహుల్ వాకింగ్, జాగింగ్, రన్నింగ్ వంటి ఫొటోలు మీడియాలో బాగానే కనిపిస్తున్నాయి గాని యాత్ర లక్ష్యానికి అవి తోడ్పడవనే చెప్పాలి. రాహుల్ జనంలోకి వచ్చారనే అభిప్రాయంతో కెమెరాలు ఆయనపై ఫోకస్ చేసినట్లుగా, ఆయన అప్పుడప్పుడు చేసిన ప్రసంగాలపై వారి దృష్టి అంతగా పడలేదనే చెప్పాలి. నడక వ్యూహాన్ని రూపొందించినట్లుగానే, ప్రసంగాల వ్యూహాన్ని కూడా మరికొంచెం పకడ్బందీగా రూపొందించి ఉంటే మెరుగైన ఫలితాలకు అవకాశం లభించేది. ఇంకా మూడు వారాల యాత్ర మిగిలి ఉన్నది గనుక ఆకట్టుకునే ప్రసంగాల వైపు ఆయన దృష్టిని మళ్లించడానికి కాంగ్రెస్ అధిష్టానం ప్రయత్నించవలసి ఉంది. జోడోయాత్ర వల్ల ఎన్నికల్లో ఫలితం లభించాలంటే తమ పార్టీ కార్యకర్తలనేగాక, ఇతర పార్టీల నాయకులను కూడా ఆయన తనవెంట నడిపించవలసి ఉంటుంది. ●

# అంతర్గతపోరును అధిగమించిన కొత్తస్పీకర్!

అమెరికా

గన్ని మోహన్

ప్రపంచదేశాలను తనదైన శైలి, ఆధిపత్య ధోరణులతోశాసిస్తున్న అగ్ర రాజ్యంలో ప్రతినిధుల సభకు స్పీకర్ ఎన్నిక అత్యంత అనిశ్చితితో కొనసాగిందంటే విస్తుపోయే పరిస్థితి ఎదురవుతోంది. 12సార్లు ఓటింగ్ జరిగినా అభ్యర్థి ఎన్నిక కాకపోవడం అమెరికా 160 ఏళ్ల చరిత్రలో గత వందేళ్లతో పోలిస్తే మొట్టమొదటిసారి అనిఈ స్పీకర్ ఎన్నిక తిరుగుబాట్లతో నడిచిందని చెప్పాలి. ప్రతినిధుల సభలో తమకు ఉన్న స్వల్ప ఆధిక్యతను కూడా కాపాడుకోడానికి రిపబ్లికన్లు పదవీ దాహంతో తిరుగుబాట్లకు పాల్పడినట్లు ఈ ఎన్నిక స్పష్టం చేసింది. రిపబ్లికన్ల పట్టులో ఉన్న హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ (ప్రతినిధుల సభ)కు నాన్సీ పెలోసీ తర్వాత జరగాల్సిన ఎన్నిక అనివార్యంగా వాయిదాలు పడుతూ వచ్చింది. ఇందుకు సంబంధించి అధికారంలో ఉన్న డెమొక్రాట్లనుంచి గట్టిపోటీయే ఎదురయింది. మైనార్టీ అభ్యర్థిగా హకీమ్ జెఫ్రీకి సుమారుగా 212 ఓట్లవరకూ వచ్చాయంటే రిపబ్లికన్లకు గట్టిపోటీ ఎదురయినట్లే. ఎన్నికపరంగా ఎన్నడూలేనట్లు ఈసారి రిపబ్లికన్లలో అంతఃపోరు అభ్యర్థికి సమస్యలు తెచ్చింది. కేవలం రిపబ్లికన్లలో ఉన్న అంతర్గతపోరే స్పీకర్ ఎన్నిక నిర్వహణ వాయిదాపడుతూ వచ్చిందనేది నిర్వివాదాంశం. వాస్తవానికి స్పీకర్ పదవికి జరుగుతున్న ఎన్నికల్లోఅభ్యర్థిగా ప్రకటించిన కెవిన్ మెక్‌కార్తీకి మెజార్టీ వచ్చేదే. అయితే 20మంది సభ్యులు ఆయనపై తిరుగుబాటును ప్రకటించడంతో ఎన్నికలో తాత్సారం కొనసాగుతూ వచ్చింది. 15రౌండ్లపాటు జరిగిన ఓటింగ్‌లో చివరకు మెక్‌కార్తీ ప్రతినిధుల సభకు స్పీకర్‌గా ఎన్నిక కాగలిగారు. రిపబ్లికన్ల పట్టులో ఉన్న ప్రతినిధుల సభలో మెక్‌కార్తీ ముందునుంచీ ఆధిక్యంలోనే కొనసాగుతున్నా ఇతరులెవ్వరూపోటీలో ఆయనకు సరితూగలేదు. దీనితో అంతర్గతపోరు ప్రారంభం అయిందని చెప్పాలి. సభలో ఎన్నికైన రిపబ్లికన్లలో 20 మందికిపైగా మెక్‌కార్తీపై తిరుగుబాటు ప్రకటించడం వల్ల రిపబ్లికన్ పార్టీలో అంతర్గత ముసలం జోరందుకుంది. కాలిఫోర్నియా నుంచి సభలో ప్రాతినిధ్యం వహిస్తున్న మెక్‌కార్తీ చివరకు తన వ్యూహాత్మక వైఖరితో ముందుకుపోవడంతో ఎన్నికకాగలిగారు అదే సెనేట్‌లో అయితే ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ చీఫ్‌గా వ్యవహరిస్తారు. మెక్‌కార్తీకి ఎన్నికకు ముందు 200 మందివరకూ రిపబ్లికన్ల మద్దతు ప్రకటించినా తర్వాత 20మంది రెబెల్స్‌గా మారడంతో ఆయన ఎన్నికలో తీవ్ర అనిశ్చితి ఏర్పడింది. ప్రతినిధులసభకు స్పీకర్ స్వతహాగానే విపక్షం నుంచి ఎన్నికవుతుండటంతో ఈసారి రిపబ్లికన్ల నుంచి కావాల్సిన ఎన్నిక 14వ రౌండ్‌లో ఎన్నిక జరిగినా మెజార్టీ స్వల్పంగా



మెక్‌కార్తీ


తగ్గుదల కనిపించడంతో ఇక అభ్యర్థి ఎన్నిక కష్టమేనని భావించారు. ఇక మెక్‌కార్తీ తన పార్టీ నాయకత్వం కంటే తానేస్వయంగా రంగంలోకి దిగి తన ఎన్నికకు ముగింపు పలికే లక్ష్యంతో తనవ్యూహాలు అమలు చేసాడు. అలిబాబా నుంచి మైక్‌రోజర్స్, గేట్జ్, రిచర్డ్ హడ్సన్ వంటివారు ఈ ఎన్నికల్లో బాహాబాహీకి దిగి చివరకు ఒకరినొకరు తోసుకోవడం కూడా జరిగింది. హుందాగా వ్యవహరించడం నేర్చుకోండి అంటూ పెద్ద పెట్టున నినాదాలు కూడా చేసుకున్నారు. ఓటింగ్ ప్రారంభించిన మూడోరోజు స్పీకర్ ఎన్నికలో అభ్యర్థికి తిరుగుబాటు అభ్యర్థుల ఓట్లే తగ్గాయి. 430 మంది సభ్యులున్న ప్రతినిధుల సభలోస్పీకర్‌గా ఎన్నిక కావాలంటే 218ఓట్లు రావాలి. రిపబ్లికన్లకు సభలో స్వల్ప మెజార్టీ ఉంది. దీనితో కెవిన్ మెక్‌కార్తీ సులువుగానే ఎన్నికవుతారని భావించారు. 20మంది తిరుగుబాటు కారణంగా స్పీకర్ ఎన్నిక మూడురోజులుగా తాత్సారం జరుగుతూ వాయిదాలుపడుతూ వచ్చింది. 12సార్లు ఓటింగ్ జరిగినా మెక్‌కార్తీ గెలవలేకపోయారు. 11వ రౌండ్ ఓటింగ్‌కు ముందు ఆసక్తికర సంఘటనలు అనేకం జరిగాయి. మెక్‌కార్తీ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్న బృందానికి చెందిన నేత మాట్‌గేట్జ్ స్పీకర్‌పదవికి ట్రంప్‌పేరును నామినేట్ చేసారు. బైడెన్‌కు ముందు అమెరికా అధ్యక్షుడుగా పనిచేసిన డొనాల్డ్‌ట్రంప్ పేరును ప్రకటించడంతో సభలో అందరూ విస్తుపోయారు. తీరా ఎన్నికల్లో చూస్తే ట్రంప్‌కు ఒక్క ఓటుమాత్రమే పడింది. అదికూడా ఆయన్ను బలపరిచిన గేట్జ్ వేసిన ఓటు మాత్రమే కావడంతో సభలో అందరూ ఘొల్లున నవ్వారు. తదనంతరం జరిగిన ఓట్లలెక్కింపులో స్పీకర్ పదవి చివరకు మెక్‌కార్తీని వరించింది. అమెరికా చరిత్రలో ప్రప్రథమంగా మొదటిసారి ఓటింగ్‌తో ఎన్నికకాకుండా పలుదఫాలుగా ఎన్నికలు నిర్వహించుకోవాల్సి వచ్చింది. చివరకు మెక్‌కార్తీ 222 ఓట్లుసాధించారు. తన ప్రత్యర్థి మైనార్టీ అభ్యర్థికే 212 ఓట్లు లభించడంతో మెక్‌కార్తీ ఎన్నికయినట్లు ప్రకటించారు. వీటిలో 19 నో ఓట్లు వచ్చాయని యుఎస్ హౌస్‌క్లర్క్‌ప్రకటించింది. మొదటి రెండురౌండ్లలో వచ్చిన 19 నోఓట్లు మూడో విడత వచ్చేసరికి 20కి పెరిగాయి. ఒకదశలో ఎన్నిక కావడం కష్టమేనన్న భావన కూడా వ్యక్తం అయింది. 2015లో కూడా మెక్‌కార్తీ ఇదేవిధంగా అతివాదుల తిరుగుబాటుతో పోటీ నుంచి తప్పుకున్నారు. మళ్లీ ఈసారి కూడా ఆయన అభ్యర్థిత్వానికి వ్యతిరేకత వచ్చినా పోటీలో నిలిచి తన వ్యూహాలకు పదును పెట్టి గెలుపును సాధించారు. గతంలో 1855లో ఒకసారి ప్రతినిధుల సభకు స్పీకర్‌ను ఎన్నుకునేందుకు రెండునెలలపాటు ఓటింగ్ జరిగింది. సుమారుగా 133 రౌండ్లు ఎన్నిక నిర్వహించినట్లు చరిత్ర చెపుతోంది. అదేవిధంగా 1923లో ఒకటికంటే ఎక్కువ రౌండ్లతో స్పీకర్ ఎన్నికను నిర్వహించారు. గడచిన వందేళ్లలో స్పీకర్ ఎన్నిక వాయిదాలు పడుతూ పూర్తి చేయడం అనేది ఇదే మొదటిసారి అని చెప్పకతప్పదు. మొత్తంగా చూస్తే అమెరికా అధ్యక్ష ఎన్నికల తరహాలో ప్రతినిధుల సభకు స్పీకర్ ఎన్నిక జరిగిందని చెప్పాలి. అంతర్గతపోరు రిపబ్లికన్లలో కూడా ఎక్కువేనని మరోసారి ఈ ఎన్నిక రుజువుచేసింది. ●

# ప్రతిపక్షాల బలహీనతే అధికార పక్షాల బలం



డాక్టర్ తిరునాహరి శేషు

మరోక పది మాసాలలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకి మూడవసారి ఎన్నికలు జరగబోతున్నాయి. గత రెండు ఎన్నికలలో అధికా భారత రాష్ట్ర సమితి గెలిచి అధికారంలోకి వచ్చింది 2014, 2018 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌తో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని మహాకూటమితో తలపడి భారత రాష్ట్రసమితి సునాయాసంగానే అధికారంలోకి వచ్చింది. రెండు ఎన్నికలలో అప్పటి టిఆర్ఎస్‌కి ఇప్పటి బిఆర్ఎస్‌కి ప్రతిపక్షాల నుండి పెద్దగా పోటీ ఎదురుకాలేదనే చెప్పాలి. కానీ 2023 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ప్రధానరాజకీయ పార్టీల మధ్య తీవ్రమైన పోటీ జరిగే రాజకీయ వాతావరణం కనిపిస్తుంది. అలాగే గత రెండు ఎన్నికలలో ప్రధానమైన పోటీ టిఆర్ఎస్ కాంగ్రెస్‌ల మధ్య ఉంటే రాబోయే ఎన్నికలలో మూడోపక్షంగా భారతీయ జనతా పార్టీ కొత్త పార్టీగా షర్మిల నాయకత్వంలోని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఎంఐఎం టిడిపితోపాటు ప్రస్తుత శాసనసభలో ప్రాతినిధ్యం లేని వామపక్షాలు బిఎస్‌పి లాంటి పార్టీలు కూడా బలమైన రాజకీయ వ్యూహంతో శాసనసభ ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. రెండు పర్యాయాలు విజయం సాధించి రాజకీయంగా బలంగా ఉన్న అధికార బిఆర్ఎస్ పార్టీని రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ఎంతవరకు ఎదుర్కొని మరొకసారి గెలవకుండా నిలువరిస్తాయి. ఈసారి ఏ పార్టీ తెలంగాణలో గెలిచి అధికారంలోకి రాబోతుంది. మూడోసారి టిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మెజార్టీ సాధిస్తుందా లేక ఏ పార్టీకి మెజార్టీ రాకపోతే యేయే పార్టీలు పొత్తుపెట్టుకుని సంకీర్ణ సర్కార్‌ని ఏర్పాటు చేస్తాయనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున జరుగుతుంది. 2023 తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగే ఎన్నికలలో అధికార బిఆర్ఎస్‌కి బలమైన ప్రత్యర్థి ఎవరనే చర్చ జరుగుతుంది. గత రెండు శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ టిఆర్ఎస్‌ని ఎదుర్కొని ఓడిపోయింది. తెలంగాణలో ప్రధాన రాజకీయ ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్ బిజెపి ఎవరు అధికారం బిఆర్ఎస్ పార్టీని బలంగా ఎదుర్కొని ఓడించగలుగుతారనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా జరుగుతుంది. 2018 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ రెండోసారి ఓడిపోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో జరిగిన ఐదు శాసనసభ ఉపఎన్నికలలో ఏ ఒక్క ఎన్నికలో గెలవకపోగా తన ఓటు బ్యాంకుని గణనీయంగా కోల్పోయింది స్థానికసంస్థల ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రదర్శన పేలవంగానేఉంది. మూడోసారి జరిగే ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని కాంగ్రెస్ పార్టీ తన అధ్యక్షుడిని మార్చి కొత్త అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డిని ఎంపిక చేసినా తీరుమరని కాంగ్రెస్ కలిసికట్టుగా ఐక్యంగా పనిచేయకపోవడం కాంగ్రెస్ నాయకులు తమలో తామే కలహించుకుంటూ మరింత బలహీన పడుతున్నట్లుగానే కనిపిస్తుంది. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిన తర్వాత జరిగిన హుజురాబాద్ మునుగోడు శాసనభ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ దారుణమైన ఓటమినే మూటగట్టుకుంది. ముఖ్యంగా మునుగోడు తన సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోలేకపోయినా ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి డిపాజిట్ కోల్పోవడంతో కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్‌ని ఓడిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకి కల్పించలేకపోతుంది. అంతేకాదు పులిమీద పుట్రాల రాష్ట్రంలోని ఏ రాజకీయ పరిణామం జరిగినా అది ఢిల్లీ లిక్కర్ స్కామ్ అయిన ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారమైనా బిఆర్ఎస్ బిజెపిల మధ్య వ్యవహారంగానే మారిపోవడం వలన కాంగ్రెస్ రాజకీయంగా మరింత బలహీనమై మూడోపక్షంగా చేష్టలు ఉడిగి చూస్తుంది. మరొకవైపు బిజెపి 2019 లోక్‌సభ ఎన్నికల నాటికి తెలంగాణ రాష్ట్రంలో తన ఓటు బ్యాంకుని 7.1 శాతం నుండి 19.4శాతానికి పెంచుకొని నాలుగులోక్‌సభ స్థానాలు గెలవటమే కాదు దుబ్బాక హుజురాబాద్ శాసనసభ ఉప ఎన్నికలలో గెలిచి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో గణనీయమైన ఫలితాలు సాధించడంలో బిజెపి పార్టీశ్రేణులలో ఆత్మవిశ్వాసం పెరగటం, బిజెపి జాతీయ నాయకత్వం తెలంగాణ రాష్ట్రంపై ఫోకస్ పెట్టడంతో బిఆర్ఎస్‌కి బలమైన పోటీదారుగా బిజెపి పార్టీ నిలబడుతుంది. మునుగోడు ఉప ఎన్నికలలో బిజెపి పార్టీ గెలవక



పోయినా బిఆర్ఎస్‌కి బలమైన ప్రత్యర్థిగా నిలిచి రెండవస్థానంలో నిలవటం రాబోయే శాసనసభ ఎన్నికలు నాటికి మరింత బలం పుంజుకొని తానే బిఆర్ఎస్‌కి బలమైన ప్రత్యర్థులు కాగలమని బిజెపి ఆశిస్తుంది. కానీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్‌కి ఉన్నట్లుగా బలమైన సంస్థాగత నిర్మాణం లేకపోవడం గెలిచే బలమైన అభ్యర్థులు దొరకకపోవడం ఆపార్టీ బలహీనతను తెలియచేస్తుంది. కాంగ్రెస్, బిజెపిలు తమ బలహీనతలను అధిగమించి ఎవరు బిఆర్ఎస్‌ని ఓడించి అధికారంలోకి రాగలుగుతారనేది తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు నిర్ణయించబోతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత జరిగిన రెండు శాసనసభ ఎన్నికలలో అధికార బిఆర్ఎస్ విజయం సాధించింది కానీ రెండుసార్లు అధికారంలో ఉండటం వలన ఏర్పడిన ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను తట్టుకొని బలం పుంజుకుంటున్న ప్రతిపక్షాల నుండి ఎదురవుతున్న పోటీని తట్టుకొని మూడోసారి విజయం సాధించడటం అధికార పక్షానికి అంత సులభం కాదనే అభిప్రాయం రాజకీయవిశ్లేషకుల నుండి వ్యక్తమవుతుంది. సంక్షేమ కార్యక్రమాల అండతో కెసిఆర్ చరిష్మాతో మూడోసారివిజయం సాధించాలని అధికార బిఆర్ఎస్ ప్రయత్నిస్తుంటే అంతర్గత సమస్యలతో కాంగ్రెస్‌సంస్థాగత బలహీనతతో బిజెపి బిఆర్ఎస్‌కి దీటైన ప్రత్యామ్నాయంగా ప్రజలలో ఇప్పటికీ నమ్మకం విశ్వాసం కల్పించలేకపోతున్నాయి. రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపిల రాష్ట్ర నాయకత్వాలు రాజకీయాలలో తలపండిన కెసిఆర్‌ని ఏమేరకు ఎదుర్కొని బిఆర్ఎస్ విజయాన్ని ఆపగలుగుతారనే ప్రశ్నకు మాత్రం సరైన సమాధానం దొరకటం లేదనే చెప్పాలి. ఇప్పటికీ బిఆర్ఎస్ రాష్ట్రంలో 20నియోజకవర్గాలలో సునాయాసంగా గెలిచే అవకాశాలు స్పష్టంగాకనిపిస్తున్నాయి. 51 నియోజకవర్గాల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత బిఆర్ఎస్‌కి అపజయమే ఎదురు కాలేదు. ఇప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ బలమైన పార్టీగా కనిపిస్తుందనటంలో అతిశయోక్తి లేదు. కానీ మునుగోడు ఉపఎన్నికలో గెలుపు కోసం బిఆర్ఎస్ చెమటోడ్చిన తీరు చూస్తుంటే ఆపార్టీదుర్భేద్యమైన కోట ఏమీకాదు అనే అభిప్రాయం కలగకమానదు. గతంలో కంటే ప్రతిపక్షాలు రాష్ట్రంలో బలం పుంజుకున్నాయని భావిస్తున్న కెసిఆర్ హ్యాట్రిక్ విజయంసాధించి జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పడానికి మూడోసారి గెలవటం కోసం అటు ఎంఐఎం సహకారం, ఇటు వామపక్షాలమద్దతు తీసుకోవాలని భావిస్తున్నారు. 1994 నుండి సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం కాంగ్రెస్‌పార్టీలు వరుసగా రెండు పర్యాయాలు గెలిచి అధికారాన్ని నిలబెట్టుకుంటే తెలంగాణరాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత కూడా బిఆర్ఎస్ రెండు పర్యాయాలు వరుసగా గెలిచి అధికారం నిలబెట్టుకుంది. అదే సంప్రదాయం పునరావృతం అయితే టిఆర్ఎస్ అధికారానికి దూరంగా జరగాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. తెలంగాణ లాంటి చిన్న రాష్ట్రంలో ప్రధాన పార్టీలు బలంపుంజుకుంటే ఏపార్టీకి మెజార్టీ రానిపరిస్థితి ఏర్పడి సర్కారు ఏర్పడే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికార బిఆర్ఎస్‌కి 104 మంది ఎమ్మెల్యేలు మిత్రపక్షం ఎంఐఎంకి ఏడుగురు ఎమ్మెల్యేలుంటే రాష్ట్ర శాసనసభలో ఈ రెండుపార్టీల ప్రాతినిధ్యం 93శాతంగా ఉంది. అయితే రాబోయే శాసనసభ ఎన్నికలలో ఎంఐఎం తన పట్టు నిలుపుకునే అవకాశం ఉంది. కానీ బిఆర్ఎస్ అసెంబ్లీలో తన ప్రాతినిధ్యాన్ని ఈ స్థాయిలో నిలుపుకోలేదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. కాంగ్రెస్ గత రెండు ఎన్నికలలో గెలిచిన 20అసెంబ్లీ స్థానాలకంటే మెరుగైన ఫలితాలు సాధించినా బిజెపి ప్రస్తుతం తనకున్నముగ్గురు శాసనసభ్యుల బలాన్ని పెంచుకున్నా వైయస్సార్ తెలంగాణ పార్టీ బహుజన సమాజ్ పార్టీ తెలుగుదేశం పార్టీలు బోణికొట్టినా టిఆర్ఎస్ పార్టీ మ్యాజిక్ ఫిగర్ అయిన 60 అసెంబ్లీ స్థానాలు గెలవలేని పక్షంలో రాష్ట్రంలో మొదటిసారి సంకీర్ణ సర్కారు ఏర్పడే అవకాశంలేకపోలేదు. టిఆర్ఎస్ గత రెండు ఎన్నికలలో ఏకపక్ష విజయాలు సాధించడం వలన పూర్తిస్థాయి మెజార్టీ సాధించింది. పశ్చిమబెంగాల్ తరహాలో మమతా బెనర్జీ మూడోసారి గెలిచి అధికారంలోకి వచ్చిన విధంగానే బిఆర్ఎస్ కూడా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని కెసిఆర్ నమ్ముతున్నారు. ఎలక్షన్ ఇంజినీరింగ్ సోషల్ ఇంజినీరింగ్‌తో ప్రతికూలతను కూడా అనుకూలంగా మార్చుకొని గుజరాత్‌లో విజయం సాధించిన విధంగానే తెలంగాణలో కూడా పాగా వేయాలని బిజెపి చూస్తుంది. అలాగే ఎలాంటి ప్రయత్నం, కష్టం పోరాటం లేకుండా హిమాచల్‌ప్రదేశ్‌లో విజయం సాధించిన విధంగానే చాపకిందనీరులాగా తెలంగాణలో కూడా విజయం సాధించాలని కాంగ్రెస్ ఆశిస్తుంది. అయితే మరొకసారి బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలిస్తే ఆ గెలుపు టిఆర్ఎస్ బలం కంటే ప్రతిపక్షాల బలహీనతగానే భావించాలి. ●

## ఒక్కరోజులో కరోనా కేసులు 212, మృతులు-2

### దేశంలో మొత్తం బాధితులు 4,46,79,761

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 212 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,79,761 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,46,534 మంది కోలుకోగా 2509మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,718కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,780కి చేరగా,79,88,228 మంది వరకు కోలుకున్నారు.1,48,418మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,800కి చేరింది. అందులో 67,55,814మంది కోలుకున్నారు.71,565మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,232 చేరింది.అందులో 40,31,646మంది కోలుకున్నారు.40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,494కి చేరింది.అందులో 35,56. 366 మంది కోలుకున్నారు. 38,049మంది మరణించారు.

## రామాలయాన్ని విద్వేష భూమిలో నిర్మిస్తున్నారు

### రామజన్మభూమిపై ఆర్‌జెడి నేత వివాదాస్పద వ్యాఖ్యలు



**పాట్నా, జనవరి 7:** ఆర్‌జెడి బీహార్‌శాఖ అధ్యక్షుడు జగదానంద్‌సింగ్ అయోధ్య లోని రామజన్మభూమిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. విద్వేష భూమిలో రామాలయాన్ని నిర్మిస్తున్నారని జగదానంద్‌సింగ్ అన్నారు. ఆలయాన్ని నిర్మించే స్థలాన్ని ఉద్దేశిస్తూ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. తాము హేరామ్‌ను నమ్ముతామని, జై శ్రీరామ్‌ని కాదని ఆయన అన్నారు. కేంద్ర హోంమంత్రి ఇటీవల త్రిపురలో మాట్లాడుతూ రామాలయం వచ్చే ఏడాది జనవరి 1నాటికి సిద్ధమవుతుందని చెప్పిన నేపథ్యంలో జగదానంద్‌సింగ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. రామాలయాన్ని విద్వేష భూమిలో నిర్మిస్తున్నారని, అంత:పురంలో ఖైదీని చేస్తున్నారని, రాముడు ఇప్పుడు ప్రజల హృదయాలను వదిలేసి ఆల యంలో కూర్చుంటాడా? అని జగదానంద్‌సింగ్ ప్రశ్నించారు. రాముడు దేశమం తటికీ చెందినవాడు కాదా? భారత దేశ ప్రజల హృదయాల నుంచి రాముడిని ఎవరూ లాక్కోలేరు, రాళ్లతో నిర్మించిన విలాసవంతమైన భవనానికి పరిమితం చేయలేరు, శ్రీరాముడు అయోధ్యలోగానీ, లంకలోగానీ లేడు. శబరి గుడిసెలో ఉన్నాడు అని జగదానంద్‌సింగ్ అన్నారు.

## పార్లమెంట్‌కు వెళ్లేందుకు భయమేస్తోంది

### ప్రధాని మోడీ గతంలో చేసిన ఓ వ్యాఖ్యపై ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ ఛలోక్తి



**పూణె, జనవరి 7:** శరద్ పవార్ నా చేతిని పట్టుకొని రాజకీయాల్లోకి నడిపించారని అంగీకరించడానికి నాకు ఎలాంటి సందేహం లేదు అని 2016లో ఒకరు తన గురించి వ్యాఖ్యానించారని, ఆ మాటలు గుర్తొస్తే తనకు పార్లమెంట్‌కు వెళ్లాలంటేనే భయమేస్తుందని ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ సంచలన ప్రకటన చేశారు. ప్రధాని మోడీ పేరును నేరుగా ప్రస్తావించకుండా, ఆయన అన్న మాటల్ని పరోక్షంగా గుర్తు చేస్తూ పవార్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మహారాష్ట్రలోని పింప్రిలో జరిగిన ప్రపంచ మరాఠీ సదస్సులో పవార్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సదస్సులో పాల్గొన్న కేంద్ర మాజీ హోంమంత్రి సుశీల్‌కుమార్ షిండే మాట్లాడుతూ..తాను పవార్ స్కూల్‌లోనే రాజకీయ పాఠాలు నేర్చుకున్నానన్నారు. పవార్‌కు మరాఠీలంటే ఎంతో ప్రేమ అని, వారి కోసం ఎప్పుడు ఏ పథకంతో వస్తారో ఊహించలేక పోయేవాళ్లమని షిండే అన్నారు. షిండే తనను పొగడ్తల్లో ముంచెత్తడంపై ఆ తర్వాత ప్రసంగించిన పవార్ స్పందించారు. నా దగ్గర పాఠాలు నేర్చుకున్నానని షిండే అన్నారు.నాకు భయ మేస్తోంది. ఎందుకంటే..రాజకీయాల్లో ప్రవేశించడానికి నా చేతిని పట్టుకున్నానని ఒకరు గతంలో అన్నారు. అప్పటి నుంచి పార్లమెంట్‌లో అడుగు పెట్టాలంటేనే భయంగా ఉంది అని పవార్ ఛలోక్తి విసిరారు. ప్రధానిమోడీ 2016లో పూణెలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ శరద్‌పవార్ తన చేతిని పట్టుకొని రాజకీయ క్షేత్రంలో నడవటం నేర్పారని అంగీకరించడానికి తనకు ఎలాంటి అనుమానం లేదని అన్నారు.

## కాంగ్రెస్‌నేత కూడా జరిమానా కట్టారు

### బిజెపి నేత అమిత్ మాలవీయ



**న్యూఢిల్లీ, జనవరి 7:** విమానంలో ఓ మహిళపై సహ ప్రయాణికుడొకరు మూత్ర విసర్జన చేసిన ఘటన దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ అంశంపై ఇప్పుడు బిజెపినేత ఒకరు కాంగ్రెస్‌లో ప్రజాదరణ ఉన్న ఓ నేతనుద్దేశిస్తూ చేసిన విమర్శలు చర్చనీయంగా మారాయి. కాంగ్రెస్‌లో ప్రజాదరణ ఉన్న నేతల్లో రెండో స్థానంలో కన్నయ్యకుమార్ ఉన్నారని, ఆయన 2015లో జెఎన్‌యులో చదివేటపుడు బహిరంగ మూత్ర విసర్జనకు పాల్పడి రూ.3000 జరిమానా కూడా కట్టారని బిజెపి నేత అమిత్ మాలవీయ ఆరోపించారు. 2015, జూన్ 10నఈ సంఘటన జరిగినట్లు చెబుతున్నారు. ఆ సమయంలో కన్నయ్య కుమార్ ఎఐఎస్‌ఎఫ్ అనే విద్యార్థి సంఘం నేతగా ఉన్నారు. ఆ సమయంలో కన్నయ్య యూనివర్సిటీ ప్రాంగణంలో బహిరంగ మూత్ర విసర్జన చేయగా, ఓ విద్యార్థిని గుర్తించి నిలదీశారని, అందుకు ఆమెపై కన్నయ్య ఆగ్రహం వ్యక్తం చేస్తూ బెదిరించారని మాలవీయ తెలిపారు. జరిగిన ఘటనపై ఆ విద్యార్థిని జెఎన్‌యు అధికారుల దృష్టికి తేగా, జరిమానా విధించారని మాలవీయ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఆ సందర్భంగా ఆ విద్యార్థిని కన్నయ్యను నకిలీ విప్లవకారుడని విమర్శించారని మాలవీయ గుర్తు చేశారు. కాగా, ఈ ఆరోపణలను గతంలో కన్నయ్య ప్రాతినిధ్యం వహించిన ఎఐఎస్‌ఎఫ్ ఖండించింది. కన్నయ్య ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే బిజెపి నేత ఈ ఆరోపణ చేశారని ఆ సంస్థ పేర్కొంది. మరోవైపు కాంగ్రెస్‌లో కన్నయ్యకున్న ప్రజాదరణ గురించిన తన వ్యాఖ్యలపై మాలవీయ వివరణ ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ ఓ సందర్భంగా మాట్లాడుతూ తమ పార్టీలో అత్యధిక ప్రజాదరణ ఉన్న నేతల్లో రాహుల్‌గాంధీ మొదటి స్థానంలో ఉండగా, కన్నయ్యది రెండో స్థానమని పేర్కొన్నారని మాలవీయ గుర్తు చేశారు.

## పంజాబ్‌లో కీలక పరిణామం.. మంత్రి పదవికి ఆప్ నేత ఫౌజా సింగ్ రాజీనామా



**ఛండీగఢ్, జనవరి 7:** పంజాబ్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఆహారశుద్ధి, ఉద్యానవన శాఖ మంత్రి ఫౌజా సింగ్ సరారీ తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతోనే వైదొలుగుతున్నట్లు తెలుపుతూ తన రాజీనామా లేఖను సమర్పించారు సరారీ. తాను పార్టీకి నమ్మకమైన సైనికుడినని, పార్టీలోనే కొనసాగుతనని స్పష్టం చేశారు.

అయితే తనపై అవినీతి ఆరోపణలు వచ్చిన కొన్ని నెలల్లోనే రాజీనామా చేయడం ప్రాధాన్యం సంతరిం చుకుంది. మంత్రి ఫౌజా సింగ్ సరారీపై నాలుగు నెలల క్రితం అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఆయన ఓఎస్‌డి తర్సేమ్ లాల్ కపూర్‌తో మాట్లాడిన ఓ ఆడియో వెలుగులోకి రావడం మంత్రిని ఇరుకునపెట్టింది. ఆహారధాన్యాల కాంట్రాక్టర్ల నుంచి డబ్బులు తీసుకునే విషయంపై ఇరువురు మాట్లాడుత కున్నట్లు ఆ ఆడియోలో బయటపడింది. దీంతో మంత్రితో పాటు ప్రభుత్వంపై విపక్షాలు విమర్శలు గుప్పించాయి. ఫౌజాను మంత్రివర్గం నుంచి తొలగించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశాయి. అయితే ఆ ఆరోపణలను ఖండించారు ఫౌజా.

# నిరుద్యోగానికి ఛాంపియన్‌గా హర్యానా



**న్యూఢిల్లీ, జనవరి 7:** బిజెపి ప్రభుత్వ పాలనలోని హర్యానాలో నిరుద్యోగం ఛాంపియన్‌గా మారిందని నిరుద్యోగానికి ఛాంపియన్‌గా ఇపుడు హర్యానా నిలుస్తోందని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శించారు. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి వంటివే చిన్న, మధ్యతరగతి వ్యాపారులను ఛిన్నాభిన్నం చేసాయన్నారు. హర్యానాలో భారత్‌జోడో యాత్ర సందర్భంగా రాహుల్ అధికార బిజెపి, ఎన్‌డిఎ ప్రభుత్వం మోడీపై విమర్శల దాడిచేసారు. హర్యానాలోని భారతీయ జనతాపార్టీ ప్రభుత్వంపై విమర్శలు సంధించిన రాహుల్ నిరుద్యోగం ఛాంపియన్‌గా హర్యానా అందరినీ అధిగమించిందని ఎద్దేవాచేసారు. సోషల్‌సైన్సెస్, టెక్నాలజీ రంగాలకు సంబంధించిన పలువురుప్రముఖులు రాహుల్ జోడో యాత్రలో పాల్గొన్నారు. 2022లో హోల్‌బర్గ్ పురస్కారం పొందిన ప్రొఫెసర్ షీలాసెన్ జాస్నాఫ్, ప్రొఫెసర్ జే హెచ్ జాసనాఫ్,

**జోడోయాత్రలో రాహుల్ గాంధీ**

వారణాశి చరిత్ర ప్రొఫెసర్ డా.మహ్మద్ ఆరిఫ్ వంటిప్రముఖులు ఈ యాత్రలో రాహుల్‌గాంధీ వెంట నడిచారు. హర్యానానుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూపిందర్‌సింగ్ హుడా, కుమారి సెల్జా, దీపేందర్‌సింగ్ హుడా, కరణ్‌సింగ్ దలాల్, ఉదయ్‌భాన్, కుల్దీప్‌శర్మ తదితరులు రాహుల్ యాత్రలో కలిసి నడిచారు. వచ్చే మరికొన్నిరోజులపాటు కర్నాల్, కురుక్షేత్ర, అంబాలాజిల్లాల్లోపర్యటించి తదనంతరం పంజాబ్‌లోప్రవేశిస్తుంది. రాహుల్‌భద్రతా ఏర్పాట్లపై లోపాలను కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్ ఎత్తిచూపించారు. దీనితో హర్యానా హోంమంత్రి అనిల్‌విజ్ వెంటనే స్పందించి రాహుల్‌యాత్రకు భారీ బందోబస్తుఏర్పాట్లుచేసామని రాష్ట్రం మొత్తం కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేసినట్లు తెలి పారు. ఇప్పటివకూ 3122 కిలోమీటర్లు కవర్ చేసినట్లు కాంగ్రెస్‌పార్టీ ప్రకటించింది. 108 రోజులపాటు నడిచిన ఈయాత్ర 49జిల్లాలను తొమ్మిది రాష్ట్రాలు, ఒక కేంద్రపాలితప్రాంతాన్ని కవర్ చేసింది. తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్ హర్యానా మొదటిదశ, ఢిల్లీల్లో పూర్తి చేసుకుంది.

# వారణాసి నుంచి దిబ్రూగఢ్‌కి రివర్ క్రూయిజ్

### 13న ప్రారంభించనున్న ప్రధాని మోడీ



**లక్నో, జనవరి 7:** ఉత్తరప్రదేశ్‌లోని పుణ్య క్షేత్రం వారణాసి నుంచి బంగ్లాదేశ్ మీదుగా అసోంలోని డిబ్రూగఢ్ వరకు 4వేల కిలోమీటర్ల సుదీర్ఘ రివర్ క్రూయిజ్‌ను జనవరి 13న ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారు. గంగా విలాస్ క్రూయిజ్ పేరుతో ఈ నౌక వారణాసి నుంచి బంగ్లా మీదుగా అస్సోంలోని దిబ్రూగఢ్‌కు 3200 కిలోమీటర్లు ప్రయాణిస్తోంది. ఈ విలాసవంతమైన నౌకా ప్రయాణాన్ని జనవరి 13న ప్రధాని మోడీ పచ్చ జెండా ఊపి ప్రారంభించనున్నారు. 50 రోజుల పాటు 27 నదులగుండా ఈ లగ్జరీ క్రూయిజ్ సాగనుంది. అంతేకాకుండా ఈ క్రూయిజ్ షిప్ పర్యాటకులకు ప్రపంచ వారసత్వ ప్రదేశాలతో సహా 50 వారసత్వ సంపదలుగా భావించే ముఖ్యమైన ప్రదేశాలను సందర్శించడానికి అవకాశం కల్పిస్తోంది. దాంతో పాటు అదనంగా సుందర్బన్స్ డెల్టా, కజిరంగా నేషనల్ పార్క్‌తో పాటు జాతీయ పార్కులు, అభయారణ్యాల గుండా కూడా ఈ షిప్ వెళ్లనుంది. గంగా విలాస్ క్రూజ్ గాజీపూర్, బక్సర్, పాట్నా మీదుగా కోల్‌కతా చేరుకుంటుంది. ఈ నౌక గంగ, బ్రహ్మపుత్ర నదులపై సాగుతుంది. సంగీతం, సాంస్కృతం కార్యక్రమాలు, జిమ్, స్పా, అబ్జర్వేటరీ మొదలైనవి ఈ క్రూయిజ్ జర్నీని ఆస్వాదించడానికి అందుబాటులో ఉంచారు. ప్రపంచ వారసత్వ ప్రదేశాలు, వన్యప్రాణులు అభయారణ్యాలు, కాజిరంగా, సందర్బన్ నేషనల్ పార్క్‌లలో కూడా ఓడ ఆగుతుంది. క్రూయిజ్ షిప్‌లో అపార్ట్‌మెంట్‌ను మెటా ఉద్యోగి12యేళ్ల పాటు లీజుకు తీసుకున్నాడు . ఈ నౌక 20వ తేదీన ఫరక్కా, ముర్షిదాబాద్ మీదుగా బంగ్లాదేశ్‌లోకి ప్రవేశించి 15 రోజుల పాటు బంగ్లాదేశ్‌లో ప్రయాణిస్తుంది. తర్వాత మళ్లీ శివసాగర్ సమీపంఓల భారత సరిహద్దులోకి ప్రవేశిస్తుంది. జనవరి 13న ప్రారంభించనున్న డ్రైవింగ్ కార్యక్రమానికి అన్ని సన్నాహాలు చేసినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది.

# జల్లికట్టుకు తమిళనాడు ప్రభుత్వం పచ్చజెండా



**చెన్నై, జనవరి 7:** సంక్రాంతి పండుగ అంటేనే సంస్కృతి, సంప్రదాయలు, సరదాలు సంబురాలు..దక్షిణాది రాష్ట్రాల్లో సంక్రాంతి సంబురాలు మొదలయ్యాయి. తాజాగా తమిళనాడుకు చెందిన సాంప్రదాయ క్రీడ జల్లికట్టుకు స్టాలిన్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జల్లి కట్టు అంటేనే ఎద్దులను మచ్చిన చేసుకోవడం, ఇందుకు ఏ ఆయుధాన్ని ఉపయోగించకుండా తమ నేర్పుతో ఎద్దులను లొంగదీసుకుంటారు. అయితే ఈ సాంప్రదాయ జల్లికట్టుని తమిళనాడుతో పాటు ఎపిలోని చిత్తూరు జిల్లాలోని పలు గ్రామాల్లో కనుమ పండుగ నాడు నిర్వహిస్తారు. వాస్తవానికి ప్రతియేటా జనవరి మొదటి రోజు నుంచే పుదుక్కోటై నుంచి జల్లికట్టు సందడి మొదల వుతుంది. అయితే జల్లికట్టు నిర్వహణకు అధికారుల నుంచి అనుమతులు నిరాకరణ కారణంగా ఇప్పటి వరకూ జల్లికట్టు పోటీలు మొదలు కాలేదు. సుప్రీంకోర్టులో తీర్పు రిజర్వ్‌లో ఉన్న కారణంగా జల్లికట్టు పోటీల నిర్వహణపై ప్రభుత్వం సందిగ్ధంలో ఉంది. జల్లికట్టు కసం రాష్ట్రంలో ఆందోళనలు మిన్నంటాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలతో జల్లికట్టు నిర్వహించాలని ఆదేశాలు జారీచేసింది. నేటి నుంచి జరుగనున్న జల్లికట్టు పోటీలు జరుగనున్నాయి. పోటీలను వీక్షించడానికి వచ్చే ప్రేక్షకులకు కొన్ని సూచనలు చేశారు. తప్పనిసరిగా కొవిడ్ వ్యాక్సినేషన్,నెగెటివ్ సర్టిఫికెట్‌లు ఉండాలని పేర్కొంది. అంతేకాకుండా వీక్షకుల సంఖ్యను కూడా పరిమితం చేసింది ప్రభుత్వం మూడు వందలకు మించకుండా ఆంక్షలు విధించింది. జల్లికట్టు పోటీల నిర్వహణకు తప్పనిసరిగా కలెక్టర్ అనుమతి ఉండాలని పేర్కొంది. తమిళనాడు సంక్రాంతి పర్వదినం సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించే జల్లికట్టు పోటీలకు ప్రాధాన్యతుంది. జనవరి 15న అన్యాపురం, 16న పాలమేడు, 17న అలంగా నల్లూరులో పోటీలను నిర్వహించడానికి నిర్వాహకులు రెడీ అవుతున్నారు. అయితే ఈ మూడు చోట్ల మరింత జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిది. తొలిసారిగా చెన్నైలో జల్లికట్టు పోటీలకు ప్రయత్నాలు చేస్తున్నారు ప్రముఖ నటుడు రాజకీయ నేత కమల్ హాసన్. ఎంఎంఎం తరపున చెన్నైలో జల్లికట్టు పోటీలు నిర్వహించాలని కమల్ హాజన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రభుత్వాన్ని అనుమతులు కోరారు.ఒకవేళ స్టాలిన్ ప్రభుత్వం కనుక అనుమతులు ఇస్తే, తొలిసారిగా జల్లికట్టు పోటీలు చెన్నై మహానగరంలో జరుగనున్నాయి.

# జమ్మూకశ్మీర్‌లో ఆజాద్‌కు షాకిచ్చిన కీలక నేతలు



**శ్రీనగర్, జనవరి 7:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర' జమ్మూకశ్మీర్‌లో ప్రవేశించే ముంగిట ఆ పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చింది. గతేడాది అనూహ్య పరిణామాల మధ్య కాంగ్రెస్‌ను వీడి జమ్మూకశ్మీర్‌లో కొత్త పార్టీ పెట్టిన సీనియర్ నేత గులాం నబీ ఆజాద్‌కు షాక్ తగిలింది. ఆజాద్ స్థాపించిన డెమోక్రటిక్ ఆజాద్ పార్టీ (డిఎపి)లో చేరిన ఆయన విధేయులు తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. జమ్మూకశ్మీర్ మాజీ ఉప ముఖ్యమంత్రి తారా చంద్, మాజీ మంత్రి పీర్జాదా మొహమ్మద్ సయీద్ సహ 17 మంది కీలక నేతలు కాంగ్రెస్ పార్టీలోకి తిరిగొచ్చారు. చాంద్, బల్వాన్ సింగ్ గులాం నజీ ఆజాద్‌కు విధేయులు. ఆజాద్‌తోపాటు కాంగ్రెస్‌ను వీడిన వీరు ఆయన నెలకొల్పిన డిఎపిలో చేరారు. అయితే రాష్ట్రంలో డిఎపి సెక్యులర్ ఓట్లను చీల్చే ప్రమాదం ఉందని, దానివల్ల బిజెపి బలోపేతం అవుతుందని భావించిన నేతలు తిరిగి సొంత గూటికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. వీరంతా ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు కేజి వేణుగోపాల్, జైరాం రమేశ్, ఎఐసిసి రాష్ట్ర ఇన్‌ఛార్జ్ రజనీ పాటిల్ సమక్షంలో తిరిగి సొంత గూటికి వచ్చారు. ఆజాద్‌తో స్నేహంవల్లే కాంగ్రెస్‌ను వీడి తాము తప్పు చేశామని నేతలు ఈ సందర్భంగా పేర్కొ న్నారు. భారత్ జోడో యాత్ర మరి కొన్ని రోజుల్లో జమ్మూకశ్మీర్‌లో ప్రవేశిస్తున్న నేప థ్యంలో ఈ పరిణామం కాంగ్రెస్‌కు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. నేషనలిస్ట్ కాంగ్రెస్, పిడిపి అధి నేతలు ఫరూక్ అబ్దులా, మెహబూబా ముఫ్తీ, శ్రీనగర్‌లో ఈ యాత్రలో రాహుల్‌తో కలిసి నడుస్తామని ప్రకటిం చారు.దాంతో, జమ్మూకశ్మీర్‌లో రాజకీయ పరిణామాలన్నీ కాంగ్రెస్‌కు అనుకూలంగా మారబోతున్నాయి. కొత్త పార్టీతో ముందుకెళ్లాలని చూసిన ఆజాద్‌కు, అధికారంలోకి రావాలని చూస్తున్న బిజెపికి ఇది మింగుడు పడబోదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# బీహార్‌లో కులాలసర్వే ప్రారంభం

**రెండుదశల్లో కులగణనకు ప్రణాళిక**
**మార్చినాటికి పూర్తి సర్వే నివేదిక**



**పాట్నా, జనవరి 7:** బీహార్‌లోని నితీష్‌కుమార్ ప్రభుత్వం కుల గణనను చేపట్టింది. శనివారం నుంచే ప్రారంభించిన ఈసర్వే ఒక చరిత్రాత్మక సర్వే అని డిప్యూటి సిఎం తేజస్వియాదవ్ అన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు అందుతున్న సంక్షేమపథకాలు క్షేత్రస్థాయికి వెళుతున్నదీ లేనిదీ కూడా తెలుస్తుందని ఆయన అన్నారు. బీహార్‌రాష్ట్రం మొత్తం ఈ సర్వే ప్రారంభం అయింది. మహాఘట బంధన్‌ప్రభుత్వం ఆధ్వర్యంలో బీహార్‌చరిత్రలో మొట్టమొదటిసారి కులగణన జరుగుతోంది. ఈ సర్వేద్వారా ప్రభుత్వం మొత్త ంశాస్త్రీయ వివరాలను సేకరిస్తోంది. ప్రజలకు చేపట్టే అభివృద్ధి, సంక్షేమపథకాలు క్షేత్రస్థాయికి వెళుతున్నదీ లేనిదీ కూడా తెలుస్తుందని ఆర్‌జెడి అదినేత చెప్పారు. భారతీయ జనతాపార్టీ పేదల వ్యతిరేకపార్టీ అని నిరంతరం కులగణనను వ్యతిరేకిస్తూ వచ్చిందని, ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ చొరవతోనే ఈ సర్వే ప్రారభం అయిందని ఆయన అన్నారు. కులగణనను సత్వరమే చేపట్టాలని కూటమిలోని మిత్రపక్ష పార్టీలు కూడా నితీష్‌కుమార్‌పై ఒత్తిడి తెచ్చాయి. బీహార్‌లో రెండుదశల్లో ఈసర్వే పూర్తిచేస్తారు. మొదటిదశలో అన్ని కుటుంబాలను కూడా సర్వేలో చేరుస్తారు. ఈనెల 21వ తేదీ వరకూ ఈ సర్వే చేస్తారు. రెండోదశ సర్వే మార్చిలో ప్రారంభిస్తారు. అన్ని కులాలు ఉపకులాలసర్వే ఇందులో జరుగుతుంది. ఈసర్వేతో వివిద వెనుకబడిన తరగతుల ఆర్థికస్థితిగతులు కూడా తెలుస్తాయని చెపుతున్నారు. తొలివిడతగా పాట్నాలోని బ్యాంక్‌రోడ్‌ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగులు సర్వేనిర్వహించారు. మొత్తం పాట్నా జిల్లాలోని 12,696 బ్లాక్‌లలోను ఈసర్వేను పూర్తిచేస్తామని పాట్నా కలెక్టర్ చంద్రశేఖర్‌సింగ్ తెలిపారు. మార్చినాటికే ఈ కులాల సర్వే పూర్తిచేస్తామని, రాష్ట్రప్రభుత్వం ఈ కసరత్తు కోసం 500 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వంలోని సాధారణపరిపాలనశాఖ ఈ సర్వేను పర్యవేక్షిస్తోంది. నోడల్ ఏజెన్సీగా కూడా వ్యవహరిస్తోంది.

# ఎన్నికల బాండ్లతోనే టిఎంసికి భారీ విరాళాలు!



**కోల్‌కత్తా, జనవరి 7:** తృణమూల్‌కాంగ్రెస్ పార్టీకి వస్తున్న రాబడుల్లో 96 శాతం ఎన్నికల బాండ్లద్వారానే సమకూరింది. పార్టీ ఎన్నికల సంఘానికి ఇచ్చిన వార్షిక ఆడిట్ నివేదికలోనేఈ అంశాన్ని స్పష్టంచేసింది. బాండ్లద్వారా వచ్చిన రాబడులు గత ఏడాది 42 కోట్లుగా ఉంటే 2022లో ఆ మొత్తం 528.14 కోట్లకుపెరిగింది. ఎన్నికల బాండ్లరూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు అందుకుంటున్న సంగతి తెలిసిందే. పార్టీ విడుదలచేసిన ఈ నివేదికప్రకారంచూస్కేత టిఎంసి మొత్తం ఆదాయం గత ఏడాది 545.74 కోట్లరూపాయలుగా చూపించింది. వీటిలో 528.14 కోట్లు ఎన్నికల బాండ్ల ద్వారానే సమకూరింది. 14.36 కోట్లు ఫీజులు, చందాలు, పార్టీ క్రియా శీలక, ప్రాథమిక కార్యకర్తలనుంచి సేకరించిన వసూళ్లనుంచి వచ్చింది. టిఎంసి పరంగా 42కోట్లు ఎన్నికల బాండ్లనుంచి వస్తే ఈ ఏడాది భారీ మొత్తం వచ్చింది. టిఎంసి వ్యయం 132.52 కోట్లుగా ఉంది. ఆ మొత్తం గత ఏడాది 268.33కోట్లుగా ఉంది.



## నిత్యావసరాలపై అధిక ధరల మోత

### ఆందోళనలో పాకిస్తాన్ ప్రజలు

### వార్షిక ధరల పెరుగుదల 30.60 శాతంగా నమోదు

**ఇస్లామాబాద్, జనవరి 7:** ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాకిస్థాన్‌లో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులనెదుర్కొంటున్నట్లు తాజా వార్తా కథనాల ద్వారా తెలుస్తోంది. పాకిస్థాన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ లెక్కల ప్రకారం వార్షిక ధరల పెరుగుదల 30.60 శాతంగా నమోదైంది. ఇప్పటికే చికెన్, గోధుమ పిండి ధరలు విపరీతంగా పెరగగా, తాజాగా వంటనూనెలు, నెయ్యి ధరలు అధికమయ్యాయి. మార్చి మూడో వారం నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానుండటంతో ఆ దేశ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆ సమయంలో వంట నూనెలు, నెయ్యికి 25 శాతంమేర అధిక డిమాండ్ ఉంటుంది. ఆలోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశ ఆర్థికనిపుణులు ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

ఇప్పటికే వంట నూనెలు, నెయ్యి ధరలు లీటర్‌కు సగటున రూ.26 చొప్పున పెరిగాయి. రానున్న రోజుల్లో మరో రూ.20 వరకూ పెరగవచ్చునని అంచనా. డిమాండ్‌కు తగినంతగా సరఫరా లేకపోవడం వల్లే నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయని పరిశీలకులు చెబుతున్నారు. పాకిస్థాన్ ప్రజలు వినియోగించే వంటనూనెల్లో 90 శాతం దిగుమతులపైనే ఆధారపడ్డారు. ప్రస్తుతం ఆ దేశాన్ని నిధుల కొరత వేధిస్తుండటంతో అవసరానికి సరిపడా దిగుమతి చేసుకోలేకపోతున్నారు. ప్రస్తుతమున్న నిల్వలు మూడు, నాలుగు వారాలకు మాత్రమే సరిపోతాయని సరఫరాదారులు చెబుతున్నారు. ఈలోగా దిగుమతులు రాకపోతే ధరలు మరింత పెరగనున్నట్లు వారు తెలిపారు. పాకిస్థాన్ కస్టమ్స్ గోదాముల్లో 3,58,000 టన్నుల వంటనూనె ఉన్నది.అయితే, దానిని మార్కెట్లోకి విడుదల చేయాలంటే బ్యాంకులు లెటర్ ఆఫ్ క్రెడిట్స్ క్లియర్ చేయాలి. పాకిస్థాన్‌లో ఈ వారం ధరల పెరుగుదలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. చికెన్ 16.09శాతం,బాస్మతి బియ్యం 5.16శాతం, గోధుమ పిండి 4.87, అరటిపళ్లు 2.97, ఉల్లిగడ్డలు 2.65, రొట్టెలు1.24, ఉప్పు 1.07 శాతం పెరిగాయి.

## గుజరాత్‌లో చెక్ డ్యామ్‌కు మోడీ తల్లి పేరు



**అహ్మదాబాద్, జనవరి 7:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ తల్లి హీరాబెన్ మోడీ ఇటీవల కన్నుమూసిన విషయం విదితమే. ఆమెకు నివాళిగా గుజరాత్‌లోని ఓ చెక్ డ్యామ్‌కు ఆమె పేరు పెట్టనున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. దాదాపు రూ.15 లక్షలతో రాజ్‌కోట్-కలావడ్ రోడ్డులోని వాగుదాడ్ గ్రామ సమీపంలో న్యారీ నది వద్ద ఈ డ్యామ్‌ను నిర్మిస్తున్నారు. గిర్ గంగా పరివార్ ట్రస్ట్ ఈ డ్యామ్ నిర్మాణ బాధ్యతలను చూసుకుంటోంది. బుధవారం స్థానిక ఎమ్మెల్యే దర్శితాషా, రాజ్‌కోట్ మేయర్ ప్రదీప్ దావ్ సమక్షంలో భూమి పూజ నిర్వహించారు. ప్రధాని మోడీ తల్లికి నివాళిగా ఈ చెక్ డ్యామ్‌కు హీరాబా స్మృతి సరోవర్ అని నామకరణం చేయనున్నట్లు ప్రకటించారు గిర్‌గంగా పరివార్ ట్రస్ట్ వాళ్లు. తద్వారా అయిన వాళ్లు దూరమైనప్పుడు ఓ మంచి పని చేయాలనే ఆలోచన మరికొందరిలో కలుగుతుదని ఆశిస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు ప్రకటించారు. గిర్ గంగా పరివార్ ట్రస్ట్, పూర్తిగా విరాళాల సేకరణతోనే గత నాలుగునెలల్లో 75 చెక్ డ్యామ్‌లు కట్టించింది. ప్రస్తుత డ్యామ్ నాలుగు వందల ఫీట్ల పొడవు, 150ఫీట్ల వెడల్పు ఉంటుందని, ఒక్కసారి డ్యామ్ నిండితే తొమ్మిది నెలల వరకు నీరు ఎండిపోదని, చుట్టుపక్కల గ్రామాలకు నీటి సమస్య తీరనుందని ట్రస్ట్ నిర్వాహకులు ప్రకటించారు.




## అమెరికాలో టీచర్‌పై ఆరేళ్ల విద్యార్థి కాల్పులు

**వాషింగ్టన్, జనవరి 7:** అమెరికాలోని ఓ ఎలిమెంటరీ స్కూల్‌లో దారుణం చోటు చేసుకుంది. ఆరేళ్ల వయసున్న విద్యార్థి ఒకరు గన్‌తో తన టీచర్‌పై కాల్పులు జరిపాడు. దీంతో తీవ్రగాయాలపాలైన టీచర్‌ను మిగతా టీచర్లు ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఈ టీచర్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వివరించారు. ఈఘటనలో విద్యార్థులు ఎవరికీ ఏమీ కాలేదని టీచర్లు తెలిపారు. వర్జీనియా రాష్ట్రంలోని రిచ్నెక్ ఎలిమెంటరీ స్కూలులో శుక్రవారం నాడు ఈ దారుణం చోటు చేసుకుంది. కాల్పులు జరిపిన కుర్రాడిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటన ప్రమాదవశాత్తూ జరిగింది కాదని ప్రాథమిక విచారణలో తేల్చారు. ఆ కుర్రాడి చేతికి గన్ ఎలా వచ్చిందనే కోణంలో విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై సిటీలోని స్కూళ్ల సూపరింటెండెంట్ జార్జ్ పార్కర్ స్పందిస్తూ, ఆరేళ్ల బాటు గన్‌తో కాల్పులు జరిపాడన్న వార్త తనను షాక్‌కు గురిచేసిందని అన్నారు. టీనేజ్ పిల్లలకు తుపాకులు అందుబాటులోలేకుండా చూడాలని తల్లిదండ్రులకు ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా గతేడాది అమెరికాలో జరిగిన తుపాకీ కాల్పుల ఘటనల్లో 44వేల మంది చనిపోయారని అధికారులు చెప్పారు. ఇందులో దాదాపు సగం హత్యలు, ప్రమాదాలు, ఆత్మరక్షణ కోసం జరిగినవి కాగా, మరో సగం ఆత్మహత్యలని పేర్కొన్నారు.

## 66.81 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా బాధితులు

### 67.10 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా,జనవరి 7:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ మహమ్మారిగానే విస్తరిస్తోంది. శనివారం నాటికిమొత్తం 66.81 కోట్లమందికికరోనాసోకినట్లు తేలింది. వారిలో చికిత్స పొందుతూ 67.10 లక్షలమందిచనిపోయారు. మరో 44,684 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 63.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.19 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.35 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.86లక్షలమంది చనిపోయారు. మరో 7429 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.19 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.82 లక్షల మందిచనిపోయారు. మరో 10,239 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.66 కోట్లవరకూ ఉన్నాయి. మరో 37.74 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో మొత్తం 20.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.15 లక్షలమందిచనిపోయారు. మరో 15,6896 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 19.44కోట్లకుపైగా ఉంటే మరో 1.30 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనాకేసులు 6.71 కోట్లకుపైగా నమోదుకాగా 13.43 లక్షలమంది చనిపోయారు. మరో 10,335 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 10.58 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,371 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,44,588 మంది ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.37 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 23,701 మంది చనిపోయారు. రికవరీలు 1.34కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,56,684 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు అందుతున్నాయి.

## 19న వాహనాల వేలం

**పీఎం పాలెం, జనవరి 7 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ ఆదేశానుసారం డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఈ నెల 19న విశాఖపట్నం జిల్లాకు సంబంధించిన పని చేయని 21 వాహనాలు కొనుగోలు పోర్టల్ వెబ్‌సైట్ ద్వారా ఈవేలంలో విక్రయించుటకు నిర్ణయించారని ఈ నెల 21వాహనాలు వేలం-1 జరుగునని ఉదయం 10 నుంచి సాయంత్రం 5గం. వరకు జరుగునని వివరాలకోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈవేలం పోర్టల్‌ను పరిశీలించగలరని కోరారు.



## ఆటోలో ఓవర్‌లోడ్ వేస్తే కఠిన చర్యలు

**మాధవధార, జనవరి 7 ప్రభాతవార్త**

ఆటోలలో అధిక ప్రయాణీకులను తీసుకువెళ్తే కఠిన చర్యలు తప్పవని డిటిసి రాజారత్నం తెలిపారు. నగరంలో ఆటోలలో అధిక ప్రయాణీకులను ఎక్కించుకుని తిరుగుతున్నాయని మా దృష్టికి వచ్చిందని ఆటోడ్రైవర్లు, యజమానులు ఆటోలలో అధిక ప్రయాణీకుల్ని ఎక్కించుకుని తీసుకువెళ్లకూడదని ఉప రవాణా కమిషనర్ జి.సి.రాజారత్నం తెలిపారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఓవర్ లోడ్ వేసిన ఆటోలపై తనిఖీలు చేసి నిబంధనలకు విరుద్ధంగా ఓవర్ లోడ్ వేసిన వాహనాలపై కేసులను నమోదు చేసి జరిమానాతో పాటుగా ఆ వాహనాన్ని సీజ్ చేస్తామని కావున ఆటో డ్రైవర్లు ఓవర్లోడు వేయకుండా తిరగమని ఆయన తెలిపారు.

## కాఫీ రైతులకు 30 బేబీ పల్పలు పంపిణీ



**జి.మాడుగుల, జనవరి 7 ప్రభాతవార్త**

మండలంలో కుంబిడిసింగి పంచాయితీ సంగం గ్రామంలో శనివారం కాఫీ రైతులకు 30 బేబీ పల్ప్సర్లను జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ చైర్‌పర్సన్ మినుముల సరస్వతీదేవి, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ అందజేశారు. ఏఈఓ అప్పలనాయుడు, ఎఫ్‌సిఎంజె పాత్రుడు, లైజన్ వర్కర్లు కాఫీ రైతులు పాల్గొన్నారు.

## తులసీరావు కుటుంబ సభ్యులను పరామర్శలు

**యలమంచిలి, జనవరి 7 ప్రభాతవార్త**



గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం కన్నుమూసిన విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు కుటుంబ సభ్యులను శనివారం రాజ్యసభ సభ్యులు బిజెపి నేత జి.వి. ఎల్. నర్శింహరావు, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబులు పరామర్శించారు. యలమంచిలిలో తులసీరావు స్వగృహానికి వెళ్లి తులసీరావు సతీమణి జయమ్మ, కుమారుడు ఆనంద్, కుమార్తె పిల్లా రమాకుమారిలతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

## ఖాళీ బిందెలతో మహిళలు నిరసన

**నర్సీపట్నం జనవరి 7 ప్రభాతవార్త**



నర్సీపట్నం మండలం చెట్టుపల్లి ఎస్సీ కాలనీకి చెందిన దళిత మహిళలు మంచినీటికోసం శనివారం ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో సుమారు నెల రోజులుగా మంచినీళ్లు లేక అనేక అవస్థలు పడుతున్న విషయాన్ని సంబంధిత అధికారులకు గోడు వినిపించినప్పటికి పట్టించుకోని పరిస్థితి ఉందన్నారు. ఎస్సీ కాలనీలో నీటి సమస్య కాకుండా సైడ్ డ్రైనేజీలు లేక, వీధిదీపాలు లేక మురికి కాలువల పూడికతీత తీయడం లేదన్నారు. దీంతో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారన్నారు. ఎస్సీ కాలనీ మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, ఎంపిడిఒకు విన్నవించినా స్పందన లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి తక్షణమే మంచినీటి సమస్య పరిష్కరించడంతో పాటు మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా మహిళల ఆంధ్ర గోళన విషయాన్ని తెలుసుకున్న నర్సీపట్నం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుపరాల రాంతల్లి, రూపరాల దారాలమ్మ, పుడతా లక్ష్మి, మారుతి రమణమ్మ, కుపరాల దేవమ్మ, కుపరాల అచ్చియ్యమ్మ మహిళలు పాల్గొన్నారు.

## అర్హులందరికి పింఛన్లు అందిస్తాం : ఎమ్మెల్యే



**నర్సీపట్నం జనవరి 7 ప్రభాతవార్త**

ఎట్టి పరిస్థితుల్లో అర్హులందరికి పింఛన్లు అందించడం జరుగుతుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. శనివారం పెదబొడ్డేపల్లి సచివాలయంలో నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహనరెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకొని దశల వారీగా పింఛన్ల నగదు పెంచి అందిస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. కొన్ని పింఛన్లు వెరిఫికేషన్ వల్ల ఆలస్యమైందని, వాటిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఆలస్యమైనప్పటికీ పింఛన్లు అందించడం జరిగిందన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 1360 మంది లబ్దిదారులకు ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేసిందన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాజకీయాలతో ప్రమేయం లేకుండా అర్హత ఉండి సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే వలంటీర్లే లబ్దిదారుని ఇంటికి వెళ్లి పింఛన్ అందిస్తున్నారన్నారు. నర్సీపట్నంలో రోజురోజుకూ జనాభా పెరిగిన వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువయ్యాయన్నారు. దీని కోసం నర్సీపట్నం నుంచి పెదబొడ్డేపల్లి మదుం వరకు రోడ్డును విస్తరణ చేసేందుకు నిధులు మంజూరు. చేయాలని ముఖ్యమంత్రిని కోరడంతో రూ.10కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీంతో రోడ్డు వెడల్పుతో పాటు డివైడర్, క్రీన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వదిలేసిన వెంకటేశ్వరస్వామి గుడి నుండి కొత్తవీధి మీదుగా పెదబొడ్డేపల్లి రహదారికి రూ.6 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. కమిషనర్ కనకారావు, వైస్ చైర్మన్ ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్ గొలును నరసింహమూర్తి, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ, కౌన్సిలర్లు బోడపాటి సుబ్బలక్ష్మి, సిరసపల్లి నాని, బేతిరెడ్డి రత్నం, క్రి చైతన్య, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ చోటి, నాయకులు బేతిరెడ్డి రత్నం, తమరాన శ్రీను, మామిడి శ్రీను, దనిమిరెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రజలకు తోడుగా జగనన్న ప్రభుత్వం: ఎమ్మెల్యే


**హుకుంపేట, జనవరి 7 ప్రభాతవార్త**



సంక్షేమ పథకాలను అందిస్తూనే ప్రతి గడపకు వెళుతూ పేద ప్రజల కష్ట సుఖాలను తెలుసుకుంటూ ప్రజలకు తోడుగా ఉండే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శని వారం గత్తుం పంచాయితీ కిముడుపుట్టు, మంచిపుట్టు, జీలుగులపుట్టు, చిటిపుట్టు గ్రామాల్లో ఆయన స్థానిక నాయకులతో కలిసి ఉదయం 6గంటలు సమయానికే పర్యటించారు. గ్రామాల్లో ఎమ్మెల్యేకు పూలమాలలతో ఘనంగా గిరిజనులు స్వాగతం పలికారు. ఈ నేపధ్యంలో ఆయా గ్రామాల్లో 231 గడపలకు వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ప్రజల సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. గిరిజనులతో కలిసి గిరిజనుల అల్పాహారం సోడే అంబలిని భుజించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే గడపగడపకు వెళ్లి ప్రజల కష్ట సుఖాలను అడిగి తెలుసుకుంటూ ప్రజలకు అండగా ఉండాలంటు ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ఆలోచన చేసే గొప్ప ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని అన్నారు. ప్రజలకు పథకాలు అందించడమే కాకుండా అన్నివేళల, కష్టసుఖాల్లో తోడు టానని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేస్తూ 98 శాతం నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. అన్ని గ్రామాల్లో రోడ్డు, మంచినీరు, డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలు తీరుస్తామన్నారు. మండల అధ్యక్షులు గెమ్మెలి కొండబాబు, స్థానిక సర్పంచ్ పాడి పోతురాజు, ఎంపిటిసి సభ్యురాలు సం బాయి కొండమ్మ, సొసైటీ బ్యాంకు చైర్మన్ రామకృష్ణ స్థానిక నాయకులు శోభన్, భీమ్ నాయుడు, చిన్నయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలకు పౌష్టికాహారం అందించాలి

**ఎస్.రాయవరం, జనవరి 7 ప్రభాతవార్త**




కిశోర బాలికలకు రక్తహీనత లేకుండా మంచి పౌష్టికాహారం అందించాలని ఏరియా కో-ఆర్డినేటర్ కె.సత్య నారాయణ తెలిపారు. శనివారం ఎస్. రాయవరంలో మహిళా సమాఖ్య భవనంలో ఏపీఎం కె.శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బంది బాలికలకు విటమిన్, ప్రొటీన్లు కలిగిన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని, ఇంట్లో తల్లిదండ్రులు బాలికల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, వారికి ఆకుకూరలు, తృణ ధాన్యాలు పండ్లు, తినే ఆహారంలో ఎప్పుడు ఉండేలా చూసుకోవాలని తద్వారా వారికి రక్త హీనత లేకుండా చూడగలమని తెలిపారు. బాలికలకు ఎప్పటికప్పుడు హిమోగ్లోబిన్ శాతం తగ్గకుండా టాబ్లెట్లు అందజేయాలని అంగన్వాడీ, ఆశా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసిలు, విఓఎలు, అన్ని గ్రామాల పొదుపు సంఘం ప్రెసిడెంట్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆఫీసర్ అనూష, ఏఎన్ఎం శ్రీరాములు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల ఫిర్యాదులకు 1967 ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్

### 10వ తేదీ నుండి అందుబాటులోకి : జేసి శివ శ్రీనివాసు

**పాడేరు, జనవరి 7,ప్రభాతవార్త**

వినియోగదారుల ఫిర్యాదులకోసం ప్రత్యేకంగా 1967 ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్‌ను పౌర సరఫరాల శాఖ ఏర్పాటు చేసినట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు తెలిపారు. ఈ నంబర్ ఈ నెల 10వ తేదీ నుండి అందుబాటులోకి వస్తుందన్నారు. వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పౌర సరఫరాలకు సంబంధించిన ప్రజా పంపిణీ వ్యవస్థ, ధాన్యం సేకరణ, గ్యాస్, పెట్రోల్, తూనికలు కొలతలు, బియ్యం కార్డు సేవలు తదితర ఫిర్యాదులు ఈ నంబర్ ద్వారా స్వీకరించి రిజిస్టర్‌లో నమోదు చేసి నమోదు సంఖ్యను ఫిర్యదుదారునికి అందజేయటం జరుగుతుందని తద్వారా ఫిర్యాదు పరిష్కార దశను ఆన్లైన్లో తెలుసుకోవచ్చని జేసి వివరించారు. ఇదివరకు పౌరసరఫరాల సేవలకు 18004250092 నంబరు, ఒకే దేశం ఒకే రేషన్ కార్డు సేవలకు 18004253157 నంబరు, రాష్ట్ర ఆహార కమిషన్ సేవలకు 18004252388 నంబరు, తూనికలు కొలతలు సేవలకు 18004254202 నంబర్లకు ఫిర్యాదు చేయాల్సి వచ్చేదని, ప్రస్తుతం ఈ అన్ని సేవలకు సంబంధించి ఒకే ఇంటిగ్రేటెడ్ నంబరు 1967 అందుబాటులోకి తీసుకు రావటం జరిగిందని, జేసి స్పష్టం చేశారు.

## మత్స్యకారుల పధకాలను సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్

**పాడేరు, జనవరి 7,ప్రభాతవార్త**

జిల్లాలోని మత్స్యకారులు ఆ శాఖ ద్వారా అమలు చేస్తున్న పధకాలను సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ మహిళా మత్స్యకారులకు 60శాతం, జనరల్, బిసి మత్స్యకారులకు 40 శాతం సబ్సిడీతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని లబ్దిదారులు వినియోగించుకోవాలని సూచించారు. వెయ్యి హెక్టార్ల విస్తీర్ణం కలిగిన రిజర్వాయర్లలో చేప పిల్లల పెంపకానికి రూ.3 లక్షలు, మంచి నీది రిజర్వాయర్లలో కేజ్ కల్చర్‌కు రూ.3 లక్షలు, ఐసు బాక్స్‌తో కూడిన మోటార్ సైకిల్ సరఫరాకు రూ.75 వేలు, ప్రత్యక్ష చేపల విక్రయ కేంద్రం (నిర్దేశిత ప్రదేశం లేదా మొబైల్) ఏర్పాటుకు రూ.20 లక్షలు, ఇన్సులేటెడ్ నాలుగు చక్రాల వాహనంకు రూ.20 లక్షలు, ఐసు బాక్సుతో కూడిన మూడు చక్రాల వాహనంకు రూ.3 లక్షలు, చేపల రిటైల్ మార్కెట్ (హబ్) నిర్మాణంకు రూ.కోటి, ఫిష్ కియోస్క్ నిర్మాణానికి రూ.10 లక్షలు, ఫిష్ వేల్యూ యాడెడ్ ఎంటర్ప్రైజ్ ఉనిట్ల ఏర్పాటుకు రూ.50 లక్షలుగా నిర్ణయించటం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఆసక్తి ఉన్న మత్స్యకారులు వారి సమీపంలో ఉన్న సచివాలయ డిజిటల్ సహాయకుల ద్వారా ఈ-మత్స్యకార్ వెబ్‌సైట్ ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, ఫోటోతో కూడిన దరఖాస్తుతో పాటు అవసరమైన డాక్యుమెంట్లు, ప్రాజెక్ట్ రిపోర్టులు అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఇతర వివరాలకు 9701857618, 8143916878 నంబర్లలో సంప్రదించాలన్నారు.

## ప్రమాదకర ప్రదేశాల్లో సైన్ బోర్డ్స్ ఏర్పాటు

**పాడేరు, జనవరి7,ప్రభాతవార్త**




పాడేరు ఘాట్ రోడ్డులో ప్రమాదాలు తరుచూ జరిగే మలుపులు వద్ద, ప్రమాదకర రోడ్డు స్థలాలు వద్ద పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సుధాకర్ ఆధ్వర్యంలో సైన్ బోర్డ్లను శనివారం ఏర్పాటు చేశారు. ఈ బోర్డులను పాడేరు ఘాట్ రోడ్‌లో పలు చోట్ల చింతలవీధి జంక్షన్, బంగ్లా (కలెక్టర్) వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## పిఓ గోపాలకృష్ణను కలిసిన అరకు ఎమ్మెల్యే పాల్గుణ

### పిఓతో పలుముఖ్య సమస్యలపై చర్చా



**పాడేరు, జనవరి7, ప్రభాతవార్త**

ఐటీడీఏ పాడేరు ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణతో అరకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ శనివారం పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అరకు నియోజకవర్గ పరిధిలోని నెలకొని ఉన్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. పాడేరు ఐటీడీఏ అరకు, నియోజకవర్గం, పరిధిలోని అన్ని గ్రామాలకు మిషన్ కనెక్టు రోడ్డు సౌకర్యం త్వరితగతిన మంజూరు చేయాలని ఇదివరకే అరుకు నియో జకవర్గ పరిధిలో జరిగిన పలు ముఖ్యమైన అభివృద్ధి పనులకు గాను బకాయి సొమ్ములను వెం టనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణను ఎమ్మెల్యే పాల్గుణ కోరగా ముఖ్యమైన సమస్యలపై త్వరలోనే ముందడుగులు వేస్తాయని పాడేరు ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే పాల్గుణ పేర్కొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐసీడీఎస్ పీడీ సూర్యలక్ష్మి

**పాడేరు, జనవరి7,ప్రభాతవార్త**



అల్లూరిశీతారామరాజు జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మి పాడేరు మండలం నడింవీధి, చింతలవీధి, ఆడారిమెట్ట అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు పెడుతున్న మెనూపై సిబ్బందిని అడిగి తెలుసుకుంటూ ఆరా తీశారు. పాఠశాల క్యాలెండర్ ప్రకారం అంశాలు వారీగా ప్రణాళికలు వారీగా బోధించాలన్నారు. ప్రీ స్కూల్ యాక్టువిటీ పుస్తకాలను పిల్లలు చేత రాయించాలని పీడీ సూచించారు. గర్భవతులు సీమాంతం నిర్వహించి వెయ్యి రోజులు సంరక్షణ గురించి, పౌష్టికాహారం గురించి వివరించాలని పీడీ సూర్యలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐసీడీఎస్ పిఓ జాన్సీరాణి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## పోలీస్ సర్కిల్ భవనం ప్రారంభించిన బూడి

**మాడుగుల జనవరి 7 ప్రభాతవార్త**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం దానిలో భాగంగా వారికి కావలసిన వసతి సౌకర్యాలు కల్పించడంలో కూడా అంతే శ్రద్ధ వహిస్తుందని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. శనివారం మాడుగుల నియోజకవర్గం పరిధిలో గల కోటపాడు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయం, అతిథి గృహ సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అదే స్థాయిలో పోలీస్ సేవలనదించేందుకు అవసరమైన వసతి సౌకర్యాలు కూడా కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు చెప్పారు. అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి కూడా పాల్గొని మాట్లాడారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరికృష్ణ, జడ్పిటిసి అనురాధ ఎంపీపీ జగన్ మోహన్ స్థానిక నాయకులు జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పిఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల నూతన కార్యవర్గం

**చోడవరం జనవరి 7 ప్రభాతవార్త**



ఎపిపిఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం చోడవరం తాలూకా యూనిట్ ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగాయి. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన ఈ ఎన్నికల్లో యూనిట్ అధ్యక్షునిగా ఎల్.కామేశ్వరరావు, పరిపాలనాధికారి మండల పరిషత్ చీడికాడ, సెక్రటరీగా సి.హెచ్ సింహాచలం, టైపిస్టు మండల పరిషత్ వి.మాడుగుల, వైస్ ప్రెసిడెంట్‌గా వి.రామారావు, సీనియర్ అసిస్టెంట్ మండల పరిషత్ చోడవరం, ట్రెజరర్‌గా బి.పుష్పలత, రికార్డు అసిస్టెంట్, జడ్పీ జిహెచ్ఎస్ చోడవరం, జాయింట్ సెక్రటరీగా ఏ బాలాజీరావు, జూనియర్ అసిస్టెంట్ జడ్.పి.హెచ్.ఎస్ వి.మాడుగుల, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా డి.కొండలరావు, జూనియర్ అసిస్టెంట్, పిఐయు చోడవరం, కె.శ్రీనివాసరావు, రికార్డు అసిస్టెంట్, జడ్.పి.హెచ్.ఎస్‌వి మాడుగుల ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జి.గంగాధర్ ప్రకటించారు. నూతన కార్యవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈఎన్నికల కార్యక్రమంలో చోడవరం, వి.మాడుగుల, చీడికాడ మండల పరిషత్ కార్యాలయాలు,ఇంజనీరింగ్ సబ్ డివిజన్ ఆఫీస్, 3 మండలాల్లోని జడ్.పి.హైస్కూలులకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు. ఏకగ్రీవ ఎన్నిక పట్ల జిల్లా సంఘం తరుపున యూనిట్ సభ్యులందరికి జిల్లా అధ్యక్షులు ఎస్.సత్తిబాబు అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా గౌరవాధ్యక్షులు కూర్మరావ్ హాజరై ఎన్నికైన కార్యవర్గాన్ని అభినందించారు.

## మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లో పర్యటించిన డిఎఫ్ఓ

**గూడెంకొత్తవీధి జనవరి 7 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలం మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాలుగా పేరుగాంచిన గాలికొండ రహదారిపై అటవీశాఖ, ఇంజినీరింగ్ శాఖాధికారులు శనివారం పర్యటించి సర్వే నిర్వహించారు. గాలికొండ-పెదలంక రహదారిని గాలికొండ బత్తునూరు, పెదలంక వరకూ 17 కిలోమీటర్లు రహదారిని రూరల్ కనెక్టవిటీ ప్రోగ్రం(ఆర్‌సీపీ) కింద రూ.15 కోట్లు అంచనా వ్యయంతో నిర్మించడానికి నిధులు విడుదలయ్యాయి. అయితే ఈ రహదారికి అటవీ అనుమతులు రాకపోవడంతో పనులు నిర్వహణలో జాప్యం జరిగింది. దీనిపై ఉన్నతస్థాయిలో కసరత్తు చేసి కోటవురట్ల రాజుపేట వద్ద సుమారు 8 హెక్టార్లు భూమిను కేటాయించారు. ఈ నేపథ్యంలో అటవీశాఖ నష్టం పరిశీలించడానికి అటవీశాఖ డీఎఫ్‌వో సూర్యానారాయణ పడాల్, రేంజి అధికారి శ్రీనివాస్, పిఆర్ డీఈ కళ్యాణ్‌కుమార్, ఏఈ ప్రకాష్‌లు ఆధ్వర్యంలో బృందం పరిశీలించింది. ఇందుకు సంబంధించి మ్యాప్‌లు సిద్ధం చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన తరువాత అనుమతులు వస్తాయని అధికారులు తెలిపారు.

## వైద్య చికిత్సకు పైలా ఆర్థిక సాయం



**మాడుగుల, జనవరి 7 ప్రభాతవార్త**

ఊపిరితిత్తుల సమస్యతో గత రెండేళ్లుగా మంచాన పడి వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న దేవరాపల్లికి చెందిన శ్రీకాకుళపు దుర్గాప్రసాద్ అనే యువకుడుకు మాడుగుల నియోజకవర్గం టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు శనివారం రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయన దుర్గాప్రసాద్ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పైలా యువసేన మండల అధ్యక్షులు గట్రెడ్డి కొండలరావు, టీడీపి దేవరాపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గొర్లె దేముళ్ళు, కార్యదర్శి బండారు అప్పలనాయుడు, సహాయ కార్యదర్శి గవిరెడ్డి దేముళ్ళ(సింహ) తదితరులు పాల్గొన్నారు.

## అదనపు వ్యాపారాలు ద్వారా సంఘానికి అధిక ఆదాయం : విప్ ధర్మశ్రీ

**చోడవరం, జనవరి 7 ప్రభాతవార్త**



సహకార సంఘాలలో ప్రస్తుత కార్యకర్త పాటు నూతన వ్యాపారాలు చేపట్టడం ద్వారా సంఘానికి అధిక ఆదాయం లభించగలదని తద్వారా సభ్య రైతులకు మరిన్ని డివిడెంట్ అందించవచ్చని స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు కరుణధర్మశ్రీ అన్నారు. శనివారం సాయంత్రం చోడవరం సహకార సంఘంలో సభ్యులు డివిడెంట్లు అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. నిజానికి ఈ సహకార వ్యవస్థ 2004 ముందే నిర్వీర్యం అయిందని, అయితే అప్పుడే అధికార పగ్గాలు చేపట్టిన స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సహకార వ్యవస్థ బలోపేతం చేసేందుకు తీసుకున్న చర్యలు మూలంగా నేడు సహ కార సంఘాలు ఊపిరి పోసుకున్నాయని చెప్పారు. ఆనాటి కేంద్ర ప్రభుత్వం కూడా పంట రుణా లు రద్దు చేయడంతో సహకార వ్యవస్థ పునర్జీవనం పోసుకుందని చెప్పారు. ఇప్పటికీ సహకార రంగంలో పనిచేసిన పలు చక్కర కర్మాగారాలు నిర్జీవంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం పని చేస్తున్న సంఘాలు వాటి కార్యకలాపాలతో పాటు సంఘానికి ఆదాయం చేకూర్చే వ్యాపారాలు చేపట్టి మరిన్ని లాభాలు పొందాలని కోరారు అందుకు కావలసిన సహకారం అందించగలమన్నారు. ఏకాగ్రత నిజాయితీ పట్టుదల సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందించగలరని చెప్పారు. ఈ సందర్భంగా సంఘంలో గల సభ్య రైతులకు డివిడెండ్లను చెక్కుల రూపంలో అందజేశారు. సంఘ అధ్యక్షుడు దన్నిన వెంకటరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన సంఘ కార్యాలపాలు వివరిస్తూ ఎంతో నమ్మకంతో ధర్మశ్రీ తనకి బాధ్యత అప్పగించారని వారి నమ్మకం అపనమ్మకం కాకుండా సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ నేడు 3400 మంది సభ్యులకు 7,60 లక్షల రూపాయలు డివిడెండ్ రూపంలో అందజేస్తున్నట్టు చెప్పారు. అలాగే సంఘంలో ప్రస్తుతం నెలకొన్న సభ్యుల సంఖ్య, అప్పులు రుణాలు వ్యాపారాలు వివరాలను వివరించారు. ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీకి శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. సంఘ కార్యదర్శి గోవాడ సింహాచలం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చోడవరం ఎంపీపీ గాడి కాసు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాకు సత్యారావు, మాజీ చైర్మన్ వేంపల్లి ఆనంద్ ఈశ్వరరావు, గ్రామ సర్పంచ్ బండి శ్రీను, డిసిసిబి డైరెక్టర్ మూడెడ్ల శంకర్రావు, వైసిపి నాయకులు పల్ల నర్సింగరావు, ఓరుగంటి నెహ్రూ బాబు, బైనా ఈశ్వరరావు, సన్నాఫ్ సత్యారావు, కోన చంద్రావు, వెచలపు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామికి నవనీత సేవ

**భీమునిపట్నం, జనవరి 7, ప్రభాతవార్త**



భీమిలీ శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారికి నవనీత సేవ సమర్పించడమైనది. ఈ వెన్న అలంకరణ భక్తుల దర్శనార్థం ఈ నెల6 శుక్రవారం, 7 శనివారం ఈ రెండు రోజులు మాత్రం దర్శనం లభిస్తుం దని ఆదివారం ఉదయం 10గం.కు నవనీత విసర్జన, అభిషేకం, అనంతరం శేష వెన్న ప్రసాదం వితరణ జేయబడును. కావున భక్తులు అందరూ ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదం స్వీకరించగలరు. ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామచంద్ర మూర్తి, కె.ఎస్.ఎన్.మూర్తి, కెవి.భానోజీరావు, కె.శ్రీనివాసరావు, వి.తాతాజి, వారి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, మనోజ్, విష్ణు వారి పర్యవేక్షణలో విశేషంగా నిర్వహించారు.

## నో బ్యాగ్ డే సంబరాలు



**భీమునిపట్నం, జనవరి 7, ప్రభాతవార్త**

ఒకటవ వార్డు, జివిఎంసి ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం. రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో విద్యార్థులచే నో బ్యాగ్ డే సంబరాలు నిర్వహించారు. విద్యార్థులల్లో నిగూఢంగా దాగిఉన్న అంతర్గత శక్తులను వెలికతీసేందుకు ఈ నో బ్యాగ్ డే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. తంతి తపాలా పెట్టె, పక్షి గూళ్ళు, కాగితాలతో, మట్టితో పక్షుల,జంతువుల బొమ్మలు తయారు చెయ్యడం, అట్ట ముక్కలతో ఫోటో ఫ్రేమ్స్, వివిధ రకాల చిత్రాలు అదేవిధంగా చింత పిక్కలతో, ఆకులతో, వర్ణమాల, గుణింతాలు, పద పట్టికలు తయారు చేశారని హెచ్.ఎం తెలిపారు. ఉపాధ్యాయులు నరహరి శెట్టి రమేష్ బుగత మల్లిక, పిన్నింటి నాగమణి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మానసా దేవి, నాంది టూషన్ టీచర్ ఉష పాల్గొన్నారు.

## ఘనంగా విజ్ఞాన్ విహార్ ఆవాస విద్యాలయం 43వ వార్షికోత్సవం

**ఆనందపురం జనవరి7 ప్రభాతవార్త**



మండలంలో గుడిలోవ విజ్ఞాన్ విహార్ ఆవాస్ విద్యాలయంలో కళా వైజ్ఞానిక ప్రదర్శనలు ఘనంగా ప్రారంభించారు. ఈ పాఠశాలలో నిర్వహించు ప్రదర్శనలు భారతదేశ మొదటి మహిళ సైకియాట్రిస్ట్ హరిచంద్ర తీరిటికల్ ఫిజిక్స్ శత జయంతి సంవత్సరం సందర్భంగా అంకితమిచ్చినట్లు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వైవిఎస్ చంద్రశేఖర్ సైంటిస్ట్-ఎఫ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ చదువు, వృత్తితో పాటు దేశ సేవ యొక్క ఆవశ్యకతను వివరించారు. విద్యార్థి చదువుతోపాటు మంచి నడవడికతో దేశ ప్రయోజనాల కోసం ఉపయోగపడే పరికరాలపై పరిశోధనలు చేస్తే దేశ అభివృద్ధి పురోగతిలో ఉంటుందని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దూసు రామకృష్ణారావు పేరు రామకృష్ణమూర్తి పివి నారాయణరావు జి సుబ్రమణ్యేశ్వరరావు కె ఎస్ ఎస్ రాజేశ్వరరావు పి నాగలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలు పట్ల ప్రతీ ఒక్కరూ ఆసక్తి చూపాలి

**భీమునిపట్నం, జనవరి 7, ప్రభాతవార్త**



క్రీడలు, వ్యాయామం పట్ల ప్రతీ ఒక్కరూ ఎప్పుడూ ఆసక్తి చూపాలనీ నార్త్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ ఇండియా రీజియన్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టోఫర్ అన్నారు. తగరపువలస దగ్గర ఉన్న ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం జూనియర్స్ వార్షిక క్రీడా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ క్రీడలలో పాల్గోవడం వలన వారు ఉత్సాహంగా ఉంటారనీ చెప్పారు. జీవితాంతం క్రీడలు, వ్యాయామం పట్ల ఆసక్తి ఉండాలనీ, క్రీడలు అనేవి పాఠశాల నుండి ప్రారంభమవుతాయనీ చెప్పారు. ఓక్రిడ్జ్ పాఠశాల ఎప్పుడూ క్రీడలు పట్ల ఆసక్తి చూపుతుందనీ చెప్పారు. ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ విద్యార్థులు రంగు రంగు దుస్తులు ధరించి క్రేబ్రిడ్జ్ ఎర్లీ ఇయర్స్, ప్రైమరీ యొక్క చిన్న టోల్స్ ప్రదర్శన అందరోనీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ తైక్వాండో పోటీలకు అనిల్ నీరుకొండ దంత వైద్య విద్యార్థిని ఎంపిక



**భీమునిపట్నం, జనవరి 7, ప్రభాతవార్త**

జాతీయ తైక్వాండో పోటీలకు అనిల్ నీరుకొండ దంత వైద్య విద్యార్థిని ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.వంశీకృష్ణ తెలిపారు. అమృతసర్‌లోని గురునానక్ దేవ్ విశ్వవిద్యాలయంలో జనవరి 9 నుంచి 12 వరకు నిర్వహించే తైక్వాండో పోటీలకు బిడిఎస్ ఆఖరి సంవత్సరం చదువుతున్న దంత వైద్య విద్యార్థిని ఎల్‌టి భువనేశ్వరి ఎంపికయ్యారనీ చెప్పారు. డా.వైఎస్.ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం తరుపున ఇద్దరు విద్యార్థులు దీనికి ఎంపికయ్యారనీ చెప్పారు. భువనేశ్వరిని ప్రిన్సిపల్ డా.ఎల్ వంశీకృష్ణారెడ్డి, కాలేజ్ యాజమాన్యం అభినందించారు. అన్ని రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

## వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం

**భీమునిపట్నం, జనవరి 7, ప్రభాతవార్త**



భీమిలి నియోజకవర్గం చిలుకూరి బాలాజీ లేఔట్‌లో జరిగిన వై.ఎస్.ఆర్.సి.పి. కార్యకర్తల ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డికి భీమిలి శాసనభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో జ్ఞాపిక అందజేసిన భీమిలి వై.ఎస్.ఆర్.సి.పి. సీనియర్ నాయకులు భింగి హరికిరణ్ రెడ్డి, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, పందిరి విజయ్, శిరపు వంశీ కృష్ణ, కొంకి వెంకటేష్ , నమ్మి లక్ష్మణ్, ప్రగడ చంటి పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం 8 జనవరి 2023




శ్రీ సంపత్ వినాయనగర్ దేవాలయంలో హుండీ లెక్కింపు

వార్త 11లో



విశాఖ విమానాశ్రయంలో వైవీ సుబ్బారెడ్డికి స్వాగతం పలుకుతున్న వైసీపీ నేతలు

# ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలు అమలు

- రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో అత్యధిక మెజార్టీ తేవాలి - టీడీపీ హయాంలో పథకాల సొమ్ము స్వాహా చేసిన జన్మభూమి కమిటీలు
- హౌస్ కమిటీ భూముల సమస్యకు తొందరలో పరిష్కారం : గాజువాక నియోజకవర్గ పార్టీ సమావేశంలో టీటీడీ చైర్మన్, వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి





విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త

దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ కార్యక్రమాలను అవినీతికి తావు లేకుండా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని సీట్లలో అత్యధిక మెజారిటీ వచ్చేలా చేసి మద్దతుగా నిలవాలని టీటీడీ చైర్మన్, వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి కోరారు. మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన గాజువాక వైఎస్సార్ సీపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మిగతా11లో



# కోల్డ్ స్టోరేజ్, డార్క్ రూమ్ లీడర్లుగా ఉత్తరాంధ్రపై చర్చించేది?

- చర్చా వేదికలో పాల్గొన్న వారంతా చంద్రబాబు పల్లకి మోసేవారే!- విశాఖ రాజధాని కావాలని ఎందుకు చర్చించలేదు? - ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలు పట్టించుకోరా?
- కేఏ పాల్‌తో పోటీ పడుతున్న కేసీఆర్: ఘాటైన విమర్శలు చేసిన మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త

కోల్డ్ స్టోరేజ్ నాయకులు, డార్క్ రూమ్ లీడర్స్, చంద్రబాబును ఎంత వేగంగా ముఖ్యమంత్రిని చేయాలన్న తపనతో ఉన్న నేతలంతా కలిసి ఉత్తరాంధ్ర చర్చా వేదిక సమావేశం నిర్వహించడం హాస్యాస్పదంగా, విడ్డూరంగా ఉందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యానించారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ చర్చా వేదికలో ఉత్తరా ంధ్రకు సంబంధం లేని నేతలు, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడితో కలిసి పోటీ చేయాలనుకునేవారే ఎక్కువగా ఉన్నారని అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసమే వీరు నిజంగా చర్చించి ఉంటే విశాఖ కేంద్రంగా పరిపాలన రాజధాని కావాలని ఎందుకు కోరలేదని ఆయన ప్రశ్నించారు. దీన్ని బట్టి ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలను ఈ వేదికపై ఉన్న నాయకులు ఎవరికీ పట్టనట్లు కనిపిస్తోందని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. సభకు అధ్యక్షత వహించిన కొణతాల రామకృష్ణ, అయ్యన్నపాత్రుడు, నాదెండ్ల మనోహర్, రుద్రరాజు, చంద్రబాబు పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు రామకృష్ణ ఉత్తరాంధ్రపై ప్రేమ కురిపిస్తూ మాట్లాడిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. ఉత్తరాంధ్రలో మనుగడ కోల్పోతున్నామని భావిస్తున్న ఈ నాయకులంతా ఈ చర్చా వేదికలో మళ్లీ జనంలోకి వెళ్లి చంద్రబాబుని అధికారంలోకి తీసుకువచ్చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి అమర్నాథ్ ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలోని కొంతమంది నాయకులు తెలుగుదేశం పార్టీ కండువా



వేసుకోకపోయినా ఎన్నికల్లో చంద్రబాబు నాయుడికి పరోక్షంగా సహకరించాలని అమర్నాథ్ అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కొణతల రామకృష్ణ తన అభిప్రాయాన్ని ఎప్పుడు బహిర్గతం చేయరని, అయ్యన ్న పాత్రుడు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అయ్యన్నపాత్రుడు భావోద్వేగానికి గురి అయినట్టుగా కూడా కొన్ని ఛానళ్లు చూపిస్తున్నాయని, ఇది మరీ విడ్డూరంగా ఉందని మంత్రి అమర్‌నాథ్ అన్నారు. 45 వేల కోట్ల రూపాయల ప్రైవేటు భూమిని ప్రభుత్వం కబ్జా చేసిందని అయ్యన్నపాత్రుడు చెప్పిన మిగతా11లో



## నూతన నిర్మాణాలు ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి



వార్త 6లో

## మోడరన్ ఫిష్ మార్కెట్‌ను ప్రారంభించిన మంత్రి సీదిరి, ఎమ్మెల్యే వాసుపల్లి




విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త

విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం పరిధిలో ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకార అసోసియేషన్ సభ్యులు, చేపలు అమ్మే మత్స్యకార మహిళలు ఫిషరీస్ సమస్యల తక్షణ పరిష్కారం నిమిత్తం ప్రతి మంగళవారం ఫిషింగ్ హార్బర్‌లో ఏర్పాటు చేస్తున్న ప్రజాదర్బార్ మిగతా11లో



## హెచ్‌పీవీ వ్యాక్సిన్‌తో 90శాతం రక్షణ

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని



విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త

హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేసుకోవడం ద్వారా ఆధునిక కాలంలో మహిళలకు ఎక్కువగా వస్తున్న గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ల నుంచి 90 శాతం వరకు రక్షణ పొందవచ్చని రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి విడదల రజని పేర్కొన్నారు. శనివారం ఎంవిపి కాలనీ మహాత్మాగాంధీ కేన్సర్ ఆసుపత్రిలో ఎపిఐ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద బాలికలకు హ్యూమన్ ప్యాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వ్యాక్సిన్ వేసే కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో నమోదవుతున్న క్యాన్సర్ కేసుల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లు రెండోస్థానం ఆక్రమిస్తున్నాయన్నారు. ఇంత ఎక్కువ ప్రమాదం వున ్న ఈ సమస్య పట్ల ప్రభుత్వాలు, బాలికల తల్లిదండ్రులు చైతన్యవంతులై ముందుచూపుతో దీని నివారణకు ఈ వ్యాక్సిన్‌ను బాలికల వయస్సు 9 సంవత్సరాల నుంచి 14 సంవత్సరాలు వున్నప్పుడు తప్పనిసరిగా వేయించాలన్నారు. దీని వల్ల క్యాన్సర్ ప్రమాదం నుంచి 90 శాతం వరకు బయట పడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఊన్న మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖాధికారులతో అనుసంధానం చేసుకుని జీవీఎంసీ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 100 మంది పేద మిగతా11లో

## జీ-20 సదస్సు నిర్వహణకు ఏర్పాట్లు పక్కాగా చేయాలి

- మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషన్ అండ్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి



విశాఖపట్నం, జనవరి 7, ప్రభాతవార్త

మార్చి 28, 29 తేదీల్లో జరగబోవు జీ-20 సదస్సుకు పక్కాగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషన్ అండ్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి అన్నారు. శనివారం మధ్యాహ్నం వియంఆర్డీఏ సమావేశ మందిరంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మార్చి 28, 29 తేదీల్లో జరిగే ఈ సదస్సుకు సంబంధించి, నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సదస్సుకు సుమారు 45 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా 100 నుంచి 150 వరకు ప్రతినిధులతో పాటు మన రాష్ట్రం నుంచి సుమారు 50 మంది వరకు మిగతా11లో



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని విశాఖపట్నం సర్క్యూట్ హౌస్‌లో శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన సహకార సంస్థ చైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి, విశాఖపట్నం జిల్లాపరిషత్, చైర్‌పర్సన్ సుభద్ర, ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి.
(ప్రభాతవార్త, విశాఖపట్నం)



ఆంధ్రా యూనివర్సిటీ ఉపకులపతి (వైఎస్ చాన్సలర్) ప్రసాదరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గాజువాక ఇన్‌చార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి, వార్డు కార్పొరేటర్లు మహ్మద్ ఇమ్రాన్, బొడ్డు నరసింహపాత్రుడు, రాజాన రామారావు, కోమటి శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందజేశారు.
(ప్రభాతవార్త, విశాఖపట్నం)

## భీమిలి అభివృద్ధిపై సీఎం దృష్టి





వార్త 11లో

## ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న సానుకూలతతో గడపగడపకు సంక్షేమం అందిస్తున్నాం

డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు



విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త



చౌడివాడ సచివాలయం పరిధిలోని మల్లమ్మపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి. గ్రామంలోని 228 ఇళ్లను సందర్శించి ప్రజలకు పలకరించిన మంత్రి. గ్రామంలో మండల పరిషత్ పాఠశాలను సందర్శించి నాడునేడు ద్వారా నూతన భవనం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాల విద్యార్థిని ప్రభుత్వ మిగతా11లో



యలమంచిలి మండలంలో రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్రకార్యదర్శి రొంగలి జగన్నాథం వార్త 11లో

## అంతా.. ఇంతా ఓవర్ కాదు..!



- విశాఖలో వాల్తేరు వీరయ్య ప్రీ రిలీజ్ రగడ
- ఆర్కే బీచ్‌లో కార్యక్రమానికి అనుమతులు లేవన్న పోలీసులు - ఏయూ గ్రౌండ్స్‌కు మారిన వేదిక - సభ నిర్వహణకు సమాయత్తమవుతున్న తరుణంలో మళ్ళీ బ్రేకులు ఆర్కే బీచ్‌లోనే ఈవెంట్ నిర్వహణకు ప్రభుత్వ అనుమతి
- యధావిధిగా ఆర్కే బీచ్‌కు మారిన వేదిక
- పోలీసుల వైఖరికి అసహనం వ్యక్తం చేసిన చిరంజీవి ఫ్యాన్స్

(ప్రభాతవార్త, విశాఖ క్రైమ్)

వార్త 11లో

## విశాఖలో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం



వార్త 11లో

## తులసీరావు కుటుంబ సభ్యులను పలువురు పరామర్శ



వార్త 11లో

## జగన్ రెడ్డి పాలనలో అప్పుల ప్రదేశ్‌గా రాష్ట్రం



వార్త 11లో

## జగన్ చిత్రపటానికి పాలాభిషేకం



వార్త 11లో

## పంచగ్రామాల భూసమస్య ప్రజారైతు సంక్షేమ సంఘం మహాధర్నా



**సింహాచలం, ప్రభాతవార్త**

గ్రేటర్ 98వ వార్డులో ప్రజా రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పంచగ్రామాల భూసమస్యపై ధర్నా జరిగింది. 2019లో జిఓ నెం.794, అదే ఏడాది మరో ముగ్గురు సభ్యులకు కమిటీలో స్థానం కల్పించి అక్టోబర్‌లో జిఓ నెం 854 జీవోలు జారీ చేసి రెండున్నర ఏళ్ళు గడుస్తున్న ఫలితం శూన్యం కార్యదర్శి టివి.కృష్ణంరాజు అన్నారు. 1996-97లో దేవస్థానంకు ఇచ్చిన పట్టాలు రద్దు పరచి పంచగ్రామాలు రైతులు, ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నమన్నారు. చిన్న చిన్న మరమ్మత్తులు, నిర్మాణాలు చేసుకోనివ్వకుండా దేవస్థానం భూపరిరక్షణ సిబ్బంది, అధికారలు ప్రజల్ని పెడుతున్నారని గత నెలలో జరిగిన దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కోట్టు సత్యనారాయణతో స్వయంగా పాలకమండలి సభ్యులు ఫిర్యాదు చేశారని గుర్తచేశారు. దశాబ్దాలు గడిచిన సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వాలు ప్రయత్నాలు చేయడంలేదని, ఇకపై ప్రజల్లో తిరుగుబాటు, రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని పలువురు నాయకులు, సంఘసభ్యులు, టిడిపి నాయకుడు సతివాడ శంకరరావు అన్నారు.

## 11న బెంగుళూరులో జరిగే మాదిగ జాతీయ కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండి



**పాయకరావుపేట, జనవరి 7 ప్రభాతవార్త**

ఈనెల 11వ తేదీన బెంగులూరులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అధ్యక్షతన జరగనున్న జాతీయ కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లాఇంచార్జి ఏలూసూరిఘాటీలు, జిల్లాగౌరవ అధ్యక్షులు కొల్లు చినఅప్పారావు మాదిగ పిలుపు ఇచ్చినట్లు జిల్లాకార్యవర్గసభ్యులుతుమ్మల పల్లికుమార్ తెలిపారు. ఈ సంధర్భంగా కుమార్ తెలియచేస్తూ ఎమ్మార్పీఎస్ ఒక ఎసీవర్గీకరణకోసమే కాకుండా సమాజానికి ప్రజలకు ఉపయోగపడే ఉద్యమాలు చేసి సాధించిందన్నారు.అదేవిధంగా ఈనెల 8వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు నాయకులు సలికే గోవిందరావు ఆధ్వర్యంలో ఇందిరాకాలనీలో నియోజకవర్గనూతన కార్యవర్గసమావేశం జరగనున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి నియోజకవర్గంలో ఉన్న మాదిగయువత పెద్దలు మహిళలు ఉపకులాలవారుహాజరై జాతిఅభివృద్ధికి ఉపయోగపడేవిధంగా మందకృష్ణమాదిగ న్యాయకత్వంలో ఎస్సీ, ఎబిసిడివర్గీకరణ సాధించే దిశగా ముందుకు రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్‌నాయకులు కుందూరుకుమార్, మంజులూరి దుర్గాప్రసాద్, తుమ్మలపల్లిసతీష్, కడింపల్లిరాజు,గంపలవీరబాబు, టిసురేష్, టిపండు, కొముకూరి కృష్ణ, బొడ్డపాటి పోచయ్య, నగేష్‌తదితరులు పాల్గొన్నారు.

## గోదాదేవి అమ్మవారికి సారెను సమర్పించిన వికాశతరంగిణి సభ్యులు

**పాయకరావుపేట, జనవరి 7 ప్రభాతవార్త**



స్థానిక పాండురంగస్వామివారి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి శనివారం వికాశతరంగిణికి చెందిన భక్తమహిళలు సారెసమర్పించారు. ధనుర్మాస ఉత్సవంలో భాగంగా శ్రీపాండురంగస్వామి వారికి ప్రతిరోజు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగావికాశతరంగిణికి చెందిన మహిళలు వివిధరకాల స్వీట్సు వివిధరకాల పండ్లు తీసుకువచ్చి శ్రీపాండురంగఆలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణలు చేసి అనంతరం గోదాదేవి అమ్మవారికి సాంప్రదాయబద్ధంగసారెను సమర్పించారు. దేవస్థానం ఈవో వెంకటాద్రి ఆదేశాలు సూచనల మేరకు ఆలయప్రధానార్చకులు యియ్యుణ్ణి కృష్ణస్వామి వికాశతరంగిణి సభ్యులు తీసుకువచ్చిన సారెనుగోదాదేవి అమ్మవారికి సమర్పించారు. ఇందుకు సంభందించిన లక్ష్మీనారాయణ పూజా కార్యక్రమాలుఆచరించారు. తీర్థగోష్టి ప్రసాదవితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆండాళ్‌రిందాదేవి, వెంకటలక్ష్మి,శైలజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీ విద్యార్థులకు యోగాపై అవగాహన



**నక్కపల్లి, జనవరి 7 ప్రభాతవార్త**

నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థినీ విద్యార్థులకు యోగా వలన కలిగేటువం టిలాభాల గురించి తెలియజేశారు. విద్యార్థులలో శారీరక, మానశిక, ఆధ్యాత్మిక విధానాలవైపుమ రలినట్లయితే ఎటువంటి అనారోగ్యసమస్యలనైనా జయించవచ్చునని యోగాటీచర్ దవరసింగిరాంబాబు కళాశాలలో విద్యార్థులకు కొన్నియోగాసనాలపై శిక్షణ ఇచ్చారు. యోగా టీచర్ దవరసింగురాంబాబునుఘనంగా సత్కరించారు. కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించి పలు ఆసనాలుప్రాణాయామంపై శిక్షణ ఇచ్చిన యోగాటీచర్ రాంబాబును ప్రిన్సిఫాల్ కె శైలజ, ఎన్ఎస్ఎస్‌పిఓ విఅప్పారావు,అధ్యాపకులు భీమసేన, చంద్రశేఖర్ తదితరులు జ్ఞాపికను బహూకరించి సన్మానించారు. యోగాసనాల వల్లఉపయోగాలను రాంబాబు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దివ్య, ఇంద్రారాణి, లక్ష్మివాలంటీర్లు పాల్గొన్నారు.

## పోషకాహార విలువల పట్ల కార్యక్రమం

**నక్కపల్లి, జనవరి 7 ప్రభాతవార్త**



నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పోషకాహార విలువల పట్ల ఎన్ఎస్ఎస్‌ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఐసిటిసి కౌన్సిలర్ రమణమ్మచే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 10 నుంచి 19 సంవత్సరాల మధ్య ఉన్న విద్యార్థినీ విద్యార్థులను ఏవిధమైనపోషకాహారవిలువలు అవసరమో వాటిగురించి ప్రత్యేకంగా వివరించారు. ప్రిన్సిపాల్ అధ్యక్షతనవహించిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పిఓ విఅప్పారావు, అధ్యాపక సిబ్బందిపాల్గొన్నారు.

## గరుడవాహనంపై గోపాలుడు నేత్రపర్వంగా స్వామివారి తిరువీధి సేవ



**నక్కపల్లి, జనవరి 7 ప్రభాతవార్త**

నక్కపల్లి మండలం ఉపమాక క్షేత్రంలో శనివారం ఉదయం స్వామివారి తిరువీధి సేవ నేత్రపర్వంగాజరిగింది. అంతకుముందు ఆలయంలో స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. శనివారం కావడంతోఅనేక ప్రాంతాలనుంచి భక్తులు ఉపమాక తరలివచ్చారు. అనంతరం ఉత్తరద్వార వాహనంపై ఉభయదేవేరులతోకలిసి స్వామివారిని విన్యపట్టికలో గోదాదేవి అమ్మవారు ఊరేగారు భక్తులకు దర్శనం ఇచ్చారుఅనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధిలో తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. ఇందులో ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కలవరప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం గోపాలాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు,నండూరి వెంకట రాజగోపాలాచార్యులు, దేవస్థానం సిబ్బంది సందీప్ గ్రామానికి చెందిన సింగరాచార్యులు పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదులో అలసత్వం వహిస్తే చర్యలు : 14 మంది బిఎల్ఓలకు మెమోలు జారీ : తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి

**రాజవొమ్మంగి, జనవరి 7, ప్రభాతవార్త**



ఓటర్ల నమోదు కార్యక్రమంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని బియల్ఓలకు రాజవొమ్మంగి మండల తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి హెచ్చరించారు. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, రంపచోడవరం సబ్‌కలెక్టర్ కటంనీడి ఆదేశాల ప్రకారం 14 మంది బియల్ఓలకు మెమోలను శనివారం జారీ చేసారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలో జరిగిన బియల్ఓల సమావేశంలో తహశీల్దారు మాట్లాడుతూ ఓటర్ల నమోదు, చనిపోయిన ఓటర్ల తొలగింపు, ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం, 18 సం.పూర్తయిన వివిటిజి (కొండరెడ్డి) ఓటర్ల నమోదు పరిశీలన చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి, జూనియర్ అసిస్టెంట్ సచిన్‌కుమార్, త్రినాథ్, బియల్ఓలు పాల్గొన్నారు.

## పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు



**రాజవొమ్మంగి, జనవరి 7, ప్రభాతవార్త**

శనివారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో అల్లూరి సీతారామరాజు జంక్షన్ మూడు రోడ్ల కూడలి వద్ద రాజవొమ్మంగి ఎస్ఐ తోర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలను నిర్వహించారు. జెడ్డంగి గ్రామ శివారున మడేరు ఆనకట్ట పైభాగంలో 516 ఈ జాతీయ రహదారి నిర్మాణ పనుల మలుపు వద్ద జెడ్డంగి ఎస్ఐ కె.శివకేశ్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. వేగనియంత్రణ పాటించడం, ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్టును ధరించాలని, వాహన రికార్డులు ఎప్పుడు వెంట ఉంచాలని ఎస్ఐ షరీఫ్ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మధన్, ప్రసాద్‌రెడ్డి, ఏఎస్ఐ సిబ్బంది విధులను నిర్వహించారు.

## బర్లీపొగాకు ప్రత్తి పంటకు గిట్టుబాటు ధర చెల్లించాలంటూ కరపత్రాల పంపిణీ

**రాజవొమ్మంగి, జనవరి 7, ప్రభాతవార్త**

ఏజెన్సీలో విస్తారంగా సాగు చేసే వాణిజ్యపంటలైన బర్లీపొగాకు, ప్రత్తి పంటకు గిట్టుబాటు ధర చెల్లించాలని శనివారం రాజవొమ్మంగి వారపుసంతలో సిపిఐ (యం.యల్) న్యూడెమక్రసీ పార్టీ రంపచోడవరం డివిజన్ కమిటీ సభ్యులు ఐ.వి. రమణ, కత్తుల బాలురెడ్డి, రోలుపల్లి నూకారెడ్డి, కత్తుల రామ్మూర్తిలు కరపత్రాలను పంపిణీ చేసారు. బర్లీ పొగాకు కిలో రూ.200 లు వంతున కొనుగోలు చేయాలని, పొగాకు షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వ సహాకారం, సబ్సిడీపై ఎరువులు, పురుగు మందులు ఇవ్వాలని, పొగాకు రైతుకు రూ.5వేలు పెన్షన్ సౌకర్యం, పొగాకు కొనుగోలు చేసిన వెంటనే సొమ్ములు చెల్లించాలంటూ ఏడు డిమాండ్లతో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు.

## 'పొత్తు' పొడిచినా, కుయుక్తులు పన్నినా గెలుపు జగన్‌దే

### సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష -రేవళ్ల 'గడప గడప'లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

**కొయ్యూరు, జనవరి 7, ప్రభాతవార్త**



రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అధినేత చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్‌ల మధ్య పొత్తుకుదిరినా, వారిద్దరు కలిసి ఎన్నికుయుక్తులు పన్నినా జగన్‌ను ఏమీచేయలేరని, గెలుపు జగన్‌దేనని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి నొక్కివక్కానించారు. మండలంలోని రేవళ్లపంచాయితీ, రేవళ్లలో రెండోరోజైన శనివారం నిర్వహించిన గడప గడపకూ.. మనప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామంలోని గడప గడపకూ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నతీరును, లబ్దిదారుల అభిప్రాయాలను అడిగితెలుసుకున్నారు. ఈ సంధర్భంగా గ్రామంలోని సమస్యలను కూడా అడిగితెలుసుకున్న ఎమ్మెల్యే, అటుపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇలా అన్నారు. ప్రజలకు మంచిచేస్తున్న జగన్‌ను దించేయాలని దుష్టచతుష్టయం ఎంతప్రయత్నించినా ప్రజలగుండెల్లో ముద్రవేసుకున్న జగన్‌ను ఏమీచేయలేరన్నారు. రాష్ట్రంలో వైసిపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు యావత్‌దేశాన్ని ఆకరిస్తున్నాయని, కేరళ, పంజాబ్, మహారాష్ట్రవంటి రాష్ట్రాలు మన రాష్ట్రంలోని సంక్షేమపథకాలనే వారుకూడా అమలుచేయడానికి సంసిద్ధమవుతున్నారన్నారు. ఎన్నిశక్తులు అడ్డువచ్చినా జగన్ 175 స్థానాలను కూడా కైవసంచేసుకుంటారని ఆమె ధీమావ్యక్తం చేశారు. జరుగుతున్న సంక్షేమాన్ని ప్రజలంతా గుర్తించి రానున్న ఎన్నికల్లో మరలా వైసిపినే గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంపిపి బడుగు రమేష్, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, చింతపల్లి ఎఎంసి చైర్మన్ రాజులమ్మ, బిసిడైరెక్టర్ గాడి నాగమణి, పిఎసిఎస్ చైర్మన్ అప్పనగజ్జయదొర, ఎంపిడిఓ మేరీరోజ్, ఎంఇఓ బోడం నాయుడు, ఆర్‌డబ్ల్యుఎస్‌జెఇ విశ్వతేజ, వెలుగు ఎపిఎం శ్రీనివాస్, హౌసింగుఎఇ, రెవెన్యూ సిబ్బంది, వైద్యసిబ్బంది, వైసిపినేతలు గాడి సత్యనారాయణ, ముసిలినాయుడు, లాలంశేఖర్, నాగేంద్ర, కొండపల్లిదేవుడు, బండిసుధాకర్, వనంబాబు, సర్పంచ్ నత్తూరు సోమన్నదొర, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రేవళ్లలో ప్రాథమిక పాఠశాలకై జిల్లాకలెక్టర్ హామీ

### కలెక్టర్‌తో ఫోన్‌లో సంభాషించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



**కొయ్యూరు, జనవరి 7, ప్రభాతవార్త**

సుమారు 2వేల మంది జనాభా, 80మంది విద్యార్థినీ విద్యార్థులుగల రేవళ్లగ్రామంలో ప్రాథమికపాఠశాల కొరత ఉండటం ఎంతోబాధాకరమని పాడేరు ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి విచారం వ్యక్తం చేశారు. గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు రేవళ్లగ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దృష్టికి గ్రామస్థులు ప్రాథమికపాఠశాల సమస్యను విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి ఫోన్‌లో సమస్యను జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీనితో కలెక్టర్ స్పందించి ఒకప్రభుత్వ ఉపాధ్యాయుడ్ని గ్రామంలో డిప్యూటేషన్‌పై నియమించి, స్థానికంగా ఉన్న నిరుద్యోగుల్లో ఒకరిద్దరిని వాలంటీర్లుగా తీసుకుని పాఠశాల నిర్వహణకు అంగీకరించారు. ఈమేరకు చర్చించేందుకుగాను ఎంఇఓ, స్థానికప్రజాప్రతినిధులకు సోమవారం జిల్లాకలెక్టర్ అపాయింట్‌మెంట్ ఇచ్చారు. అంతేగాక గడప గడపలో ప్రజలనుండి వచ్చిన తాగునీరు, సాగునీరు, వైద్యం,విద్య, పారిశుధ్యం తదితర సమస్యల పరిష్కారానికి కూడా కలెక్టర్ హామీఇచ్చినట్లు ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్, వైస్‌ఎంపిపి అప్పన వెంకటరమణ, చింతపల్లి ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, పిఎసిఎస్‌చైర్మన్ అప్పనగజ్జయదొర, ఎంపిడిఓ మేరీరోజ్, ఎంఇఓ బోడంనాయుడు, ఆర్‌డబ్ల్యుఎస్‌జెఇ విశ్వతేజ, వెలుగుఎపిఎం శ్రీనివాస్, హౌసింగుఎఇ,రెవెన్యూసిబ్బంది, వైద్యసిబ్బంది, వైసిపినేతలు గాడిసత్యనారాయణ, ముసిలినాయుడు, లాలంశేఖర్, నాగేంద్ర, కొండపల్లిదేవుడు, బండిసుధాకర్, వనంబాబు, సర్పంచ్ నత్తూరుసోమన్నదొర, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

## ఎపిజివిబి మేనేజర్, క్యాషియర్‌లకు 'వెలుగు' సన్మానం

**కొయ్యూరు, జనవరి 7, ప్రభాతవార్త**



మండలంలోని కొయ్యూరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాసబ్యాంకు మేనేజర్ సతీష్, అలాగే క్యాషియర్‌లను వెలుగు కోఆర్డినేటర్ వైకుంఠరావు, వెలుగుఎపిఎం శ్రీనివాసరావు, ఇతరసిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ ఏడాది మండలంలోని 182 డ్వాక్రాగ్రూపులకు గాను రూ.7 కోట్ల రుణాలు మంజూరు చేసినందుకుగాను బ్యాంకు మేనేజర్, క్యాషియర్‌లకు వెలుగుసిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వెలుగు సిసిలు నాగేశ్వర్రావు, రమణమ్మ, అప్పలరాజు, ఆమూరుసత్తిబాబు, సిబ్బంది వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జీవితాంతం పదవుల్లో ఉన్నా.. ఉపయోగం ఏమిటి?

### 'వాట్సాప్' వేదికగా వైసిపి ప్రజాప్రతినిధులపై ఆదివాసీ జెఎసి వ్యంగ్యాస్త్రం

**కొయ్యూరు, జనవరి 7, ప్రభాతవార్త**



జికెవీధి(2) ఎంపిటిసిగా పసుపులేటి నాగమణి, పాడేరులో ఎమ్మెల్యేగా కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, రాష్ట్రంలో సిఎంగా జగన్ జీవితాంతం పదవుల్లో ఉన్నా తమకేమీ అభ్యంతరంలేదని, అయితే ఉపయోగమేమిటని? ఆదివాసీజెఎసి రాష్ట్రవైస్‌చైర్మన్ మొట్టడంరాజుబాబు శనివారం సోషల్‌మీడియా(వాట్సాప్)వేదికగా వ్యంగ్యాస్త్రం విసిరారు. శనివారం మండలంలోని రేవళ్లలో నిర్వహించిన గడపగడపకూ మనప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వర్గీయులైన జికెవీధి(2)ఎంపిటిసి పసుపులేటి నాగమణి వాట్సాప్‌లోని ఒకగ్రూపులో ఫార్వార్డ్ చేసిన పత్రికాప్రకటనపై ఆయనిలా స్పందించారు. అసలు ఆ సోది అంతా తమకెందుకంటూ? పత్రికాప్రకటనలో ఉన్నవివరాలను ఒక్కమాటతో తీసిపారేశారు. ఓటు వేసినవారికి ఏమైనా న్యాయంచేసారా? అదిచెప్పాలన్నారు. ఇంతకీ మీ భర్తకు రావాల్సిన హాస్టల్‌బిల్లులు ప్రభుత్వం చెల్లించిందో? లేదో? మీ మనస్సాక్షికి తెలుసునంటూ, కానీ పైకిమాత్రం మె రుగులు దిద్దుతున్నారంటూ' ఎంపిటిసి నాగమణి ఫార్వార్డ్‌చేసిన పత్రికాప్రకటనపై వ్యంగ్యధోరణిలో విమర్శలు చేశారు.

## సుమేధాలో సంక్రాంతి సంబరాలు

**పరవాడ,జనవరి7, ప్రభాతవార్త**



పల్లె , పట్టణం తేడా లేకుండా సంక్రాంతి సంభరాలు నిర్వాహణకు తెలుగింటి అడపడుచులు సిద్ధమవతున్నారని సుమేధా విద్యానికేతన్ యాజమాన్య ప్రతినిధి విజయలక్ష్మి అన్నారు.శనివారం స్థానిక సుమేధా విద్యానికేతన్‌లో సంక్రాంతి సంభరాలు నిర్వహించారు. ఈసంభరాల్లో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆటపాటల్లో మునిగితేలారు. తెలుగింటి సంక్రాంతి శోభ అంటే ఎమిటో సుమేధా విద్యానికేతన్ విద్యార్థులు చేసి చూపించారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన భోగి మంటలు, సంక్రాంతి పండుగ చాటిచెప్పె వివిధ అకృతులు, ప్రత్యేకంగా తయారు చేసిన పిండి వంటలు ఆహుతులను అలరించాయి. ఈసంభరాల్లో విద్యార్థులు నిర్వహించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అకట్టుకున్నాయి.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతు తమ పాఠశాల విద్యార్థులకు చదువుతో బాటు మన తెలుగువారి పండుగలు, సంభారాల గురించి తెలియచెప్పెందుకే ఈ సంభరాలు నిర్వాహణను ప్రతి ఏడాది కంటే ఈ ఎడాది మరిన్ని కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్వహించామని అన్నారు. పాఠశాల్లో సంభరాలకు తమ పిల్లలకు సంప్రదాయ దుస్తులు దరింపచేసి వారితో పాటు వచ్చి ఈ సంభరాల్లో పాల్గొన్న అందరికి ధన్యవాదములు అని అన్నారు.ఈకార్యక్రమాల్లో పాఠశాల ఉపాద్యాయులు , పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు అహ్వానితులు తదితరులు పాల్గొన్నారు.

## ముద్దాయి కోసం పోలీసుల గాలింపు



**గోపాలపట్నం, జనవరి 7, ప్రభాతవార్తః**

పలు నేరాల్లో ప్రమేయం వుండి గత ఎనిమిదేళ్ళుగా పరారీలో వున్న ముద్దాయి కోసం పోలీసులు గాలింపును తీవ్రతరం చేసారు. గోపాలపట్నం పోలీసులు శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎన్ఎస్‌టిఎల్ దరి సంజీవయ్యకాలనీకి చెందిన గంటో మనోజ్‌కుమార్(40) రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో పలువురుని మోసం చేసినట్లు పేర్కొన్నారు. ఇదే కోవలో మోసానికి గురయిన ఆదిరాజు సూర్యనారాయణ మూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2014లో కేసు నమోదయ్యింది. అపార్ట్‌మెంట్ ఫ్లాట్లను అమ్మజూపుతూ సుమారుగా 1.03 కోట్ల రూపాయలు మోసం చేసినట్టు ఫిర్యాదుదారుడు పేర్కొన్నాడు. ఈ కేసులో మనోజ్‌కుమార్ కోర్టుకు హాజరుకానందున 2వ అడిషనల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ మనోజ్‌కుమార్‌ను ప్రోక్లైమ్‌డ్ ముద్దాయిగా ప్రకటించారు. సదరు మనోజ్‌కుమార్ ఆచూకీ తెలిసినా, ఎక్కడైనా తారస పడినా గోపాలపట్నం స్టేషన్ హౌస్ అధికారి ఫోన్ నంబరు 9440796020 కు సమాచారమివ్వవలసిందిగా గోపాలపట్నం పోలీసులు కోరుతున్నారు.

## నేడు అల్లూరి విజ్ఞాన కేంద్రంలో గాన గంధర్వ సంగీత మణిహారం



**జగదాంబ, జనవరి 7, ప్రభాతవార్త**

ప్రవాసాంధ్ర గాయని మణిశాస్త్రి, ప్రముఖ సీనియర్ గాయనీ గాయకులు చంద్రతేజ,వినోద్‌బాబు,శేషుకుమారి అరుదైన కలయికలో విశాఖనగరానికి ప్రత్యేక సంగీత సినీ సంగీత కార్యక్రమం ఈనెల 8వ తేదీన దాబాగార్డెన్స్‌లో గల అల్లూరి విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 6 గంటల నుంచి ఈ సంగీత కార్యక్రమం ప్రారంభమవుతుందని నిర్వాహక రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ గంగాధర్ ఫైన్ ఆర్ట్స్ సంస్థ నిర్వాహకులు డాక్టర్ వేమలి త్రినాధరావు, అంజుశ్రీ తెలిపారు. ప్రవాసాంధ్రాన తెలుగు పాటకు, సినీ, శాస్త్రీయ సంగీతానికి విశ్వప్రాచుర్యాన్ని కల్పిస్తున్న మణిశాస్త్రి అంర్జాతీయ పర్యటనలో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో పలుసంగీత కార క్రమాలు నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా విశాఖపట్నంలో అమర గాయకుడు ఘంటసాల, గంధర్వగాయకుడు బాలసుబ్రహ్మణ్యం స్మారకంగా ప్రత్యేక సంగీత విభావరిని సమర్పిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు దాడి వీరభద్రరావు,డిప్యూటీ కమిషనర్, ఇన్‌కంటాక్స్ డాక్టర్ జి.కృష్ణారావు, స్టార్‌మేకర్ ఎల్.సత్యానంద్, లీడర్ పత్రిక సంపాదకులు వి.వి.రమణమూర్తి అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. అలాగే, తెలుగు రాష్ట్రాల్లో సినీ సంగీత రంగంలో పాడుతా తీయగా, స్వరాభిషేకంవంటి స్టేజ్, టివి రియాల్టీ షోల ద్వారా ప్రాచుర్యం పొందిన సీనియర్ గాయకులు చంద్రతేజ, వినోద్‌బాబు, ధ్వయం తొలిసరిగా విశాఖవేదికపై పూర్తిస్థాయి కచేరీలో పాల్గొంటున్నారని తెలిపారు. గానగంధర్వ గాయకులు పాడిన అలనాటి, నిన్నటి, మేటి సినీ గీతాల సంగమంగా ప్రియులకు ఒ ప్రత్యేకంగా నిలుస్తుందని, ఈ సంగీత కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని నిర్వాహకులు తెలిపారు.

## ప్రముఖ సంఘసేవకులు కె.వి.రమణ సేవాభావం



**జగదాంబ, జనవరి 7, ప్రభాతవార్త**

శ్రీస్వామి వివేకానంద జయంతోత్సవాల్లో భాగంగా 3వరోజు ప్రముఖ పాత్రికేయులు కె.వి.శర్మ తండ్రి కె.వి.రమణారావు92వ పుట్టినరోజు సందర భంగా వివేకానంద సంస్థలో అన్నదానం వస్త్రదానం నిర్వహించారు. సంస్థ ఆశ్రమ వాసులకు, చుట్టుపక్కల ప్రజలకు దుప్పట్లు అందచేసారు. ఈ అవగాహనకార్యక్రమంలో శర్మ సంస్థ సభ్యులు పాదపూజ చేసి, వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు సూరాడఅప్పారావు మాట్లాడుతూ 92వ సంవత్సరంలో కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కె.వి.రమణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర లారీ యాజమాన్య సంఘాల ఐక్యతా సమావేశం

**పిఎంపాలెంప్రభాత వార్త**



లారీ యజమానులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కొరకు శనివారం పోర్టు ఎగ్జిమ్ పార్కు ప్రాంతంలో గల లారీ పార్కింగ్ స్టాండ్ వద్ద విశాఖపట్నం లారీ ఆపరేటర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి నిదులు మాట్లాడుతూ నిర్ణయించిన డిమాండ్స్‌ను ఈనెల 15 వ తేదీనుండి రాష్ట్ర వ్యాప్తంగా తప్పనిసరిగా అమలు చేయవలెనని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో ది ఆంధ్రప్రదేశ్ లారీ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు, కార్యదర్శి కె.సీతారామస్వామి, విశాఖపట్నం లారీ ఆపరేటర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ గౌరవ అధక్షులు కెవిఎస్.మూర్తి, అధ్యక్షులు ఎం.బాపిరాజు, కార్యదర్శి పి.వెంకటరాజు, కోశాధికారి కె.కాశీవిశ్వనాధం, ఉత్తరాంధ్రఘ జిల్లా, కష్ణా జిల్లాల నుండి లారీ యాజమాన్య సంఘాల ప్రతినిధులు యజమానులు, విశాఖజిల్లా లారీ సప్లయర్స్ అసోసియోషన్ వారు పాల్గొన్నారు.

## ఘనంగా గీత్ సంగీత్ ప్రధమ వార్షికోత్సవం

### -కీబోర్డు సోమేష్‌కు ఘన సన్మానం



**జగదాంబ, జనవరి 7, ప్రభాతవార్త**

నగరానికి చెందిన గీత్-సంగీత్ సంగీత సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు మహమ్మద్ ఖాన్ నిర్వహణలో ఆంధ్రా యూనివర్శిటి అసెంబ్లీహాల్లో జరిగిన ప్రత్యేక సినీ సంగీత విభావరి ఆద్యంతం అందరిని ఆకట్టుకుంది. సంస్థ ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్య క్రమంలో సంస్థ అధినేత మహమ్మద్ ఖాన్ గళంతో గాయనీమణులు కలిసి సినీ గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా కళారంగ ప్రతిభావంతుడు కీబోర్డుసోమేశ్‌ను ఘనంగా సత్కరించారు.సోమేష్‌ను సత్కరించడం సంతోషంగా ఉందని రైటర్స్ అకాడమి చైర్మన్ వి.వి.రమణమూర్తి అన్నారు. గీత్ సంగీత్ సంస్థ ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా ఏడాది కాలంలో లెక్కకు మించి పలు సంగీత కార్యక్రమాలను నిర్వహించిన మహమ్మద్‌ఖాన్‌ను అబినందించారు.కార్యక్రమంలో మాజీ డిప్యూటీమేయర్ దాడి సత్యనారాయణ, కళారంగ ప్రముఖులు కొణతాలరాజు,ఎస్.ఫనిస్వామి , చెన్నాతిరు మలరావు ,సన్‌మూర్తి,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్,, విజయరమణి, విఎం.గోపాలరావు తదితరులు పాల్గొని కీబోర్డు సోమేశ్, మహమ్మద్‌ఖాన్ సంగీతానికి చేసిన సేవలనుకొనియాడారు. తొలుత గువ్వలా ఎగిరిపోవాలి శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి ప్రేక్షకులను అలరించింది. వివి చారి నీలిమ పాడిన ఒ దేవీ ఎమి కన్నులు నీవి, ఉదయ్‌కుమార్, కృష్ణహారిక పాడిన ముక్కాల్ల ముక్కాబుల్లా లైలా, మహమ్మద్‌ఖాన్, పేరిగీత పాడిన పంటచేల్లో పాలకంకి నవ్వింది, ఈటివి స్వరాభిషేకంఫేమ్ భాస్కర్,హారిక పాడిన గువ్వాగోరింకాతో వంటి గీతాలకు శ్రోతలు మంత్రి ముగ్ధలను చేసారు.ఇంకా స్టీఫెన్, జోసఫ్,నాగు, శైలజామెరాజ్,నిషితలు పలు గీతాలు ఆలపించారు. కార్యక్రమానికి పి.రాజేంద్రప్రసాద్,రాధారాణిల వ్యాఖ్యానం చేసారు.


## ఘనంగా సృష్టి వరల్డు స్కూల్ వార్షికోత్సవ సంబరాలు


**పరవాడ, జనవరి7, ప్రభాతవార్త**



చిన్నతనం నుండి విధ్యార్థులు టెక్నాలిజితో కూడిన చదువును అందించడం సృష్టి వరల్డు స్కూల్ యాజమాన్యం గొప్పదన ం అని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. శనివారం ఉక్కునగరం సృష్టి వరల్డు స్కూల్ 28వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమం ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతు సృష్టి వరల్డు పాఠశాల్లో విద్యార్థులు టెక్నాలజి వైపు అడుగులు వేసే విధంగా విద్యను భోదించడంతో విద్యార్థులు భావిభారత పౌరులుగా మంచి వృద్దిలోనికి రానున్నారని అన్నారు.పాఠశాల్లో ఏర్పాటు చేసిన డిజిటిల్ సమ్మిట్ 2023 ను రెడినెస్ ఫర్ ద ఫ్యూచర్ టెక్నాలిజి జాబ్ మార్కెట్సు అనే థీమ్ సెంటర్ ఫర్ ఎక్సెన్స్ ఫర్ స్కూల్ లెవెల్ డిజిటల్ రేడినస్ అనేక మందిని అకట్టుకుంది. అనంతరం పాఠశాల్లో విద్యార్థులతో నిర్వహించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.ఈకార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్,ఆర్జున ఆవార్డు గ్రహిత ఇండియన్ స్కేటింగ్ టీం కోచ్ అనుప్ కుమార్ యామ పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేఘన కంభం,మాజి ఎమ్మెల్యే శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు వసంతకుమార్, సైమన్ జాకబ్,పాఠశాల డైరెక్టర్ సుశీలారాణి,పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రిక,వైస్ ప్రిన్సిపాల్ కావ్యభాయి,కోఆర్డినేటర్‌లు శాంతి,లత,షమీమ్, పలువురు ఉపాద్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు పాఠశాల పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మన్యంలో పెరిగిన చలి..పడిపోతున్న ఉష్ణోగ్రత






**పాడేరు,జనవరి 7,ప్రభాతవార్త:**

అల్లూరి జిల్లా ఏజెన్సీలో చలి తీవ్రత ఎక్కువై ఉష్ణోగ్రత పడిపోతూ ఉంది.దీంతో మన్యంలో చలి తీవ్రత ఈ వారం రోజులుగా మరింత పెరిగింది.శనివారం ఉదయం మంచు విపరీతంగా కురుస్తూ చలి తీవ్రత దారుణంగా ఉంది.ఏజెన్సీలో ఉన్న ప్రజలు ఉదయం సాయంత్రం రాత్రి వేళల్లో ఇళ్లకే పరిమితం అవుతున్నారు.అంతేకాకుండా చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ జర్కినీలు,స్వెట్టర్లు,సాలువాలు,మంకీ టోపీలు ధరిస్తూ చలికిదొరకకుండా జాగ్రత్తలు పాటిస్తున్నారు.అలాగే ఏజెన్సీలో చలితో పొగ మంచు ఉదయం 10 గంటల వరకూ వీడక పోవడంతో ద్విచక్రవాహనదారులు,బస్సులు,ఇతర వాహనాలునడిపే వారు ఎల్లో లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా వాహనాలను నడుపుతున్నారు.అంతేకాకుండా పొగ మంచు వలన ఎదురెదురుగా వచ్చే మనుషులు సైతం కనిపించకపోవడం..రోడ్డు క్లీయర్‌గా కనిపించకపోవడంతో వాహనచోదకులకు ఇబ్బందిగా మారింది.ఏజెన్సీలో ఉష్ణో గ్రత పడిపోతూ చలితీవ్రంగా ఉండటంతో మన్య ప్రజలు గజగజా వణుకుతున్నారు.శనివారం పాడేరు 12 డిగ్రీ ఉష్ణోగ్రత నమోదు అయింది.పాడేరు మినుములూరు వద్ద 10 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కాగా ఏజెన్సీ మిగిలిన మండలాల్లో ఉష్ణోగ్రత క్రమేపి పడిపోతూ ఉంది.ఏదిఏమైనా మన్యంలో చలి తీవ్రత ఎక్కువ కావడంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు.

## సుబ్బంపాడులో జగన్నన శాశ్వత భూహక్కు- సర్వే గ్రామసభ



**రాజవొమ్మంగి, జనవరి 7, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండలం దూసరపాము పంచాయతీ సుబ్బంపాడు గ్రామంలో శనివారం సర్పంచ్ చీడి శివ అద్యక్షతన జగన్నన శాశ్వత భూహక్కు సర్వే రెండో గ్రామ సభ జరిగింది. గ్రామంలో 340 మంది రైతులకు చెందిన 314 ఎకరాల పొలం సర్వే పూర్తయ్యిందని తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి అన్నారు. సర్వేలో లోపాలుంటే వెంటనే తెలుపాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, విఆర్వో గొర్లె సూర్యాకాంతం, సర్వేయరు వడుగుల రాంబాబు, సచివాలయ కన్వీనర్లు మంతెన ముసలయ్య, కలవలపల్లి రాంబాబు, వలంటీరు, రైతులు పాల్గొన్నారు..

# మాసయ్యపేట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త



అచ్యుతాపురం మండలం చోడపల్లి సచివాలయం మాసయ్యపేట గ్రామంలో ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యు.వి. రమణమూర్తిరాజు (కన్నబాబు) గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకు పథకాల ద్వారా అందిన లబ్ధి గురించి వివరించడం జరిగింది. గ్రామస్తులను అర్హత ఉండి ఇంకా



ఏమైనా పథకాలు మీకు అందలేదా అని అడిగి తెలుసుకుని అర్హత ఉన్న వారికి తక్షణమే పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాయం సిబ్బందిని ప్రభుత్వ అధికారులను ఆదేశించడం అయ్యింది. మాసయ్యపేట గ్రామానికి చెందిన పప్పు అశోక్ అనే యువకుడు చిన్న వయస్సులోనే తండ్రిని కోల్పోయి తల్లిని, చెల్లిని కుటుంబానికి పెద్దగా ఉండి ఒక ప్రముఖ కంపెనీలో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల బైక్ యాక్సిడెంట్‌కు గురై రెండు సంవత్సరాల నుంచి మంచానికే పరిమితమైన ఆ యువకుడి ఇంటికి ఎమ్మెల్యే వెళ్లి తన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి ఆర్థికంగా బాగా ఇబ్బందుల్లో ఉన్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే 10వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడమైనది. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం రాంబిల్లి మునగపాక, ఎలమంచిలి మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు చేరాలి : కె.కె.రాజు



విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త

ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం పేద ప్రజలకు చేయూతనిచ్చే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరే విధంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రూపకల్పన చేశారని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు అన్నారు. ఈ మేరకు జీవిఎంసి 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మురళీనగర్-5 పట్టాభిరెడ్డితోట తదితర ప్రాంతాల్లో కె.కె.రాజు పర్యటించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్న తీరును స్థానికులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజల నుంచి స్వీకరించిన వినతులను తక్షణం పరిష్కరించే



విధంగా చర్యలు చేపట్టాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. అదే విధంగా అభివృద్ధి విషయంలో ప్రజలకు కల్పించాల్సిన మౌలిక వసతులకు సంబంధించి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో విశాఖ నగరం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా సాధికారత, విద్య, ఉపాధి, తదితర వాటిపై దృష్టి సారించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎస్.రవికుమార్, నూకరాజు, 49వ వార్డు నాయకులు ఆదిరెడ్డి శ్రీను, ఢిల్లీరావు, కమలాకుమారి, సరస్వతి, మెర్సీ, చంద్రశేఖర్, నాగరాజు, చైతన్యహరి, బి.శంకర్, బైపి సీనియర్ నాయకులు కర్రి రామారెడ్డి, హరిపట్నాయక్, షేక్ బాబ్జీ, కె.చిన్న, నేపాల్ శ్రీను, సమ్మెట్ల వెంకటేష్, జీవిఎంసి అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరామిరెడ్డికి శుభాకాంక్షలు



గాజువాక, జనవరి 7, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులుగా రెండవ సారి ఎన్నికైన కాకర్ల వెంకటరామిరెడ్డిని విజయవాడలో గల సచివాలయం శబనంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుండుపల్లి సతీష్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గతంలో సచివాలయం ఉద్యోగుల అధ్యక్షులుగా ఎన్నికైన వారికి అసోసియేషన్ పరంగా ఎన్నో సేవలు అందించి రెండవ సారి ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపామన్నారు. గతంలో ఉన్న పరిచయాన్ని, అనుభూతిని వివరించారు.

**పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫర్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జీ కోర్టుగా ప్రభుత్వం నియమించిన సందర్భంగా పారిశ్రామిక ప్రాంత 7వార్డుల వైసీపీ ఇంచార్జి దాడి సత్యనారాయణ(డిపో) మర్యాదపూర్వకంగా కలిసి శుభాకంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత పదవులను అలంకరించాలని కోరారు.**
**(గాజువాక, ప్రభాతవార్త)**



# నూతన సచివాలయం, అంగన్వాడీ కేంద్రం భవనం ప్రారంభోత్సవం

విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వ వార్డు అక్కయ్యపాలెం, ముస్లిం తాటిచెట్లపాలెంలో 45లక్షల 85వేల రూపాయల వ్యయంతో 1086239 సచివాలయం మరియు అంగన్వాడీ కేంద్రం నూతన సామాజిక భవనం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ హరి



వెంకటకుమారి, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, జీవిఎంసి ఫ్లోర్‌లీడర్, 44వ వార్డు కార్పోరేటర్ బాణాల శ్రీనివాసరావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సంక్షేమ పథకాలు ప్రజల



ముందుకే అందాలనే సదుద్దేశంతో గ్రామ/వార్డు వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని అన్నారు. ప్రజలకు సంక్షేమ ఫలాలతో పాటు మౌళిక వసతులు కూడా కల్పిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నారని అలాగే ప్రజలకు అన్ని విధాలా అందుబాటులో ఉండే విధంగా సచివాలయ నూతన భవనాలను కూడా నిర్మిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, సింహాచలం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు సప్పంగి శ్రీనివాస్, హాబీబ్, హీర, షోఫియా, శ్యామలాదేవి, సీతారాం, ఎం.గోపి, గోపి, సుధాకర్‌రెడ్డి, ఆదినారాయణ, బషీర్, ఆర్‌పిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల విస్తృత స్థాయి సమావేశం



గాజువాక, జనవరి 7, ప్రభాతవార్త

భెల్ ఇంటక్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు మరింత కృషి చేయాలని అన్నారు. అనంతరం నాయకులను పరిచయాలు చేసుకొని వారితో కాసేపు మాటమంతి కలిపారు. కాంగ్రెస్ పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే వాడవాడలా కోర్‌కమిటీలను 5గురు సభ్యులతో కూడినది వేస్తామని తెలిపారు. గవర వెంకట రమణారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గొంపా గోవింద్, నాయకులు ఉరుకూటి అచ్చిబాబు, ముత్యాలు, పల్లెల శ్రీనివాసరావు, గుడివాడ శ్రీనివాసరావు, దొమ్మేటి అప్పలనాయుడు, ఉరుకూటి బాబూరావు, ఆనంద్‌రావు, మురళీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, వైసీపీ ప్రభుత్వాలే ద్రోహం చేశాయి

## -ఉత్తరాంధ్ర అభివృద్ధికై కార్యరంగంలోకి దిగాలి

## -ఉత్తరాంధ్ర చర్చావేదిక సదస్సులో నినదించిన నాయకులు, మేధావులు



విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర అభివృద్ధికై అనిన రాజకీయ పార్టీలు కార్యరంగంలోకి దిగాలని వివిధ పార్టీల నాయకులు, మేధావులు, ప్రొఫెసర్లు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని దసపల్లా హోటల్‌లో ఉత్తరాంధ్ర చర్చావేదిక నేతృత్తంలో ఉత్తరాంధ్ర ప్రజలు ఏం కోరుకుంటున్నారు అనే అంశంపై భారీగా సదస్సు జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉత్తరాంధ్రకు ద్రోహం చేశాయని వారంతా మండిపడ్డారు. తగిన బుద్ధి చెప్పాలని వారంతా నినదించారు. విభజన హామీలను ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా చేయడంతో పాటు రైల్వేజోను రాకుండా చేశారని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. రాష్ట్రంలోని వైసపి ప్రభుత్వం, కేంద్రంలోని బిజెపి ఉత్తరాంధ్రకు మొండిచేయి చూపించాయన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఓ ప్రణాళికతో ముందుకు సాగాలని వారంతా సూచించారు. అధికార పార్టీ నాయకుల తప్ప టీడీపీ, జనసేన, లోక్‌సత్తా, సీపీఐ,సీపీఎం తదితర పార్టీల నాయకులు చర్చ వేదికలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి సంఘీభావం ప్రకటించారు. ఈ సదస్సులో సిపిఐ సీనియర్ నాయకులు జె.వి.సత్యన్నారాయణమూర్తి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, ఎమ్మెల్సీ రఘువర్మ, ప్రొఫెసర్ ముత్యాలనాయుడు, చర్చావేదిక కోకన్వీనర్ బీసెట్టి బాబ్జి, తదితరులు ప్రసంగించారు.

# నేడు అపోలోలో కీళ్ళమార్పిడిపై ప్రత్యేక సదస్సు

ఆరిలోవ, జనవరి 7, ప్రభాతవార్త

ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న అపోలో హాస్పటల్స్‌లో ఆదివారం ఆర్థరటీస్, కీళ్ళమార్పిడి పై ఉచిత మెగా వైద్యశిబిరం, అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు అపోలో సీఒఒ శ్రీరామచంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు నిర్వహించే కార్యక్రమంలో కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ నవీన్ పల్లా వివరిస్తారు. మోకాళ్ళ మార్పిడి ఏ పరిస్థితుల్లో చేయాలి, కీళ్ళ మార్పిడికి ఉపయోగించే టెక్నాలజీ ద్వారా వచ్చే ప్రయోజనాలు గురించి వివరించనున్నారు. రోగులకు ఉచితంగా బి.పి, ఎముకల సామర్థ్య పరీక్షలు, వైద్యుల సూచన మేరకు అవసరమైన రోగులకు ఉచిత ఎక్స్‌రే తీయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు హాజరైన రోగులకు కీళ్ళమార్పిడి శస్త్ర చికిత్స చేయుటకు ప్రత్యేక రాయితీ ఇస్తామని సీఒఒ పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఫోన్ 9441084646కు సంప్రదించన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


**IN THE HON'BLE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**E.P. 392/2019 in O.S. 363/2017**

**Between:**
Renu Vijaya Kumar ...**Decree Holder**
**And**
Kandikatla Vidya Sanjeev ...**Judgment Debtor**

**వేలం ప్రకటన**

పై నెంబరు అమలు పిటీషన్‌లో డిక్రీ బాకీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై జడ్జిమెంట్ డెటారు యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్తిని **తేది. 08-02-2023**న వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టువారు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున వేలం **తేది 08-02-2023**న ఉ॥ గం॥ 10.30 ని॥ల నుండి సా॥ గం॥ 5.00 మధ్య సమయంలో వేలం వేయుదురు. కావున వేలంపాటలో పాల్గొనదలచిన ఆసక్తిగల వారు పైతేదీన, పైన తెలిపిన శ్రీ కోర్టువారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొనవచ్చునని ఇందుమూలంగా యావన్మందికీ తెలియ జేయడమైనది.

**SCHEDULE OF PROPERTY**

All the piece of site measuring an extent of 334 Sq.Yds or 279.224 Sq.Mts out of the total extent of approved by VUDA vide their BLP No.3/97, dated 30-04-1997 bearing Plot Nos. 23, 24 covered by Patta No. 350, Survey No. 151/3, situated in Kommadhi Village within the limits of G.V.M.C. Area, Visakhapatnam Rural Mandal & Madhurawada Sub-Registrar office, Visakha- patnam District bounded by: **East:** Plot Nos. 11&12, **South:** Plot No.22, **West:** 33 feet Road, **North:** Plot No.25.

- **DHR Value : Rs.20,00,000/-**
- **Amin Value : Rs. 50,10,000/-**
- **Market Value : Rs. 50,10,000/-**

**P.V.S.N. GUPTA, P. LAKSHMI GUPTA & S.CH. RAO (Benny),** Advocates
Visakhapatnam. **Cell: 9440865545, 9440857013**


# 67వ వార్డులో గడప గడపకు వైసీపీ కార్యక్రమం





గాజువాక, జనవరి 7, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం 67వ వార్డులో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి హాజరయ్యారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలును వివరించడం జరిగింది. ఏ ఒక్క ఇంటిని ఏ ఒక్క లబ్దిదారుడుని వదలకుండా అందరినీ కలవాలనే ఆలోచనలకు అనుగుణంగా కలిశామని ఎమ్మెల్యే తెలిపారు. ఎవరికి ఎటువంటి సమస్యలున్న తమను నేరుగా సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, ఎండీ గౌస్, పల్లా పెంటారావు, అచ్చయ్యనాయుడు, మీరా, సూర్యనారాయణ, రాజేష్, లలిత, కామినాయుడు, ఈశ్వరరావు, కోటి, పల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.


**IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**E.P. 38 of 2018 O.S. 197 of 2011**

**Between:**
Reddipalli Appala Narasamma ...**D.Hr.**
**And**
K. Yogender Patnaik (K.Y.Patnaik) ... **J.Dr.**

**వేలం ప్రకటన**

యిందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు అమలు పిటీషనులో డిక్రీ బాకీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తము పై జడ్జిమెంట్ డెటార్ యొక్క క్రింది షెడ్యూలు ఆస్తిని తేది. 25-01-2023న వేలం వేయుటకు మహారాజశ్రీ పై కోర్టువారు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున వేలం తేది. 25-01-2023న ఉదయం 10.30 గంటలు మొదలుకొని సాయంత్రం 5.00 గంటలు మధ్య కాలములో వేలం వేయుదురు. కావున సదరు వేలంపాటలో పాల్గొనదలచిన ఆశక్తిగలవారు పై తేదీన పైన తెలిపిన శ్రీ కోర్టువారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొనవచ్చునని తెలియజేయడమైనది. ఈ వేలంనకు సంబంధించిన పూర్తి భోగట్టా ఈ దిగువ పొందుపరచిన D.Hr వకీలు వారి వద్దనుంచి పొందవచ్చును.

**SCHEDULE OF PROPERTY**

House D.No.3-24, Assessment No.10010/00423, situated at Mutyalamma Colony, Near Mutyalamma Temple, Vepagunta, Pendurthi Manbdalam, Visakhapatnam which is within the limits of Greater Visakhapatnam Municipal Corporation and bounded as follows: **East:** Vacant site and Temple, **South:** House, **West:** House bearing D.No.4-415, **North:** Mutyalamma Temple.

- **DHR VALUE: Rs:** 10,00,000-00
- **AMIN VALUE: Rs:** 30,00,000-00
- **J.Dr's VALUE :** Not known to the D.Hr
- **వేలం తేది.** 25-01-2023

**V.Y. RAO, G.E. PRASAD,** Advocates
Visakhapatnam. **Cell: 9849793466**


# నేవల్‌డాక్‌యార్డులో టిఎన్‌టియుసి నూతన కమిటీ నియామకం

## గౌరవ అధ్యక్షులుగా మాజీ ఎంఎల్ఏ పల్లా శ్రీనివాసరావు



జ్ఞానాపురం , జనవరి 7 , ప్రభాతవార్త

తూర్పు నౌకాదళం టిఎన్‌టియుసి యూనిట్‌లో నూతన కమిటీ నియామకం జరిగింది. ఈ కమిటీ రాబోయే రెండేళ్ళు అదికారంలో ఉంటుందని నూతన అధ్యక్షులు ఎస్.వి. రమణ తెలిపారు. ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా గాజువాక మాజీ ఎంఎల్ఎ, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులుగా ఉన్న పల్లా శ్రీనివాసరావును ఎంపిక చేశారు. ఈ నూతన కమిటీలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వై. శేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఐ.వి. శంకర రావు, అదనపు ప్రధాన కార్యదర్శిగా సిహెచ్. కన్నారావు, ట్రెజరర్‌గా జి. నవీన్ కుమార్, ఈ కమిటీకి ఉపాధ్యక్షులుగా వి. వీర్రాజు, ఎన్. తాతారావు, యర్రబోలు రమణ, పి. త్రినాథ్, టి. వంశీ మోహన్‌లను నియమించారు. అలాగే జాయింట్ సెక్రటరీలుగా టి. రామకృష్ణ, నమ్మి రాజగోపాల్, ఆర్. వెంకటరావు, పి. మరణాజీ, పి. నరేష్‌లు నియమితులయ్యారు. ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా పి. రామకృష్ణ, జి. గణేష్, బి. రాజశేఖర్, పి. శివకుమార్, సిహెచ్ శివకుమార్, డి. శ్యామ్ కుమార్, సహాయ కార్యదర్శులుగా ఐ అర్జున్, బి రామకృష్ణ, కె. లక్ష్మణ, పి. జగదీష్, లావణ్య కుమార్‌లను టియెన్‌టియుసి యూనిట్ ఎంపిక చేసింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన వీరంతా తూర్పు నౌకాదళంలో టిఎన్‌టియుసి బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే రాబోయే ఎన్నికల్లో టిడిపిని బలపరిచి ఆ పార్టీ నాయకుల గెలుపుకు అవిరళ శ్రమిస్తామని ప్రకటించారు. వార్డుల వారీగా టీంలను ఏర్పాటు చేసుకుని, ఆయా వార్డులో నిలుచున్న ఎంఎల్ఏల గెలుపు కోసం పాటు పడనున్నట్టు నూతన కమిటీ పేర్కొంది. శనివారం నేవల్‌డాక్‌యార్డులో టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో జరిగిన 2023 కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీని కూడా ప్రకటించారు. డాక్‌యార్డులో ఉన్న టిఎన్‌టియుసి కార్మికుల అనుబంధ సంస్థగా పని చేస్తూ కార్మికుల పక్షాన పోరాటాలు సాగిస్తున్నట్టు అదనపు కార్యదర్శి కన్నారావు తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ గాలీ వీస్తుందని, చంద్రబాబు పాద యాత్రకు లక్షల్లో వస్తున్న ప్రజాధరణ అందుకు సాక్ష్యమని అధ్యక్షులు ఎస్.వి. రమణ అన్నారు. క్రమశిక్షణ పార్టీలో ఉన్న ప్రతి టిఎన్‌టియుసి నాయకుడు రాష్ట్ర భవిష్యత్ దృష్ట్యా పార్టీకి కట్టుబడి చంద్రబాబు నాయుడు గెలుపుకు కృషి చేయాలని కమిటీ ప్రధాన కార్యదర్శి ఐ.వి. శంకరరావు తెలిపారు.


**ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్**
మధురవాడ బ్రాంచి, గోదావరి కుంజ్, ఇ.నెం.2-100/8, ప్లాట్ నెం.HIG-282, మిథిలాపురి ఉడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం, ఆం.ప్ర-530041.

**ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల కొరకు డిమాండ్ నోటీసు**

**SARFAESI చట్టం 2002 లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద**

1. దిగువ సంతకందారు అయిన **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి గారు SARFAESI చట్టం ప్రకారం మరియు సదరు రూల్సులో రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారం లభించిన అధికారాలు వినియోగిస్తూ సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(2) ప్రకారం దిగువ ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులను నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా దిగువ తెలిపిన వివరాల ప్రకారం నోటీసులో తెలిపిన బకాయిలు చెల్లించమని కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసినారు. (ఇప్పటి నుండి ఋణగ్రహీతలు అని పిలువలెను)
2. సదరు నోటీసును తపాలావారు బట్వాడా చేయలేకపోయినారు లేదా ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు సరిగా అక్నాలెడ్జ్‌మెంట్ పంపలేదు. అందుచే తిరిగి వచ్చినది. అందుచే ఎంతో జాగ్రత్తగా ఈ ప్రచురణ ద్వారా డిమాండ్ నోటీసు ప్రకటించినారు. సదరు యాక్ట్ ప్రకారం దిగువ సంతకందారు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు ఆఖరిసారి తెలిపిన చిరునామా పరిసరాలలో సదరు నోటీసును అతికించినారు. సదరు నోటీసు కాపీలు కావలసిన ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు అన్ని పనిదినములలో, గంటలలో దిగువ సంతకందారు వద్ద వారి కార్యాలయంలో స్వీకరించవచ్చును.
3. పై కారణంగా మరొక్కసారి ఇందుమూలముగా సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు, **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** వారికి ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ ఈ నోటీసు జారీచేయబడినది. లోను మరియు ఇతర పత్రాలు చెల్లించవలసిన / తెలిపిన సొమ్ములు అంగీకరించిన కాంట్రాక్ట్ రేటు & కాలపరిమితి ప్రకారం, చెల్లించవలసిన తేది నుండి పూర్తిగా చెల్లించవలసిన తేది నుండి పూర్తి చెల్లింపు వరకు అయిన వడ్డీ మొ॥నవి అన్నిటితో సహా వివరాలు దిగువ తెలుపబడినవి, బకాయి చెల్లించుటకు **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** కు ఋణగ్రహీతలు తనఖా / తాకట్టు ఉంచిన ఆస్తి వివరాలు దిగువ విధంగా ఉన్నవి.

**ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా**

**శ్రీ రమణ చంద, తండ్రి. శ్రీనివాస రావు చంద,** ఫ్లాట్ నెం.జిఎఫ్-2, మంజునాథ్ టవర్స్, ఎన్.జి.జి.ఓ'స్ లే-అవుట్, మిధిలాపురి ఉడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం-530048 (ఋణగ్రహీత / తనఖాదారు) **SUBHAGRUHA HL-21960351300005**

| తేది.15.12.2022 నాటికి మొత్తం (రూ. లలో) | డిమాండ్ నోటీసు తేది |
| --- | --- |
| రూ.11,93,245.83 పై (అక్షరాల పదకొండు లక్షల తొంభై మూడు వేల రెండు వందల నలభై ఐదు రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే) | 16.12.2022 |

**సెక్యూర్డు ఆస్తి వివరములు**

**(దస్తావేజు నెం.2043/2013, తేది.30.03.2013 మధురవాడ ఎస్.ఆర్.ఓ ప్రకారం శ్రీ రమణ చంద, తండ్రి. శ్రీనివాస రావు చంద గారికి చెందిన ఆస్తి)**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ వారి పరిధిలోని, మధురవాడ-ఎస్.ఆర్.ఓ, మధురవాడ, ఎన్.జి.జి.ఓ లే-అవుట్, మంజునాథ్ టవర్స్ వద్ద గల మొత్తం విస్తీర్ణం 765 చ॥గ॥లు లేదా 639.29 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న 37 చ॥గ॥లు విస్తీర్ణంతో గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని 990 చ॥అ॥లు విస్తీర్ణం నందు ఫ్లాట్ నెం.జిఎఫ్-2 తో గల కామన్ ఏరియాతో కలిపి 80 చ॥అ॥లు కార్ పార్కింగ్‌తో కలదు. **ఫ్లాట్ నెం.జి.ఎఫ్-2 యొక్క హద్దులు : తూర్పు** : ఓపెన్ స్పేస్, **దక్షిణం** : ఓపెన్ స్పేస్, **పడమర** : కారిడార్ & ఫ్లాట్ నెం.జి.ఎఫ్-3, **ఉత్తరం** : ఫ్లాట్ నెం.జి.ఎఫ్-1. **మంజునాథ్ టవర్స్ యొక్క హద్దులు : తూర్పు** : 40 అ॥ల రోడ్డు, **దక్షిణం** : 30 అ॥ల రోడ్డు, **పడమర:** ఎ. ఉమా మహేశ్వర రావు & ఇతరులకు చెందిన ఖాళీ స్థలం, **ఉత్తరం** : 24 అ॥ల రోడ్డు.
*పైన తెలిపిన తేదీ నుండి పూర్తి చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ అంగీకరించిన కాంట్రాక్టు రేట్లు / రెస్టులు ప్రకారం చెల్లింపవలసినది.

4. ఒకవేళ, ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారికి పైన తెలిపిన విధంగా బకాయిలు చెల్లించని యెడల ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు వారు పైన తెలిపినట్లుగా ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు వారు SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సదరు సెక్యూర్డు ఆస్తిపై చర్యలు తీసికొందురు. దీనికి అగు ఖర్చులు & పరిణామాలకు, ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు బాధ్యులు.
5. సెక్యూర్డు ఆస్తి విమోచనమునకు గల కాలపరిమితి గురించి సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నందలి నిబంధనలపై శ్రద్ధ వహించవలెను.
6. ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులు SARFAESI చట్టం ప్రకారం సెక్యూర్డు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర పద్ధతులలో గాని ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారి అనుమతి లేకుండా బదిలీ చేయుటకు హక్కు లేదు. ఎవరైనా అట్లు చేయక విఫలమైనచో సదరు వ్యక్తులకు సదరు యాక్ట్‌లోని సెక్షన్ 29 ప్రకారం జైలు మరియు జరిమానా శిక్షలు విధించెదరు.

తేది : 07.01.2023
ప్రదేశం : విశాఖపట్నం

సం/-అధీకృత అధికారి,
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్.



**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ **I,KARRI SUNIL SAI** S/o Karri Hanumantha RAO, R/o 5-81/1, Mangalapalem, Duvvada, Visakhapatnam, changing my name from **KARRI SUNIL SAI** to **KARRI SUNEEL SAI** S/o Karri Hanumantha Rao henceforth being called as **KARRI SUNEEL SAI** for all purposes.
**(Ro.No.47286)**

★ **I, YELLAMELLI NAVEEN RAJU** S/o Yallamelli Ratnaraju, R/o 3-145 Church Peta, Ramarajulanka, East Godavari, changing my name from Yellamelli Naveen Raju to Yallamelli Naveen Raju S/o Yallamelli Ratna Raju henceforth being called as **YALLAMELLI NAVEEN RAJU** for all purposes.
**(Ro.No.47294)**

★ **I, MURA SHANTHI KUMARI** W/o Mura Srinu Babu, R/o 6-263, Indira Colony Alamuru, East Godavari, changing my name from Mura Shanthi Kumari to Mura Santha Kumari W/o Mura Srinu Babu henceforth being called as **MURA SANTHA KUMARI** for all purposes.
**(Ro.No.47295)**

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


# అంగన్వాడీ పిల్లలను ప్రేమతో చేరదీయాలి

## బాలల హక్కుల కమిషన్ సభ్యుడు సీతారాం

జగదాంబ, జనవరి 7, ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలను ప్రేమ,ఆప్యాయతతో చేరదీయాల్సిన పూర్తిభాద్యత అంగన్వాడీ కార్యకర్తలు, హెల ఫ్లర్లకు ఉందని ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణకమిషన్‌సభ్యుడు గొండుసీతారాం అన్నారు.నగర పర్యటనలో భాగంగా శనివారం విశాఖ ఐసిడిఎస్ అర్బన్ 2 చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీలత నేతృత్వంలో అల్లిపురం కుమ్మరివీధి సచివాలయం సామాజికభవనంలో అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథగా మాజరైన ఆంధ్రప్రదేవ్ రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌సభ్యులు గొండుసీతారాం మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లోని సిబ్బంది అక్కడి పిల్లలపై వకృత చేష్టలతో అన్నిరకాలుగా వారిని ఇబ్బందులుపాల్జేస్తున్నారని ఇది బాలల హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు.ఇటువంటి చర్యలకు పాల్పడే వారిని తక్షణమే ఉద్యోగాల్లో నుండితొలగించేలా సంబంఇథశాఖల అధికారులకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలుజారీ చేస్తున్నట్టుచెప్పారు. ప్లిల క్కుల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించే అధికారులపైనా క్రమ శిక్షణచర్యలతో పాటు క్రిమినల్‌చర్యలకు సిఫారసు చేయనున్నామని చెప్పారు. అర్బన్-2 చైల్డ్ డెవలప్‌మెంట్‌ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీలత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర ఆలల హక్కుల పరిరక్షణ కమిషన్‌సభ్యులు సీతారంసూచించిన ప్రతీ అంశాన్ని అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్లకుచేరేలా వ్యక్తిత్వ వికాస నిపుణులు, సైకాలజిస్టులతో సదస్సులుసమావేశాలు ఏర్పాటుచేసి నూటికినూరుశాతం పిల్లల ప్రేమను,వారి తల్లిదండ్రుల అభిమానాన్ని కైవసం చేసుకునేప్రయత్నం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లాల బాలల సంరక్షణాధికారి రమేష్,అంగన్వాడీ కేంద్రాల సూపర్‌వైజర్లు ఉమాజానకి, లావణ్య, మహిళా సంరక్షణ కార్యదర్శులు వై.శ్రావ్య, ఏ,రాధ, ఎం.డి.నూర్జహాన్,జి.హారిక దీప్తి, చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరంనగర కన్వీనర్ కె.ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జోన్-2 కమిషనర్‌కు సన్మానం



పీఎం పాలెం, జనవరి 7 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొత్తగా జోన్-2 కమిషనర్ కేమహాలక్ష్మికి విశాఖ పట్నం జిల్లా ఉపాధి ఉపాధ్యక్షుడు తాత పూడి ప్రదీప్ కుమార్ బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. భారతీయ జనతా పార్టీ వీధి వ్యాపారస్తుల కమిటీ సభ్యులు జోనల్ కమిషనర్ మహాలక్ష్మిని కలిశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తాత పూడి ప్రదీప్ కుమార్ వీరి వ్యాపారస్తులను ఉద్దేశించి వాళ్ళ సమస్యలు తెలియపరచి మధుర వాడలో హాకర్స్ జోన్ లేని కారణంగా వీధి వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు గురి అవుతున్నా రని అలాగే స్ట్రీట్ వెండర్స్ కార్డు లేక అనేకమంది ఉన్నారని కమిషనర్‌కి తెలిపారు. పి.రజనీ కుమార్ బి.కుమారి లక్ష్మి సూర్యనారాయణ, ముఖేష్, తులసి, శంకర్, రాజు, వీధి వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## సత్యా కళాశాలలో విద్యార్థుల సమస్యలపై అవగాహన సదస్సు



మాధవధార, జనవరి 7 ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, చెడు వ్యసనాల వైపు విద్యార్థులు ఏ విధంగా దారి మళ్లుతున్నారు అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విజయనగరం వన్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రావు ద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన విద్యార్థులకు చెడు వ్యసనాలకు అంటే జూదం, త్రాగుడు మాదకద్రవ్యాలు, అమ్మాయిలు వైపు ప్రేమని వెళ్లడం వంటి విషయాలను తీసుకొని వాటిపై ప్రస్తుత సమాజంలో ఏ విధంగా యువత దారి మళ్లుతుందో వివరించారు. విద్యార్థులు అనవసరమైన విషయాలపై దృష్టిని సారించి అనేకమైన సమస్యల్లో ఇరుక్కుంటున్నారని, అందువలన ఎటువంటి చెడు వ్యసనాలవైపు గాని చెడు అలవాట్లు వైపు కానీ వెళ్లకుండా తమ భవిష్యత్తును ఏ విధంగా ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలో వివరించారు. ఇప్పుడు ఎంతోమంది అమ్మాయిలు మోసపోతున్నారని, అబ్బాయిలు కూడా చెడు వ్యసనాలు బారిన పడుతున్నారని, టెక్నాలజీని దుర్వినియోగం చేస్తున్నారని, తల్లి తండ్రి మాటను లెక్కచేయడం లేదని పెద్దలను గౌరవించడం లేదని ఈ విధంగా ఉండటం వలన నేటి యువత సాధించేది ఏమీ లేదని ఇప్పుడే వారి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని విన్నవించారు. ఎంతో మంది విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఒక నిండు జీవితం ఈ విధంగా అంతం చేసుకోవడం చాలా విచారించదగ్గ విషయమని, ఏ పని చేసినా ఒకటికి రెండు సార్లు ఆలోచించి చేయాలని, మన భారతదేశంలో అత్యధిక యువత ఉన్నారని, అందువలన విద్యార్థులందరూ మంచి మార్గంలో నడిచి తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకున్నప్పుడే వ్యక్తిగతంగాను కుటుంబ పరంగాను, దేశ పరంగాను అభివృద్ధి ఉంటుందని విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు. విద్యార్థులకు అనేక విషయాలపై మాట్లాడించి చక్కగా మాట్లాడిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులందరికీ కూడా బహుమతులను ఇచ్చారు. ఈ విధంగా విద్యార్థులను ప్రోత్సహించి మంచి మార్గంలో నడవ వలసినదిగా ఆయన కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి. సాయి దేవమని కళాశాల ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్యవేణి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



అరకులోయ, జనవరి 7 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలల్లో సంక్రాంతి సంబరాలను ప్రిన్సిపాల్ డా.కె. భరత్‌కుమార్‌నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన సాంప్రదాయాలను అనుసరిస్తూ భావితరాలకు తెలియజేయవలసిన అవసరం అందరిపైన ఉందన్నారు. విద్యార్థులు అధ్యాపకులతో కలిసి భోగి మంటలు వేసి ప్రసాదాలు చేసి సాంప్రదాయ నృత్యాలతో కళాశాల ప్రాంగణంను ఆనందోత్సవాలతో అలరించేలా చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.చలపతిరావు, అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, డా.పి.కొండబాబు, పి.నాగబాబు, పి.సుందరిరాణి, జి.సుజాత, ఏవిఆర్ ప్రసాదరావు, వై.విజయలక్ష్మి, ఎం. అనితకుమారి, ఎస్.రాజు, ఎస్.అప్పారావు, జి.సంధ్య, కె.గోపాలకృష్ణ, ఎస్.అన్నపూర్ణ, పి.శోభన్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయ సేవలు అందించడానికి న్యాయ బంద్ యాప్



చింతపల్లి జనవరి 7 ప్రభాతవార్త

అట్టడుగు ఉన్న పేద ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించడానికి భారత ప్రభుత్వం న్యాయ శాఖ ద్వారా ప్రతి సామాన్యుడు మొబైల్ యాప్ ద్వారా న్యాయ బంద్ డౌన్లోడ్ చేసుకోవచ్చని ఉమ్మడి విశాఖ జిల్లా న్యాయ సేవ సదన్ కార్యదర్శి కె ఎ.బుల్లికృష్ణ అన్నారు. స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం వద్ద శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ విజ్ఞాన సదస్సు మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ రెడ్డి ప్రసన్న పాల్గొన్నారు. చట్టాలపై విద్యార్థులకు, వ్యవసాయ కూలీలకు అవగాహన కల్పించారు. డౌన్లోడ్ చేసుకున్న న్యాయబంధు యాప్ ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందవచ్చున్నారు. ఈ యాప్ ద్వారా ఎటువంటి ఫిర్యాదులనైనా స్వీకరించడానికి న్యాయస్థానం ద్వారా అవకాశం వస్తుందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 23లో లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987లోని సెక్షన్ 12 కిందకు వచ్చే ఏ వ్యక్తి అయినా ఎస్సీ, ఎస్టీ, తక్కువ వార్షిక ఆదాయం ఉన్న వ్యక్తులు ఎవరైనా న్యాయ బంధు యాప్ డౌన్లోడ్ చేసుకున్న అనంతరం ఉచిత న్యాయం పొందుటలో ఆయా వ్యక్తులకు వర్తిస్తున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా భారతదేశంలో మూడవ స్థానంలో ఉందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో విస్తృత ప్రచారం ద్వారా అన్ని ప్రాంతాల వారికి చేరేలా ఉండాలని, గ్రామస్థాయి ప్రజలకు ఎక్కువ తెలుసుకునేలా ప్రచారం చేయాలని ఆయన తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రాంతాలలో న్యాయబందు యాప్ ద్వారా కరపత్రాలు విడుదల చేశారు. సిఐ రమేష్, ఎస్ఐ వెంకట రమణ, పారా లీగల్ వాలంటీర్లు పనసల చిట్టిబాబు, కవడం కృష్ణ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## సంగంలో భూ రీ సర్వే



జి.మాడుగుల, జనవరి 7 ప్రభాతవార్త

జి.మాడుగుల మండలంలోని మత్స్యపురం పంచాయితీ సంగం గ్రామంలో శనివారం గ్రామసభ భూ రీ సర్వే నిర్వహించినట్లు గ్రామ సర్వేర్ నాయుడు, ఫారెస్ట్ బీట్ అధికారి జి.దేవేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

### ప్రారంభించిన ఎంపీపీ బోడపు గోవింద్



యలమంచిలి, జనవరి 7 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాడి పశువుల అభివృద్ధే లక్ష్యంగా పశు ఆరోగ్యం కోసం, పాడి రైతులు అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎంపీపీ బోడపు గోవింద్ అన్నారు. శనివారం యలమంచిలి మండలంలోని రుక్మిణి పురం గ్రామంలో జగనన్న పాల వెల్లువలో భాగంగా జిల్లా పశు సంవర్ధక అధికారి డా.ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 40 గర్భకోశ వ్యాధి పశువులకు చికిత్స, 20 పశువులకు నట్టల నివారణ మందులు అందజేశారు. పశు వైద్యాధికారులు, వైసిపి సీనియర్ నాయకులు సేనాపతి రాము, మర్రి రాజు,గ్రామ వైసిపి నాయకులు కరణం సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాకు రక్షణ కల్పించండి : సర్పంచ్ పోలీసులకు ఫిర్యాదు



నక్కపల్లి, జనవరి 7 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగి అయిన తనకు, సర్పంచ్ కు తన కుమారుడికి రక్షణ కల్పించాలని కోరుతూ శుక్రవారం రాత్రి పోలీసులకు ఆ గ్రామ సర్పంచ్, కార్యదర్శిను ఆశ్రయించిన సంఘటన ఇది. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో మండలంలోని రాజయ్యపేట గ్రామ తుఫాన్ షెల్టర్ వద్ద సర్పంచ్ పిక్కి అప్పలనర్స అధ్యక్షతన గ్రామ సభ జరుగుతుండగా సభలో గ్రామానికి చెందిన పిక్కిస్వామి, కోటి, మైలపల్లి ప్రసాదులతో పాటు కొంత మంది పలు విషయాలపై ప్రశ్నించారని, ఆ సమయంలో సర్పంచ్‌తో పాటు కుమారుడు కామేశ్వరరావు కార్యదర్శిగా వైసిపి రాజశేఖర్‌పై దాడి పాల్పడ్డారని, ఆ సమయంలో సర్పంచ్ అప్పలనర్సను పంచాయితీ కార్యాలయానికి తీసుకెళ్ళారని, ఈ విధంగా గలాట సృష్టించిన వ్యక్తులపై చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో శుక్రవారం తెలిపారు. కార్యదర్శి పిపిసి రాజశేఖర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బాధ్యత కలిగిన ప్రభుత్వ ఉద్యోగినైన సర్పంచ్ పైన జెడ్పిటిసి, ఎంపీటీసీ, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల సమక్షంలో ఈ విధంగా పాల్పడటం దారుణమని, ఉద్యోగులకు రక్షణ లేకపోతే గ్రామాల్లో విధులు నిర్వహించలేమని, రక్షణ కల్పించాలని కోరారు. రాజయ్యపేటలో జరిగిన సంఘటనపై పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల కమిటీ తీవ్రంగా ఖండించారు.

## ఫ్రెండ్లీ సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభం

### పాల్గొన్న ఎంపీపీ మురళి ఎంపీటీసీ జగదీష్ దొర



దేవీపట్నం, జనవరి 7 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం (ఉదయశ్రీ) మండలం ఉప్పయ్య పాలెం గ్రామ శివారులో సంక్రాంతి సందర్భంగా ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌ను చారపు చిన్నబాబు, బంధం రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దేవీపట్నం మండలంలో అన్ని గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 32 జట్లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ కుంజం మురళి ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర సర్పంచ్ సుజాత కోసు లక్ష్మణ్ దొర కొమరం శ్రీను దేవీపట్నం ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఉదయ్ హాజరయ్యారు. ముందుగా నాయకులు కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కత్తిరించిన అనంతరం వారు మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడల్లో కూడ రాణించాలని క్రీడలు మానసిక ఉల్లాసానికి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని కాసేపు వారితో ఆడి అందరికి ఆల్ ద బెస్ట్ విషెస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు చారపు చిన్నబాబు బంధం రాంబాబు కొమరం రాంబాబు కొమరం త్రిమూర్తులు శిరసం సీతారాముడు వీర్రాజు శరభవరం సీతారం యూత్ పాల్గొన్నారు.

## యువశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



నర్సీపట్నం జనవరి 7 ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఈ నెల 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరగనున్న యువశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ ఏలూరు ఇన్‌చార్జ్, యువశక్తి ప్రచారకర్త రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. శనివారం నర్సీపట్నం ఎన్జీఓ హోమ్లో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా హాజరైన మాట్లాడారు. ఈ యువశక్తి సమావేశానికి పెద్ద ఎత్తున యువకులు వచ్చేటట్లు చూడాలన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ప్రజలు జనసేన వైపు చూస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని జనసైనికులు ఉపయోగించుకొని జనసేన సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలన్నారు. యువశక్తి అంటే యువత అని, రేపు భవిష్యత్ అంతా వాళ్ల చేతిలో ఉందన్నారు. ప్రతీ జనసైనికులు కనీసం వంద మందిని తీసుకురావాలన్నారు. యువత తమ గళం వినిపించేలా యువశక్తి కార్యక్రమానికి జనసేనాని పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారన్నారు. యువత తమ ఆలోచనల గురించి, వారి కష్టాల గురించి, వారి భవిష్యత్ గురించి గళం వినిపించేలా యువశక్తి కార్యక్రమం ఉండనుందన్నారు. రణస్థలం వేదికగా ఏర్పాటు చేస్తున్న యువశక్తి సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాలతో పాటు మున్సిపాలిటీ నుంచి పెద్దఎత్తున యువత యువశక్తి కార్యక్రమానికి తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. యువశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జనసైనికులు కృషి చేయాలని కోరారు. అనంతరం యువశక్తి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, జనసేన నాయకులు గండెం దొరబాబు, సేనాపతి శేషు, బైన మురళీ, కొత్తకోట రామశేఖర్, పి.నాగు, చిరంజీవి శ్రీను, కర్రి సురేష్, చప్పా నానాజి, బల్ల అశోక్, సంతోష్, వేగిశెట్టి శ్రీను, ఆర్.శివ జనసైనికులు పాల్గొన్నారు.

## వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి



హుకుంపేట, జనవరి 7 ప్రభాతవార్త

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం పెద్ద గరువు బాలికల ఆశ్రమ పాఠశాలలో అమెరికన్ ఇండో ఫౌండేషన్ సహకారంతో విశాఖపట్నం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ప్రాజెక్టు అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. హైరిస్ గర్భవతులను హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి సిఫార్సులతో జిల్లా ఆస్పత్రికి తరలించాలని ఆయన సూచించారు. రోటరీ క్లబ్ నిర్వహిస్తున్న వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. పెదగరువు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనులకు సుమారు 257 మందికి వైద్య సేవలు అందించారని చెప్పారు. ఆదివారం ఉప ఆశ్రమ పాఠశాలలో వైద్యులు నిర్వహిస్తారని ఆయన అన్నారు. అలాగే రోటరీ క్లబ్ సహకారంతో 15 తునిక యంత్రాలను అంగన్వాడీ కేంద్రాలకు ఆయన పంపిణీ చేశారు. అలాగే ఆశ్రమ పాఠశాలలో జిల్లాలోని ముఖ్యమైన అధికారుల పేర్లు ఫోన్ నెంబర్లతో ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మోను సక్రమంగా అమలు చేయాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అదేకాక గిరిజన ప్రాంతంలో గల అన్ని వసతి గృహాలలో తప్పకుండా మూడు మాసాల రోటేషన్ పద్ధతిని పాటించాలని లేనిచో వారిపై చర్యలు తప్పవన్నారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని సందర్శించి పంచాయితీ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా సచివాలయ సిబ్బంది చొరవ చూపించాలని ఆయన కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.జమాల్ బాషా అదనపు జిల్లా వైద్యాధికారి డా.లీల ప్రసాద్, ఏటిడబ్ల్యుఓ ఎల్ సరోజిని అమెరికన్ ఇండోనేషియా కోఆర్డినేటర్ శ్రీకృష్ణ అలాగే కేజీహెచ్ నుంచి వచ్చిన వైద్య నిపుణులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెన్షన్లు ఇప్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేత



ఎస్.రాయవరం, జనవరి 7 ప్రభాతవార్త

మండలంలోని ధర్మవరం అగ్రహారం గ్రామంలో గల లబ్ధిదారులకు నిలుపుదల చేసిన పెన్షన్లు తిరిగి మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. ఎటువంటి కారణాలు లేకుండా నిరుపేదల పెన్షన్లు నిలుపుదల చేయడం అన్యాయమని ఏవేవో సాకులు చెప్పి ప్రభుత్వ పథకాలు, పింఛన్లు నిలుపుదల చేయడం తగదని ఆయన అన్నారు. అలాగే కాపునేస్తం పథకాన్ని నిలుపుదల చేశారని మండలంలోని అర్హులైన వారికి కాపునేస్తం పథకాన్ని లబ్దిదారులకు అందించాలని కోరుతూ ఎస్.రాయవరం మండల ఈవోఆర్ డి సత్యన్నారాయణకు వినతి పత్రం అందించారు. దీనిపై స్పందించిన ఈవోఆర్ డిఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల సొసైటీ మాజీ అధ్యక్షులు గోవిందరావు, వైకాపా యూత్ లీడర్ మొగ్గా రాజేష్ పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు వరం... బిగ్ హెల్ప్ సహాయం




నక్కపల్లి,జనవరి 7 ప్రభాతవార్త

బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ చైర్మన్, వ్యవస్థాపకుడు షేక్ చాంద్ పాషా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండలంలోని వేంపాడుకి చెందిన 15 మంది పేద, ప్రతిభ గల విద్యార్థులకు సంక్రాంతి పండుగ సందర్భంగా సుమారు రూ.15 వేలు విలువగల పౌర దుస్తులు అందజేశారు. ప్రతి పేద విద్యార్థి చదువులో రాణించాలంటే వారికి ఉండే వ్యక్తిగత అవసరాలను కూడా తీర్చినప్పుడే అది సాధ్యపడుతుందని నమ్మిన చాంద్ పాషా, ప్రతియేటా కొంతమంది పేద విద్యార్థులను దత్తత తీసుకొని బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ తరపున విద్యార్థులకు అవసరమైన వస్తువులను స్కాలర్‌షిప్‌ల రూపంలో అందజేస్తున్నారు. దీనిలో భాగంగా ఆయన పంపిన దుస్తులను ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీనివాసరావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. చాంద్ పాషా సేవలను కొనియాడారు. పేద విద్యార్థులకు ఇది ఒక వరమని, ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చక్కగా చదివి, ఉన్నత స్థాయికి చేరాలని అన్నారు. యర్రా శ్రీనివాసరావు, జి.వి.గోపాలరావు, కె.లక్ష్మినారాయణ, అందుకూరి రమాలక్ష్మి రత్నకళ పాల్గొన్నారు.

## పెదవలసలో గ్రామసభ.. సమస్యలపై చర్చించిన నాయకులు



గూడెంకొత్తవీధి జనవరి 7 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో పెదవలస పంచాయితీలో సర్పంచ్ పాంగి వంశీకృష్ణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. విద్య వైద్యంతో పాటు సంక్షేమ పథకాలు చర్చించి ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు కలిగిన లబ్దిదాలకు భరోసా అందించాలని కోరారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలున్నప్పటికీ కొంతమందికి రైతుభరోసా అందడం లేదని అన్నారు. అమృత సరోవర్ పెదవలస చెరువు ఎన్ఆర్ఈజీఎస్ పనులు కల్పించి గ్రామాల్లో నాటు సారా నిర్మూలన చర్యలు చేపట్టాలని తగిన చర్యలు తీసుకోవాలని కోరడమైనది కరెంటు అధికారులు ఇదివరకు బొంతువలస రంపుల గ్రామాలకు స్తంభాలు అడిగినప్పటికి అధికారులు స్తంభాలు మంజూరు చేసే ప్రయత్నాలు చేయలేదని ఆవేదన చెందారు. పరిస్థితులు ప్రమాదకరంగా ఉందని అధికారులు గమనించి సమస్యను తీర్చగలరని కోరడమైనది బడ్డు మామిడి వీధి మంచినీరు సమస్యపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అంగన్వాడి సూపర్‌వైజర్ గైర్హాజరు అవ్వడం వల్ల గర్భిణీ స్త్రీలు ఇవ్వవలసిన మెసేజ్ గాని పర్యవేక్షణ లోపం అనేది జరుగుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం కొత్త పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ వంశీ వైస్ ఎంపీపి ఆనంద్ పిఎసిఎస్ చైర్మన్ ప్రసాద్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ ఏఎంసీ డైరెక్టర్ మూర్తి తిమోతి అధికారులు ప్రజలు సచివాలయం చిబ్బంది వాలంటీర్స్ వార్డు నంబర్స్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయధికారి



ఎస్.రాయవరం, జనవరి 7, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో నూతనంగా ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయధికారి బి.మోహనరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పంట వేసిన ప్రతీ ఒక్క రైతు యొక్క వివరాలను క్రాప్ బుకింగులో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రబీ పంటకాలంలో చేయవలసిన ఈ క్రాప్ బుకింగ్‌ను సమీక్షించి పలు సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో వివరాలను అడిగి తెలుసు కుని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండల వ్యవసాయధికారిణి సౌజన్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వై.వి.సుబ్బారెడ్డిని కలసిన ఎం.జె.డబ్ల్యూ.ఎ.సభ్యులు



మధురవాడ, జనవరి 7 ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి టీటీడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని మధురవాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మధురవాడ జర్నలిస్ట్‌ల ఇళ్ళస్థలలు, ఇతర సమస్యలపై ఎంపీ వై.వి.సుబ్బారెడ్డికి భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు సమక్షంలో సంఘసభ్యులు వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎం.పీ. త్వరలోనే సమస్యను పరిష్కార మార్గం చూపుతానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మధురవాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద, నేతాజీ జయంతులను ఘనంగా నిర్వహించాలి

### బీజేవైఎం అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి అడిగర్ల సతీష్



పాడేరు,జనవరి 7,ప్రభాతవార్త

12న యూత్ ఐకాన్ స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించాలని బీజేవైఎం అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి అడిగర్ల సతీష్ పిలుపునిచ్చారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ కార్యాలయం వద్ద బీజేవైఎం అరకు పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేవైఎం అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి అడిగర్ల సతీష్, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ జిల్లాలోని 22 మండలాల్లో బీజేవైఎం కమిటీలు పూర్తి స్థాయిలో భర్తీ చెయ్యాలన్నారు. అలాగే నిరుద్యోగ యువత సమస్యలపై పోరాడటానికి సన్నద్ధం కావాలని కోరారు. జనవరి 12న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో 2కే రన్ నిర్వహించి, విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్‌లు అందించాలని, జనవరి 23 నుంచి నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పార్లమెంట్ స్థాయిలో కబడ్డీ పోటీలో నిర్వహించి, రాష్ట్ర స్థాయి పోటీకి విజేతలను పంపించాలని అన్నారు. అనంతరం బీజేవైఎం జిల్లా ఇన్‌చార్జిగా యువ మోర్చా బలోపేతం కోసం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణను బీజేవైఎం జిల్లా ఇన్‌చార్జిగా పాంగి రాజారావు నియమించారు. పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులు సల్ల రామకృష్ణ కు శుభాకాంక్షలు తెలిపారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.ఉమా మహేష్, ఏం గోపాల పాత్రుడు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్ల రామకృష్ణ, కే రాఘవేంద్రరావు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండబాబు, పాండవుల బంగారు నాయుడు, ఎంపిటీసి బాలకృష్ణ, పార్టీ సంఘటన కార్యదర్శులు పవన్, మహంతి, బీజేవైఎం జిల్లా కార్యదర్శులు కే నవీన్, ఎన్ భాను ప్రకాష్, కోశాధికారి శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు టీ కోటిబాబు, పి ఈశ్వర్‌రావు, జి కృష్ణ, ఏం వాసు మాధవ్ పాత్రుడు, బాలు తదితరులు పాల్గొన్నారు.

## చెరుకు రైతులు ప్రయోజనం కోసమే చెరకు కాట ప్రారంభం

### ఉప ముఖ్యమంత్రి బూడి



మాడుగుల జనవరి 7 ప్రభాతవార్త

ఈ ప్రాంతంలో గల చెరకు రైతుల ప్రయోజనం కోసం వారి సౌకర్యం కోసం తెలునుగుపూడి గ్రామంలో కొత్తగా చెరుకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. శనివారం దేవరాపల్లి మండలం తెనుగుపూడి వద్ద గోవాడ షుగర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చెరుకు కాటాను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తూనిక కేంద్రాన్ని చెరకు రైతులందరూ సద్వినియోగపరుచుకుని గోవాడ షుగర్ కే చెరకు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవాడ సుగర్స్ ఎండి వివిఎస్ నాయుడు, సిడి ఒ కలిమి రాము, మండల ఏఓ శ్రీ కృష్ణమూర్తి, జడ్పిటిసి కర్రి సత్యం, మాజీ ఎంపీపీ భాస్కరరావు, మండల అధ్యక్షులు బాబూరావు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పేద మహిళకు చిరు సహకారం చేసిన మురళి

### అభినందించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, జనవరి 7, ప్రభాతవార్త

భీమిలి జోన్ 3వ వార్డు కృష్ణా కాలనీ యోగాశ్రమం వెనుక నివాసం ఉంటున్న లంకాడ సూర్యకాంతం అనే పేద మహిళకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు జలగడుగుల మురళి ఆర్థిక సాయంతో, ఉదారస్వ భావంతో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు సమక్షంలో నిత్యావసర వస్తువులు అందిం చారు. గంటా నూకరాజు మాట్లాడుతూ లంకాడ సూర్యకాంతం అనే మహిళ తన కుమార్తెతో కృష్ణా కోలనీలో నివాసం ఉంటుందని అని అన్నారు. కటిక పేద కుటుంబానికి చెందిన ఈమె బ్రతుకుజీవుడా అంటూ కాలం వెలిబుచ్చుతుందని, అటువంటి ఈమె పరిస్థితి చూసినా సోదరుడు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు జలగడుగుల మురళి తనసొంత డబ్బులతో ఆమెకు నిత్యావసర వస్తువులు అందించడం అనేది చాలా గొప్ప విషయమని అన్నారు. ఇలాంటి సహకారం ఎంతో మంచి ఉదారస్వభావం ఉంటేనేగాని చేయలేమని అన్నారు. చిన్న దుకాణం నడుపుతూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్న మురళికి తన సహచరులకు సాయం చేయాలన్న ఆలోచన రావడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఇదేవిధంగా మన చుట్టూ మనతోపాటు జీవిస్తూ, ఆకలితో భాదపడే వారికి సహాకారం అందించి వారిని ఆదుకోవాలని దాతలను గంటా నూకరాజు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుప్పిల గురుమూర్తి, పొడుగు రామారావు, రాజగిరి రమణ, దానల శ్రీను, వియ్యపు పోతురాజు పాల్గొన్నారు.

## సంగివలసలో రచ్చబండలో కోరాడ రాజబాబు

భీమునిపట్నం, జనవరి 7, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం పరిధి జీవీఎంసీ రెండో వార్డ్ సంగివలసలో భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు ముఖ్య అతిథిగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని రచ్చబండ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి స్థానిక సమస్యలపై ప్రజలకు భరోసా ఇచ్చి రానున్నది చంద్రన్న ప్రభుత్వమని ఈ సైకో పాలనని మరి కొద్దిరోజులు భరించవలసిన ఖర్మ మనకి తప్పదని కనుక రానున్న ఎన్నికలలో ఈ వైసీపీ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పి ఒక్క ఛాన్స్ అని వచ్చిన వాడికి ఇదే ఆఖరి చాన్సని ప్రజలు సరైన నిర్ణయం తీసుకుని నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత ప్రతి ఆంధ్రుడు పైన ఉందని అలా కాకపోతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ ఒక్కరు ప్రశాంతంగా బతకలేరని సామాన్యుల నుండి ఉద్యోగస్తుల వరకు అందరినీ వంచించిన ఏకైక ప్రభుత్వం ఈ వైఎస్సార్ ప్రభుత్వం అని తెలియజేయడం జరిగిందన్నారు. రెండవ వార్డ్ అధ్యక్షులు బడి గంట నీలకంఠం, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, ఒకటో వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు రెండవ వార్డ్ లీగల్ సెల్ అధ్యక్షులు సోడి పిల్లి జయశంకర్ సాయి, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పిట్ట సురేష్, రాష్ట్ర చేనేత విభాగ కార్యదర్శి వానపల్లి సత్య, పార్లమెంట్ సెక్రటరీ సోడి పిల్లి నారాయణరావు, రెండవ వార్డ్ మహిళా అధ్యక్షురాలు మోటూరి కనకరత్నం, నియోజకవర్గ వాణిజ్య విభాగ జనరల్ సెక్రెటరీ గుండు చిన్నబాబు, రెండో వార్డ్ ఉపాధ్యక్షులు జగన్నాథం గణేష్ రెడ్డి, రెండవ వార్డ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జోగ సన్యాసిరావు, ఊళ్ళ దుర్గారావు పద్మశాలి బీసీ సాధికారిక జిల్లా కన్వీనర్ గిడుతూరి శ్రీను నియోజకవర్గ యువత ఉపాధ్యక్షులు పాసి త్రినాథ్ కుమార్ జనరల్ సెక్రెటరీ దంతులూరి సిద్ధార్థ వర్మ నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కంటుభుక్త సుమంత్ నాయుడు, నియోజక వర్గ కంటుభుక్త ఎర్రి నాయుడు నియోజకవర్గ టిఎన్‌టి యుసి అధ్యక్షులు ఎంవి గురుమూర్తి, పార్లమెంట్ సెక్రెటరీ పిల్ల రాజేష్, సంగివలస నాయకులు కోలా అప్పారావు, కోలా గోపి కోలా అప్పలకొండ, ఊళ్ల నర్సింగరావు తదితర నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల ఉద్యోగులు రిజర్వేషన్ అమలుకు కృషి

### కేంద్రీయ సైనిక బోర్డు కార్యదర్శి హెచ్.పి.సింగ్

భీమునిపట్నం, జనవరి 7, ప్రభాతవార్త




మాజీ సైనికులకు రాష్ట్రస్థాయిలో అమలు జరప వలసిన ఉద్యోగ రిజర్వేషన్ల అమలకు కృషి చేస్తానని కేంద్రయ సైనిక బోర్డు కార్యదర్శి కమాండర్ హెచ్.పి. సింగ్ చెప్పారు. తగరపువలసలో శ్రీ చైతన్య మాజీ సైనిక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సైనికులు, వితంతువుల సమస్యలు సింగ్ అడిగి తెలుసుకున్నారు. మాజీ సైనికులకు వైద్యపరమైన బిల్లులు జరగట్లేదని కళ్యాణ ఆస్పత్రిలో వైద్యం అందించాలని మాజీ సైనికులు విన్నవించుకున్నారు. సింగ్ మాజీ సైనికులకు కేంద్ర, రాష్ట్ర పథకాలు గురించి వివరించారు. బి గ్రేడియర్ వి.వెంకట రెడ్డి సైనికులు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా సైనిక బోర్డు అధికారి సత్యానందు, విజయనగరం ఎన్. కృష్ణారావు, శ్రీకాకుళం శైలజ, కాకినాడ సత్యప్రసాద్, కె.వి. రెడ్డి, పి.తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## అంతా..ఇంతా ఓవర్ కాదు..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో వాల్తేర్ వీరయ్య ప్రీ రిలీజ్ ఏర్పాట్లపై పోలీసులు ఓవర్ చేస్తున్నారని చిరంజీవి ఫ్యాన్స్ మండిపడుతున్నారు. కావాలనే పోలీసులు అతి చేస్తున్నారనీ, అందుకే పలు మార్లు వేదికను మార్పు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా, శృతిహాసన్ హీరోయిన్‌గా బాబీ దర్శకత్వంలో రూపొందిన వాల్తేర్ వీరయ్య సంక్రాంతి కానుకగా విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో విశాఖ ఆర్కే బీచ్‌లో 8న వాల్తేరు వీరయ్య ప్రీ రిలీజ్‌కు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీంతో ఆర్కే బీచ్‌లో వాల్తేరు వీరయ్య ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అనుమతులు లేవని పోలీసులు స్టేజ్ పనులను నిలిపివేశారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా మరో వేదికను ఎంచుకోవాలని పోలీసులు నిర్వాహకులకు సూచించారు. దీంతో ఈవెంట్ నిర్వాహకులు అప్పటికే ఏర్పాటు చేసిన వేదికను శుక్రవారం మధ్యాహ్నం తొలగించి ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ గ్రౌండ్స్‌కు మార్చారు. ఇదిలా ఉండగా ఏయూ గ్రౌండ్స్‌లో వాల్తేర్ వీరయ్య ప్రీ రిలీజ్ సభ ఏర్పాట్లు జరుగుతుండగా మళ్ళీ వేదిక పనులకు బ్రేకులు పడ్డాయి. ఆర్కే బీచ్‌లోనే ప్రీ రిలీజ్ ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంతో యధావిధిగా ఈవెంట్ ఆర్కే బీచ్‌కు మారింది. చిరంజీవిపై కక్ష సాధింపు కారణంగానే వాల్తేర్ వీరయ్య ప్రీ రిలీజ్ ఏర్పాట్లను అడ్డుకొంటున్నారని చిరంజీవి ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. పోలీసులు అంత అతి చేయాల్సిన అవసరమేం ఉందని మండిపడుతున్నారు. ప్రభుత్వ నిర్ణయాల కారణంగా ఆర్కే బీచ్‌లో నిర్మించిన వేదికను తొలగించి మళ్లీ నిర్మించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చిరంజీ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు స్వామి నాయుడు అసహనం వ్యక్తం చేశారు. సినిమా ఫంక్షన్‌ను కూడా పోలీసులు అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు. భవిష్యత్‌లో కూడా ఇదే విధంగా ప్రభుత్వ, పోలీసుల చర్యలు కొనసాగితే చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ఉపేక్షించదని హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఇటీవల ఏపీ ప్రభుత్వం రోడ్లలో, ప్రధాన కూడళ్లల్లో సభలు, ర్యాలీలు నిర్వహించకుండా జీవో నెంబర్.1ను జారీ చేసింది. వాల్తేరు వీరయ్య ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహణకు పోలీసులు అనుమతించలేదని తర్వాత ప్రభుత్వం అనుమతులతో ఆర్కే బీచ్‌లోనే ఈవెంట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తుంది.

## ఆరు గంటల్లోనే ఛేదించారు

(విశాఖక్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో సంచలనమైన కేసును పోలీసులు చాకచక్యంగా ఇట్టే ఛేదించారు. కేవలం నేరం జరిగిన ఆరు గంటల వ్యవధిలోనే నేరస్తులను కనిపెట్టి చోరీ సొత్తును స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారు. దీనికి సంభందించిన వివరాలను శనివారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ శ్రీకాంత్ తెలియజేశారు. ఎంవిపి సెక్టార్ -1లో మోటార్ల దుకాణం నడుపుకొంటున్న చంచల్ గుప్తా అనే మార్వాడి తన కుటుంబంతో నివసిస్తున్నాడు. మొదటి ఫ్లోర్‌లో తల్లిదండ్రులు ఉండగా గ్రౌండ్ ఫ్లోర్‌లో చంచల్ గుప్తా ఉంటున్నాడు. ఇదిలా ఉండగా శుక్రవారం రాత్రి 9.30గం.కు నలుగురు గుర్తు తెలియని దుండగులు అతని ఇంట్లోకి ప్రవేశించారు. మొదటి అంతస్తులోకి వెళ్లి మూడేళ్ళ బాలుడి గొంతుపై బ్లేడ్ ఉంచి చంపుతామని వృద్ధులను బెదించారు. రూ.20 లక్షలు ఇవ్వాలని తల్లిని డిమాండ్ చేశారు. దీంతో చంచల్ గుప్తా తండ్రి వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో నిందితులు అతని నోటికి ప్లాస్టర్‌తో టేపు వేసి 30 తులాలకు పైగా బంగారం, వజ్రాల ఆభరణాలు, వెండి వస్తువులు, 3 చేతి గడియారాలు, 2 మొబైల్ ఫోన్లు, నగదు రూ.7,000లు దోచుకున్నారు. ఆ సమయంలో అలికిడి విన్నచంచల్ గుప్తా పెద్ద కొడుకు మొదటి అంతస్తు నుండి మెట్లు దిగి వచ్చాడు. కిటికీలోంచి ముసుగులో ఉన్న నిందితులను చూశాడు. ఆ విషయాన్ని తండ్రి చంచల్ గుప్తాకు తెలియజేశాడు. కిందకు వెళ్లి తలుపులు తట్టగా లాక్ చేసి ఉన్నాయి. దీంతో పెద్దగా అరవగా లోపల నుండి నిందితుల్లో ఒకడు తలుపులు తెరచి బయటకు పరిగెత్తాడు. ఆ తర్వాత మిగిలిన నిందితులు కూడా కత్తెర చూపించి బెదించి చోరీ సొత్తుతో పరారయ్యారు. వెంటనే బాధితుడు డయల్-112 కాల్ చేశాడు. సమాచారం అందుకొన్న పోలీసులు క్రైమ్ డిసిపి నాగన్న ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నేరస్తులకై గాలించారు. నలుగురు నిందితులు రైలులో తప్పించుకునేందుకు ప్రయత్నించగా అదుపులోకి తీసుకొని చోరీ సొత్తును సొత్తును స్వాధీనం చేసుకున్నారు. సంచలనమైన దొంగతనం కేసును చాకచక్యంగా ఛేదించి గంటల వ్యవధిలోనే నిందితులను అరెస్ట్ చేసిన స్పెషల్ టీమ్‌కు పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ప్రశంసలు అందించారు.

**తిన్నింటి వాసాలు లెక్కపెట్టాడు..**

ఎంవిపిలో జరిగిన దొంగతనంలో ప్రధాన నిందితుడు బీహార్‌కు చెందిన మిథ్లేష్ కుమార్ యాదవ్ మార్వాడి చంచల్ గుప్తా దుకాణంలో నెల రోజులు పనిచేశాడు. పని చేస్తున్న సమయంలో ఇంట్లో ఉన్న విలువైన బంగారం, వజ్రాల ఆభరణాలను చూశాడు. తర్వాత పని మానేసి బీహార్, ఝార్ఖండ్‌లో ఉన్న తన స్నేహితులు ముకేశ్ కుమార్, చందన్ కుమార్, ప్రదీప్ యాదవ్ సహాయంతో దొంగతనానికి ప్రణాళిక రచించి అమలు చేశాడు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించడంతో నిందితులు చోరీ సొత్తుతో పట్టుబడి జైలుకెళ్లారు.

**పనివాళ్ళ పూర్వాపరాలను ధృవీకరించుకోండి : సీపీ శ్రీకాంత్**

ఇళ్లలో ఎవరినైనా పనికి పెట్టుకునే ముందు వారి పూర్వాపరాలను ధృవీకరించుకోవాలను సీపీ శ్రీకాంత్ స్పష్టం చేశారు. ముఖ్యంగా వారి చిరునామా రుజువులు, మొబైల్ నంబర్లు, ఆధార్ వివరాలను తీసుకోవాలని సూచించారు. అవసరమైతే, ఈ విషయంలో సహాయం కోసం స్థానిక పోలీసులను సంప్రదించాలని చెప్పారు.

## జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

యలమంచిలి, జనవరి 7 ప్రభాతవార్త

మునగపాక మండలం గంటవానిపాలెం గ్రామంలో రాష్ట్ర వ్యాప్తంగా వృద్ధులకు రాష్ట్ర ప్రభుత్వం ఈ జనవరి నెల నుండి పెన్షన్లు రూ.250 పెంచుతూ మొత్తం రూ.2750 అందజేయాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యు.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు), యలమంచిలి నియోజకవర్గ అబ్జర్వర్ రొంగలి జగన్నాథం ముందుగా నాయకులు ఏర్పాటు చేసిన వేదిక వద్ద వృద్ధులతో కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే జగన్నాథం చేతుల మీదుగా వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్ పంపిణీ చేశారు. మునగపాక మండలం ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి పాలనలో అప్పుల ప్రదేశ్‌గా రాష్ట్రం

### టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

### మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త

కశింకోట మేజర్ పంచాయితీలో నాల్గవ రోజు జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## విశాఖలో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త

విశాఖ నగరంలో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వం ప్రథమ కర్తవ్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అన్నారు. విశాఖ నాలుగవ జోన్ 28వ వార్డు పరిధిలోని నెహ్రూ నగర్ గవర్నర్ బంగ్లా ప్రాంతంలో సుమారు రూ.23.40 లక్షల వ్యయంతో శివాలా మేయర్ పలు అభివృద్ధి పనులకు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్రమాని విజయనిర్మల, వార్డ్ కార్పొరేటర్ పల్లా అప్పలకొండలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 28వ వార్డులో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, నెహ్రూ నగర్‌లో రూ.15.50 లక్షల వ్యయంతో సచివాలయానికి అదనపు భవన నిర్మాణానికి, గవర్నర్ బంగ్లా ప్రాంతంలోని జెఎసిం కాలనీలో రూ.7.90 లక్షల వ్యయంతో రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో విశాఖ నుండి పరిపాలన కొనసాగేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని చర్యలు తీసుకుంటున్నారని ఇది జరిగితే విశాఖ నగరం మరింత అభివృద్ధి చెంది ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. వార్డ్ ఇన్‌చార్జ్ పల్లా దుర్గారావు, జోనల్ కమిషనర్ శివప్రసాద్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు రాపాక శ్రీను, రజక శ్రీనివాస్, బొండా వెంకటరమణ, సచివాలయం సెక్రటరీలు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## తులసీరావు కుటుంబ సభ్యులను పరామర్శలు

యలమంచిలి, జనవరి 7 ప్రభాతవార్త

గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం కన్నుమూసిన విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు కుటుంబ సభ్యులను శివారాం రాజ్యసభ సభ్యులు బీజేపీ నేత జి.వి.ఎల్. నర్సింహారావు, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పరామర్శించారు. యలమంచిలిలో తులసీరావు స్వగృహానికి వెళ్లి తులసీరావు సతీమణి జయమ్మ, కుమారుడు ఆనంద్, కుమార్తె పిల్లా రమాకుమారిలతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

## రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవం

యలమంచిలి, జనవరి 7 ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం, యలమంచిలి మండలంలో రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో యు.వి. రమణమూర్తిరాజు, ముఖ్యఅతిథిగా యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం పాల్గొన్నారు. రొంగలి జగన్నాధం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకి లాభం చేకూర్చే విధంగా ఒక బస్తా ధాన్యానికి రూ.2040 గిట్టుబాటు ధర కల్పిస్తూ, రైతు సంక్షేమం కోసం, రైతు పొలం దగ్గరికి, రైతు ఇంటి దగ్గరకు వెళ్లి, వారికి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని, అలాగే వారికి ఉచిత రవాణా సదుపాయం కూడా కల్పిస్తూ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటూ రైతే రాజు అన్న తీరుగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తుందని వారు అన్నారు. జడ్పిటిసి, ఎంపీపీలు, మున్సిపల్ వైస్‌చైర్మన్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు

విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త

21 రోజులకు గాను రూ.18,86,916 బంగారం 23.700 గ్రాములు, వెండి-198గ్రాములు, యుఎస్ఏ డాలర్స్-109, సింగపూర్ డాలర్లు-100, ఇంగ్లాండ్ పౌండ్లు-5, ఇండోనేషియా రూపీలు-2000, మలేషియా రింగిట్‌లు-50, యూరోలు-5 చెక్కులు- 111 వచ్చినట్లు ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ టి.ఆర్.చోళన్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపునకు శివ జ్యోతి, శ్రీ వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీదారులుగా వి.వసంత కుమార్ వచ్చారు. దేవాలయ సిబ్బంది జి.గోవిందరెడ్డి, డిఎస్.ప్రసాద్ ఈ.అప్పలరాజు, భక్తులు, బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పాల్గొన్నారు.





అనకాపల్లిలో జరిగిన టీడీపీ బీసీ సంఘ సమావేశంలో పాల్గొన్న పాయకరావుపేట నియోజకవర్గంకు చెందిన బీసీ సంఘ నాయకులు కురందాసు నూకరాజు, దేవర సత్యనారాయణ, గింజాల లక్ష్మణరావు, వైబోయిన రమణ, కొండ్ర కాసులు, కోన అప్పలరాజు, గింజాల శ్రీను తదితరులు ఉన్న దృశ్యం. (నక్కపల్లి - ప్రభాతవార్త )

## నిత్యవసర సరుకులు పంపిణీ



నక్కపల్లి,జనవరి7,ప్రభాతవార్త: మండలంలోని ఉద్దండుపురం గ్రామానికి చెందిన దళితులకు నాసా సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను పంపిణీచేశారు. నాసా సంస్థ అధినేత, ఏపిపిఎస్‌సి రకమిటీ సభ్యులు సోనీవుడ్ చేతులమీదుగా అందజేశారు. ఉద్దండుపురంలో రెండురోజుల క్రితం గ్రామంలో ఉన్న కొంతమంది కాపులకు దళితులకు చోటుచేసుకున్న సంఘటనలు తెలిసినవే. ఈ మేరకు స్పందించిన సోనీవుడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి కటుంబానికి సోనీవుడ్‌తోపాటు సుజిత్‌కాత్ వారి చేతుల మీదుగా సరుకులనుఅందజేశారు. మీకు అండగా ఉంటామని, దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఖచ్చితంగా శిక్షించాలని సోనీవుడ్ డిమాండ్ చేశారు.

## వరుదు కళ్యాణికి అభినందనలు



నక్కపల్లి, జనవరి7,ప్రభాతవార్త: వైకాపా రాష్ట్ర మహిళా విభాగంకు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన సందర భంగా మండలాని చెందిన పలువురు మహిళా నాయకులు ఆమెను కలసి అభినందనలు తెలిపారు. జెడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, ఎంపిపి ఏనుగుపల్లిరత్నం, సర్పంచ్ నేతల జయరత న్నకుమారి, ఎంపిటిసి సభ్యురాలు వీసం దేవిద, మాజీ సర్పచ్ తుమ్మా కల్పన, పిక్కి పైడితల్లి తదితరులు ఉన్నారు.

## జిల్లా మత్స్యకార సంఘం టీడీపీ అధ్యక్షుగా గోసల చినతాతారావు

### పలువురు అభినందనలు



నక్కపల్లి,జనవరి 7,ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా టీడీపీ అనుబంధ విభాగమైన మత్స్యకార సంఘం జిల్లా అద్యక్షులుగా మండలంలోని పెదతీనార్లకుచెందిన గోసల చినతాతారావు నియమించారు. బీసీ సాధికారిత రాష్ట్ర అధ్యక్షులు, మాజీమంత్రి కొల్లు రవిద్ర అందజేసిన నియామకపత్రాన్ని మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో అందజేసి అభినందించారు. రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితకు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ మత్స్యకార నాయకుల గోసల శ్రీకాంత్, మేరుగు నాగేశ్వర్రావు, బొందు కాశీవిశ్వనాద్, బంగారి,పిక్కి శ్రీను, గరికిన సింహాద్రి, ఎరిపల్లి అప్పలరాజు, తదితరులు అభినందించారు.

## ఉద్దండుపురం దళితులనుపరామర్శించిన ఎస్సీ కమీషన్‌ఛైర్మన్ విక్టర్ ప్రసాద్



నక్కపల్లి, జనవరి7,ప్రభాతవార్త: ఉద్దండుపురం దళితుల పట్ల జరిగిన దాడులను రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్మన్ విట్టల్ ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. శనివారం సాయంత్రం ఉద్దండుపురంలో జరిగిన సంఘటన విషయాన్ని తెలుసుకున్న ఆయన ఏపిపిఎస్‌సి సోనీవుడ్‌తో కలసి బాధితులను పరామర్శించారు. జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ముందుగా పలు దళిత సంఘలకు చెందిన నాయకులు విక్టర్ ప్రసాద్‌ను కలసి ఉద్దండుపురంలో చోటుచేసుకున్న పరిస్థితులను, దాడికి పాల్పడిన సంగటనలను ఆయనకు వివరించారు. దీనిపై స్పందించిన విక్టర్ ప్రసాద్ నర్సీపట్నం డిఎస్పీ ప్రవీణ్‌కుమారత్‌తో చరర్చించారు. దాడికి ప్పాల్పడిన వారిపట్ల టెటువంటి కుసునమోదు చేశారని అడిగి తెలుసుకున్నారు. ఈ సమయంలో బాధితులు కర్రలతో దాడిచేశారని , గాయపడ్డామని నుంచి రక్షణ కల్పించాలని కోరారు. ఛైర్మన్ విక్టర ప్రసాద్ మాట్లాడుతూ, సంఘనటకు అతునంగా పూర్తి స్తాయిలో విచారణ నిధులను భవ్యిత్‌లో ఇటువంటివిజరగకుండాచూడాలని సూచించారు. మండలంలోని గ్రామంలో అన్ని కులాల పెద్దలతో కలసి శాంతి కమిటీ ఏర్పాటు చేయాలని విష్యత్‌లో ఇటువంటి దాడులు జరగకుండా అన్నివర్గాల వారికి భరోసా కల్పించే విధంగా ఉండాలన్నారు. బాధితులనుపరామర్శించి ధైర్యం చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సూచనిల మేరకు రావడం జరిగిందని, ఏ ఒక్కరూ ఆందోలన చెందాలి స న పనిలేదని, పోలీసుల రక్షణ ఉంటుందని,ఎస్సీ కమీషన్ అండగా ఉంటుందని, విక్టర ప్రసాద్ తెలిపారు. సి.ఐ నారాయణరావు, పలువురు దళిత సంగం నాయకులు ఉన్నారు.

## భీమిలి అభివృద్ధిపై సీఎం దృష్టి

### రాబోయే ఎన్నికల్లో అవంతిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి -టిడిపిని ఇంటికి సాగనంపాలి -టిటిడి ఛైర్మన్, వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి

విశాఖపట్నం, జనవరి 7 ప్రభాతవార్త

కాబోయే పరిపాలనా రాజధాని ప్రధాన కేంద్రమైన భీమిలి సర్వతో ముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి నిలిపారని టిటిడి ఛైర్మన్, వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. శనివారం బోయపాలెంలో జరిగిన భీమిలి నియోజకవర్గం ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో భీమిలిని అత్యుత్తమ స్థాయిలో నిలుపుతామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావును భీమిలి నుంచి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అవినీతికి ఆస్కారం లేకుండా పేదలందరికీ సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి కంకణబద్దులై ఉండాలన్నారు. పచ్చ మీడియాలో మాటలు నమ్మితే రాష్ట్రంలోని పేద ప్రజానీకం దారుణంగా మోసపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. టిడిపిని చిత్తుగా ఓడించి ఇంటికి పంపాలని, దీని కోసం అందరూ సైనికుల్లా పని చేయాలన్నారు. అంతర్గత సమస్యలుంటే కార్యకర్తలు నేరుగా తనను కలిసి నివేదించవచ్చని సూచించారు. మాజీ మంత్రి పి.బాలరాజు, పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు, సీతంరాజు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కోల్డ్ స్టోరేజ్, డార్క్ రూమ్ లీడర్లుగా ఉత్తరాంధ్రపై చర్చించేది?

7వపేజీ తరువాయి

దాంట్లో ఏ మాత్రం నిజం లేదని ఆయన అన్నారు. ఏ ప్రైవేటు వ్యక్తి అయినా వచ్చి తమ భూమి కబ్జాకు గురైందని ఫిర్యాదు ఇచ్చారా? అని అమర్‌నాథ్ ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో భూ దోపిడి ఎంత పెద్దఎత్తున జరిగిందో. ఆ పార్టీకి చెందిన పేపర్లే రాశాయని, హుద్ హుద్ తుఫాన్‌లో రికార్డులు తడిసిపోయాయని, పుస్తకాలు పోయాయని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జనాన్ని నమ్మించి మోసం చేయలేదా? అని మంత్రి అమర్నాథ్ ప్రశ్నించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్యాక్రాంతమైన 450 ఎకరాల భూమిని కాపాడామని, 4వేల కోట్ల రూపాయల విలువైన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. 1983 నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన అయ్యన్న పాత్రుడు ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఏం చేశాడో చెప్పాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పాటు పనిచేసిన చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రకు చేసిన మేలు ఏంటన్నది చెప్పాలని అమర్‌నాథ్ కోరారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశాఖలో హెల్త్ సిటి, బిఆర్‌టిఎస్ రోడ్లు, ఐటి సెజ్ ఏర్పాటు చేశారని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అనేక కార్యక్రమాలు చేశారని, ప్రతిపార్లమెంట్ నియోజకవర్గానికి ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని నిర్ణయించి అందుకు చర్యలు తీసుకుంటున్నారని అమర్‌నాథ్ వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఏ నాయకుడైనా ఇటువంటి ఆలోచన చేశాడా? అని అమర్‌నాథ్ ప్రశ్నించారు. విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ తవ్వకాలు వద్దంటూ గిరిజనులు నినదించినా, దానిని ఏ మాత్రం పట్టించుకోకుండా బాక్సైట్ తవ్వకాలకు చంద్రబాబు నాయుడు జీఓ జారీ చేయలేదా? అని అమర్‌నాథ్ ప్రశ్నించారు. బాక్సైట్ తవ్వకాలను వ్యతిరేకించిన జగన్మోహన్ రెడ్డి ఏజెన్సీకి వెళ్లి తను ముఖ్యమంత్రి అయిన తర్వాత బాక్సైట్ తవ్వకాలను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట నిలబెట్టుకున్నారని అమర్‌నాథ్ చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం, 350 కోట్ల రూపాయలను మంజూరు చేస్తే, చంద్రబాబు నాయుడు ఆ డబ్బంతా తీసుకువెళ్లి అమరావతిలో తాత్కాలిక భవనాలకు, ఫర్నిచర్‌కు ఖర్చు చేశాడని, మళ్లీ నిధులు కావాలని చంద్రబాబు నాయుడు కేంద్రాన్ని కోరితే, ఇచ్చిన నిధులు ఏ విధంగా ఖర్చు చేశారో తెలియజేస్తూ యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరడంతో, చంద్రబాబు నాయుడు ముఖం చాటేశారని అమర్‌నాథ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు చేసింది ఏమీ లేకపోగా ప్రత్యేక హోదాను కేంద్రానికి తాకట్టు పెట్టలేదా అని ఆయన ప్రశ్నించారు. ప్రపంచ పటంలో విశాఖ నగరాన్ని ప్రముఖంగా నిలబెట్టాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నం చేస్తుంటే అభివృద్ధిపై ఏమాత్రం అభిమానం లేని వారు చర్చా వేదికల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. ఉత్తరాంధ్రపై ఏ మాత్రం అభిమానం ఉన్నా వీళ్లు విశాఖ రాజధానిపై తీర్మానం చేసి ఉండేవారని, సీ క్రెట్ ఎజెండాతో వచ్చిన వీరంతా చంద్రబాబు అజెండానే చర్చించారు తప్ప, ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలపై మమకారంతో కాదని ఆయన అన్నారు. చౌకబారు చర్చలతో లేనిపోని అబద్దాలు చెప్పి నాయకులకు ఉన్న ఆ పాటి పేరు కూడా పోగొట్టుకోవద్దని అమర్నాథ్ హితవు పలికారు. జీవో నెంబర్ ఒకటి గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు అమర్‌నాథ్ సమాధానం చెబుతూ, చంద్రబాబు రక్తదాహాన్ని, రక్తపు మరకలను తుడిచేయడానికి ఆ జీవో జారీ చేశామని చెప్పారు. రోడ్డు షోలు, నిర్వహించుకోవద్దని జీవోలో ఎక్కడా పేర్కొనలేదని, అపాయం లేని చోట మాత్రమే బహిరంగ సభలు ఏర్పాటు చేసుకోవాలని జీవో చెబుతోందని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న హత్యా రాజకీయాలను చూస్తూ ఊరుకోమని మంత్రి అమర్‌నాథ్ స్పష్టం చేశారు.

**ఏప్రిల్ ఒకటి తర్వాత ఈ క్షణం నుంచైనా విశాఖ నుంచి పాలన**

ఏప్రిల్ ఒకటో తేదీ తర్వాత ఏ క్షణం నుంచి అయినా విశాఖ నుంచి పాలన ప్రారంభమవుతుందని మంత్రి అమర్‌నాథ్ పునరుద్ఘాటించారు. జగన్మోహన్‌రెడ్డి రేపటి నుంచే విశాఖ నుంచి పరిపాలన సాగిస్తే బాగుంటుందని తన వ్యక్తిగత అభిప్రాయమని అమర్‌నాథ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ గురించి మంత్రి అమర్‌నాథుని మాట్లాడమని విలేకరులు కోరగా, కెఎ పాల్‌తో కేసీఆర్ పోటీ పడుతున్నారని అమర్‌నాథ్ వ్యాఖ్యానించారు.

## ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలు అమలు

7వపేజీ తరువాయి

ఆయన మాట్లాడుతూ టిడిపీ హయాంలో పథకాల సొమ్మును జన్మభూమి కమిటీలు స్వాహా చేసేవని, ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా ఉండాలంటే మళ్లీ జగన్మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రి కావాలన్నారు. 2014-19లో అవినీతి గురించి ప్రస్తావించని పచ్చ మీడియా, వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ కార్యక్రమాలపై విష ప్రచారం చేస్తుందని విమర్శించారు. పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న కార్యకర్తలందరికీ గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. గృహ సారథులు, సచివాలయ కన్వీనరను సమన్వయం చేసుకుంటూ తొందరలోనే ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, పరిశీలకులు వారితో క్లస్టర్ల వారీగా సమావేశాలు నిర్వహించాలని సూచించారు.

## జీ-20 సదస్సు నిర్వహణకు ఏర్పాట్లు పక్కాగా చేయాలి

7వపేజీ తరువాయి

ఈ సదస్సులో పాల్గొంటారని తెలిపారు. వివిధ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులను ఆకట్టుకునేలా విశాఖ నగరాన్ని సుందరీకరణ చేస్తున్నామన్నారు. వివిధ టూరిస్ట్ ప్రదేశాలతో పాటు ప్రాచీన ప్రాచుర్యం కలిగిన ప్రదేశాలను సుందరీకరించడం జరుగుతుందన్నారు. వారికి అర్థమయ్యే భాషలో తెలిపేందుకు ట్రాన్స్‌లేటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున మాట్లాడుతూ జీ-20 సదస్సు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా 8 జిల్లా కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీలు స్టేట్ లెవెల్ కమిటీలతో అనుబంధంగా పనిచేస్తాయన్నారు. జిల్లాలో ప్రముఖంగా 10 టూరిస్ట్ ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు. పోర్టు, నేవీ అధికారుల సహకారంతో జీ-20 సదస్సు ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ మాట్లాడుతూ వివిధ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులకు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు రెండు రోజుల పాటు వారు సంచరించే ప్రాంతాల్లో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పటిష్టమైన భద్రతను కల్పించడం జరుగుతుందన్నారు. ఎఎస్ఆర్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అరకు బొర్రాలను టూరిస్ట్ ప్రాంతాలుగా సుందీకరణ చేస్తున్నామన్నారు. వీటి సందర్శనకు వచ్చే వివిధ దేశాల ప్రతినిధులకు ట్రైబల్ కల్చర్, కళలను నిర్వహించడం ద్వారా అతిథులకు ఇది ఒక తీపి గుర్తుగా ఉండేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు మాట్లాడుతూ జీ-20 సదస్సుకు సంబంధించి నగరంలో ఏర్పాట్లు చేయడంతో పాటు నగరాన్ని సుందరీకరణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. విదేశీ ప్రతినిధులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు, సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగుచర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అంతకు ముందు స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి, ఎఎస్ఆర్ జిల్లా, విశాఖ జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ఆర్అండ్‌బి, విఎంఆర్డీఏ, మున్సిపాలిటీ సంబంధిత శాఖల అధికారులతో జీ-20 సదస్సు ఏర్పాట్లకు సంబంధించి సమీక్షను నిర్వహించి ఆదేశాలను జారీ చేశారు.

## ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న సానుకూలతతో గడప గడపకు సంక్షేమం అందిస్తున్నాం

7వపేజీ తరువాయి

విద్యావిధానంలో తీసుకుని వచ్చిన విధి విధానాలను అనర్గళంగా ఇంగ్లీష్‌లో చెప్పడంతో మంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేసి విద్యార్థినిని అభినందించారు. 23లక్షల రూపాయలతో జలజీవన్ మిషన్ ద్వారా గ్రామంలో 167కి గాను 137 ఇళ్లకు ఇంటి కుళాయిలు ఏర్పాటు, అదనపు నీటి అవసరాల నిమిత్తం 10వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో 15 జగనన్న గృహాలు మంజూరు అయినట్లు తెలిపారు. డ్రైనేజీ, సిసి రోడ్ల ఆధునీకరణ పనులకు నిధులుమంజూరైనట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పరిశీలన, పిల్లలకి అందిస్తున్న పౌష్టికాహారం, కేంద్ర నిర్వహణపై ఆరా తీసారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి రెడ్డి జగన్మోహన్, ఎపిడిఓ శచిదేవి, మండలస్థాయి నాయకులు,అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడరన్ ఫిష్ మార్కెట్‌ను ప్రారంభించిన మంత్రి సీదిరి, ఎమ్మెల్యే వాసుపల్లి

7వపేజీ తరువాయి

కార్యక్రమంలో వచ్చిన సమస్యకు పరిష్కారం దిశగా విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ చొరవతో నేడు రూపకల్పన జరిగి హార్బర్ నందు మత్స్యకార మహిళా పారిశ్రామిక సహకార సంఘాలు 05లలో 116 మంది వ్యాపారం చేసుకునేందుకు వీలుగా రూ.2.75 కోట్ల వ్యయంతో అధునాతన మౌలిక సదుపాయాలతో అన్ని హంగులతో నిర్మించిన మార్కెట్ ప్రారంభోత్సవానికి నోచుకున్న సందర్భంగా నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్యే వాసుపల్లి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జూన్ 2019 నుంచి నవంబర్ 2019 వరకు రావాల్సిన ఆయిల్ సబ్సిడీ రూ.2.07 కోట్లు, వివిధ రకాల తుపాన్లు వలన భారీగా నష్టపోయిన 36 ఫిషింగ్ బోట్స్‌కు నష్టపరిహారం మంజూరు చేయాలని మరియు ఆయిల్ సబ్సిడీ రేట్ రూ.9ల నుంచి పెంచాలని మినిస్టర్‌ను కోరారు. ఫిష్ మార్కెట్ ప్రాంగణంలో మంత్రి, ఎమ్మెల్యే వాసుపల్లి చేతుల మీదుగా మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా లైవ్‌ఫిష్ వెండార్ యూనిట్ లబ్ధిదారులకు మినిస్టర్ గారి చేతుల ఆర్డర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఫిషరీస్ మినిస్టర్, స్టేట్ ఫిషరీస్ చైర్మన్ కోలా గురువులు, జిల్లా కలెక్టర్ ఎ.మల్లిఖార్జున, జివిఎంసి 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకిరావు, 4వ వార్డు కార్పొరేటర్ కొండబాబు, 39వ వార్డు కార్పొరేటర్ సాదిక్, ఫిషరీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ బర్రి కొండబాబు, వీరన్న, జానకిరామ్, మత్స్యకార నాయకులు బర్రి చిన్నప్పన్న,వీసీ అప్పారావు, నర్సింగ్ కాసారాపు వాసు, బడే అప్పన్న, రాజేష్ యెల్లారావు, గరగయ్య, గుంటు సతియ్య, రాజా, ఆనంద్ యేసు,వెంకటలక్ష్మి, రామరాజు, స్టేట్ డైరెక్టర్లు విజయచందర్, డేవిడ్ రాజు, కాకి పద్మ, మత్స్యకార కుల సంఘాల నాయకులు, వైఎస్సార్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మత్స్యకార మహిళలు, బోట్ బోట్ యజమానులు మరియు ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ సుమలత, అసిస్టెంట్ డైరెక్టర్ కిరణ్, ఎఫ్‌డిఓ శ్రీదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌పీవీ వ్యాక్సిన్‌తో 90-శాతం రక్షణ

7వపేజీ తరువాయి

బాలికలకు ఒక్కరికి 2 డోసుల చొప్పున రెండు విడతల్లో మొత్తం 200 వ్యాక్సిన్లు ఉచితంగా వేస్తామన్నారు. దీని వల్ల సర్వైకల్ క్యాన్సర్‌ను 90 రాకుండానే నిరోధించడానికి వీలవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున్, నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, వీఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, ఎంపి ఎంవివి సత్యన్నారాయణ, 20వ వార్డు కార్పొరేటర్ ముప్పల లక్ష్మి సురేష్, 18వ వార్డు వైసీపీ ఇన్‌చార్జ్ పుక్కళ్ల ధనలక్ష్మి శంకర్, 19వ వార్డు వైసీపీ ఇన్‌చార్జ్ సూరాడ లక్ష్మి, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## అవ్వ-తాత కళ్ళల్లో సంక్రాంతి శోభ

### - డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర



**పాచిపెంట, జనవరి 7 ప్రభాతవార్త :** మండలంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అవ్వ తాతలకు మంజూరు చేసిన పింఛన్లతో సంక్రాంతి ముందే అవ్వ, తాతలకు సంక్రాంతి శోభ వచ్చిందని డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర అన్నారు. మండల కేంద్ర మైన పాచిపెంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారంనూతనంగా మంజూరైన పింఛన్‌దారులకు డిప్యూటీ సీఎం చేతుల మీదుగా పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లు దశలవారీగా పెంచుతూ రూ.2750 జనవరి ఒకటో తేదీ నుండి పింఛన్‌దారులకు అందజేశారు. మండలంలో కొత్తగా అర్హులైన 330 మందికి తొమ్మిది లక్షల పదహారేళ్ల రూపాయలు మంజూరు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. పేదల పాలిట జగన్మోహన్ రెడ్డి ఒక పెన్నిధని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని వచ్చే ఎన్నికల్లో మంచి మెజార్టీని ఇప్పించవలసిన బాధ్యత ప్రతి ఒక్క ఓటర్‌పై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, జడ్పీ వైస్ చైర్మన్ సింహాచలం, ఎంపీపీ ప్రతినిధి వీరంనాయుడు, కొటికిపెంట సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ సలాది అప్పలనాయుడు, ఎంపీడీవో లక్ష్మి కాంత్, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి కిశోర్ బాలికలను చైతన్య పరచాలి



**గరివిడి, జనవరి 7 ప్రభాతవార్త :** కిశోర్ బాలికల్లో నెలకొన్న సిగ్గు, బిడియం తొలగించడంతో పాటు వారి సమస్యలు పరిష్కారానికి సంబంధిత అధికారి, సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని జడ్పీ సిఇఒ ఎం.అశోక్ కుమార్ సూచించారు. తొమ్మిది నుంచి 25 ఏళ్ళు వయస్సు కలిగిన కిశోర్ బాలికలను చెందిన 23 సచివాలయాల పరిధిలో 140 గ్రూపులు సభ్యులకు చైతన్య పరిచే బాధ్యత అంగన్వాడీ, ఎ.ఎన్.ఎంలు ఇతర అధికార, సిబ్బందిదేనని ఆయన పేర్కొన్నారు. గరివిడి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి మీసాల విజయలక్ష్మి అధ్యక్షతన శనివారం మండలస్థాయి సఖి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జడ్పీ సిఇఒ ఎం.అశోక్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బాల్య వివాహాలు నిరోధానికి చర్యలు చేపట్టాలన్నారు. బాలికల నెలసరిలో ఉత్పన్నమయ్యే సమస్యలు పరిష్కారానికి సూచనలు ఇవ్వాలి. అలాగే పరిశుభ్రత పాటించే విధంగా పలు అంశాలు వివరించాలన్నారు. కిశోర్ బాలికలు తమ ఆరోగ్యపరమైన అంశాలు ఇతరులతో మాట్లాడే విధంగా వారిలో సందేహాలు నివృత్తి చేసే విధంగా సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. అత్యాచారాలు నిరోధానికి చర్యలు చేపట్టాలన్నారు. సమీక్షలో ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఎంపిడిఒ గొర్లె భాస్కరరావు, తహశీల్దార్ టి.గోవింద్, స్త్రీ, శిశు సంక్షేమశాఖాధికారి కె.వి.ఎన్.రాజరాజేశ్వరి ప్రత్యేక అధికారి వై.వి.రమణ, ఎఎంసి మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరావు, కొండపాలెం (గరివిడి), సర్పంచ్ పి.ప్రమీల, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు తదితరులు పాల్గొని పలు అంశాలు వివరించారు.

## పాఠశాలకు బెంచీలు విరాళం



**రామభద్రపురం, జనవరి 7 ప్రభాతవార్త :** మండలం ఆరికతోట గ్రామం బీసీ కాలనీలో ఉన్న మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలకి అదే గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కిర్ల కృష్ణారావు 80వేల రూపాయల విలువైన బెంచీలను విరాళంగా అందజేశారు. కిర్ల కృష్ణారావు సతీమణి కిర్ల అలివేలు మంగతాయారు జ్ఞాపకార్థం శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు అవసరమైన బెంచీలను కృష్ణారావు మనుమరాలు క్రిషిత చేతుల మీదుగా అందజేశారు. పాఠశాల హెచ్ఎం పూడి లక్ష్మి ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో కృష్ణారావు కోడలు దీప్తి, కుమార్తె లావణ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాత కృష్ణారావుని పాఠశాల హెచ్ఎం పూడి లక్ష్మి, ఉపాధ్యాయులు దుశ్శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ తాను పుట్టిన ఊరులో పాఠశాలకు భార్య జ్ఞాపకార్థం ఏదో ఒక మేలు చేయడం ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు కిర్ల అప్పలరాం నాయుడు, కిర్ల కృష్ణమూర్తి, నగేష్, ప్రకాశ్ పాల్గొన్నారు.

## జనసేన పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం



**శృంగవరపుకోట, జనవరి 7 ప్రభాతవార్త :** జనసేనపార్టీతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం జరుగుతుందని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలకం మధుసూదనరెడ్డి తెలిపారు. శనివారం ఎస్.కోట జనసేన పార్టీ కార్యాలయంలో విశృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి మధు సూదన రెడ్డి పాల్గొని అనంతరం మాట్లాడుతూ ఈనెల12వ తేదీన శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అధ్యక్షతన "యువశక్తి" కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈరోజు వైసీపీ ప్రభుత్వంలో యువత దరిద్రమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని, ఉద్యోగాలు లేవు, పరిశ్రమలు ఏర్పాటు లేదు, ఉన్న పరిశ్రమలు మూతపడ్డాయని, దీంతో యువత నిరుద్యోగంతో అల్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల ముందు యువతను ఆదుకుంటామని హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన తరువాత యువతను పట్టించుకోలేదన్నారు. ఈరోజు యువత భవిష్యత్తు కోల్పోయిందంటే ఒక్క సీఎం జగన్ కారణమని ఆరోపించారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో యువత అన్ని రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉపాధి కోసం వేరే రాష్ట్రాలకు వలసలు పోతున్నారన్నారు. సంక్షేమ పథకాలు జపంతో సీఎం జగన్ పబ్బం గడువు తున్నారని యువత భవిష్యత్తుపై దృష్టి సారించలేదన్నారు. అందువలన యువశక్తి కార్యక్రమం నిర్వహిస్తున్న అధినేత పవన్ కళ్యాణ్ వద్దకు వచ్చి యువత తమ సమస్యలను తెలియజేయాలని ఆయన తెలిపారు. జనసేనపార్టీతోనే యువతకు భవిష్యత్తు ఉంటుందని రానున్న ఎన్నికల్లో జనసేనపార్టీని అధికారం లోకి తీసుకు రావలసిన భాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.ఎస్ కోట నియోజకవర్గ జనసేనపార్టీ సీనియర్ నాయకులు,పబ్లిసిటీ కమిటీ జాయింట్ కన్వీనర్ వబ్బిన సత్యానారాయణ మాట్లాడుతూ యువశక్తి కార్యక్రమానికి ఎస్ కోట నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున యువత తరలి రావాలన్నారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు, రామకోటి పలువురు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యతో పాటు ఆరోగ్య సంరక్షణ పట్ల శ్రద్ధ తీసుకోవాలి

### - బాలికలకు నగర మేయర్ విజయలక్ష్మి ఉద్బోధ



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 7 ప్రభాతవార్త :** విద్యతోపాటు ఆరోగ్యసంరక్షణ పట్ల కూడా బాలికలు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. నగరపాలక సమావేశ మందిరంలో శుక్రవారం సఖీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ బాలికల రక్షణ, సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందని చెప్పారు. క్షేత్రస్థాయిలో బాలికల ప్రవర్తన ఆరోగ్య పరిస్థితి, మానసిక స్థితిగతులపై ప్రత్యేకంగా దృషిసారిస్తుందని తెలిపారు. దీనిపై సంపూర్ణ అవగాహన కలిగినప్పుడే సత్ఫలితాలు వస్తాయని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ సీడీపీఓ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ బాలికల్లో సంపూర్ణ పౌష్టికాహారం, ఆరోగ్యం, చట్టాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడుతున్నప్పటికీ అక్కడక్కడ వివక్షతకు గురవుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకొచ్చేందుకు బాలికల్లో మానసిక ధైర్యాన్ని, స్థైర్యాన్ని నింపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంపూర్ణ ఆరోగ్యవంతులైన తరువాతే పిల్లలు కనడం గాని, పెంచడంగాని చేయాలన్నారు. కిశోర్‌బాలికలను గుర్తించి సఖీ సభ్యులుగా చేర్చడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు, యునిసెఫ్ ప్రతినిధి శివ, మండల విద్యాశాఖాధికారి రాజు, నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 1.49 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ



**పార్వతీపురం, జనవరి 7 ప్రభాతవార్త :** జిల్లాలో 1.49 లక్షల మెట్రిక్ టన్నుల (78 శాతం) ధాన్యం సేకరణ పూర్తిచేసినట్లు పౌర సరఫరాల జిల్లా మేనేజరు దేవుళ్లనాయక్ తెలిపారు. ధాన్యం సేకరణ లక్ష్యం 1.91 లక్షల మెట్రిక్ టన్నులు కాగా ఇప్పటి వరకు 346 కోట్ల రూపాయలు విలువచేసే లక్షా నలబై తొమ్మిది వేల మెట్రిక్ టన్నులు సేకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. 1.91 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యానికిగాను జిల్లాలో 235 రైతుభరోసా కేంద్రాలలో 31,139 రైతులకు చెందిన 1.82 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం షెడ్యూలు చేయడం జరిగిందన్నారు. రైతుల నుండి సేకరించిన 1.49 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి 212 కోట్ల రూపాయలకు మిల్లర్ల వద్ద రశీదులు జనరేట్ కాగా అందులో 76 కోట్లరూపాయలు చెల్లింపులు జరిగాయని, 136 కోట్ల రూపాయలు బ్యాంకుల నుండి చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. లేబరు, గోనెలు సమకూర్చుకొన్న రైతులకు లేబరు చార్జీలుగా 7 లక్షల 47 వేల రూపాయలు, గోనెలకు 8 లక్షల 17 రూపాయలు చెల్లింపులు జరిగాయన్నారు. రవాణాకొరకు వాహనాలు సమకూర్చిన ఏజెన్సీలకు ముప్పది లక్షల రూపాయలు చెల్లింపులు చేయగా 10 లక్షల రూపాయల బిల్లులు చెల్లింపులకు సిద్ధంగా ఉన్నాయని తెలియజేసారు. నిర్ణీత సమయంలోగా ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు, రైతులకు సకాలంలో చెల్లింపులు చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## మూడు వేల మంది భక్తులు సింహాచలం పాదయాత్ర



**కొత్తవలస, జనవరి 7 ప్రభాతవార్త :** మండలంలో మంగలపాలెం గ్రామానికి చెందిన గురుదేవా చారిటిబుల్ ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్‌బాబు ఆధ్వర్యంలో సుమారు మూడు వేల మంది భక్తులు విశాఖపట్నం శ్రీ సింహాద్రి అప్పన్న సన్నిధికి పాదయాత్రతో చేరుకున్నారు,శుక్రవారం ఉదయం ఏనిమిది గంటలకు ఈ యాత్ర జగదీశ్‌బాబు ప్రారంభించారు, గత 20 ఏళ్ళుగా కొన్నివేల మంది భక్తులతో పాదయాత్ర చేయడం ఆనవాయితీగా జారుతూనే ఉంది, అందులో భాగంగా శుక్రవారం ధనుర్మాసం కావడంతో శ్రీ లక్ష్మి నరసింహా స్వామీ దేవాలయానికి చేరుకొని, జగదీష్‌బాబు అక్కడి ఆలయ కమిటీ వారితో మాట్లాడి సింహాద్రప్పన్నకు పూజలు నిర్వహించారు, ఈ పాదయాత్రలో అరుకు, పాడేరు, అనంతగిరి, దుంబ్రిగుడా, విశాఖ జిల్లాలో పెందుర్తి, సబ్బవరం, చోడవరం, కోటపాడు తోపాటు విజయనగరం జిల్లా లోని 20మండ లాలకు చెందిన భజన బృందాలు, భక్తులు పాల్గొన్నారు,భక్తులందరికీ ,దారి పొడుగునా ,మంచి నీరు, మజ్జిగలను, ట్రస్ట్ సభ్యులు అందజేస్తున్నారు, పూజలు అయిన అనంతరం ,భక్తులందరికీ ,భోజనాలు ఏర్పాటుచేసి, బట్టలు అందజేశారు. అనంతరం గ్రామాలకు బస్సులు, ఆటోలతో చేరవేయడం జరిగింది.

## మహిళపై వివక్షతను నిర్మూలించాలి : ఎంపీపీ హైమావతి



**గంట్యాడ, జనవరి 7 ప్రభాతవార్త :** మహిళలపై వివక్షతను లైంగిక వేధింపులను నిర్మూలించాలని ఎంపీపీ హైమావతి అన్నారు. మండల కేంద్ర మైన గంట్యాడలో గల ఎంపిడిఓ సమావేశ మందిరంలో శనివారం సఖి కార్యక్రమంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైంగిక వేధింపులు గాని అమర్యాదగా ప్రవర్తించిన వారు పోలీసుల దృష్టికి సమస్యను తీసుకుని వచ్చిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని అవసర మైతే వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని పోలీస్ శాఖ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ కిరణ్ కుమార్ నాయుడు, ఎంపీడీవో బానోజీరావు, ఐసిడిఎస్ పిఓ ఉమాభారతి, ఏపిఎం శ్రీనివాస్, మహిళా సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయం వలన అధిక దిగుబడులు



**గుర్ల, జనవరి 7 ప్రభాతవార్త :** సేంద్రియ వ్యవసాయం వలన అధిక దిగుబడులు సాధించవచ్చునని ప్రకృతి వ్యవసాయ ప్రతినిది సూర్యకుమారి పేర్కొన్నారు. శనివారం వల్లాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు గేదెలు పైడితల్లి రైతు పొలంలో వావిలాకు కషాయం తయారీ విధానంపై వివరించారు. ఐదు కేజీలు వావిలాకు పది లీటర్ల ఆవు మూత్రం ఒక పాత్ర తీసుకొని పొయ్యిపై పెట్టి ఆవు మూత్రం పోసి మరగబెట్టాలి తర్వాత ఆకులు వేసి మూడు పొంగులు వచ్చేంతవరకు మరిగించాలన్నారు. ఈ కషాయాన్ని వేరుశనగ లో వచ్చే తామర పురుగు నివారణకి మిరపలో వచ్చే ఆకు మడతకి కూరగాయల పంటలు వచ్చే రసం పీల్చే పురుగులు నియంత్రానికి చాలా సమర్ధవంతంగా పనిచేస్తుంది. తయారు చేసుకున్న ద్రావణాన్ని ఎకరా పొలంలో 100 లీటర్ల నీటిలో పది లీటర్ల ద్రావణం కలుపుకొని పిచికారి చేయాలి ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సూర్యకుమారి, లక్ష్మి, మహిళా సంఘాలు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## 'సఖి' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - మండల ప్రత్యేక అధికారి రమణమూర్తి



**నెల్లిమర్ల, జనవరి 7 ప్రభాతవార్త :** సఖి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి రమణమూర్తి సూచించారు. మండల స్థాయిలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోనూ, నగర పంచాయితీ స్తాయిలో స్తానిక ఐసిడిఎస్ కార్యాలయంలోనూ శనివారం సఖి విజయవంతానికి ప్రత్యేక సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల్లో ప్రత్యేక అధికారి రమణమూర్తి మాట్లాడుతూ 9 - 21 మధ్య ఉన్న బాలికలు, యువతిల్లో విద్యాపరంగా , ఆరోగ్య పరంగా అభివృద్ధి సాధించేందుకు వారిలో చైతన్యం నింపడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని అన్నారు. వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది ఈ అంశంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. యువతలు స్వావలంబన సాధించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. గ్రామాల్లో కిశోర బాలికలతో గ్రూపులను ఏర్పాటు చేసి వారిలో చైతన్యం నింపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.గిరిబాల, తహసీల్దార్ కెవి రమణరాజు, ఐసిడిఎస్ పిఓ సత్యవతి,నగర పంచాయితీ కమిషనర్ పి.బాలాజీ ప్రసాద్, నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని,అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శకుంతల,అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యుడు డాక్టర్ బి.రవీంద్ర, ఇఓపిఆర్‌డి హెచ్.భానోజిరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు,వివిధ గ్రామాల మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు నమోదు, మార్పులకు ఇంకా అవకాశం



విజయనగరం : ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి, జిల్లాలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 58,060 మంది ఉన్నారని, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు చెప్పారు. ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకొనేందుకు, పట్టభద్రులకు ఇంకా అవకాశం ఉందని చెప్పారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం శాసన మండలి ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడి, నామినేషన్ల గడువు ముగియడానికి 10 రోజుల ముందు వరకు ఓటర్ల జాబితాలో పేరు చేర్పించుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టభద్రులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఓటు చేర్పించుకోడానికి ఫారం18, అభ్యంతరాలు, మార్పులు, చేర్పులకు ఫారం7, ఫారం8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంఎల్‌సి ఓటర్ల జాబితాను ఇటీవలే ప్రచురించిన నేపథ్యంలో, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్ఓ తన ఛాంబర్‌లో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితా వివరాలను వెల్లడించారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గంలో గతంతో పోలిస్తే ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. మొత్తం నియోజకవర్గంలో 2,83,749 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 58,060 మంది మన జిల్లాలోనే ఉన్నారని వివరించారు. ఓటర్ల జాబితాలను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరిగిందని చెప్పారు. ఈ సమావేశంలో ఎలక్షన్ సూపరింటిండెంట్ పి.వి.మహేష్, వైఎస్ఆర్‌సిపి నాయకులు రొంగలి పోతన్న, రెడ్డి, టిడిపి నాయకులు సి.హెచ్.కుటుంబరావు, కాంగ్రెస్ నాయకులు ఎస్.సతీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
ఆదివారం, 08 జనవరి 2023

## 'యువశక్తి'ని విజయవంతం చేయాలి







**విజయనగరం (ప్రభాత వార్త) :** సుభద్రాపురం జంక్షన్ సమీపంలో ఈ నెల 12న జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువశక్తి సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ పీఏసీ సభ్యులు పితాని బాలకృష్ణ పిలుపు నిచ్చారు. శనివారం గురాన అయ్యలు ఆధ్వర్యంలో స్థానిక గాయిత్రి డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో సమావేశం నిర్వహించి.. యువ శక్తి సభ గురించి వివరించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని బాలకృష్ణ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర యువత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు వలస పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర వెనుకుబాటుతనం పోగొట్టడానికి, యువతలో చైతన్యం తెచ్చేందుకు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ యువశక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సీఎం జగన్ పరిపాలనా వైఫల్యంతో యువత నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటోందన్నారు. కొందరు యువకులు గంజాయికి బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయడం లేదన్నారు. మూడు రాజధానుల పేరుతో విశాఖలోని భూములను వైసీపీ నేతలు దోచు కుంటున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాల సభలను అడ్డుకునేందుకే ఆంక్షలు విధిస్తూ జీఓ విడుదల చేశారని ఆయన ఆరోపించారు. యువశక్తి కార్యక్రమం అడ్డుకోవడానికి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా ఫలితం ఉండదని, వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన జీవో ఒకటిని జనసేన పార్టీ పరిగణలోకి తీసుకోవడం లేదని ఆయన తెలిపారు. మంత్రి రోజా నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. మంత్రి రోజా చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని, రోజాను చూసి మహిళా లోకం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజా నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. పార్టీ నాయకులు గురాన అయ్యలు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే యువశక్తి కార్యక్రమానికి యువతీ, యువకులను సాదరంగా ఆహ్వానిస్తున్నామన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలోని వలసలు, ఉపాధి లేమి, విద్యావకాశాలు, వ్యాపార అవకాశాలు వంటి అన్నీ అంశాలపై సమగ్రంగా యువత అభిప్రాయాలు తెలియజేసేందుకు యువశక్తి కార్యక్రమం వేదిక అవుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. 'మన యువత మన భవిత' అనేదే ప్రధాన నినాదంగా యువశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామ న్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఆదాడ మోహన్‌రావు, కాటం అశ్విని, రాజేంద్ర, టి.రామ కృష్ణ (బాలు), రవితేజ, చక్రవర్తి, వజ్రపు నవీన్ కుమార్, పవన్ కుమార్, అభిలాష్, వంశీ, సాయి, మణి, రవీంద్ర, ఏంటి రాజేష్, దినేష్, సాయికిరణ్, కాజా, భరత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సక్రమంగా పనిచేయకపోతే చర్యలు తప్పవు

### - శానిటేషన్ సెక్రటరీలకు కమీషనర్ హెచ్చరిక



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 7 ప్రభాతవార్త :** పారిశుద్ధ్య నిర్వహణపై సక్రమంగా పనిచేయని శానిటేషన్ సెక్రటరీలపై చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు హెచ్చరించారు. నగరంలోని మూడో సర్కిల్ పరిధిలో శనివారం పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. కొన్నిచోట్ల పారిశుద్ధ్యం అధ్వా న్నంగా ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. శానిటేషన్ సెక్రటరీలు, సూపర్ వైజర్లు పర్యవేక్షిస్తున్నా పారిశుద్ధ్యం అస్తవ్యస్థంగా ఉండటం సరికాదని అన్నారు. ఇకనుంచి పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పారిశుద్ధ్య నిర్వహణపట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్. సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లావేటి బాలకృష్ణ, రవిశేఖర్‌నాయుడు, మహేష్ రెడ్డి, అంజిబాబు పాల్గొన్నారు.

### సభ్యులు తెలియజేసిన సమస్యలు పరిష్కారానికి

## అధికారులు కృషి చేయాలి

### - సర్వ సభ్య సమావేశంలో ఎంపీపీ రామారావు



**గరుగుబిల్లి జనవరి 7 (ప్రభాత వార్త) :** సర్వసభ్య సమావేశంలో సభ్యులు తెలియజేసిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. స్థానిక మండల పరిషత్‌లో సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ ఉరిటి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన అనంతరం పరిష్కారానికి కృషి చేయాల్సి అవసరం ఉందన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ అధికారులు చూడాలని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు, మండల వ్యవసాయ శాఖ అధికారిని రేగిడి విజయభారతికి సూచించారు. పలు గ్రామాలలోని జగనన్న లేఔట్లలో ప్లాట్ నెంబర్లు వేయకపోవడంతో గృహ నిర్మాణశాఖ అధికారులు ఇబ్బందులు గురవుతున్నారని గరుగుబిల్లి సర్పంచ్ కలిశెట్టి ఇందుమతితో పాటు పలువురు సభ్యులు మండల తహశీల్దార్ అజూరఫీజాన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై గృహనిర్మాణశాఖ అధికారులు ఇబ్బందులకు గురవుతున్న దృష్ట్యా తక్షణమే తగు చర్యలు చేపట్టాలని ఎంపీపీ రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీనాయుడులు తహశీల్దార్‌కు తెలియజేశారు. రావివలస గ్రామంలో పక్కా కాలువలు నిర్మాణ పనులు ప్రారంభించి సంవత్సరమవుతున్నప్పటికీ ఇంతవరకు నిర్మాణ పనులు పూర్తి కాలేదని ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై ఎంపీడీవో జి.పైడితల్లి మాట్లాడుతూ పక్కాకాలువల నిర్మాణానికి తగుచర్యలు చేపట్టనున్నామని సమాధానం ఇచ్చారు. గరుగుబిల్లి మండల కేంద్రానికి నైట్ హాల్ట్ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని పల్బుమార్లు ఆర్టీసీ అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదని సర్పంచ్ ఇందుమతి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే గరుగుబిల్లికి నైట్ హాల్ట్ బస్సుతో పాటు, బురద వెంకటాపురం గ్రామానికి బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఎంపీపీ రామారావు అధికారులకు సూచించారు. సుంకి నిర్వాసితులకు మరుపెంట రెవిన్యూ పరిధిలో ఇల్లు స్థలాలు ఇచ్చినప్పటికీ నేటి వరకు ఇల్లు నిర్మాణానికి సంబంధించి అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని సర్పంచ్ కరణం రవీంద్ర అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై తహశీల్దార్ అజూరఫీ జాన్ మాట్లాడుతూ సంబంధిత అధికారులు దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్ళనున్నామన్నారు. ఈ సమావేశంలో మండల వైస్ ఎంపీపీలు బత్తల లక్ష్మి, నేరేడుబిల్లి లక్ష్మి, సర్పంచులు అంబటి తవిటి నాయుడు, ఆవాల సింహాచలం, మండల భాగ్యలక్ష్మి, ఎంఇఒ నగిరెడ్డి నాగభూషణరావు, ఏవో రేగిడి విజయభారతి, ఏపీవో టంకాల రామకృష్ణ నాయుడు, పెదిరెడ్ల అప్పలనాయుడు, జేఈలు మహమ్మద్ ఫరూక్, పత్తిక శివకుమార్, వంగపండు అఖిల్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎస్.సులేఖ, ఆర్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ పోస్టులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు

**– 'వార్త'కు స్పందన**



**సాలూరు, జనవరి 7 ప్రభాతవార్త :**
పట్టణ 29 వార్డులకు సంబంధించి ఇదివరకు రెండు సార్లు వాలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు జరిగిన వివిధ కారణాలవల్ల ఆగిపోయాయి. వాలంటీర్ల కొరత ఉండడంతో ఇద్దరు ముగ్గురు వాలంటీర్ల విధులు ఒక్క వాలంటీర్ నిర్వహిస్తూ రెండు సంవత్సరాలుగా పని భారంతో వాపోతున్నారు. ఈ మధ్యన వార్త దినపత్రికలో 'గౌరవ వేతనం తక్కువ పని భారం ఎక్కువ' అనే శీర్షికతో వచ్చిన వార్తకు ఎట్టకేలకు వాలంటీర్ల మొరాలకించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు కమీషనర్ ఆహ్వానం పలికారు. వివరాల్లోకి వెళితే వాలంటీర్ పోస్టుల కోసం యువతీ యువకులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని కమీషనర్ శంకర్రావు తెలిపారు. శనివారం ఉదయం ఆయన చాంబర్లో వాటి వివరాలు తెలియజేస్తూ ఖాళీ అయిన 10 సచివాలయాలకు సంబంధించి 19 వాలంటీర్ పోస్టులకి భర్తీకి ఈ నెల 8 తేదీలోపు ఆన్లైన్ చేసుకోవాలన్నారు. దీనికి సంబంధించి వివరాలు కోసం సచివాలయంలో గాని మున్సిపల్ కార్యాలయానికి వచ్చి అభ్యర్థులు తెలుసుకోవాలన్నారు. ఇంటర్వ్యూ జరిగిన అనంతరం వివిధ కేటగిరీలకు సంబంధించి రోస్టర్ పద్ధతిలో పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాబ్ మేళా



**శృంగవరపు కోట, జనవరి 7 ప్రభాతవార్త :**
ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 9వ తేదీన జవహర్ నాలెడ్జ్ సెంటర్ (జేకేసీ) ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.రమేష్ కుమార్,జెకెసి కోఆర్డినేటర్ జి.ఈరన్న తెలిపారు. 2019, 20, 21 సంవత్సరాలలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో జాబ్ మేళాకు హాజరుకావాలన్నారు. ఈ అవకశాన్ని నిరుద్యోగ యువత సద్విని యోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# ప్రకాశరావు మాస్టారికి సతీ వియోగం



**నెల్లిమర్ల, జనవరి 7 ప్రభాతవార్త :**
రిటైర్డు ఉపాధ్యాయుడు, పలు అవార్డుల గ్రహీత, కవి, రచయిత, సాహితీవేత్త, జిల్లా గ్రంధాలయ ఉపాధ్యక్షుడు కడలి ప్రకాశరావుకు సతీ వియోగం కలిగింది.ఆయన సతీమణి కడలి అనసూయ జరజాపుపేటలోని తన స్వగృహంలో శుక్రవారం రాత్రి మరణించారు. ఈమె గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అనసూయ మరణ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు శనివారం జరజాపుపేట వచ్చి ప్రకాశరావు మాస్టార్ని పరామర్శ చేశారు. మనోధైర్యంతో ఉండాలని సూచించారు. అలాగే నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, మాజీ సర్పంచ్ బయిరెడ్డి నాగేశ్వరరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బోని బంగారునాయుడు, జరజాపుపేట గ్రామ పెద్దలు ప్రకాశరావు మాస్టార్ని పరామర్శి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

# పేదల మేలు కోరే వ్యక్తి జగనన్న



**వీరఘట్టం, జనవరి 7 ప్రభాతవార్త**
రాష్ట్రంలోని పేదల బడుగు, బలహీన వర్గాల మేలుకోరే ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కూరాకులవీధి, తెలగవీధి, ముచ్చర్లవీధి, చాకలివీధిలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు. పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. సిఎం ఇచ్చిన మాటను తప్పించుకునే వ్యక్తి కాదని మాటను నిలబెట్టుకునే వ్యక్తి అని ఆమె అన్నారు. ఇటువంటి సిఎం దొరకడం మన అదృష్టమని ఆమె అన్నారు. పెన్షన్లను రెట్టింపు చేసి పేదల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆమె అన్నారు. ఆమె గడపగడపకు వెళ్లి వారికి అందిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ఏమైనా ఇబ్బందులు ఉన్నా సమస్యలు ఉన్నా నేరుగా తనకు చెబితే పరిష్కారిస్తానంటూ ప్రతి ఒక్కరిని పలకరించి ముందుకు సాగారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దమలపాటి వెంకట రమణ నాయుడు, సర్పంచ్ పి.గౌరమ్మ, ఇఓ వి.రామచంద్రరావు,తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైలును సందర్శించిన డిఐజి రవికిరణ్



**పాలకొండ, జనవరి 7 ప్రభాతవార్త :**
పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ సబ్‌జైలును కోస్టల్ ఆంధ్రా రీజియన్ ప్రిజన్స్ డిఐజి ఎం.ఆర్ రవికుమార్ ఆకస్మికంగా శనివారం సందర్శించారు. జైలులో వున్న ఖైదీల గదులు, అక్కడి వాతావరణాన్ని గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సబ్‌జైలులో మొక్కలు నాటి జైలు వాతావరణం అందంగా ఆహ్లాదకరంగా వుండాలని సిబ్బందిని ఆదేశించారు. జైల్లో వున్న ఖైదీలతో మాట్లాడి అక్కడి సౌకర్యాలపై ఆరాతీశారు. భోజనవసతిపై ఆరాతీశారు. తప్పులు చేసి జైలు శిక్ష అనుభవించన ప్రతి ఒక్కరూ తప్పు చేసినట్టు భావించవద్దని, అందరిని సమానంగా చూడాలని ఎప్పటి కప్పుడు ఆరోగ్యాలను పరీక్షించాలని ఆదేశించారు. అలాగే నాణ్యమైన ఆహారాన్ని అందివ్వాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా సబ్‌జైలు అధికారి కె.మోహనరావు, పాలకొండ సూపరింటిండెంట్ బి.జోగులు, ఎస్‌ఐలు ప్రసాదరావు, శంకరరావు, సిబ్బంది ఉన్నారు. ముందుగా పాలకొండ ఇలవేల్పు అయిన కోటదుర్గమ్మ అమ్మవారిని డిఐజి రవికిరణ్ దర్శించుకున్నారు. దేవాదాయశాఖ అధికారులు, ఆలయ అర్చకులు ఆయన్ను సాదరంగా పూర్ణకుంభంతో ఆహ్వానించి అమ్మవారి ప్రతిమను బహూకరించి, ప్రత్యేక పూజలు చేశారు.

# నూతన పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**వంగర, జనవరి 7 ప్రభాతవార్త :**
రాజాం నియోజకవర్గం వంగర మండలం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో వంగర మండలానికి సంబంధించి వైస్సార్ పింఛన్ కానుక నూతన పింఛన్లును రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ చేతుల మీదుగా లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏటా పింఛన్లు సొమ్ము పెంచడంతో పాటు నూతన పింఛన్లు మంజూరు చేయడంతో రాష్ట్రంలో పింఛన్లు పండగ జరుగుతుందని అన్నారు.కొత్తగా 2750 పింఛన్ సొమ్ము పెరిగిందని, లిజగనన్న ప్రభుత్వంలో రాజకీయ బేధాలు లేకుండా అన్ని పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తున్నారని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవ్వ,తాతలకు వికలాంగులకు, వితంతువులకు, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేస్తూ వారి సంక్షేమానికి అండగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి ప్రజలంతా అండగా ఉండి 2024 ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. మరల రానున్న రోజుల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రెండవసారి పీఠం ఎక్కడ ఖాయమని వారు అన్నారు. ఇలాంటి అవినీతి లేని పాలనను చూసి ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు భరించలేక, ప్రభుత్వం పట్ల కల్లబొల్లి కబుర్లు చెప్పుకొని తిరుగుతున్నారని, చంద్రబాబు మాటలు నమ్మే రోజులు పోయాయని వారు దుయబడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యు సురేష్ ముఖర్జీ, జడ్పిటిసి ప్రతినిధి కరణం సుదర్శన్ రావు, వైస్ ఎంపీపీలు కిమిడి ఉమామహేశ్వర రావు, పున్నాన సత్యనారాయణ, డైరెక్టర్లు బొంతు వెంకట్రావు, తిరుపతిరావు, పిఎసిఎస్ అధ్యక్షులు ఎలకల అన్నం నాయుడు, బి వి ఆర్ పేట సర్పంచ్ ప్రతినిధి మరిశర్ల గంగారావు ,ఎంపీడీవో బిహెచ్ శంకర్రావు, తాసిల్దార్ డి ఐజాక్, డిప్యూటీ తాసిల్దార్ సుందరరావు, వంగర ఎంపీటీసీ కనగల భారతి, సర్పంచ్ ప్రతినిధి పారినాయుడు, ఎంఈఓ వై దుర్గారావు, పలుసేకల అధికారులు, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,సచివాలయం కన్వీనర్లు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది,గ్రామ వాలంటీర్లు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయిపై గట్టి నిఘా : ఎస్పీ ఎం.దీపిక

**– విక్రయించినా, సేవించినా, నిల్వ చేసినా కఠిన చర్యలు**



**విజయనగరం క్రైం, జనవరి 7 ప్రభాతవార్త :**
గంజాయి విక్రయం, రవాణ, సేవించినా నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ ఎం. దీపిక హెచ్చరించారు. ఇందుకు జిల్లా పోలీసుశాఖ ఇప్పటికే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ బృందం గంజాయి సేవించేందుకు అనుకూలం ఉన్న నిర్మానుష్య ప్రాంతాల్లో దాడులు నిర్వహిస్తుందన్నారు. గంజాయి చిన్న మొత్తాల్లో విక్రయించే వారిపైన కూడా ప్రత్యేక దృష్టి పెట్టి, ముందస్తు సమాచారాన్ని సేకరించి, వారిపై దాడులు చేస్తామని చెప్పారు.గత 10రోజుల్లో గంజాయి సేవించిన వారిపైన 15కేసులు, వాటిని విక్రయిస్తున్న వారిపై మూడు కేసులు నమోదు చేసి, నిందితులను రిమాండుకు తరలించామన్నారు. స్పెషల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఈ బృందం ఇకపై దాడులు కొనసాగిస్తుందన్నారు. ఈ బృందాన్ని ప్రోత్సహించుటలో భాగంగా బృందంలో 5గురు కానిస్టేబుళ్ళను జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో శనివారం ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను, ప్రోత్సాహక బహుమతులను అందజేసారు. గంజాయి సేవించే వారికి గంజాయిని విక్రయిస్తున్న వ్యాపారులు, గంజాయి సేవిస్తున్న వారిపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి, వారిని అదుపులోకి తీసుకొని, సంబంధిత పోలీసు స్టేషనులకు అప్పగించాల్సిందిగా బృంద సభ్యులకు జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ జి. రాంబాబు, ఎస్ఐ సత్యన్నారాయణ పాల్గొన్నారు.

# విఎల్‌టి విధించిన 72 గంటల్లో ప్రొసిడింగ్ పత్రాలు

**– నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు**



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 7 ప్రభాతవార్త :**
నగరంలోని ఖాళీస్థలాలపై పన్ను (విఎల్‌టి) విధింపు ప్రక్రియను పూర్తి చేసిన 72 గంటల్లో ప్రొసిడింగ్ పత్రాలు అందిస్తామని నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు వెల్లడించారు. శనివారం 'ప్రభాతవార్త'తో ఆయన మాట్లాడుతూ నగరంలో ఖాళీ స్థలాలపై పన్ను వేసుకునేందుకు అనేక మంది యజమానులు పెద్దగా ఆసక్తి చూపడం లేదని, ఈ విషయాన్ని గుర్తించి పెద్దఎత్తున స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి నగరంలోని అన్ని ఖాళీస్థలాలకు పన్ను మదింపు చేసుకునేలా ఒక చక్కని అవకాశాన్ని కల్పించామని చెప్పారు. ఈ నెల 9 తేదీ నుంచి 13వ తేదీవరకు స్పెషల్‌డ్రైవ్ నిర్వహి స్తామన్నారు. దీనికి సంబంధించి నగరపాలక సంస్థ కార్యాలయంలో మొదటి అంతస్తులో నాలుగు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఖాళీస్థలాల పన్నువిధింపు కోసం రిజిస్ట్రేషన్ డాక్యు మెంట్ల జెరాక్స్ కాపీలు, ఇ.సి, ప్రస్తుత మార్కెట్ విలువ ధృవీకరణపత్రంతోపాటు 250 రూపాయల చలానా కట్టాల్సి ఉంటుందన్నారు. వీటిని ప్రత్యేక కౌంటర్లలలో అందజేయాలన్నారు. ఈ పత్రాలు సమర్పించిన 72 గంటల్లో ప్రొసిడింగ్ పత్రాలను అందిస్తామని చెప్పారు. ఎటువంటి మధ్యవర్తులు, దళారులు లేకుండా నేరుగా కార్యాలయానికి వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీరాములు నాయుడు కోరారు.

# ఎఫ్ఐపివి టీకా పరిశీలించిన డిఐఒ



**పార్వతీపురం,డిసెంబర్7 (ప్రభాత వార్త) :**
సార్వత్రిక టీకా షెడ్యూల్‌లో ఈ సంవత్సరం నుండి అదనంగా చేర్చిన ఎఫ్ఐపివి టీకాను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు పరిశీలించారు. 25, 26 వార్డుల్లో వైద్య సిబ్బంది నిర్వహించిన టీకా కార్యక్రమంలో పరిశీలించారు. ఈ సందర్భంగా డిఐఒ మాట్లాడుతూ ఇంతవరకు ఎఫ్ఐపివి 6 వారాలు, 14 వారాలు వయస్సు పిల్లలకు మొదటి, రెండవ డోసులు వేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం నుండి వైద్య ఆరోగ్య శాఖ సూచనలు మేరకు మూడవ డోసు 9 నెలలు నిండిన పిల్లలకు వేస్తున్నామని, మండలంలో మొత్తం 25 మంది పిల్లలకు ఎఫ్ఐపివి టీకా మూడవ డోసు వేయడం జరిగిందని తెలిపారు. టీకా నిర్వహణ రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ పుష్ప, జయగౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మెడిసిన్ ర్యాంకర్‌ను అభినందించిన జెడ్‌పి చైర్మన్



**విజయనగరం (ప్రభాత వార్త) :**
ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన సూపర్ స్పెషాలిటీ ఎంట్రన్స్ టెస్ట్‌లో 5వ ర్యాంకు సాధించిన నగరంలోని తూర్పు బలిజి వీధికి చెందిన డాక్టర్ అవనాపు సుచరితను జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు శనివారం అభినందించారు. సుచరిత జనరల్ మెడిసిన్‌లో 5వ స్థానం సాధించింది. ఆసియా ఖండంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆసియా గ్యాస్ట్రోలజి ఇనిస్టిట్యూట్‌లో గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్‌గా సీటు పొందారు. ఈ సందర్భంగా ఆమెను జెడ్‌పి చైర్మన్ సన్మానించారు. సుచరిత తండ్రి అవనాపు సూర్య ప్రకాశ రావు పంచాయితీరాజ్‌శాఖలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా పనిచేస్తున్నారు. తల్లి అవనాపు రాధ గృహిణి, సోదరుడు అవనాపు శ్రీరామ్‌నాయుడు సాఫ్ట్ వేర్ ఇంజినీరు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు, కనకల రఘురామారావు పాల్గొన్నారు.

# గ్రామాలలో కేన్సర్‌పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**గుర్ల, (ప్రభాత వార్త) :**
కేన్సర్‌పై గ్రామాలలో అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు తెలిపారు. శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా పాలవలస గ్రామంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన రెడ్ క్రాస్ ప్రభోదుకురాలు డా.ప్రీతి క్యాన్సర్ అనేది అన్ని వయసులవారికీ రావొచ్చునన్నారు. ఈ మధ్యకాలంలో మహిళలకు ఎక్కువగా సోకుతున్నాయని వాటిలో ముఖ్యంగా గర్భశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ తదితర వంటివి పేర్కొన్నారు. వ్యాధిపై అవగాహన పెంచుకొని, వ్యాధి లక్షణాలును గుర్తించి చికిత్స తీసుకుంటే క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా ఉండవొచ్చునని అన్నారు. గ్రామ పెద్ద, మండల వైస్సార్సీపీ యువ నాయుకులు పి.సన్యాసినాయుడు మాట్లాడుతూ రెడ్ క్రాస్ ప్రపంచంలో అతి పెద్ద మానవత సేవ సంస్థ అని ఇలాంటి అవగాహన కార్యక్రమం మన గ్రామంలో పెట్టడం సంతోషకరమని చెప్పారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రెడ్ క్రాస్ చైర్మన్ కె.ఆర్.డి ప్రసాద్ రావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఇలాంటి వ్యాదధలపైన పూర్తి అవగాహన ఉన్నట్లు ఐయితే ముందుగా వ్యాధులను గుర్తించి ముందస్తూ, చికిత్స తీసుకోవొచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలోరెడ్ క్రాస్ కోఆర్డినేటర్లు గౌరి, ఏ.రమణ ఏఎన్ఎం, సచివాలయం ఉద్యోగలు, వాలంటీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్నవరం ఎంపిపి పాఠశాల

**డిప్యూటీ డిఇఒ విజయకుమారి కితాబు**



**పాలకొండ, జనవరి 7 ప్రభాతవార్త :**
ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్నవరం మండల ప్రాథమిక పాఠశాల వుందని, ఇక్కడి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడమే కాకుండా ఉత్తమ భోధన అందించడం సంతోషదాయకమని పాలకొండ ఉపవిద్యాశాఖాధికార ఆర్.విజయకుమారి కితాబునిచ్చారు. శనివారం పాలకొండ మండలంలోని అన్నవరం, వెంకంపేట పాఠశాలలను ఆమె వమరవిల్లి డైట్ ప్రిన్సిపాల్ తిరుమల చైతన్య,ఎంఇఒ ఎం.సూర్యనారాయణతో కలసి సందర్శించారు. అన్నవరం పాఠశాలను తనిఖీ చేసి అక్కడి విద్యాప్రమాణాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ఈ పాఠశాలకు అదనపు భవనం అవసరమని హెచ్‌ఎం బివి రమణ డిప్యూటీ డిఇఒ దృష్టికి తేగా మంజూరు ప్రతిపాదిస్తామని తెలిపారు. అలాగే మౌళిక సదుపాయాల కల్పన, గ్రంధాలయం, స్మార్ట్ టివి తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సందర్శనలో హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు అనురాధ, ఉమాకుమారి ఉన్నారు. అనంతరం పట్టణంలోని వెంకంపేట ఎంపియుపి పాఠశాలను వీరు సందర్శించారు. పాఠశాల వసతులపై ఆరాతీశారు. పిఎం సిరిస్కింకు ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని హామీనిచ్చారు. పాఠశాల పురోభివృద్ధికి లైబ్రరీ, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ తదితర విషయాలపై హెచ్‌ఎం పరాంకుశంనాయుడుకు తగు సూచనలు చేశారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**– డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి**





**విజయనగరం కార్పొరేషన్, జనవరి 7 ప్రభాతవార్త :**
ప్రజల సంక్షేమమే ప్రభుత్వధ్యేయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టిసారిస్తున్నారని చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు నేరుగా అందేలా శ్రీకారం చుట్టారని తెలిపారు. అందువల్ల రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రజలందరూ ఆశీస్సులు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 1వార్డులోని సిద్ధివినాయకనగర్, 6వ వార్డులోని ప్రశాంతనగర్‌లో శనివారం గడపగడపకు మనప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యవర్తులు లేకుండా నేరుగా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని చెప్పారు. నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల సంతోషంగా ఉన్నారని తెలిపారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. వైసిపి ఫ్లోర్‌లీడర్ ఎస్.ఎస్.వి.రాజేశ్ మాట్లాడుతూ నగరంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అత్యంత పకడ్బందీగా జరుగుతుందన్నారు. 6వ వార్డు కార్పొరేటర్ అల్తి సత్యకుమారి మాట్లాడుతూ తమ వార్డు పరిధిలో అభివృద్ధి కార్యక్రమాల పట్ల డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ముచ్చు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించాలి



**నెల్లిమర్ల, జనవరి 7 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని సామాజిక,పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ జిల్లా సమన్వయాధికారి బి.రామకృష్ణ అన్నారు. మండలంలోని రామతీర్థం ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడారు. సుస్థిర అభివృద్ది లక్ష్యాల గురించి విద్యార్థులకు వివరించారు. రాష్ఠంలో సిఎం జగన్మోహనరెడ్డి ఇందుకు కృషిచేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. బాల్య వివాహాలు జరిగితే 112కు సమాచారం అందించాలని అన్నారు. 12 శాతం తక్కువగా హెమోగ్లోబిన్ ఉంటే పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవాలని అన్నారు. రక్తహీనత వల్ల జ్ఞాపకశక్తి తక్కువగా ఉంటుందని అన్నారు. కరోనా నుంచి రక్షణ కోసం ప్రతి ఒక్కరు మాస్కులు ధరించాలని రామకృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఎం.విమల, బి.శ్రీనివాసరావు, టి.విశ్వేశ్వరరావు, కన్నబాబు తదితరులు పాల్గొన్నారు. రామతీర్థం ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో చేతులను శుభ్రం చేసుకునే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పి.సూరినాయుడు,ఎంఎస్ఎన్ రాజు, భారతి, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోండి



**కురుపాం, జనవరి7 (ప్రభాతవర్త) :**
మండలంలో మంజూరైన సీజనల్ వసతి గృహాలను విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని ఎంపీపీ శెట్టి శ్యామల అన్నారు. కోమరాడ మండలం లో గల ఇతర ప్రదేశాలకు వలసి వెళ్లిన తల్లి తండ్రుల పిల్లల కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, దీనిని వినియోగించుకోవాలని ఆమె అన్నారు. మాదలింగి గ్రామంలో ఏర్పాటు చేసిన సీజనల్ హాస్టల్‌ను ఎంపీపీ ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కురుపాం ఎన్‌జిఓ వారిచే ప్రాంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు పద్మావతి, ఇన్‌ఛార్జి ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, సూల్ కమిటీ చైర్మన్, కె.ఎ.ఎస్.ఎన్.జి.ఓ తదితరులు పాల్గొన్నారు.

**దళాయిపేటలో ప్రారంభం :**
కోమరాడ మండలం దళాయిపేట గ్రామంలో సీజనల్ హాస్టల్‌ను జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వలస వెళ్లిన తల్లిదండ్రులు పిల్లలు వారి తాతల దగ్గర ఉండి చదువుతున్నారని, అటువంటి పిల్లలు కోసం ఏర్పాటు చేసిన సీజనల్ హాస్టల్ నుసద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలిమెంట్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ఎంపీటీసీ సురేష్, గ్రామ పెద్దలు, ఎన్‌జీఓ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

**భోగాపురం విమానాశ్రయానికి**

# నీటి వనరుల కోసం 75 కోట్లతో ప్రతిపాదనలు



**భోగాపురం (ప్రభాత వార్త) :**
విజయనగరం జిల్లా భోగాపురంలో త్వరలో నిర్మించబోయే అంతర్జాతీయ విమానాశ్రయానికి నీటి సరఫరా కోసం రూ.75 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజినీర్ వి.రవికుమార్ తెలిపారు. శనివారం నీటివనరులను పరిశీలించేందుకు విమానాశ్రయ ప్రతిపాదిత ప్రాంతంలో పర్యటించారు. విమానాశ్రయం కోసం 5 మిలియన్ లీటర్ల నీరు అవసరం ఉండగా భోగాపురం, పూసపాటిరేగ మండలాల మధ్యలో 1.5 మిలియన్ల లీటర్లు నీరు మాత్రమే సేకరించే అవకాశం ఉందని తెలిపారు. మిగతా సోర్స్ కోసం సముద్ర జలాలను శుద్ధి చేసేందుకు మరో ప్రణాళికలను తయారు చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా గుర్ల సమీపంలో తారకరామాతీర్థసాగర్ నుండి నీరు తరలించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. భోగాపురం మండలంలోని చేపలకంచేరు సముద్ర తీరం నుండి నీటిని డిశానిటేషన్ చేసేందుకు సాధ్యాసాధ్యాలపై అధికారులతో చర్చించారు 3.5 మిలియన్ల లీటర్ల నీటిని ఎక్కడి నుంచి తేవాలన్న దానిపై ఇంజినీరింగ్ ఉన్నతాధికారులతో చర్చించారు. ఆయన వెంట ఆర్ డబ్ల్యూఎస్ ఇఇ ఎవిఎస్ రాజన్, ఎస్ఇ ఉమాశంకర్, ఎయిర్ పోర్ట్ అథారిటీ అధికారి జి.అప్పల నాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ జమ్ము వైకుంఠం నాయుడు, జెఇ హేమంత్ కుమార్, జిఎంఆర్ సంస్థ ప్రతినిధులు సుబ్బారావు, భాస్కరరావు, ఎజిఎం రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# లా కళాశాలను ప్రభుత్వమే నడపాలి



**విజయనగరం (ప్రభాత వార్త) :**
విజయనగరం ఉమ్మడి జిల్లాలోగల ఏకైన ఎంఆర్ లా కళాశాలను ఎత్తివేసేందుకు ప్రయత్నించడం సరైనది కాదని, కళాశాలను దేవాదాయ శాఖ ఆధ్వర్యాన ప్రభుత్వమే నడపాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి రెడ్డి శంకరరావు అధ్యక్షతన కోట వెనుక ఉన్న ఎన్‌ఎఫ్‌టిఇ కార్యాలయంలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ 2023లో జరుగుతున్న అడ్మిషన్‌ల జాబితా నుంచి ఎంఆర్ లా కళాశాలను తొలగించారని, దీంతో విద్యార్థులు న్యాయ విద్యకు దూరమయ్యారన్నారు. జిల్లాలో 36 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ కళాశాలను కనుమరుగు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కళాశాలను కొనసాగించాలని ఇప్పటికే డిప్యూటీ స్పీకర్‌కు, దేవాదాయశాఖ అధికారులకు వినతులు ఇచ్చామని, మాన్సాస్ యాజమాన్యం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చేసిన తీర్మానం కాపీని కలెక్టర్‌కు వినతి అందజేస్తామన్నారు. సమావేశంలో ఎంఆర్ లా కళాశాల పూర్వ విద్యార్థులు ఎం.వి.ఎన్.వెంకటరావు, ప్రకాశ్, ఎంఆర్ ఎయిడెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయపాల్, విశ్వభూషన్, వర్మ, డిబిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యుఎస్ రవికుమార్, జిల్లా కార్యదర్శి శశిధర్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ గణేశ్, విజయనగరం పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వి.రామచంద్రరావు, నగర అధ్యక్షులు, త్రినాథ్, పోస్టల్ యూనియన్ కార్యదర్శి ఇఎస్ నాయుడు, టెలికం నాయకులు భాస్కరరావు, తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు.

**మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు బాబీ కొల్లి మోస్ ఎవైటెడ్ మూవీ 'వాల్తేరు వీరయ్య'..ఈచిత్రంలో చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గానటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన పాటలు బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి.. జనవరి 13న ఈచిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలోదర్శకుడు కొల్లి బాబీతో ఇంటర్వ్యూ విశేషాలుఈ ఆదివారంమీకోసం..**

# ఇది నా అదృష్టం:



**సంక్రాంతికి భారీ పోటీ ఉంది కదా.. ఒత్తిడి అన్పిస్తుందా?**

అదేం లేదండి.. వేరే నిర్మాతలు అయితే ఒత్తిడి ఉండొచ్చేమో.. ఒకే నిర్మాతలు కాబట్టి రెండు ఫలితాలు బావుండాలని పాజిటివ్‌గా ఎదురుచూస్తున్నాం.

**'వాల్తేరు వీరయ్య' బ్యాక్ స్టోరీ చెప్పండి?**

ఈచిత్రం బ్యాక్ స్టోరీచెప్పాలంటే ముందు నా బ్యాక్‌స్టోరీ చెప్పాలి.. చిరంజీవి గారికి ఒక ఫ్యాన్ బాయ్‌గా 2003లో నా జర్నీమొదలైంది.. చిరంజీవి గారి సినిమాలో పనిచేయాలనే ఒక కల ఉండేది.. ఇపుడు 2023లో ఆయనిన డైరెక్టు చేసినసినిమా విడుదలవుతోంది.. నా జీవితంలో మర్చిపోలేని స్పెషల్ మూమెంట్ ఇది..

**స్వయంకృషితో ఎదిగిన చిరంజీవి, రవితేజ వంటి స్టార్లతో వర్క్‌చేయటం ఎంత కిక్ ఇచ్చింది?**

చిరంజీవి,రవితేజగార్లు ఎలా అయితే ఎవరి సపోర్ట్ లేకుండా వచ్చారో.. నేను కూడ ఏ సపోర్ట్‌లేకుండా వచ్చాను.. వాళ్లిద్దరితో సినిమా చేయటం నాఅదృష్టం.. మాస్ ఆడియెన్స్‌కు ఏం కావాలో అనే దానిపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి డిజైన్ చేయటం జరిగింది.

**చిరంజీవి సినిమాఅనే సరికి కచ్చితంగా హిట్టు కొట్టాలనే ఒత్తిడి ఉందా?**

లేదండీ.. మెగాస్టార్‌గారు ఎన్నో విజయాలు బ్లాక్‌బస్టర్లు అలాగే కొన్ని అపజయాలు కూడ చూసుంటారు. ఆయనకి ఉన్నంత బాలెన్స్ ఎవరికీ ఉండదని కూడ చెప్పొచ్చు.. అలాగే రవితేజగారు కూడ అంతే.. ఒక సినిమాకి చేయాల్సిన న్యాయం కష్టం సర్వస్వం పెడతారు.. ఫలితం మాత్రం ప్రేక్షకులచేతిలో ఉంటుందని బలంగా నమ్ముతారు.

**ఈచిత్రం కోసం అందరూ ఫ్యాన్స్‌లా పనిచేశాం అన్నారు. ఇలా ఫ్యాన్ సెంట్రిక్ అవటం వలన రెగ్యులర్ ఆడియెన్స్‌ను మర్చిపోతున్నామనే భావన కలుగుతుంది కదా.?**

నిజానికి ఈ కథ లాక్‌డౌన్‌కు ముందు ఒక ఫ్యాన్‌బాయ్‌గానే చెప్పాను.. అయితే లాక్‌డౌన్‌లో పరిస్థితులు మారిపోయాయి.. అన్నివర్గాల ప్రేక్షకులు ఓటిటికి అలవాటుపడ్డారు. డిఫరెంట్ కంటెంట్‌కి అలవాటుపడ్డారు.. ఈ క్రమంలో అందరినీ అలరించే కథ చెప్పాలని దృష్టిపెట్టాం.. దాంట్లో నుంచి వచ్చిన క్యారెక్టరే రవితేజగారిది.. ఒక ఫ్యాన్ బాయ్‌గా మొదలుపెట్టి ఒక డైరెక్టర్‌గా ఇద్దరిపాత్రలను బ్యాలెన్స్ డిజైన్ చేశాను.. ఇందులోచివరి వరకూ కథే గొప్పగా కన్పిస్తుంది. బిసి సెంటర్‌ఆడియెన్స్‌తోపాటు మల్టీ ఫ్లెక్స్ ప్రేక్షకులనుకూడ అలరించే అన్ని గుణాలు వాల్తేరు వీరయ్యలో కన్పిస్తాయి.

**చిరంజీవి, రవితేజ కాంబినేషన్‌ఎలా ఉండబోతుంది? ఈచిత్రం కథ ఏంటి?**

ప్రతిసీన్‌లో ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది.. అలాగే అద్భుతమైన ఎమోషన్ ఉంటాయి.. పండక్కి రాబోతున్న కలర్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటు బ్యూటిఫుల్‌ఎమోషన్స్ ఉన్నచిత్రమిది.

**'వాల్తేరు వీరయ్య' టైటిల్ పెట్టటానికి కారణం?**

వెంకీ మామ, షూటింగ్ సమయంలో యాగంటిలో జరుగుతుననపుడు నాజర్‌గారు ఒక పుస్తకం ఇచ్చారు.. అందులో వీరయ్య అనే పేరు ఆకుట్టకుంది. ఈ టైటిల్‌తో సినిమాచేయాలని అపుడే మా టీంకు చెప్పాను.. అలాగే చిరంజీవిగారు ఇండస్ట్రీకి రాకముందు బాపట్లలో ఉన్నపుడు చిరంజీవిగారి నాన్నగారు దగ్గర పనిచేస్తున్న ఓ హెడ్‌కానిస్టేబుల్ ఐదు పదులు ఇచ్చి ఫొటోషూట్ చేయించారు.. ఆ ఫొటోల వలనే మద్రాసు వచ్చానని చిరంజీవిగారు చెప్పారు.. ఆ కానిస్టేబుల్ పేరుకూడ వీరయ్య. ఇది చాలా నోస్టాలిజిక్‌గా అన్పించింది.. ఇందులో చిరంజీవి పాత్రకు వీరయ్యపేరు అయితే బాగుంటుందని అన్పించింది.. ఇది చిరంజీవిగారికి కూడ నచ్చింది. అలా వాల్తేరు వీరయ్యను లాక్ చేశాం..

**ఇందులో రవితేజది క్యామిమో రోలా?**

అది ఇపుడు చెప్పను.. మీరు 13న చూడాలి.. రవితేజ లేకుండా వాల్తేరు వీరయ్య సినిమాలేదని మాత్రం చెప్పగలను.

**మీరు గోపీచంద్ మలినేని కలిసి పనిచేశారు కదా.. ఇపుడు ఒకేసారి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఎలా అన్పిస్తోంది?**

నేను రైటర్‌గా గోపీ డైరెక్టర్‌గా చాలా కాలం జర్నీచేశాం.. మేమిద్దం బ్రో అని పిలుచుకుంటాం.. ఒకే బ్యానర్‌లో ఇపుడు రెండు చిత్రాలతో రావటం చాలా ఆనందంగాఉంది.. పోస్ట్‌ప్రొడక్షన్ వర్క్‌లోకలిశాం. ఆల్‌ది బెస్ట్‌చెప్పుకున్నాం.. ఇద్దరి సినిమాలు ప్రేక్షకులను బలంగా ఆకట్టుకుంటాయని నమ్మకగా ఉనానం.

**రవితేజ చాయిస్ ఎవరిది?**

రవితేజ గారి ఛాయిస్ నాదే.. రవితేజ గారిని తీసుకోవాలనే ఆలోచన రావటం, చిరంజీవిగారికిచెప్పటం. ఆయన మరో ఆలోచన లేకుండా ఒకే అనటం చిరంజీవిగారిపై ఉన్న ప్రేమ అభిమానం, నాపై ఉన్న నమ్మక ంతో రవితేజగారు ఒప్పుకోవటం జరిగింది.

**ఈచిత్రంలో కామెడీ గురించి చెప్పండి?**

చిరంజీవిగారి డ్యాన్స్‌తో పాటు ఫన్ టైమింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకుంటాం.. ఫన్ టైమింగ్‌లో ఆయన మాస్టర్.. మనం ఫన్ ఇవ్వగలిగితే దాన్ని స్కై లెవల్‌కి తీసుకెళ్లిపోతా రాయన... ఆ మ్యాజిక్ అంతాచూస్తూ పెరిగాను.. ఈఎనర్జీ అంతా ఆయన నుంచితీసుకోవటం జరిగింది.

> **చిరంజీవిగారు నేను చేసిన సినిమా చూస్తున్నారంటే నాకు రెండు రాత్రుల నిద్రలేదు.. ఆయన జడ్జిమెంట్ చాలా పక్కగా ఉంటుంది.. వాల్తేరు వీరయ్య మొత్తం చూసి వాల్తేరు వీరయ్యతో బ్లాక్‌బస్టర్ కొడుతున్నాం బాబీ.. అన్నారు.. ఆ రోజు నేను గర్వంగా ఫీలయ్యాను..**

**పూనకాలు లోడింగ్ గురించిచెప్పండి?**

ఇపుడు ప్రతిసినిమాకు హ్యాష్‌ట్యాగ్‌లు పెడుతున్నారు. కొత్తగా ఉండాలి మాస్‌కి తెలిసుండాలి.. అలాంటి టాగ్ గురించి ఆలోచిస్తున్నపుడు పూనకాలు లోడింగ్అనే టాగ్‌అయితే బాగుంటుందని అనుకున్నాం.. ఈ టాగ్‌ను అందరూ రిఫరెన్స్‌గా తీసుకోవాలని అనుకున్నాం.. మేం అనుకున్నట్టే ఇపుడు అందరూ లోడింగ్ అనే మాటను పాజిటివ్ వైబ్‌గా వాడుతున్నారు. ఈ విషయంలో మేం సక్సెస్ అయినట్టే..

**'వాల్తేరు వీరయ్య' ఫస్ట్ కాపీ మీరు చూశారు.. ఎలా అన్పించింది?**

నేను చూడటం కంటే 153 సినిమాలు చేసిన చిరంజీవిగారు నేను చేసిన సినిమా చూస్తున్నారంటే నాకు రెండు రాత్రుల నిద్రలేదు.. ఆయన జడ్జిమెంట్ చాలా పక్కగా ఉంటుంది.. వాల్తేరు వీరయ్య మొత్తం చూసి వాల్తేరు వీరయ్యతో బ్లాక్‌బస్టర్ కొడుతున్నాం బాబీ.. అన్నారు.. ఆ రోజు నేను గర్వంగా ఫీలయ్యాను.. ఆయన నన్ను ఓ తమ్ముడిగా దగ్గరకు తీసుకున్న ఆత్మీయత నా జీవితంలో మర్చిపోలేను.. చిరంజీవి గారి లాంటి మాస్ మూలవిరాట్ నన్ను కౌగిలించుకుని ముద్దుపెట్టుకోవటం స(రి)యల్ మూమెంట్ . ఆ ఫొటోని ఫ్రేమ్ కట్టించుకున్నా..

**దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ గురించి?**

చిరంజీవి గారిది దేవిశ్రీ ది బ్లాక్ బస్టర్ కాంబినేషన్. వాల్తేరు వీరయ్య అల్బమ్ బ్లాక్‌బస్టర్ అయ్యింది.. సినిమా థియేటర్‌కి వచ్చే ముందు మొదట గెలిచేది ఆడియోపరంగా అలా మమ్మలిన గెలిపించిన దేవిశ్రీప్రసాద్ గారికి మా టీం అందరి తరపున కృతజ్ఞతలు

**మైత్రీ మూవీ మేకర్స్ గురించి?**

మైత్రీ మూవీమేకర్స్‌తోకలిసి పనిచేయాలని ఎప్పటి నుంచో ఉండేది..ఇలాంటి సమయంలో నవీన్‌గారు సినిమాచేద్దామని అడిగారు. తర్వాత జర్నీ మొదలైంది.. అద్భుతమైన నిర్మాతలు.సినిమా అంటే ప్యాషన్ ..సినిమాకి ఏం కావాలో ఎక్కడా రాజీపడకుండా సమకూరుస్తారు.

**ఈచిత్రానికి సీక్వెల్ ఉంటుందా?**

ఇప్పటికైతే లేదండీ..సినిమా విడుదలైన తర్వాత ప్రేక్షకులు కోరిక బట్టి ఆ దిశగా ఆలోచిస్తాం.

**ఈచిత్రం హిందీ రిలీజ్ ఎపుడు?**

చిరంజీవిగారికి , రవితేజగారికి హిందీలోమంచి మార్కెట్ ఉంది. ఈ ఇద్దరు హీరోలు అక్కడి ఆడియెన్స్‌కి చాలా ఇష్టం.. వాల్తేరు వీరయ్య తెలుగుతోపాటు హిందీలో ఒకేసారి విడుదల చేస్తున్నారు నిర్మాతలు.



# ప్రీరిలీజ్ వేడుకకు సర్వం సిద్ధం

మెగాస్టార్ చిరంజీవి హీరోగా యువ దర్శకుడు బాబీ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం వాల్తేరు వీరయ్య.. రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవితేజ కీలకపాత్రలో కన్పించనున్నారు. ఈచిత్రానికి సంబంధించి ప్రీరిలీజ్ ఈవెంట్ విషయాలనుమేకర్స్ వెల్లడించారు.. ఈ వేడుక వైజాగ్‌లో జరగనుంది.. మొదట అక్కడి ఆర్కేబీచ్‌లోఈవెంట్ నిర్వహించాలని అనుకున్నారు. ఆ తర్వాత ప్రభుత్వ అనుమతితో ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో పర్మిషన్ లభించింది.. ఈమేరకు శనివారం రాత్రి మేకర్స్ అధికారిక ప్రకటన చేశారు.. ఇవాళ ఆదివారం సాయంత్రం 6గంటల నుంచి జరగనున్న ప్రీరిలీజ్ వేడుకకు భారీస్థాయిలో ప్రేక్షకులు, అభిమానుల,పలువురుసినీ ప్రముఖులు హాజరుకానున్నారు.



# అందాల వడ్డన!

కుర్రకారు కలల రాణి రకుల్‌ప్రీత్‌సింగ్.. సంచలనాలకు ఆమె మారుపేరుగానిలిచింది.. ఎప్పటి కపుడు హాట్‌హాట్ ఫొటో షూట్‌లతోఅభిమానులకు నిత్యం టచ్‌లోనే ఉంటుంది..తాజాగా ఈ భామ గ్రీన్ కలర్ డిజైన్డ్ దుస్తుల్లో మెరిసిపోతూ ఇచ్చిన ఘాటైన ఫోజులు ఇపుడు నెట్టింట హాట్‌టాపిక్‌గామారాయి.. ఈ భామ హాట్‌ఫొటోలకు కుర్రకారు పులకించిపోయింది.. కెరీర్ విషయానికొస్తే తాజాగా ఆమె బాలీవుడ్‌కు వెళ్లాక రకుల్ రేంజ్ ఒకింత మారింది.. అంతేకాదు వివిధ సందర్భాల్లో మీడియాల్లో ఇంటర్వ్యూల్లో కూడ ఎంతో బ్యాలెన్స్‌గా మాట్లాడుతూ వస్తోంది..

# 'కళ్యాణం కమనీయం' లిరికల్ సాంగ్



యువ హీరోసంతోష్ శోభన్ నటిస్తున్న కొత్త సినిమా కళ్యాణం కమనీయం.. ఈచిత్రంలో కోలీవుడ్ తార ప్రియ భవానీ శంకర్ నాయిలకగా నటిస్తోంది.. ఈచిత్రాన్ని యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తోంది. పెళ్లి నేపథ్యంతోసాగే ఆహ్లాదకర కథతో నూతన దర్శకుడు అనిల్‌కుమార్ ఆళ్ల రూపొందిస్తున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 14న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.తాజాగా ఈచిత్రం నుంచి అయ్యో ఏంటోనాకు. .అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం అందించారు ఈచిత్రంనుంచి ఒక్కొక్కటిగా వస్తున్న పాటలు మ్యూజిక్‌లవర్స్‌ను ఆకట్టుకుంటున్నాయి..మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఆసక్తి రేపుతున్న జీ5 'ఏటీఎం'

టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్, స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు ఓటిటిలోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. ఉస్తాద్ భగత్‌సింగ్ డైరెక్టర్ . హరీష్ శంకర్ రాసిన కథతో తెరకెక్కింది ఏటిఎం వెబ్‌సిరీస్. బిగ్‌బాస్ తెలుగు 5 టైటిల్ విన్నర్ వీజే సన్నీ కూడ ఈసిరీస్‌తో ఓటిటిలోకి ప్రవేశిస్తున్నారు. ఏటిఎం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు హరీష్‌శంకర్ ఆవిష్కరించారు. సి. చంద్రమోహన్ దర్శకత్వం వహిస్తున్న వెబ్‌సిరీస్ ఇది.. గబ్బర్‌సింగ్, డీజే చిత్రాల ఫేమ్ హరీశ్‌శంకర్ స్టార్




షోరన్నర్ జీ5 ఈ వెబ్‌సిరీస్‌ను తీసుకుంది.. దోపిడీ నేపథ్యంలోసాగే క్రైమ్ థ్రిల్లర్‌ఇది. జనవరి 20 నుంచి జీ5లో ప్రసారమవుతుంది.. ఈసందర్భంగా హరీశ్‌శంకర్ మాట్లాడారు.. దోపిడీ జోనర్‌లో రాసేకథలో చాలా పొటెన్షియల్ ఉంటుందన్నారు. సెట్టింగ్ రియలిస్టిక్‌గా ఉంటుందన్నారు. ఈసిరీస లోదొంగలు రొటీన్‌గా ఉండరని, వాళ్లల్లో ఓప్రత్యేకత ఉంటుందన్నారు. వీజే సన్నీ కీరోల్ చేశారని అన్నారు. స్లమ్ లైఫ్ మీద అతనికున్న ఫ్రస్టేషన్ కన్పిస్తుందన్నారు. నవాబ్ తరహాలో జీవితాన్ని కోరుకున్న అతను ఏంచేశాడనేది ఆసక్తికరం అన్నారు. సిరీస్ గురించి ఇంతకు మించి చెప్పదలచుకోలేదని అన్నారు. పిల్లీ , ఎలుకా గేమ్‌లా ఉంటుందన్నారు.ఓవైపు నవ్విస్తూనే ఉంటుందని చాలా కొత్తప్రయత్నం చేశామని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత హర్షత్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

# 'రైటర్ పద్మభూషణ్' రిలీజ్ డేట్

టాలీవుడ్‌లోని అత్యంత ప్రతిభావంతులైన నటుల్లో ఒకరైన సుహాస్ తనసినిమాల ఎంపికతో సర్‌ప్రైజ్ చేస్తున్నారు. హిలేరియస్ ఫ్యామిలీఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న తన తాజా చిత్రం రైటర్ పద్మభూషణ్‌లో స్ట్రగులింగ్ రైటర్‌గా కన్పించనున్నారు. తాజాగా ఈచిత్రాన్ని చూసిన ప్రముఖ



నిర్మాత అల్లుఅరవింద్‌కు చెందిన గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్స్ సంస్థ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారరు.. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ సంస్థ తెలుగులో విడుదల చేసిన కాంతారా చిత్రం ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈచిత్రాన్ని ఈఏడాది ఫిబ్రవరి 3న థియేటర్లలో విడుదల చేస్తున్నారు.. విజయవాడ నేపథ్యంలోసాగే ఈచిత్రంలో టీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. లహరి ఫిల్మ్స్‌తోకలిసి చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నాయి.. ఈచిత్రానికి నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. అనురాగ్, శరత్, చంద్రు మనోహర్ నిర్మి స్తున్న ఈచిత్రానికి మనోహర్ గోవిందస్వామి సమర్పిస్తున్నారు. శేఖర్‌చంద్ర సంగీతం అందిస్తున్నారు..

# 'అష్టదిగ్బంధనం' ఫస్ట్‌లుక్ పోస్టర్

ఎంకెఎకెఎ ఫిల్మ్ ప్రొడక్షన్స్ పతాకంపై మనోజ్‌కుమార్ అగార్వల్‌నిర్మాతగా బాబా పిఆర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్నచిత్రం అష్టదిగ్బంధనం.. ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విడుదల చేశారు.. ఈచిత్రం టైటిల్ చాలా బాగుందని, సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత మనోజ్‌కుమార్ మాట్లాడుతూ, ఈసినిమా ద్వారా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇవ్వబోతున్నామన్నారు. డైరెక్టర్ ఎనర్జిటిక్ అని



, తను సినిమా మీద ఫుల్‌ఫోకస్ పెట్టి, ఒక ప్యాషన్‌తోఈసినిమాను చేశారని అన్నారు.. మలయాళంలో బాస్లక్ బస్టర్ ట్రాన్స్ సినిమాకు సంగీతం అందించిన జాక్సన్ విజయన్ మాసినిమాలో భాగమయ్యారని అన్నారు. సైమా అవార్డు గ్రహీత సూర్యభరత్ చంద్ర ఈసినిమాలో నటిస్తున్నారని అన్నారు..దర్శకుడు బాబా పిఆర్ మాట్లాడుతూ ఈసినిమా హైదరాబాద్ నేపథ్యంగా సాగే హై ఓల్టేజ్ మూవీ అన్నారు. యాక్షన్, క్రైమ్, థ్రిల్లర్‌గా ఉంటుందన్నారు. ప్రేక్షకులకు కచ్చితంగా ఆకట్టుకుంటుందన్నారు.. లీడ్ రోల్ పోషించిన సూర్య భగత్ చంద్ర మాట్లాడుతూ సినిమా అద్భుతంగా వచ్చిందన్నారు. ఇప్పటికే 80శాతం కంప్లీట్ అయ్యిందన్నారు. మంచినటనకు స్కోప్ ఉన్న పాత్ర దక్కిందని, నాపై నమ్మకం ఉంచి సినిమాలో అవకాశం కల్పించిన మేకర్స్ ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ రిషికా తదితరులు మాట్లాడారు.

# ఎఫ్‌ఎం 2 డబుల్ మస్తీ..



గుల్లు దాదా, తబర్, ప్రియ ప్రధానపాత్రల్లో నటించిన హైదరాబాద్ సినిమా ఎఫ్ఎం 2 డబుల్ మస్తీ.. షాన్స్ ఫిలిమ్స్ బ్యానర్‌పైమహ్మద్ మిను ఖాన్ దర్శకత్వంలో మహమ్మద్ షాహిద్ ఆలీ సిద్ధిక్ నిర్మించారు.. ఒలి మహమ్మద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈసినిమా ఈనెల6న రిలీజ్ అయి అన్ని కేంద్రాల్లో హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా నిర్మాత మహమ్మద్‌షాహిద్ ఆలీ సిద్ధిక్ మాట్లాడారు.. నూతన సంవత్సరం కానుకగాఈనెల6న విడుదలైన మాచిత్రాన్ని ఆదరిస్తున్న పేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. హైదరాబాద్ సినిమాగా అన్ని ఏరియాల్లో రిలీజ్ అయిన ఈసినిమా మంచి హౌస్‌ఫుల్‌కలెక్షన్స్‌తో రన్ అవుతోందన్నారు. గుల్లు దాదా, తమర్ ప్రియల నటనకు ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. మ్యాజిక్ స్క్రీన్‌ప్లేతో అద్భుతంగా దర్శకుడు తెరకెక్కించారన్నారు.

## ఆర్థిక లావాదేవీలపై అవగాహన

ఆమదాలవలస, జనవరి 7 ప్రభాతవార్త



ఆన్‌లైన్ ద్వారా జరిగే ఆర్థిక లావాదేవీలపై ఖాతాదారులు తగిన జాగ్రత్తలు పాటించాలని యూనియన్ బ్యాంక్ సిఎఫ్ఎల్ సిబ్బంది రామారావు, సిహెచ్ వెంకటేష్ సూచించారు. శ్రీనివాసాచార్యులపేట పంచాయతీ మండాది, మండలం బొబ్బిలిపేట గ్రామాల్లో యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఎస్ఎస్‌టి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంకు ఖాతాదారులు సైబర్ మోసాలకు గురి కాకుండా తగిన నిబంధనలు పాటిస్తే సులువుగా అరికట్టవచ్చునని వివరించారు. ఏటిఎం, రూపే కార్డులు వాడే విధానం తెలియజేశారు. సైబర్ మోసాలపై ఫిర్యాదులకు 1930, రిజర్వ్ బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మెన్ టోల్‌ఫ్రీ నంబర్లను 14448కు సంప్రదించాలన్నారు. గ్రామ వలంటీర్లు కృష్ణ, శ్యామలరావు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస సిఎఫ్ఎల్ సిబ్బంది రామారావు, సిహెచ్.వెంకటేష్ (చిన్నా) నిర్వహించారు.

## విజయవాడలో సిక్కోలు బెల్లం స్టాల్‌కి వివిధ దేశాల సందర్శకులు

ఆమదాలవలస, జనవరి 7 ప్రభాతవార్త



రైతు సాధికార సంస్థ మరియు రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ విభాగం నిర్వహిస్తున్న ఆర్గానిక్ మేళా రెండవ రోజు కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా నుంచి నిమ్మతొర్లువాడ మరియు చేపేనపేట గ్రామాల నుంచి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో తయారు చేసిన బెల్లానికి అధిక సంఖ్యలో సందర్శకులు వచ్చి సహజ సేద్య పద్ధతిలో తయారు చేసిన బెల్లం కనుక అందరూ కూడా కొనుగోలు చేసుకుంటున్నారు. అలాగే వివిధ దేశాల నుంచి వచ్చిన ఔత్సాహిక సందర్శకులు కూడా ఈ యొక్క బెల్లం స్టాల్‌ని పరిశీలించి బెల్లాన్ని కొనుగోలు చేస్తున్నారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ మేనేజర్ రేవతి మన జిల్లా బెల్లానికి రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ఎంతో ఆదరణ ఉందని అలాగే మన దగ్గర ఉన్న నాణ్యమైన సహజసేద్య పద్ధతిలో లభించే బెల్లం రుచిలో గాని, నాణ్యతలో గాని ఎక్కడా కూడా దొరకదని అంటున్నారు. ఈ స్టాల్ నిర్వహణలో సిబ్బంది శోభన్ మరియు జనార్ధన్ పాల్గొన్నారు

## మురికి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి

నరసన్నపేట, జనవరి 7 ప్రభాతవార్త



ప్రజలు తమ గృహ పరిసరాల్లో మురికినీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నరసన్నపేట మండలం ఉర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి టి.గణపతిరావు సూచించారు. శుక్రవారం నరసన్నపేట మండలం నడగాంలో పిహెచ్‌సి వైద్య సిబ్బందితో కలిసి ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. మురికినీటి నిల్వల వలన ఫైలేరియా,మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధుల వ్యాప్తికి అవకాశం ఉందన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ రమణ, ఆరోగ్య సహాయకులు రామచంద్రరావు పాల్గొన్నారు.

## హరిపురం ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

మందస, జనవరి 7 ప్రభాతవార్త



హరిపురంలో ప్రభుత్వ ఆసుపత్రి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్)ను రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖామంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు వివరాలు ఆరా తీశారు. అలాగే అత్యవసర విభాగం, ప్రసూతి వార్డుతో పాటు జనరల్ వార్డులను పరిశీలించడం జరిగింది. అంతేగాకుండా మెడికల్ మరియు పారా మెడికల్ స్టాఫ్ పనితీరును, విధుల నిర్వాహణలను పరిశీలించారు. అన్ని వార్డుల్లో ఉన్న రోగులను సందర్శించి వారికి అందుతున్న వైద్య సేవలు తెలుసుకున్నారు. అలాగే బెడ్స్, అత్యవసర మందులు గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో ఉన్న మౌళిక వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రకాష్‌వర్మ, హరిపురం సర్పంచ్ పురుషోత్తం, ఎంపిటిసి అప్పన్న, పితాతోలి సర్పంచ్ ప్రతినిధి గణపతి, బాలిగాం సర్పంచ్ శేఖర్, హరిపురం ఎక్స్ ఎంపిటిసి రాము మరియు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కష్టాలు పట్టించుకోరా?

కంచిలి, జనవరి 7 ప్రభాతవార్త



కంచిలి మండలంలో రైతులు పడుతున్న కష్టాలను పట్టించుకోవాలని కంచిలి మండల రైతు నాయకుడు బుడ్డెపు కామేష్‌రెడ్డి, బంగారు కురయ్యలు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నాయని ప్రకటిస్తున్నప్పటికి రైతులు మిల్లులకు ధాన్యం చేరవేయలేక నానా ఇబ్బందులు పడుతున్నారని దీని వల్ల వాహన అద్దెలు, అదనపు ఖర్చులు భరించలేక రైతులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తహశీల్దార్‌కు కోరారు. మిల్లర్లకు బ్యాంక్ గ్యారెంటీ రాకపోవడంతో ధాన్యం దిగుమతి చేయడం లేదని దీని వల్ల రైతులు ధాన్యాన్ని తెచ్చి రోడ్లు కొద్ది మిల్లుల వద్ద పడిగాపులు కాస్తున్నారని అన్నారు. రైతుల బాధలు తెలుసుకున్న తహశీల్దార్ హైమావతి, ఎస్సై చిరంజీవి వెంటనే వ్యవసాయాధికారి దమయంతితో కలిసి వేమిల్లుకు మాట్లాడటంతో తాత్కాలికంగా ధాన్యం అన్‌లోడింగ్ అయ్యింది. తహశీల్దార్‌ను కలిసిన వారిలో పిలక చిన్నబాబు, వాసాల రమేష్, బొడ్డ రాంకుమార్, బొడ్డ హరిబాబు, తదితరులు ఉన్నారు.

## విజయ డెయిరీ అభివృద్ధికి అలారి కృషి

కంచిలి, జనవరి 7 ప్రభాతవార్త



రాష్ట్రంలో విజయ డెయిరీ అభివృద్ధికి చైర్మన్ అలారి తులసీరావు ఎంతో కృషి చేశారని శ్రీరాంపురం మాజీ సర్పంచ్ మాదిన రామారావు, ఎంపిటిసి మాదిన విమల పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపురం గ్రామంలో జరిగిన అలారి స్మృతి వెందడంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అలారి తులసీరావు చిన్న వర్తకంగా ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగి విజయ డెయిరీ స్థాపించి దేశంలో ప్రథమస్థానంలో ఉండేలా చూడడం ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఈశ్వర్, మాదిన మార్కండేయులు, సీతారాం, భుజంగరావు, వెంకటరావు, సంజీవరావు, భాస్కరరావు, తులసి, వల్లభరావు, చిరంజీవులు మరియు పాడిరైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ

కోటబొమ్మాళి, జనవరి 7 ప్రభాతవార్త

మండలంలోని దంత గ్రామ ఎంపియుపి పాఠశాల పూర్వ విద్యార్థిని చిరంజీవి గొండు ప్రణతి జ్ఞాపకార్థం గొండు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దంత పాఠశాలకు చెందిన సుమారు 120 మంది విద్యార్థులకు మరియు అదే పంచాయతీ దొరవారిపేట పాఠశాలలోని విద్యార్థులు 11 మందికి శీతాకాల దుస్తులు పంపిణీ చేశారు. గత 8 సంవత్సరాలుగా ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో చారిటబుల్ ట్రస్టు నిర్వహిస్తోంది. తమ సొంత నిధులు 4లక్షల రూపాయల వ్యయంతో ఒక అదనపు తరగతి గది పునర్నిర్మాణం చేసి పాఠశాలకు అందించారు. పాఠశాలకు ఎటువంటి అవసరం ఉన్నా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ట్రస్టు సభ్యులు గొండు మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి ప్రణతి తల్లిదండ్రులు, గ్రామసర్పంచ్ గొండు చాందిని మురళి, ప్రధానోపాధ్యాయులు గొండు నారాయణరావు, ఉపాధ్యాయులు జగన్మోహనరావు, రమణ, జ్యోతి, చిరంజీవి, చైర్మన్ సింహాచలం, గ్రామపెద్దలు, బాబాన గోవిందరావు, వెలమల కుమార్, తిరుపతి, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాట తప్పని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

కోటబొమ్మాళి, జనవరి 7 ప్రభాతవార్త

తన సుదూర పాదయాత్రలో ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా నెరవేర్చిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి సర్పంచ్ కర్ల సంజీవరావు, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావులు అన్నారు. శనివారం స్థానిక సచివాలయం వద్ద వైఎస్సార్ పింఛను కానుక మహోత్సవంలో భాగంగా నూతనంగా మంజూరైన పింఛన్లను మరియు 250 అదనంగా పెరిగిన పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2500 రూపాయలు ఉన్న పింఛను 2750 రూపాయలకు పెంచి ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకున్నారన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛను అందుతుందని వారు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పంచాయతీ ఈఓ రఘుపాత్రుని యోగేశ్వరరావు, ఉపసర్పంచ్ అనపాన బాలకృష్ణ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బిడ్డిక ప్రదీప్‌కుమార్, వార్డు సభ్యులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, పింఛనుదారులు పాల్గొన్నారు.

## ప్రయాణ భద్రతలో అగ్రగామి

బలగ, జనవరి 7 ప్రభాతవార్త

భారతదేశంలో మొదటిసారిగా 50వేల అమ్మకాల మైలురాయి దాటడం సంతోషంగా ఉందని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ మీడియా విభాగం ద్వారా తెలిపారు. స్కోడా కుషాక్, స్లావియా ముందంజలో ఉన్నాయని భద్రతలో అగ్రగామి ఉన్నాయని 2023 కోసం కార్ల తయారీదారు ఉత్పత్తి చక్రాలు నెట్‌వర్క్ విస్తరణ ప్రణాళికలు స్కోడా ఆటో ఇండియా రెండంకెల వృద్ధిని సాధించే ఎజెండాగా యాక్సిలరేటింగ్ గ్రోత్ ప్లాన్ చేస్తున్నదని తెలిపారు.

## సిగ్నేచర్ స్టోర్‌ను ప్రారంభించిన రాయల్‌ఓక్

ఆరసవిల్లి, జనవరి 7 ప్రభాతవార్త

సుప్రసిద్ధ ఫర్నీచర్ బ్రాండ్ రాయల్‌ఓక్ తమ నూతన ప్రతిష్టాత్మకమైన స్టోర్‌ను వైజాగ్‌లో ప్రారంభించింది. ఆశీలమెట్ట వద్ద ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌ను రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరవాసుల అభిరుచికి తగిన విధంగా రాయల్‌ఓక్ తమ స్టోర్‌ను ప్రారంభించడం శుభపరిణామమన్నారు. దీంతో వైజాగ్ వాసులకి అవసరమైన ఫర్నిచర్ అవసరాలను తీరనున్నాయని ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా రాయల్ ఓక్ ఇంక్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ విజయ్ సుబ్రమణియం మాట్లాడుతూ తమ శ్రేణి సోఫాలు రిక్లైనర్స్, డైనింగ్, మ్యాటెరస్, బెడ్స్, డెకార్, సమగ్రశ్రేణి ఆఫీస్, ఔట్‌డోర్ ఫర్నిచర్లకు సుప్రసిద్ధమైనది రాయల్ ఓక్ అన్నారు. ఈ శ్రేణిలో ఏడు దేశాల కలెక్షన్ భాగంగా ఉంటుందని, అమెరికా, ఇటలీ, వియత్నాం, టర్కీ, జర్మనీ, మలేషియా, ఇండియా నుంచి పూర్తి వినూత్నమైన ఫర్నీచర్ సైతం అందుబాటులో ఉండనుందన్నారు.

## శోభనాపురంలో ప్రకృతి వ్యవసాయ రైతులకు శిక్షణ

కొత్తూరు, జనవరి 7 ప్రభాతవార్త



కొత్తూరుమండలం శోభనాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతులకు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యానా రాయణ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం జరిగింది. శిక్షణా కార్యక్రమానికి సర్పంచ్ శిమ్మ మదుసూధనరావు అధ్యక్షత వహించారు. ఈ మేరకు ఎంటి సూర్యనారాయణ మాట్లాడుతూ రబీలో వేసుకునే అపరాలు సిరుధాన్యాలు ఆయా పంటల్లో వచ్చే తెగుళ్లు, పురుగులు వాటి నివారణా మార్గాలు తదితర అంశాలపై ప్రకృతి వ్యవసాయ రైతులకు అవగాహన కల్పించారు. వీటితో పాటు కషాయాలు తయారీపై అవగాహన కల్పించారు. ప్రధానంగా ఘనజీవామృతం తయారీ విధానం వాటి వలన రైతులకు కలిగే మేలు, ఉపయోగాలు తెలియజేశారు. పంట దశలో ఏఏ సమయాల్లో కషాయం వాడకం చేయాలో డెమో ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ శిమ్మ మధుసూధనరావు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఐసిఆర్‌పి చిన్నమ్మి శ్రీనివాసరావులతో పాటు గ్రామానికి చెందిన పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులు హాజరయ్యారు.

## జగనన్న విద్యాకానుక ట్యాబ్‌లు పంపిణీ

సోంపేట, జనవరి 7 ప్రభాతవార్త



సోంపేట మండలం ఇసకలపాలెం గ్రామ పంచాయతీలో ఉండే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ట్యాబ్స్‌ను ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి దాసు మాట్లాడుతూ నాడు నేడులో జరుగుచున్న పనులు వలన ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసుతోపాటు ఎంపిటిసి ప్రతినిధి తిరుపతి, మత్స్యకార డైరెక్టర్ మద్దు రాజారావు, మాజీ ఎంపిటిసి బైపల్లి రామారావు, సర్పంచ్ అంకమ్మ, వార్డు మెంబర్లు బైపల్లి మంగయ్య, ధర్మారావు, దేవకి, ప్రధానోపాధ్యాయులు కె.జయలక్ష్మి, పిఎంసి కమిటీ చైర్మన్ ఢిల్లీశ్వరి, అధ్యాపక సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'వార్త'పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

సంతబొమ్మాళి, జనవరి 7 ప్రభాతవార్త



వార్త దినపత్రిక రూపొందించిన 2023 నూతన క్యాలెండర్‌ను జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు, పిఏసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), వైస్ ఎంపిపి నక్క చింతామణి భీమారావు, ఎంపిడిఓ ఉమాసుందరి చేతుల మీదుగా శనివారం ఎంపిపి చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్త దినపత్రిక ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా కాకుండా వాస్తవ కథనాలను అందిస్తున్న ఏకైక ప్రజాపక్షం పత్రిక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు చింతాడ చిన్నారావు, దూబ వేణు, సర్పంచ్‌లు బుసకల లక్ష్మీకాంతం, రెయ్యి రామిరెడ్డి, ముద్దపు ఆనంద్, సంతబొమ్మాళి మండల వార్తపత్రిక ప్రతినిధి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్వేశ్వరరావు మరణం పార్టీకి తీరని లోటు

సంతబొమ్మాళి, జనవరి 7 ప్రభాతవార్త



వైసీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పొందల విశ్వేశ్వరరావు (విజయ శంకరరావు) అకాల మరణం పార్టీకి తీరని లోటని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యె మోషన్‌రాజు అన్నారు. దండుగోపాలపురం గ్రామంలో శనివారం నిర్వహించిన విశ్వేశ్వరరావు సంతాప సభలో శాసనమండలి చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరావు చిత్రపటానికి పలువురు నేతలు పూలమాలలు వేసి అంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం విశ్వేశ్వరరావు కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, కాళింగ కార్పోరేషన్ చైర్మన్ పేడాడ తిలక్, జెడ్పీటిసి పాల వసంతరెడ్డి, కోత సతీష్, కోత మధుసూధనరావు, మార్పు నాగభూషణరావు, పొందల రామకృష్ణ, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహపూర్వక వాతావరణంలో అందరూ పని చేయాలి : ఎంపీడీఓ పావని

కొత్తూరు, జనవరి 7 ప్రభాతవార్త



మండలంలో పంచాయతీ సచివాలయ కార్యదర్శులు గ్రామ వాలంటీర్లు స్నేహపూర్వక వాతావరణంలో పని చేయాలని కొత్తూరు ఎంపీడిఓ డి.పావని అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కొత్తూరు ఎంపిడిఓ పావని ఆధ్వర్యంలో కొత్తూరు ఎంపిపి, వైస్ ఎంపిపి ఎస్.సావిత్రి, లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు సమక్షంలో కార్యదర్శులతో సమీక్షా సమావేశం జరిగినట్లు ఎంపిడిఓ పావని తెలిపారు. ప్రధానంగా ప్రధానమంత్రి ఆయుష్మాన్‌భవ ఈకెవైసిలతో పాటు మండలంలో జరిగే చాలా కార్యక్రమాల్లో వెనుకంజలో ఉన్నట్లు ఎంపిడిఓ తెలిపారు. దీనంతటికీ ప్రధాన కారణం గ్రామ వాలంటీర్లు సరిగా పని చేయకపోవడమేనని పలువురు కార్యదర్శులు తమ ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. మండలంలో కొంత మంది వాలంటీర్లు సుమారు 6 నెలలుగా సచివాలయానికి కూడా రాని సందర్భాలు ఉన్నాయని పలువురు సర్పంచ్‌ల ద్వారా ఫిర్యాదులు అందుతున్నట్లు ఎంపిడిఓ తెలియజేశారు. ఇంత జరుగుతున్నా సంబంధిత కార్యదర్శులు తన దృష్టికి తీసుకురాకపోవడం పట్ల ఎంపిడిఓ కొంత మేర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఎక్కడైనా వాలంటీర్ పని చేయకపోతే పూర్తి బాధ్యత కార్యదర్శులదేనన్నారు. ఇంత కాలం అటువంటి వాలంటీర్లకు ఎలా జీతాలు ఇచ్చారో చెప్పాలని ఎంపిడిఓ సమాధానమివ్వాలన్నారు. ముఖ్యంగా వాలంటీర్ల పని రేషన్ పింఛన్ల పంపిణీయే కాదు చాలా రకాలైన పనులు చేయాలని ఎంపిడిఓ గుర్తు చేశారు. కార్యదర్శుల పర్యవేక్షణ పెంచాలని ఈ సందర్భంగా ఎంపిడిఓ ఆదేశించినట్లు తెలిపారు. అనంతరం వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ వాలంటీర్ల పనితీరు మారకపోతే ప్రభుత్వ లక్ష్యాలు చేరడం కష్టసాధ్యమవుతుందన్నారు. రాజకీయ పరమైన సమస్యలు ఏమైనా ఉంటే నాతో పాటు ఎంపిపి దృష్టికి తీసుకురావాలని కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో కొత్తూరు ఎంపిపి ఎస్.సావిత్రి, వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, ఎంపిడిఓ డి.పావని, సూపరింటెండెంట్ బి.చిన్నమ్ముడు, ఈఓపిఆర్‌డి కె.కృష్ణారావు, మెట్టూరు బిట్1 సర్పంచ్ అదపాకల శంకరరావు, ఎస్.రమేష్, పడాల వెంకటకృష్ణలతో పాటు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు

## కుళాయిలు వేసి దాహం తీర్చండి

బూర్జ, జనవరి 7 ప్రభాతవార్త



మండలంలోని బూర్జ పంచాయతీ పరిధిలో గల చినకురింపేట గ్రామంలో శనివారం నిర్వహిస్తున్న గడపగడపకు కార్యక్రమానికి హాజరైన స్పీకర్ తమ్మినేని సీతారాం వద్ద స్థానికులు సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా తాగునీటి సమస్య తీవ్రంగా వేధిస్తుందని ఇంటింటా కుళాయిలు వేసి మా దాహం తీర్చాలని వారు కోరారు. అలాగే మురుగు నీరు, వర్షపునీరు పోయేందుకు కాలువలు ఏర్పాటు చేయాలని స్పీకర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఆయన స్పందించి ఇంటింటా కుళాయిలు సకాలంలో ఏర్పాటు చేస్తానని, కాలువలకు నిధులు మంజూరు చేయిస్తానని సీతారాం హామీ ఇచ్చారు. అనంతరం గడపగడపకు వెళ్లి జగనన్న పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. భారతదేశంలోనే చరిత్ర సృష్టించిన ముఖ్యమంత్రి ఒక్క జగన్మోహన్‌రెడ్డి అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కర్నేన దీప, జెడ్పీటిసి బజ్జిపురం రామారావు, ఔట్‌సోర్సింగ్ రాష్ట్ర డైరెక్ట్ ఖండాపు గోవిందరావు, ఎఎంసి మాజీ డైరెక్టర్ గుమ్మడి రాంబాబు, డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు తొత్తడి సురేష్, పనుకు గంగాధర్, పనుకు నాగేశ్వరరావు, సర్పంచ్ అనూరాధ, తహశీల్దార్ రమణారావు, ఎంపిడిఓ రవీంద్రకుమార్, కొరికాన వెంకటరావు, కొరికాన శ్రీకాంత్, కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

## ఎంపి నిధులతో 13 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

బూర్జ, జనవరి 7 ప్రభాతవార్త



తుడ్డలి గ్రామంలో 1,50,000 రూపాయల ఎంపి నిధులతో సిఎస్‌పి రోడ్ నుంచి గ్రామంలో వరకు 13 విద్యుత్ స్తంభాలను సర్పంచ్ అంపిలి రూపావతి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు గ్రామంలో ప్రధాన రోడ్డు నుంచి వెలుగులు చిమ్ముతున్నాయని సర్పంచ్ రూపావతిని ప్రతినిధి గుణవతిని, నిధులు సమకూర్చిన ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడుని, కృషి చేసిన మాజీ విప్ కూన రవికుమార్‌కు గ్రామస్తులు ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు.

## బివైడి ఇండియా ప్యాసెంజర్ వాహనాల షోరూం ప్రారంభం

బలగ,జనవరి 7 ప్రభాతవార్త

అగ్రగామి నూతన ఇంధన వాహన తయారీదారు బివైడి విశాఖపట్నంలో తమ మొట్టమొదటి ప్యాసెంజర్ వాహన షోరూంను ప్రారంభించింది. పిపిఎస్ మోటార్స్ నిర్వహిస్తున్న ఈ షోరూంను విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎ.మల్లిఖార్జునరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పిపిఎస్ మోటార్స మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్‌సంఘ్వీ, బివైడి ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ గోపాలకృష్ణన్ మాట్లాడుతూ పిపిఎస్ మోటార్స్ తమ మొదటి షోరూంను విజయవాడలో ప్రారంభించిందన్నారు. రెండు షోరూంలను బెంగుళూరులో నిర్వహిస్తుందని, ఇప్పుడు విశాఖలో తమ వినియోగదారులకు అత్యున్నత నాణ్యత కలిగిన బీవైడీ యొక్క స్వచ్ఛమైన విద్యుత్ వాహనాలను అందించనుందన్నారు

## పనులు చేపడితే వివరాలు తెల్పండి

కోటబొమ్మాళి, జనవరి 7 ప్రభాతవార్త

మండలంలోని కురుడు పంచాయతీలో పనులు చేపడితే దాని వివరాలు తెలియజేయాలని గ్రామ కార్యదర్శిని వార్డు సభ్యులు దండాసి కృష్ణవేణి సింహాచలం, రొక్కం ఆదిబాబు, నక్క తిరుపతి, దండాసి ఆదిలక్ష్మి, ముద్ద జయమ్మ, బల్ల ఎర్రయ్యతోపాటు ఎంపిటిసి సభ్యులు చుక్క లోకనాధంలు శనివారం సచివాలయంలో నిలదీశారు. సర్పంచ్ కోతి చిన్నారావు ప్రజలతో ఎన్నుకోబడిన మాకు ఎలాంటి గౌరవం ఇవ్వకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని వారు తెలిపారు. పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో బోరుబావుల మరమ్మతులకు నాశిరకం వస్తువులు కొనుగోలు చేసి ఎక్కువ మొత్తంలో బిల్లులు పెడుతున్నారని బహిరంగ ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులను, ప్లెక్సీలను ఉపయోగించకుండా బోర్డు చేయించారన్నారు. ఎన్నికల అనంతరం ఉపసర్పంచ్ జాడ లేకపోవడం విచారకరమన్నారు. దీనిపైన సంబంధిత అధికారులు స్పందించి సర్పంచ్ తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## వడ్డితాండ్రలో అభివృద్ధి పనులపై గ్రామసభ

సంతబొమ్మాళి, జనవరి 7 ప్రభాతవార్త



మండలంలోని వడ్డితాండ్ర గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులపై శనివారం సర్పంచ్ ప్రతినిధి అట్టాడ తిరుపతిరావు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు నిర్వహించిన ఈ గ్రామసభలో ప్రత్యేక ఆహ్వానితులుగా వైసిపి మండల కన్వీనర్ కోత సతీష్ పాల్గొన్నారు. పంచాయతీలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై సభలో చర్చించారు. అలాగే పంచాయతీలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు అమలు తదితర విషయాలు వివరించారు. ఈ నెలలో కొత్తగా మంజూరైన పింఛన్ల జాబితాను పంచాయతీ కార్యదర్శి జి.తులసీ సభలో చదివి వినిపించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఒత్తిడిని జయించాలి

పలాస, జనవరి 7 ప్రభాతవార్త



పలాస, కాశీబుగ్గ జంట పట్టణాల్లో ప్రసిద్ధి చెందిన జగన్ అకాడమీలో సైకాలజిస్ట్ సిహెచ్ దామోదరరావుకి ఘనంగా సన్మానించారు. దామోదర్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం ఉల్లాసంగా ఉంటే ఒత్తిడిని జయించవచ్చని సుమారు 90 మంది విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు రోజుకి ఏడు గంటల నిద్ర తప్పనిసరి అని మరియు తెల్లవారుజామున వ్యాయామం, యోగా వంటి కార్యక్రమాల వలన ఎటువంటి ఒత్తిడినైనా జయించవచ్చు అని దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా సైకాలజిస్టును సన్మానిస్తూ జగన్ అకాడమీ డైరెక్టర్ జగన్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి గైడెన్స్ అండ్ కెరీర్ అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్షన్ల తొలగింపుతో గగ్గోలు పెడుతున్న నిరుపేదలు

పాలకొండ, జనవరి 5 ప్రభాతవార్త

ఒకవైపు ప్రజాప్రతినిధులు పింఛన్లు తొలగించలేదని చెబుతుంటే మరో వైపు పింఛను లబ్దిదారులు గగ్గోలు పెడుతున్నారు. పాలకొండ నగరపంచాయతికి సంబంధించి దాదాపు 200 పెన్షన్లను తొలగించినట్టు నోటీసులు జారీచేయడం జరిగింది. దీనిపై సంజాయిషీ ధరఖాస్తులు కూడా సచివాలయ సిబ్బంది ఆయా పింఛను దారులనుండి తీసుకున్నారు. ఒకటో తేదీకి అందాల్సిన పింఛను నేటికి అందకపోవడంతో నిరుపేదలు, పింఛనుపై ఆధారపడిన వారు తమకు పింఛను పోయినట్టే నని భావించి గగ్గోలు పెడుతున్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తమతో చేతి వేలి ముద్రలు వేయిస్తున్నారని, కానీ పింఛను తమకు అందివ్వలేదని వాపోతున్నారు. ఇదే విషయమై సచివాలయ సిబ్బందిని ప్రశ్నిస్తే పింఛను మ్యాప్‌లో మరుచటి రోజుకు చూపుతుందని చెబుతున్నారు. ఇదిలా వుండగా ఈ పింఛను పంపిణీకి ఈనెల 7వ తేదీ గడువుగా వున్నట్టు అధికారుల సమాచారం. వెయ్యి చదరపు అడుగుల నివాస గృహం, 300 యూనిట్లు విద్యుత్‌వినియోగం, వ్యవసాయభూమి ఎక్కువగా వుందన్న తదితర కారణాలతో ఈ పింఛన్లును తొలగించినట్టు సమాచారం. అయితే పాత పెన్షన్లనే అందివ్వని అధికారులు కొత్తగా 98 పెన్షన్లు మంజూరు చేయడమేమిటని పలువురు తమ ఆవేదన వెలగక్కుతున్నారు. తాజా సమాచారం ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో కొన్ని పెన్షన్లను పునరుద్దరించినట్టు అధికారుల నుండి వచ్చిన సమాచారం. ఇప్పటికైనా పాత పెన్షన్లను పునరుద్దరించి తగిన న్యాయం చేయాలని పింఛను దారులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకుంటున్నారు. ఇక ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి మరి.

## నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

ఇచ్ఛాపురం, జనవరి 7 ప్రభాతవార్త



నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్, 6వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి పరపటి కోటేష్‌రెడ్డి కోరారు. 4 మరియు 6 వార్డుల పరిధిలో జిఐసి కాలనీలో 20లక్షల రూపాయల 14వ ఆర్థిక సంఘం నిధులతో స్మశాన వాటిక నిర్మాణం చేపడుతున్నారు. ప్రహారీగోడ, షెడ్ నిర్మాణపనులు వేగవంతం చేయాలని కోరారు.

## సత్యసాయి విద్యార్థినికి ఇన్‌స్పైర్ అవార్డు

ఇచ్ఛాపురం, జనవరి 7 ప్రభాతవార్త



మండలం ఎం.తోటూరు సత్యసాయి మోడల్ స్కూల్ విద్యార్థిని ఎం.సోనియా ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైంది. మండలంలో ఏడు పాఠశాలలు ఎంపిక కాగా ప్రైవేటు పాఠశాల నుంచి ఒక్క సత్యసాయి స్కూల్ మాత్రమే ఎంపిక కావడం విశేషం. విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ ఎస్.కృష్ణమూర్తి, యజమాని ప్రతినిధులు భానుతేజ, హెచ్ఎం కిరణ్‌లిమాయి అభినందించారు.

## ఉత్సాహంగా రోటరీ షటిల్ టోర్నమెంట్

ఇచ్ఛాపురం, జనవరి 7 ప్రభాతవార్త




స్థానిక రోటరీక్లబ్ సౌజన్యంతో షటిల్ టోర్నమెంట్ పోటీలు ఏర్పాటు చేశారు. మున్సిపల్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో పట్టణ స్థాయి నాకౌట్ షటిల్ బాట్మింటన్ పోటీలను మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు ఎం.నవీన్‌కుమార్. అసిస్టెంట్ గవర్నర్ దక్కతకృష్ణమూర్తిరెడ్డి, కార్యదర్శి సప్పటి రోహిత్, ప్రోజెక్ట్ చైర్మన్ కొయిల రామారావు, పిఇటి సంఘం నాయకులు బి.కృష్ణయ్య, వెటరన్ క్రీడాకారుడు లాబాల వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు

ఇచ్ఛాపురం, జనవరి 7 ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలులో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని సివిల్ సప్లయ్ కమిషన్ హనుమంతు అరుణ్‌కుమార్ హెచ్చరించారు. ఆయన జాయింట్ కలెక్టర్ నవీన్‌తో కలిసి లొద్దపుట్టి రైతుభరోసా కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు వద్ద, మిల్లుల వద్ద రైతుల ఇబ్బందులను ప్రజాప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు వేగవంతం చేయాలని, రవాణా ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. మండలానికి త్వరలోనే సోంపేట, కంచిలి రైస్‌మిల్లులను ట్యాగ్ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లావణ్య, ఆర్ఐ శ్రవణ్‌కుమార్, వ్యవసాయాధికారి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ స్థాయి క్రీడాపోటీలకు డిగ్రీకళాశాల విద్యార్థిని

ఇచ్ఛాపురం, జనవరి 7 ప్రభాతవార్త



యూనివర్శిటీస్థాయిలో తమిళనాడులో జరగనున్న సౌత్‌జోన్ ఖోఖో పోటీలకు రత్తకన్న ప్రభుత్వ డిగ్రీకళాశాల మొదటి సంవత్సరం విద్యార్థిని గౌరీనాయక్ ఎంపికయ్యారు. ఇటీవల ఎచ్చెర్ల అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో జరిగిన పోటీల్లో అర్హత సాధించడం పట్ల ప్రిన్సిపాల్ రాబిన్‌కుమార్‌పాడి, రామకృష్ణ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ నిత్యానంద పట్నాయక్ తదితరులు అభినందించారు.

## జగనన్న కాలనీ ప్రారంభానికి సిద్ధం చేయండి

ఇచ్ఛాపురం, జనవరి 7 ప్రభాతవార్త



జగనన్న కాలనీ ఇళ్లు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి కోరారు. రత్తకన్న బాహుదానది వద్ద జగనన్న కాలనీ నిర్మాణ పనులు పరిశీలించారు. లబ్దిదారులతో సమావేశమయ్యారు. మౌళిక సదుపాయాలన్నీ పూర్తి చేశామని, విద్యుత్ సరఫరా ఏర్పాటుచేస్తామని, రైల్వే అండర్‌పాసెజ్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపామని చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ ఎస్.రమేష్, హౌసింగ్ డిఇ రామకృష్ణ, ఎఇ ఎం.వి.ప్రసాద్, ఎలక్ట్రికల్ ఎఇ గోవిందరావు, మిషన్ మేనేజర్ జానకిరామారావు తదితరులు పాల్గొన్నారు.

# టి20 సిరీస్ భారత్ కైవసం




## సూర్యకుమార్ యాదవ్ సెంచరీ

## 91పరుగుల తేడాతో శ్రీలంక ఓటమి

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సూర్యకుమార్

**రాజ్‌కోట్:** టి20 సిరీస్ నెగ్గాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన మూడో టి20 మ్యాచ్‌లోభారత జట్టు అద్భుతంగా రాణించింది. బ్యాటింగ్,బౌలింగ్ విభాగాల్లో మంచి ప్రదర్శనచేసిన టీమిండియా శ్రీలంకపై ఘనవిజయం సాధించింది. నిర్ణయాత్మక మూడో టి20 టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా శ్రీలంకకు 229 పరుగుల భారీ లక్ష్యం నిర్దేశించింది. అనంతరం లంక జట్టును 137 పరుగులకు ఆలౌట్‌చేసింది. 91 పరుగులతేడాతో ఘనవిజయం సాధించింది. మూడు టి20ల సిరీస్‌ను 2:1తేడాతో కైవసంచేసుకుంది. అద్భుత శతకంతో కదంతొక్కిన సూర్యకుమార్‌యాదవ్ ప్లేయర్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. 112 పరుగులుచేసాడు. 51 బంతుల్లో తొమ్మిది సిక్స్‌లు, ఏడుఫోర్లుసాధించాడు. ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా వచ్చాడు. 360 డిగ్రీస్ ఆటతీరుతో మైదానం నలువైపులా బంతిని తరలించిన సూర్యకుమార్ టి20ల్లో మూడో సెంచరీ నమోదుచేసాడు. 2023లో తొలిసెంచరీచేసిన రికార్డుకూడా పట్టేసాడు.

ఈ మూడు శతకాలు వేగంగా చేసినవే కావడం విశేషం. కెప్టెన్‌గా హార్థిక్ పాండ్యా తొలిసిరీస్‌ను గెలవడం మరోరికార్డు. రెండో టి20లో నోబాల్స్‌తో విమర్శలపాలయిన పేసర్ అర్ష్‌దీప్‌సింగ్ ఈమ్యాచ్‌తో గాడినపడి మూడు వికెట్లు తీసాడు. శ్రీలంక జట్టులో కెప్టెన్ దాసున్ శనక 23పరుగులుచేసాడు. 17 బంతుల్లో రెండు సిక్స్‌లుసాధించాడు. కుశాల్ మెండిస్ 23 పరుగులుచేసాడు. 15 బంతుల్లో రెండు ఫోర్లు రెండు సిక్స్‌లుచేసినవే అత్యధిక పరుగులు కావడం గమనార్హం. భారీ లక్ష్యాన్ని ఛేదించేక్రమంలో ఆదినుంచే భారీ షాట్లు ఆడేందుకు ప్రయత్నించిన లంకజట్టు క్రమం తప్పకుండా వికెట్లను కోల్పోయింది. ధనుంజయ డిసిల్వా 22 చరిత్ అసలంక 19 నిస్సాంక 15 పరుగులుచేసాడు. మిగిలినవారంతా సింగిల్‌డిజిట్‌కేపరిమితం అయ్యారు.మధ్యలో కెప్టెన్ షనక మినహా ఇతర బ్యాటర్లు ఇన్నింగ్స్‌లో అంతాగా మెరుపులు ఏమీ చూపించలేకపోయారు. భారత పేసర్లు శ్రీలంక జట్టు ఓటమిని శాసించారు. అర్ష్‌దీప్‌సింగ్‌మూడు వికెట్లు తీయగా సారథి హార్థిక్‌పాండ్యా రెండువికెట్లు ఉమ్రాన్‌మాలిక్ రెండు వికెట్లు, యుజ్వేంద్ర చాహల్‌రెండు వికెట్లు తీసారు. అక్షర్‌పటేల్ ఒక వికెట్‌తీసాడు.

155 కిలోమీటర్ల స్పీడ్‌తో అబ్బురపరిచిన యువబౌలర్ జమ్ముతావి ఎక్స్‌ప్రెస్ ఉమ్రాన్ మాలిక్ ఈమ్యాచ్‌లో 148 కిలోమీటర్ల స్పీడ్‌తో అద్భుతమైన యార్కర్ సంధించాడు. బుల్లెట్లలాంటి బంతులతో పేసర్లు శ్రీలంక బ్యాటర్లను ఇబ్బంది పెట్టగా అటు అక్షర్‌పటేల్, యుజువేంద్రచాహల్ కూడా కట్టుదిట్టంగా బౌలింగ్‌చేసి ఆకట్టుకున్నారు.

## సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా మళ్లీ చేతన్‌శర్మ



**న్యూఢిల్లీ:** బిసిసిఐ సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌గా చేతన్‌శర్మ మరో సారి నియమితుడయ్యాడు. బిసిసిఐ ఈ ఎంపికను శనివారం అధికారికంగా ప్రకటించింది. చేతన్‌తోపాటు కమిటీలో శివ్ సుందర్‌దాస్, సుబ్రతో బెనర్జీ, సలీల్ అంకోలా, శ్రీధరన్ శరత్‌కు చోటుదక్కింది కాగా టి20 ప్రపంచకప్ 2022లో రోహిత్‌సేన దారుణ వైఫల్యం నేపథ్యంలో సెలక్షన్‌కమిటీని బిసిసిఐ రద్దుచేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో చేతన్‌శర్మ ఛైర్మన్‌గా ఉన్న కమిటీని రద్దుచేసి ఖాళీస్థానాల కోసం దరఖాస్తులు ఆహ్వానించింది. ఇదేక్రమంలో మరోసారి చేతన్‌వైపే మొగ్గుచూపించిన బిసిసిఐ ఆతడిని దరఖాస్తుచేసుకోవాల్సిందిగా సూచించారని గతంలో వార్తలువచ్చాయి ఈనేపథ్యంలో ఎంఎస్ సులక్షణనాయక్, అశోక్ మల్హోత్రా, జతిన్ పరాంజపేలతోకూడిన క్రికెట్ అడ్వయిజరీ కమిటీ ఆలిండియా మెన్‌సెలక్షన్‌కమిటీని ఖరారుచేసింది. నవంబరు 18న ఐదుపోస్టులకోసం దరఖాస్తులుకోరితే మొత్తం 600 మందివరకూ దరఖాస్తులు వచ్చాయని వెల్లడించింది .వీరిలో 11 మందిని షార్ట్‌లిస్ట్‌చేసి చివరిగా కావాల్సిన ఐదుగురిని ఎంపికచేసారు. ఈ కమిటీకి చేతన్‌శర్మ ఛైర్మన్‌గా ఉంటాడని ప్రకటించింది.




## వుమన్ ఐపిఎల్ వేలానికి

# బిసిసిఐ కసరత్తులు

## రిజిస్ట్రేషన్‌కు ఈనెల 26 డెడ్‌లైన్

## ఐదు కేటగిరీల్లో క్రికెటర్ల ధరలు ఫిక్స్

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహిళల ఇండియన్ ప్రీమియర్‌లీగ్ తొలి ఎడిషన్‌కు రంగం సిద్ధం అయింది. ఈ ఏడాదే ఐదు ఫ్రాంచైజీలతో మహిళల ఐపిఎల్‌నిర్వహిస్తామని ఇప్పటికే బిసిసిఐ ప్రకటించింది. పురుషుల ఐపిఎల్‌ప్రారంభానికి ముందే ఈ లీగ్‌ను పూర్తిచేయాలని భావిస్తున్న బిసిసిఐ ఆదిశగా కసరత్తులుప్రారంభించింది. ఇప్పటికే మీడియా హక్కులకోసం టెండర్లను ఆహ్వానించిన బోర్డు జట్ల ఎంపిక ఆటగాళ్ల వేలం ప్రక్రియపై ఫోకస్‌పెట్టింది. పురుషుల మాదిరి వేలంద్వారానే ఆటగాళ్లను ఎంపికచేస్తామని ప్రకటించిన బిసిసిఐ ప్లేయర్ల రిజిస్ట్రేషన కోసం జనవరి 26ను తుదిగడువుగా విధించింది. ఆటగాళ్ల కనీస ధరలను ఐదు కేటగిరీలుగాచేసింది. అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రంచేసిన అమ్మాయిలు, సెంట్రల్ కాంట్రాక్టుల్లో ఉన్నవారురూ.30, రూ.40, రూ.50 లక్షల కనీసధరల్లో పేర్లు నమోదుచేసుకోవచ్చు అరంగేట్రంచేయని క్రికెటర్లు రూ.10, రూ,.20 లక్షల విబాగాల్లో పేర్లునమోదుచేసుకోవాలి. మహిళల ఐపిఎల్‌లో స్థానిక క్రికెటర్లు ఎక్కువ పాల్గొనేలాచూడాలని రాష్ట్రసంఘాలను బిసిసిఐ ఆదేశించింది. విదేశీ క్రికెటర్లకు కూడా ఐదువిభాగాలే ఉంటాయని చెప్పింది., కనీసధరలగురించి బిసిసిఐ అధికారికప్రకటన రావాలి. క్రికెటర్ల వేలం తేదీలు ఇంకా ఖరారుకాలేదు. ఫిబ్రవరి 11న వేలం నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## భర్త సెంచరీని చూసి భార్య హర్షాతిరేకం!

## స్టేడియంలోనే ఏడ్చేసిన సర్ఫరాజ్ సతీమణి



**కరాచి:** సుదీర్ఘకాలం తర్వాత జట్టులోకి వచ్చినభర్త స్టేడియంలోసెంచరీ కొట్టి విజయసంకేతాలిస్తే ఆ దృశ్యం చూసిన ఆతడి భార్య సంతోషం పట్టలేక స్టేడియంలోనే ఏడ్చేసింది. ఆ క్రికెటర్ ఎవరోకాదు మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ సెంచరీపై ఆతనిభార్య స్వయంగా గ్యాలరీలోకూర్చుని చూసి సంతోషంతో ఏడ్చేసింది. పాకిస్థాన్ న్యూజిలాండ్ జట్లమధ్యజరిగిన రెండోటెస్టులో మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ ఖాన్ సిరీస్‌లో అద్భుతంగారాణించాడు. నాలుగు ఇన్నింగ్స్‌లోమూడింట అర్థ సెంచరీ లతో ఆకట్టుకున్నాడు. ఇక కివీస్‌తోజరిగిన రెండో టెస్టు చివరి ఇన్నింగ్స్‌లో పాక్‌జట్టు కష్టాల్లో ఉండగా మైదానంలోకివచ్చాడు. బాబర్ విఫలమైనచోటే సర్ఫరాజ్ అద్భుతమైన ఆటతీరుచూపించాడు. 118 పరుగులుచేసి పాక్‌జట్టును దాదాపుగా గెలిపించాడు. ఆతడు సెంచరీచేసినపుడు సర్ఫరాజ్‌భార్య స్టేడియంలోనే ఉంది. స్వదేశంలో ఎనిమిదేళ్లతర్వాత అంతర్జాతీయ మ్యాచ్‌లోసెంచరీచేయడంచూసి ఆమె సంతోషంతో కన్నీటిపర్యంతం అయింది. ఇపుడు గ్లాస్‌డోర్ వెనకనుంచి ఆమె ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఈసిరీస్‌లో సర్ఫరాజ్ మొత్తం 335 పరుగులతోరాణించాడు. రెండోటెస్టులో జట్టును ఒంటిచేత్తో విజయానికి చేరువచేసాడు. ఆతడు ఔట్ అయ్యాకా మిగిలిన క్రికెటర్లు గ్రౌండ్‌లో ఎక్కువసేపు నిలవలేదు. ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన సర్ఫరాజ్‌కు ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్ దక్కినసంగతి తెలిసిందే.




## రిషబ్‌పంత్ మోకాలికి శస్త్రచికిత్స


**ముంబయి:** టీమిండియా వికెట్‌కీపర్‌బ్యాటర్ రిషబ్‌పంత్ ప్రమాదంలో గాయపడి ముంబయి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే డెహ్రాడూన్‌లోని మాక్స్ ఆసుపత్రిలో ప్లాస్టిక్ సర్జరీచేసిన వైద్యులు ఇపుడు ముంబయి ఆసుపత్రిలో మోకాలికి శస్త్రచికిత్సచేసారు. ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో పంత్ చికిత్సపొందుతున్నాడు. ఈక్రమంలోనే పంత్‌కు శస్త్రచికిత్సచేసారు. మోకాలి లిగమెంట్లకు సర్జరీచేయించినట్లు బిసిసిఐ వర్గాలు వెల్లడించాయి. పంత్ ఆరోగ్యం కుదుటపడ్డాక లండన్‌లో సర్జరీచేయించాలని తొలుత బిసిసిఐ భావించింది. కానీ ముంబయిలోనే చేయించారు. రిషబ్‌పంత్ మోకాలి లిగమెంట్లశస్త్రచికిత్స విజయవంతం అయింది. ప్రస్తుతం ఆతడు వైద్యులపరిశీలనలో ఉంచారు. తదుపరిగా ఏంచేయాలో పునరావాసానికి ఎప్పుడుపంపించాలో డాక్టర్ దిన్‌షా పారీధవాలా నేతృత్వంలోని వైద్యబృందం చెపుతుంది.

# రూ.1500 కోట్ల హీరో విస్తరణ ప్రణాళిక




**ముంబై, జనవరి 7:** ఆటో కాంపోనెంట్స్ విభాగమైన హీరో మోటార్స్, ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో అవసరమైన కాంపోనెంట్ల తయారీలో తన ఉనికిని విస్తరించాలని ప్లాన్ చేసింది. రానున్న మూడేళ్ల విస్తరణ ప్రణాళిక కోసం రూ.1,500 కోట్లను పెట్టుబడిగా పెట్టాలని యోచిస్తోంది. కంపెనీ ఇటీవలే ప్రైవేట్ ఈక్విటీ సంస్థ జిఐఎఫ్ కేపిటల్ పార్టనర్స్, దాని పరిమిత భాగస్వాముల నుంచి 10 శాతం ఈక్విటీ వాటాలను కేటాయించి మూలధనాన్ని సేకరించింది. ఇందుకోసం ఇండియా, థాయ్‌లాండ్‌లో కొత్త సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు సేకరించిన డబ్బును వినియోగించనుంది. ఈ ప్లాంట్లలో హై-ఎండ్ కార్ల కోసం ఫోర్జింగ్ సౌకర్యం, డిస్క్ బ్రేక్‌ల తయారీ ప్లాంట్, థాయ్‌లాండ్‌లో బిఎండబ్ల్యూ కోసం గేర్‌బాక్స్‌లను రోల్-అవుట్ చేయడానికి కొత్త సదుపాయాన్ని ఏర్పాటు చేయడానికి ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. ఎలక్ట్రానిక్ వాహన రంగం కోసం ప్రత్యేకంగా కంపెనీ తన ఆర్‌అండ్‌డి సామర్థ్యాలను పెంచుకోవాలని కూడా యోచిస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాల్లో వినియోగించే గేర్‌బాక్స్‌ల మార్కెట్ యేడాదికి రెండు బిలియన్ డాలర్లుగా ఉంటుందని హెచ్‌ఎంసి ఛైర్మన్ పంకజ్ ముంజాల్ అంచనా వేశారు. కంపెనీ ఇప్పటికే బిఎండబ్ల్యూ, ఎంసిలారెన్, ఎఎంజి వంటి ప్రధాన వాహన తయారీదారులకు గేర్‌బాక్స్‌లను సరఫరా చేయడం ప్రారంభించింది. ముఖ్యంగా పశ్చిమ ఐరోపా, ఉత్తరఅమెరికాలో ఇవి కాంపోనెంట్‌ల కోసం బలమైన డిమాండ్ అందిపుచ్చుకోవాలని కంపెనీ ప్లాన్ చేస్తోంది. హెచ్‌ఎంసి గ్రూప్‌దాదాపు 60శాతం ఆదాయాన్ని ఈవీ విడిభాగాల నుంచి మిడ్-టర్మ్‌లో పొందాలని భావిస్తోంది. గ్రూప్ టర్నోవర్ మూడేళ్లలో రూ.5,500 కోట్ల నుంచి రెట్టింపుఅవుతుందని అంచనా. ఉత్పత్తి ఇంజినీరింగ్, ప్రాసెస్ ఇంజినీరింగ్‌లో సామర్థ్యాలను పొందడం ద్వారా కంపెనీ తన గేర్స్ అండ్ ట్రాన్స్‌మిషన్ వ్యాపారాన్ని ఎలక్ట్రిక్ వాహనాల వైపు చురుకుగా మారుస్తోంది.

# కెనరా బ్యాంకు వడ్డీరేట్ల పెంపు




**ముంబై, జనవరి 7:** ప్రభుత్వ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన కెనరా బ్యాంకు తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకు కస్టమర్లకు ఝలక్ ఇచ్చింది. రుణ రేట్లు పెంచుతున్నట్లు వెల్లడించింది. దీంతో బ్యాంకు నుంచి లోన్ తీసుకున్న వారిపై ప్రతికూల ప్రభావం పడుతుంది. నెలవారీ లోన్ ఈఎంఐ పెరగనుంది. అలాగే కొత్తగా లోన్ తీసుకోవాలని అనుకునే వారికి అధిక రుణ రేట్లు చెల్లించుకోవాల్సి వస్తుంది. కెనరా బ్యాంకు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసిఎల్ఆర్) 15 నుంచి 25 బేసిస్ పాయింట్ల వరకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ రుణ రేట్ల పెంపు నిర్ణయం జనవరి 7 నుంచి అమల్లోకి వచ్చింది. రేట్ల పెంపు తర్వాత చూస్తే, ఓవర్ నైట్, నెల రోజుల ఎంసిఎల్ఆర్ రేటు 7.5శాతంగా ఉంది. మూడు నెలల ఎంసిఎల్ఆర్ 7.85శాతంగా ఉంది. ఆరు నెలల ఎంసిఎల్ఆర్ అయితే 8.2శాతంగా ఉంది. ఇక యేడాది ఎంసిఎల్ఆర్ 8.36శాతానికి చేరింది. ఈ కొత్త రేట్లు కొత్తగా తీసుకునే రుణాలకు వర్తిస్తాయని బ్యాంకు తెలిపింది. అలాగే రెన్యూవల్, రీసెట్ డేట్ తర్వాత కూడా ఈ కొత్త రుణ రేట్లు అమల్లోకి వస్తాయని పేర్కొంది. మళ్లీ బ్యాంకు తదుపరి సమీక్ష జరిపేంత వరకు ఈ రుణరేట్లే అమల్లో ఉంటాయని కెనరా బ్యాంకు వెల్లడించింది. బ్యాంకులు సాధారణంగా యేడాది ఎంసిఎల్ఆర్ రేటును రుణాలకు ప్రామాణికంగా తీసుకుంటాయి. రేటును రిస్క్ ప్రీమియం, మార్జిన్ వంటివి కలుపుకొని రుణ రేట్లను నిర్ణయిస్తాయి.

# వాణిజ్యం

## బెంగళూరులో శంకర్ మిశ్రా అరెస్ట్



**ముంబై, జనవరి 7:** ఎయిరిండియా విమానంలో వృద్ధ మహిళా ప్రయాణి కురాలిపై మూత్ర విసర్జన చేసిన ఘటన కేసులో శంకర్ మిశ్రాను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. బాధిత మహిళ ఫిర్యాదుతో కేసు విచారణ చేపట్టేందుకు బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ అధికారులు మిశ్రాను లుక్ అవుట్ నోటీసులు జారీచేసిన విషయం విదితమే. దీంతో రంగంలోకి దిగిన ఢిల్లీపోలీసులు అతని కోసం దేశవ్యాప్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయితే లుక్‌అవుట్ నోటీసులతో పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న మిశ్రా బెంగళూరులో ఉన్నట్లు ఢిల్లీ పోలీసులు గురించారు. ప్రత్యేక బృందాల సాయంతో బెంగళూరుకు చెందిన ఓ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం దేశ రాజధానికి తరలించారు. లుక్ అవుట్ నోటీసులతో బెంగళూరులో తలదాచుకున్న శంకర్ మిశ్రా పోలీసులకు దొరక్కుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేశారు. క్రెడిట్ కార్డులను వినియోగించుకున్నాడు. అయితే తన స్నేహితులతో కమ్యూనికేట్ అయ్యేందుకు సోషల్ మీడియాను వినియోగించడంతో అతనిఆచూకీ ఈజీగాలభ్యమైంది.సోషల్ మీడియా అకౌంట్స్ ఐపిఒ అడ్రస్‌లను ట్రేస్‌చేసిన పోలీసులు మిశ్రాను అరెస్ట్ చేశారు.

# వన్నె తగ్గుతున్న బులియన్ మార్కెట్



**ముంబై, జనవరి 7:** భారత దేశంలో ఏ చిన్న సందర్భమైన బంగారు ఆభరణాలు కొనుగోలు చేయడానికి మక్కువ చూపిస్తారు. ఎంత ఎక్కువ బంగారాన్ని కొనుగోలు చేస్తే అంత గొప్ప అని ఫీల్ అయ్యే వాళ్లు కూడా ఉన్నారు. పసిడి ప్రియులు ప్రస్తుతం పెరుగుతున్న బంగారం ధరలతో కాసింత నిరాశా నిస్పృహలకు లోనవుతున్నారు. అయితే కొద్దిరోజులుగా వరుసగా పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు శనివారం కాస్త శాంతించాయి. 22 క్యారెట్ల బంగారం ధర శనివారం రూ.400, 24 క్యారెట్ల బంగారంపై రూ.430 తగ్గింది. హైదరాబాద్‌లో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.50,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,530గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,050గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,680గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.50,900గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.5,530గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.50,900, 24 క్యారెట్ల ధర రూ.55,530గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.50,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,530గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.51,900, 24 క్యారెట్లు రూ.56,620గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.55,900లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,530గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.50,950గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.55,580గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర 50,900 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర 55,530 రూపాయలుగా నమోదైంది. అదే విధంగా వెండి కూడా శనివారం రూ.1000 తగ్గింది. కొత్త ధరలతో ప్రస్తుతం కిలో వెండి హైదరాబాద్‌లో 73,500 రూపాయలుగా నమోదైంది. విజయవాడ, విశాఖపట్నం, చెన్నై, కేరళ, బెంగళూరు తదితర నగరాల్లోనూ ఇదే ధరలు కొనసాగుతున్నాయి. ఇక ముంబై, ఢిల్లీ, కోల్‌కతా నగరాల్లో కిలో వెండి 71వేల రూపాయలుగా నమోదైంది.

# ఫిన్‌టెక్ 'యాంట్'కు దూరం అవుతున్న జాక్‌మా



**చైనా, జనవరి 7:** బిలియనీర్ జాక్ మా ఇకపై చైనీస్ ఫిన్‌టెక్ దిగ్గజం యాంట్‌ను నియంత్రించలేరు. ఆయన తన ఓటింగ్ హక్కులను వదులుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు గ్రూప్ శనివారం తెలిపింది. 2020 చివరలో యాంట్ 37 బిలియన్ల ఐపిఒని తీసుకురావడానికి ఇష్టపడలేదు. 'జాక్ మా స్థాపించిన యాంట్ నుంచి జాక్ మా నిష్క్రమణ, పెద్ద ప్రైవేట్ పెట్టుబడిదారుల ప్రభావాన్ని తగ్గిస్తుంది. చైనా నాయకత్వం దృఢ సంకల్పాన్ని చూపిస్తుంది. ఈ ధోరణి చైనీస్ ఆర్థిక వ్యవస్థ అత్యంత ఉత్పాదక భాగాల కోతను కొనసాగిస్తుంది' అని ఓరియంట్ కేపిటల్ రీసెర్చ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆండ్రీ కొల్లియర్ తెలిపారు. యాంట్ ఆర్థిక వ్యవస్థకు తక్కువ ప్రమాదం కలిగించిందన్నారు. ఆర్థిక వృద్ధికి ప్రధాన డ్రైవర్లలో ఒకటైన చిన్న వ్యాపారాల కోసం రుణాలను ఏర్పాటు చేయడంలో ప్రభావవంతంగా ఉందని అన్నారు. అతను ఇకపై నియంత్రణలో ఉన్న వాటాదారు కానట్లయితే ఐపిఒకి మార్గం సుగమం చేస్తుంది అని బీజింగ్‌లోని ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజరీ సంస్థ బిడిఎ చైర్మన్ డంకన్ క్లార్క్ అన్నారు.

## మైక్రోఫైనాన్స్‌పైనే ప్రధాన దృష్టి: అశ్విని వైష్ణవ్



**న్యూఢిల్లీ, జనవరి 7:** వీధి వ్యాపారుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా తీసుకొచ్చిన 'సూక్ష్మ రుణ పథకం'పై ప్రభుత్వం ప్రధానంగా దృష్టిసారించినట్లు కేంద్ర ఐటి, టెలికం మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ప్రధానంగా 2023లో వీధి వ్యాపారులకు డిజిటల్ టెక్నాలజీ ద్వారా రూ.3000-5000 మధ్య సూక్ష్మ రుణాలను అందించడంపై ప్రణాళిక ఉన్నట్లు ఆయన అన్నారు. డిజిటల్ ఇండియా అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, దేశంలోని ప్రతి పౌరుడిని డిజిటల్‌గా కనెక్ట్ చేయడానికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 4జి, 5జి సేవలను తీసుకురావడానికి ప్రభుత్వం సుమారు 52వేల కోట్ల రూపాయలను కేటాయించిందని అన్నారు. ప్రస్తుతం ఎలాక్ట్రానిక్ చిప్‌ల కొరత కొంత మేరకు తగ్గినప్పటికీ భవిష్యత్తు అవసరాలు, ఎగుమతుల దృష్ట్యా త్వరలో దేశంలో ఎలక్ట్రానిక్ చిప్‌ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. పిఎం స్ట్రీట్ వెండర్స్ ఆత్మనిర్భర్ నిధి పథకం జూన్ 2020లో మైక్రో-క్రెడిట్ సదుపాయంగా ప్రారంభించారు. కరోనా మహమ్మారి కాలంలో వీధి వ్యాపారులకు ఏర్పడిన నష్టాలను పూడ్చడానికి వారికి ప్రోత్సహకాలను అందించే లక్ష్యంగా ఇది ఏర్పడింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.